Downloaded from Playstore: Todays NewsPaper Telugu


# ఈనాడు

కరీంనగర్ 1-6-2019 శనివారం సిటీ సంపుటి 45 సంచిక 292

THE LARGEST CIRCULATED TELUGU DAILY

రూ. 6-50. పేజీలు 18+16 www.eenadu.net

Karimnagar, Visakhapatnam, Hyderabad, Vijayawada, Tirupati, Ananthapuramu, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru, Mumbai, Delhi



Aanjan Path Labs
& ALLERGY TESTING CENTRE
AFFORDABLE ACCURACY

## కరీంనగర్, నిజామాబాద్, రామగుండం, వరంగల్, ఆర్మూరు, జగిత్యాల, కోరట్ల, మంచిర్యాల, పెద్దపల్లి, నిర్మల్, కామారెడ్డి, హన్మకొండ, రంగశాయిపేట్, జనగాం, సిద్దిపేట, జహీరాబాద్‌లలో

## జూన్ 1, 2, 3 & 4న సగం ధర కన్నా తక్కువకే అలెర్జీ (Allergy) పరీక్ష చేయించుకోండి

## కేవలం ఒక రక్త పరీక్ష అలెర్జీకి కారణాన్ని నిర్ధారించగలదు

### అలెర్జీల (చర్మం, ఆహారం, శ్వాసక్రియ (శ్వాస పీల్చుట))ను నయం చేయుటలో ముందస్తు రోగనిర్ధారణ పరీక్ష సహాయపడగలదు

కరీంనగర్, నిజామాబాద్, రామగుండం, వరంగల్, ఆర్మూరు, జగిత్యాల, కోరట్ల, మంచిర్యాల, పెద్దపల్లి, నిర్మల్, కామారెడ్డి, హన్మకొండ, రంగశాయిపేట్, జనగాం, సిద్దిపేట్, జహీరాబాద్ వద్ద గల ఆంజన్ పాథ్‌ల్యాబ్స్ అండ్ అలెర్జీ టెస్టింగ్ సెంటర్ యొక్క కలెక్షన్ కేంద్రాలు 70–80 అలెర్జెన్స్‌ను కలిగిన (ఆహారం, చర్మం, ఇన్‌హేలంట్, కాంప్రెహెన్సివ్) పై 50% కన్నా ఎక్కువ తగ్గింపుతో రాయితీ ధరలకు అన్ని రకాల అలెర్జీ (Allergy) కొరకు అలెర్జీ పరీక్షను నిర్వహిస్తున్నవి. ఇది **జూన్ 1, 2, 3 & 4 న ఉ.9 గం.నుండి సా .5 గం.వరకు జరుగును.** ఈ పరీక్షలు నాలుగు రోజులపాటు నగం ధర కన్నా తక్కువకే చేయబడతాయి.

గతంలో పేషెంట్ ఏరకమైన అలెర్జీ (Allergy) తో బాధపడుతున్నాడో మరియు దానికి కారణమైన అలెర్జెన్ తెలుసుకోవడానికి చేతి చర్మంపై 98చోట్ల సూదితో గ్రుచ్చి పరీక్ష చేసేవారు. కాని ఇప్పుడు ఒక్క రక్త శాంపిల్‌తో సులభంగా పరీక్షించవచ్చును. ఈ పరీక్ష మా ల్యాబ్‌లో అందుబాటులో ఉన్న ఫాడియా 250 మరియు యూరో బ్లాట్ వన్ లాంటి ప్రత్యేక యంత్రాలపై జరుగుతుంది.



గతంలో, చర్మాన్ని గుచ్చే పరీక్ష చేయబడేది. ఆ పరీక్షలో, రోగి ఏరకమైన అలెర్జీ (Allergy) నుండి బాధపడుతున్నాడో మరియు ఏ పదార్థం అలెర్జీని కలుగజేస్తున్నదో తెలుసుకోవటానికి చర్మం మీద 98 చోట్ల సూదితో గ్రుచ్చబడేవి. కానీ ఇప్పుడు, ఒక సింగిల్ రక్త నమూనా ద్వారా సులభంగా పరీక్షించవచ్చును.

**Dr. G. సామ్రాట్ యాదవ్ (MBBS)** – అలెర్జీ (Allergy) అనేదే ఒక వ్యాధి, కానీ కొంతమంది దానిని ఒక వ్యాధిగా పరిగణించటం లేదు. అది ఒకసారి ముదిరితే మనిషికి సమస్యలను సృష్టిస్తుంది. ఎవరేని వ్యక్తికి పరిమళాలు నచ్చకపోతే, అతనికి పూలంటే అలెర్జీ కావచ్చును. వ్యక్తులకు వారి పెంపుడు జంతువుల నుండి కూడా అలెర్జీ కలుగ వచ్చును. ఒకసారి ఈ అలెర్జీలు గుర్తించబడినట్లైతే, వాటికి సమర్ధవంతమైన చికిత్స అందించవచ్చును మరియు ముందు జాగ్రత్తలు కూడా తీసుకోవచ్చును. రోగనిర్ధారణ చేయటమే అలెర్జీకి చికిత్స నందించే ఏకైక మార్గము.

**Dr. B. సురేష్ రెడ్డి (MD)** – మనిషి యొక్క సాధారణ జీవనానికి పలు సమస్యలను సృష్టించే అలెర్జీలను అలక్ష్యం చేయకూడదు. అలెర్జీలు రుతువులను బట్టి కూడా సోకుతాయి. ఎవరేని వ్యక్తి ముఖ్యంగా రుతు అలెర్జీ (Allergy) నుండి బాధపడుతున్నట్లైతే, అది చాలా సమస్యలను సృష్టిస్తుంది కావున, వారు వెంటనే డాక్టరును సంప్రదించవలెను. అలెర్జీని కలుగజేసే వ్యాధుల యొక్క రోగనిర్ధారణ వెంటనే జరపవలెను, అప్పుడు దానికి చికిత్స అందించవచ్చును మరియు ముందు జాగ్రత్తలు తీసుకోవచ్చును. అలెర్జీ ఉన్నట్లు రోగనిర్ధారణ అయినట్లైతే, రోగికి మెరుగైన చికిత్స అందించటం డాక్టరుకు సులువౌతుంది.

రోగి యొక్క రక్త నమూనా ద్వారా అలెర్జీ (Allergy)ని నిర్ధారించటం నేడు చాలా సులువైంది. ఒకసారి అలెర్జీ వ్యాధి నిర్ధారించబడినట్లైతే, అలెర్జీ (Allergy) యొక్క ప్రతిచర్యలను ఎదుర్కొనేందుకు రోగనిరోధక వ్యవస్థను అంతర్గతంగా బలోపేతం చేసేందుకు కొంతకాలంపాటు డాక్టరుచే సూచనలీయబడిన మందులను రోగి తీసుకోవలెను మరియు ఆవిధంగా, ముందు జాగ్రత్తలు తీసుకోవడానికి మరియు అలెర్జీ (Allergy) కి చికిత్సనందించటానికి కూడా అవి దోహదపడతాయి.

### అలెర్జీ అంటే ఏమిటి ?

మగవారైనా లేదా ఆడవారైనా, ప్రతి వ్యక్తికి అన్య పదార్థాలచే కలుగజేయబడిన ప్రకంపనలను భరించే కొంత శక్తి ఉంటుంది. అయినప్పటికీ, కొన్ని పదార్థాలు అలెర్జీని కలుగజేస్తూ వ్యక్తి యొక్క రోగనిరోధక వ్యవస్థలో అసాధారణ ప్రతిచర్యకు (అలెర్జీ) కారకమౌతాయి

### అలెర్జీ లక్షణాలు:

- చర్మం ఎర్రబారడం
- చర్మం మీద దద్దుర్లు/దురద
- చర్మం మీద మొటిమలు
- ముఖం, పెదాలమీద వాపు
- కడుపు నొప్పి
- నీళ్ల విరేచనాలు
- గొంతు నొప్పి, దగ్గు
- తామర
- శ్వాసలో ఇబ్బంది
- సొరియాసిస్
- అర్టికేరియా (దురద, వాపుతో కూడిన ఎర్రటి దద్దుర్లు)
- అలెర్జిక్ రైనైటిస్– (ముక్కు కారుట, దిబ్బడ (తుమ్ములు)




### అలెర్జీ (Allergy) కి కారణాలు

మన రోజువారీ కార్యకలాపాలలో మన చుట్టూ ఉండే చాలా వస్తువులు అలెర్జీలను కలుగజేయ వచ్చును

**గాలి ద్వారా సోకే అలెర్జీలు–** పుప్పొడి, జంతు చర్మ పొలుసులు, దుమ్ము పురుగులు మరియు బూజు లాంటివి.

**కొన్ని ఆహారపదార్థాలు–** ముఖ్యంగా వేరుశెనగ, చెట్ల గింజలు, గోధుమలు, సోయా, చేపలు, రొయ్యరకాలు, గుడ్లు మరియు పాలు

**పురుగులు కుట్టుట–** తేనెటీగ లేదా కందిరీగ లాంటివి

**రబ్బరు ఉత్పత్తులు లేదా ఇతర పదార్థాలను మీరు తాకినప్పుడు–** చర్మం మీద ప్రభావం చూపే అలెర్జీలను కలుగజేయవచ్చును.

**ఒక సింగిల్ రక్త నమూనాతో ఎలాంటి అలెర్జీనైనా కనుగొనవచ్చును మరియు కొన్ని ఇమ్యూన్–బూస్టర్లు, యాంటీ–అలెర్జిక్ మందులు మరియు వ్యాధి చికిత్స పద్ధతితో కూడా చికిత్సను అందించవచ్చును.**

ఆస్థమా చరిత్ర ఉన్న మరియు శ్వాసలో అవరోధం, దగ్గు మరియు పిల్లికూతలతో బాధపడుతున్న ఒక 12–సంవత్సరాల బాలికను ఉదాహరణగా తీసుకోండి. ఆ బాలికకు తన శ్వాసకోశ లక్షణాలకు సంబంధించి ఎటువంటి స్పష్టమైన కారణము కనపడలేదు. బాలిక వైద్య చరిత్ర తెలిపినదేమనగా బాలిక తన ఆస్థమా గురించి డాక్టరును సంప్రదించారు, మంచి వైద్య సూచనలను పాటించింది, అయినప్పటికీ ఆ బాలిక కోలుకోలేదు. ఆ బాలికకు శ్వాసకోశ అవరోధము మరియు వేరుశెనగ, బఠాణీలు మరియు కాయ ధాన్యాల వలన చర్మం దురద పుట్టే చరిత్రను కూడా కలిగి ఉన్నది. ఆ బాలికకు గతంలో, పిల్లికూతలు రుతువులను బట్టి వచ్చేవి మరియు గడ్డి మరియు పుప్పొడిల బారిన పడటం వలన వచ్చేవి. రక్త అలెర్జీ పరీక్షను ఉపయోగిస్తూ ఆ బాలికకు రోగనిర్ధారణ చేయబడినది మరియు వ్యాధి చికిత్స పద్ధతి ఆ బాలికకు అందించబడినది మరియు కొన్ని యాంటీ–అలెర్జిక్ మందులు వాడిన తర్వాత ఆ బాలిక కోలుకున్నది. ఎవరైనా శ్వాసకోశ సమస్యలు ఎదుర్కొంటున్నట్లైతే వారు వెంటనే అలెర్జీ పరీక్షను కూడా చేయించుకోవలెను. ఒకసారి అలెర్జీ (Allergy) అని గుర్తించబడినట్లైతే, సగం సమస్య పరిష్కరించబడినట్టే. ప్రత్యేక డాక్టర్ల బృందం యొక్క సహకారంతో సరైన చర్య చేపట్టడానికి ఇది దోహదపడుతుంది మరియు వారి అలెర్జీకి సరైన మందులతో చికిత్స అందించవచ్చును.

యూరోబ్లాట్ మరియు ఫాడియాను ఉపయోగించడం ద్వారా అలాంటి అలెర్జీ రకాలను నిర్ధారించటానికి మా ప్రతిష్టాత్మకమైన డాక్టర్ల బృందానికి ప్రత్యేక శిక్షణ ఇవ్వబడింది.

**ECHS/ESI/CGHS కార్డ్ హోల్డర్లు మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కొరకు అదనపు తగ్గింపు**

### అలెర్జీలకు చికిత్స

ఒకసారి రోగనిర్ధారణ జరిగిన అలెర్జీలు ఫలానా ఆహార పదార్థాలను మానేయడం ద్వారా లేదా ఔషధాల సహాయంతో నయంచేయబడతాయి. యాంటీ అలెర్జెన్స్ అనబడే ఔషధాలుగానీ లేదా వైద్య నిపుణులచే ఇవ్వబడే ప్రత్యేక చికిత్స అయిన ఇమ్యునోథెరపీగానీ ఈ అలెర్జీలను వదిలించుటలో దోహదపడగలదు.







ఇండియాలో అలెర్జీని పరీక్షించుటకు ఎన్ఎబిఎల్ గుర్తింపు పొందిన మొదటి ల్యాబ్ జెరత్ పాథ్ ల్యాబ్స్ అండ్ అలెర్జీ టెస్టింగ్ సెంటర్. ఆంజన్ పాథ్ ల్యాబ్ అనునది జెరత్ పాథ్ ల్యాబ్స్ యొక్క సహ కంపెనీ. జెపిఎల్ ప్రస్తుతం ఉత్తర మరియు పశ్చిమ భారత దేశంలో 14 రాష్ట్రాల్లో ఉన్నది మరియు ఎపిఎల్ ద్వారా ఇది దక్షిణ భారత ప్రాంతంలోని తమిళనాడు, కేరళ, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లో ప్రవేశించినది.

ఈ ఎపిఎల్ ప్రముఖ న్యూరో సర్జన్ అయిన డా. వి. సుందర్, సామాజిక వ్యవస్థాపకులు మరియు అడ్మినిస్ట్రేటర్ అయిన శ్రీమతి బకియావతి సుందర్‌చే నిర్వహించబడుతున్నది.

**EUROBlotOne**



**Tested by World Famous Modernities Machine (EUROBlotOne & Phadia 250)**

Aanjan Path Labs
& ALLERGY TESTING CENTRE
AFFORDABLE ACCURACY

**CORPORATE OFFICE : Plot No. - 29A ARK Colony (Anantha Ramakrishna Iyyer Colony) Eldams road, Teynampet Chennai.**

పరీక్ష కొరకు మమ్మల్ని సంప్రదించండి

| | | | | |
|---|---|---|---|---|
| **KARIMNAGAR**<br>9705505150, 9505403275<br>Tata Hospital & Tata Path Lab, #6-3-370, Karkhanagadda, Peddapally Road, Karimnagar | **NIZAMABAD**<br>08462-231458, 94400-90141<br>Bharat Pathological Laboratry, Opp Bus Stand Lane, Beside Old City Cable Building Khaleelwadi | **RAMAGUNDAM**<br>81069-59770<br>Moon Diagnostics, #4-2-171, Beside SBH-ATM, Jyothinagar, Medipally Rd., NTPC | **WARANGAL**<br>9949421565, 9505266230<br>Srinivasa Diagnostics, #16-5-104/1, Perukawada, Nr. Railway Gate, Opp. Prathaparudhra Sangam | **ARMOOR**<br>7013353998, 9440142321<br>Shylaja Diagnostic Centre, Nandini scanning centre, Opp. Pisa Mallanna Temple Lane |

| | | | | | |
|---|---|---|---|---|---|
| **JAGTIAL**<br>93941-18119<br>Janatha Diagnostics, Beside Dr. B. Shankar M.d, Hospital, Krishnanagar, Jagtial, Karimnagar, | **KORATLA**<br>9989180100, 9393180100<br>M.J Diagnostics, Opp. SBI Koratla Branch, Old Bus Stand, Kortla Complex, Ailapur Road, Koratla | **MANCHERIAL**<br>9866514566, 8555949010<br>Sri Sai Diagnostics, Opp. Dcp Office, Near Carmel School, Acc, Mancherial | **WARANGAL**<br>8008855188, 9949421565<br>Srinivasa Diagnostics, 17/4/157 Urusu, beside Meeseva, Opp Dr. Anand Borkay Hospital | **PEDDAPALLI**<br>9491265834<br>M K Diagnostics, Masjid Road, Peddapalli | **NIRMAL**<br>9440386871, 9573662855<br>Santhosh Kumar Diagnostic Laboratory, Opp. Stupam, Beside Ent Hospital, Doctor's Lane, N.h.7 Road |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| **KAMAREDDY**<br>08468-221193, 9059415951<br>Sevasadan Diagnostic Centre, H. No. 1-7-111/5, Sri Kalabhairava Complex, Daily Market | **HANAMKONDA**<br>9666933017, 9133319500<br>Karthikeya Diagnostics, Karya Bulding Near Joyalukkas Jewls. Opp. Srikrishna Childrens Hospital, Vijaya Talkies Road, Near Hanuman Temple | **MANCHERIAL**<br>9652211678, 08736-250678<br>Health Care, Bellampally Chowrastha, Beside Andhra Bank, Mancherial | **RANGASHAIPET**<br>8341110633, 9640841452<br>Jayaprakash Diagnostic, G. Vishnuvardhan : Shiva Sree Hospital, Near Mahankali Ground | **JANGAON**<br>9000730746, 8686411899<br>Ever Green Diagnostic Centre, Beside Bus Stand, Skm Road, Near Siraj Fruit Lane | **SIDDIPET**<br>94404-78448<br>Madhuri Diagnostics, C/o Dr. P. Thirumala Reddy Hospital, Subash 'x' Road | **ZAHEERABAD**<br>9666775614, 8125461110<br>Y.s.k Diagnostic Centre, Opp. Bus Stand Beside Bharath Gas Office, Zaheerabad |

**HELPLINE : +91 6383873278, +91 6383848063, +91 9500053404**


Eenadu epaper

Downloaded from Playstore: Todays NewsPaper Telugu

# INDIRA IVF
FERTILITY & IVF CENTRE

ONE STEP TOWARDS PARENTHOOD



## సంతానలేమి భయంతో నిర్ణయాలు తీసుకోవటం ఆపకండి
## మీకున్న అవకాశాల గురించి నేడే తెలుసుకోండి

సంతానలేమిని తొలగించి,
మీ సంసిద్ధతను బట్టి
మీకు మాతృత్వాన్ని ప్రసాదించే
అత్యాధునిక వైద్య విధానాలు మరియు పద్ధతులు
మీకోసం సిద్ధంగా ఉన్నాయి.

సంతానం లేని జంటల కొరకు

# ఉచిత సంతాన సాఫల్యత
కన్సల్టేషన్ క్యాంప్, టెస్ట్ ట్యూబ్ బేబి గురించి

ఇప్పుడు మీ నగరంలో

కొన్ని సీట్లు మాత్రమే కలవు
మొదట వచ్చిన వారికి మొదటి అవకాశం

### నాగర్‌కర్నూల్
7 జూన్ 2019
SMS ఉచిత కన్సల్టేషన్ కొరకు మీ సీటును బుక్ చేసుకునేందుకు IVF<space>HN అని 56677కు SMS చేయండి.

### కామారెడ్డి
13 జూన్ 2019
SMS ఉచిత కన్సల్టేషన్ కొరకు మీ సీటును బుక్ చేసుకునేందుకు IVF<space>HR అని 56677కు SMS చేయండి.

### ఆదిలాబాద్
14 జూన్ 2019
SMS ఉచిత కన్సల్టేషన్ కొరకు మీ సీటును బుక్ చేసుకునేందుకు IVF<space>HA అని 56677కు SMS చేయండి.

### మంచిర్యాల
15 జూన్ 2019
SMS ఉచిత కన్సల్టేషన్ కొరకు మీ సీటును బుక్ చేసుకునేందుకు IVF<space>HM అని 56677కు SMS చేయండి.

### వరంగల్
16 జూన్ 2019
SMS ఉచిత కన్సల్టేషన్ కొరకు మీ సీటును బుక్ చేసుకునేందుకు IVF<space>HW అని 56677కు SMS చేయండి.

### కన్సల్టేషన్ కొరకు ఎవరు సంప్రదించవచ్చును

**పురుషులు**
- వీర్యకణాల సంఖ్య తక్కువగా ఉన్నవారు
- వీర్యకణాలు అసలు లేనివారు
- వీర్యకణాల కదలిక తక్కువగా ఉన్నవారు
- నాణ్యత లోపించినవారు

**మహిళలు**
- ఫ్యాలోపియన్ ట్యూబ్స్ మూసుకుపోయినవారు
- అండం తయారవ్వటంలో సమస్యలున్న వారు
- రుతుచక్ర క్రమం తప్పినవారు
- అకాలంలో అండాలు విడుదల అవుతున్నవారు

Disclaimer : The models used in the creative is just for illustration purpose only.

**అపాయింట్‌మెంట్ కొరకు కాల్ చేయండి - ✆ 7412077801/802**

లభించే సేవలు: ఫెర్టిలిటి చెకప్ • IUI • IVF • ICSI • లేజర్ హ్యాచింగ్ • బ్లాస్టోసిస్ట్ • ల్యాపరోస్కోపి • హిస్టరోస్కోపి • డోనర్ సర్వీసులు

**ఇందిరా IVF హాస్పిటల్ ప్రైవేట్ లిమిటెడ్**
మహేష్ బ్యాంకు ఎదురుగ, రోడ్ నం.12, ల'లా లిబర్టీ హోటల్ ప్రక్కన, బంజారాహిల్స్, హైదరాబాద్.
**Helpline** 7412077801 / 802 | **Website** www.indiraivf.com | **Email** help@indiraivf.in

మీ సందేహాల గురించి మా సంతానసాఫల్య నిపుణులతో చర్చించేందుకు కాల్ చేయండి ✆ 741 2077 804 (2 PM to 5 PM)

- 63 Centres PAN India
- Treatment protocol as per individual need
- Patient friendly treatment options

**Prenatal Sex Determination & Sex Selection is illegal and not done here.**

*This IVF package doesn't include any injections required other than IVF stimulation injection, surgeries like laproscopy & hysteroscopy, uterus treatment medicines, pharmacy oral drugs purchase. Donor charges if required for any patient will be additional.

Downloaded from Playstore: Todays NewsPaper Telugu






# ఈనాడు






కరీంనగర్ 1-6-2019 శనివారం సిటీ సంపుటి 45 సంచిక 292

THE LARGEST CIRCULATED TELUGU DAILY

రూ. 6-50. పేజీలు 18+16 www.eenadu.net

Karimnagar, Visakhapatnam, Hyderabad, Vijayawada, Tirupati, Ananthapuramu, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru, Mumbai, Delhi

# ప్రతి రైతుకూ రూ. 6,000

## అన్నదాతలందరికీ కిసాన్ సమ్మాన్ యోజన

### చిన్న రైతులు, వ్యాపారులకు పింఛన్ పథకం

- పశువులన్నింటికీ కేంద్రం ఖర్చుతో వ్యాక్సిన్లు
- జూన్ 17 నుంచి జులై 26 వరకు పార్లమెంటు సమావేశాలు
- జులై 5న కేంద్ర బడ్జెట్
- కేంద్ర మంత్రివర్గం నిర్ణయాలు

ఈనాడు-దిల్లీ

రెండో విడత అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాని మోదీ నేతృత్వంలో శుక్రవారం సాయంత్రం తొలిసారి నిర్వహించిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దేశంలో ఉన్న అర్హులైన రైతులందరికీ కిసాన్ సమ్మాన్ పథకం కింద ఏటా రూ.6,000 సాయం అందించాలని నిర్ణయించారు అలాగే చిన్న, సన్నకారు రైతులకు, జీఎస్టీ పరిధిలోకి రాని వ్యాపారులకు పింఛను పథకం అమలు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ...మిగతా 2లో



**అద్వితీయం** | శుక్రవారం దిల్లీలో ప్రధానమంత్రిగా రెండోసారి బాధ్యతలు స్వీకరిస్తున్న నరేంద్ర మోదీ

### కీలక నిర్ణయాలు తీసుకున్నందుకు సంతోషంగా ఉంది

కొత్తగా కొలువుదీరిన తమ ప్రభుత్వం తొలి మంత్రివర్గ సమావేశంలోనే రైతులు, వ్యాపారులకు సంబంధించి ప్రధాన నిర్ణయాలు తీసుకుంది. కేబినెట్‌లో ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నందుకు సంతోషంగా ఉంది. స్వేదం చిందించే రైతులు, కష్టపడి పని చేసే వ్యాపారులు ఈ నిర్ణయాల కారణంగా పెద్ద ఎత్తున ప్రయోజనం పొందుతారు. ఈ నిర్ణయాల కారణంగా పలువురు భారతీయుల గౌరవం, సాధికారికత పెరుగుతుంది.

'ప్రజలే ముందు, ప్రజలే ప్రాధాన్యం'... భాజపా ఈ హామీలను నెరవేరుస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించింది.

—ట్విటర్‌లో ప్రధాని మోదీ



## హోం మంత్రి అమిత్‌షా

- రాజ్‌నాథ్‌కు రక్షణ, నిర్మలకు ఆర్థికం, జయ్‌శంకర్‌కు విదేశీ వ్యవహారాలు 2లో
- నితిన్‌గడ్కరి, పీయూష్‌లకు పాత బాధ్యతలే
- హోంశాఖ సహాయమంత్రిగా కిషన్‌రెడ్డి
- కొత్తగా పశుసంవర్ధకం, మత్స్యశాఖ ఏర్పాటు



ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెరాస తరపున ఏకగ్రీవంగా ఎన్నికైన అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్‌ను శుక్రవారం కలిసి కృతజ్ఞతలు తెలుపుతున్న కుర్మయ్యగారి నవీన్‌రావు 6లో

## ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు

- క్యాంపుల నుంచి ఓటర్లు నేరుగా పోలింగు కేంద్రాలకు
- నల్గొండలో కాంగ్రెస్, తెరాస కార్యకర్తల వాగ్వాదం
- మూడు జిల్లాల్లో ఓటింగుపై తెరాస సంతృప్తి 6లో
- రంగారెడ్డి నియోజకవర్గంలో చుక్కలు చూపిన ఓటర్లు

## ఏకరూప డిగ్రీ

- అన్ని వర్సిటీల్లో ఒకే పాఠ్యప్రణాళిక, క్రెడిట్లు, ప్రశ్నపత్రాల విధానం
- ఈ విద్యా సంవత్సరం నుంచి అమలు 5లో



## స్వర్ణయుగానికి బాటలు వేస్తాం!

'గత ఐదేళ్ల కాలం జాతీయ రహదారులకు స్వర్ణ యుగం. స్వాతంత్ర్యం వచ్చినప్పట్నుంచి ఎంత మేర జాతీయ రహదారులు నిర్మించారో గత ఐదేళ్ల కాలంలో అంతకన్నా ఎక్కువ దూరం విస్తరించాం. రానున్న ఐదేళ్ల కాలంలో అదే వేగాన్ని కొనసాగిస్తాం. కశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు దేశంలోని అన్ని ప్రధాన ప్రాంతాలను జాతీయ రహదారులతో అనుసంధానించడం ద్వారా స్వర్ణయుగానికి బాటలు వేస్తాం' అని రెండోసారి కేంద్ర రవాణా, జాతీయ రహదారులు, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రిగా నియమితులైన నితిన్ గడ్కరీ పేర్కొన్నారు.

'ఈనాడు'తో గడ్కరీ ప్రత్యేక ముఖాముఖి 5లో

# పొలానికి బలం

## భారీగా వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు

| | | | | |
|---|---|---|---|---|
| 23.19 లక్షలకు చేరిన పంపు సెట్లు | 1.12 లక్షలు ఈ ఏడాది మంజూరు చేయనున్న కనెక్షన్లు | రూ. 70 వేలు ఒక్కో దానికి గరిష్ఠంగా అయ్యే ఖర్చు | 5.27 లక్షలు గత ఐదేళ్లలోనే కొత్త బోర్లకు కరెంటు కనెక్షన్లు | 2,500 కోట్లకు పైగా వెచ్చించిన డిస్కంలు |



ఈనాడు – హైదరాబాద్

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2019-20)లో అదనంగా లక్షా 12 వేల వ్యవసాయ బోర్లకు కరెంటు కనెక్షన్లు ఇవ్వాలని రెండు విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం)లు తాజాగా ప్రణాళికను సిద్ధం చేశాయి. దక్షిణ తెలంగాణ డిస్కంలో 60 వేలు, ఉత్తర డిస్కం పరిధిలో 52 వేల బోర్లకు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. నిత్యం రైతుల నుంచి కొత్త విద్యుత్ కనెక్షన్ కోసం దరఖాస్తులు డిస్కంలకు అందుతున్నాయి. వాటిలో ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ లైన్లకు దగ్గరలో ఉన్నవాటికి వేగంగా కనెక్షన్ ఇస్తున్నారు. అవి లేకపోతే వాటికి నిధులు మంజూరుచేసి ఏర్పాటుచేసిన తర్వాత కనెక్షన్ ఇవ్వాల్సి వస్తోంది. రాష్ట్రంలో వ్యవసాయ బోర్లు, వాటికిచ్చే విద్యుత్ కనెక్షన్ల సంఖ్య ఏటికేడు భారీగా పెరుగుతోంది. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఈ ఐదేళ్ల వ్యవధిలో 5.27 లక్షల కొత్త బోర్లకు కరెంటు కనెక్షన్లు ఇచ్చినట్లు తాజా నివేదికలో వెల్లడించాయి. ఏటా సగటున లక్షా 5 వేల బోర్లకు విద్యుత్ కనెక్షన్ ఇస్తూ వచ్చాయి. 2019 ఏప్రిల్ ఆఖరు నాటికి మొత్తం వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల సంఖ్య 23.19 లక్షలకు చేరినట్లు డిస్కంలు వెల్లడించాయి. రాష్ట్రం ఏర్పడేనాటికి ఇవి 17.92 లక్షలే. ...మిగతా 2లో

## తుమ్మిళ్ల ఎత్తిపోతల్లో 3 జలాశయాలు

- రెండు టీఎంసీల నీటి నిల్వకు ప్రణాళిక
- 2500 ఎకరాల భూసేకరణ

ఈనాడు, హైదరాబాద్: తుంగభద్ర జలాలను పూర్తిస్థాయిలో వినియోగించుకునేందుకు జోగులాంబ గద్వాల జిల్లాలోని తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకంలో రెండు టీఎంసీల సామర్థ్యంతో మూడు జలాశయాలను నిర్మించనున్నారు. ఇందుకు నీటిపారుదల శాఖ ప్రణాళికను పూర్తి చేసింది. సుంకేశుల జలాశయం వెనుక జలాల ఆధారంగా నీటిని ఎత్తిపోసేందుకు రెండు పంపులను ఏర్పాటు చేశారు. వాటి ద్వారా నీటిని ఎత్తిపోసి నేరుగా రాజోలిబండ మళ్లింపు కాల్వ (ఆర్డీఎస్) 24వ డిస్ట్రిబ్యూటరీ వద్ద కలిసేలా నిర్మాణాలు పూర్తిచేశారు. గతేడాది నవంబర్‌లో ఒక పంపు ద్వారా నీటిని ఎత్తిపోశారు. దీని వల్ల కేవలం నదిలో నీటి ప్రవాహం ఉన్నప్పుడే ఆయకట్టుకు సాగు నీరు ఇవ్వడం సాధ్యమవుతోంది. ఈ సమస్యను దృష్టిలో పెట్టుకుని అధిక సామర్థ్యం ఉన్న మరో పంపును ఏర్పాటు చేసి నేరుగా జలాశయాలకు నీటిని తరలించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నారు.

**జలాశయాలకు భూసేకరణ..**

తుమ్మిళ్ల ఎత్తిపోతల్లో భాగంగా రెండు దశలకు ప్రభుత్వం గతేడాది రూ.783 కోట్లకు అనుమతులు జారీచేసింది. దీనిలో పంపులు, పైపులకు కలిపి రూ.363 కోట్లు కేటాయించింది. రెండో దశ కోసం రూ.420 కోట్లు కేటాయించింది. ఈ మొత్తం నుంచి ఇప్పుడు వడ్డేపల్లి మండలంలో మల్లమ్మ కుంట, జూలకల్లు జలాశయం, ఇటిక్యాల మండలంలో వల్లూరు జలాశయాలను నిర్మించాలని నిర్ణయించారు. మొదట ఈ మూడు జలాశయాల కింద 1.02 టీఎంసీలను నిల్వ చేయాలని అనుకున్నా ఇప్పుడు దాన్ని రెండు టీఎంసీలకు పెంచాలని భావిస్తున్నారు. దీనికోసం దాదాపు 2500 ఎకరాల భూసేకరణ చేయాల్సి ఉంటుందని ఇంజినీర్లు పేర్కొంటున్నారు. ఆర్డీఎస్ కింద మొత్తం 87,400 ఎకరాల ఆయకట్టు ఉండగా నదీ ప్రవాహం ద్వారా ...మిగతా 2లో

## ఇదీ సంగతి!




బ్రిటిష్ వాళ్లు నాడు గాంధీ, నెహ్రూలను పెట్టిన జైల్లోనే ఇతన్నీ పెడతారట యువరానర్

## వడగాలులు.. వర్షాలు

- 6న కేరళకు రుతుపవనాలు
- వాతావరణ శాఖ ప్రకటన

### వడదెబ్బకు 14 మంది మృతి

ఈనాడు, హైదరాబాద్: ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున శని, ఆదివారాల్లో రాష్ట్రంలో వడగాలులు వీచే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారి రాజారావు తెలిపారు. అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, పెనుగాలులతో ఒక మాదిరి వర్షాలు కూడా కురుస్తాయన్నారు. గురువారం కాస్త తగ్గిన ఉష్ణోగ్రతలు శుక్రవారం పలు ప్రాంతాల్లో మళ్లీ విజృంభించాయి. నిజామాబాద్ జిల్లా మంచిప్పలో 45.2, నవీపేటలో 45.1, నిజామాబాద్‌లో 44.8, ఆదిలాబాద్‌లో 44.5, రామగుండంలో 44, హైదరాబాద్‌లో 41.2 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. వాతావరణశాఖ గతంలో తెలిపిన ప్రకారం నైరుతి రుతుపవనాలు ఈ నెల 6న కేరళ తీరాన్ని తాకే అవకాశాలున్నాయని రాజారావు తెలిపారు. రుతుపవనాలు బంగాళాఖాతంలో చురుగ్గా ముందుగా కదులుతున్నాయని, అండమాన్ దీవులను దాటాయని ఆయన వివరించారు. దక్షిణ భారతదేశంలో రుతుపవనాల వల్ల 97 శాతం వర్షపాతం నమోదయ్యే అవకాశాలున్నాయని, దీనికన్నా 8 శాతం ఎక్కువగానీ, తక్కువగానీ ఉంటుందని వాతావరణశాఖ శుక్రవారం ప్రకటించింది.

శుక్రవారం ఒక్కరోజే రాష్ట్రవ్యాప్తంగా 14 మంది వడదెబ్బతో మృతిచెందారు. మృతుల్లో ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎనిమిది మంది, కరీంనగర్‌లో ఐదుగురు, రంగారెడ్డి జిల్లాలో ఒకరు ఉన్నారు.



## కిమ్ కిరాతకం

### అమెరికాతో చర్చలు విఫలమయ్యాయని ఐదుగురికి మరణశిక్ష

సియోల్: చిన్న తప్పుకే పెద్దశిక్ష విధించే ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ తాజా కిరాతకకృత్యం ఒకటి వెలుగుచూసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో తన హనోయ్ ద్వైపాక్షిక భేటీ విఫలమవడానికి కారకులంటూ ఐదుగురు ఉన్నతాధికారులకు మరణశిక్ష విధించాడు. వీరందర్నీ మీరిమ్ విమానాశ్రయంలో మార్చిలోనే తలపై తుపాకితో కాల్చి చంపించాడని ...మిగతా 2లో

### వార్డుల పునర్విభజన, రిజర్వేషన్లపై

## 2 వారాల్లో నిర్ణయం

- రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం
- రిజర్వేషన్లను ఖరారు చేయకపోవడంపై కోర్టును ఆశ్రయించిన ఎన్నికల సంఘం



ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్‌లు, మున్సిపాలిటీల్లో అవసరమైనచోట వార్డుల పునర్విభజనతోపాటు రిజర్వేషన్‌లను ఖరారు చేయడంలో రెండు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. వార్డుల పునర్విభజన, రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోవడాన్ని సవాలు చేస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై జస్టిస్ ఎం.ఎస్.రామచంద్రరావు విచారణ చేపట్టారు. ఎన్నికల సంఘం తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ జులై 2తో 3 నగర పాలక సంస్థలు, 53 పురపాలక సంఘాల పాలకవర్గాల గడువు ముగుస్తోందని.. పాలకవర్గాల గడువు ముగిసేలోగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉందన్నారు. అయితే అవసరమైన పక్షంలో వార్డుల పునర్విభజనతోపాటు రిజర్వేషన్‌లను ప్రభుత్వం ఖరారు చేయాల్సి ఉందన్నారు. మార్చి 14న, మే 4న రాష్ట్ర ప్రభుత్వానికి లేఖలు రాశామని చెప్పారు. వాదనలను విన్న న్యాయమూర్తి తెలంగాణ పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి, కమిషనర్‌లకు నోటీసులు జారీ చేశారు. రెండు వారాల్లో వార్డుల పునర్విభజనతోపాటు రిజర్వేషన్‌ల ఖరారుపై తగిన నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఈ వివరాలను రాష్ట్ర ఎన్నికల సంఘానికి తెలియజేయాలంటూ ఉత్తర్వులు జారీ చేశారు.

Downloaded from Playstore: Todays NewsPaper Telugu

## కేంద్ర మంత్రివర్గ స్వరూపం ఇదీ

| | |
|---|---|
| 1. నరేంద్రమోదీ: | ప్రధానమంత్రి, సిబ్బంది వ్యవహారాలు, ప్రజా ఫిర్యాదులు, పింఛన్ల మంత్రిత్వశాఖ, అణుఇంధనం, అంతరిక్ష విభాగాల బాధ్యతలు చూస్తారు. అన్ని ప్రధానమైన విధాన నిర్ణయాలు, ఏ మంత్రికీ కేటాయించని మంత్రిత్వశాఖలు ఆయన పరిధిలోనే ఉంటాయి. |
| 2. రాజ్‌నాథ్ సింగ్: | రక్షణ శాఖ |
| 3. అమిత్ షా: | హోంశాఖ వ్యవహారాలు |
| 4. నితిన్ జైరాం గడ్కరీ: | రహదారి రవాణా, జాతీయ రహదారులు, సూక్ష్మ-చిన్న-మధ్యతరహా పరిశ్రమల శాఖలు |
| 5. డి.వి. సదానందగౌడ: | ఎరువులు, రసాయనాలు |
| 6. నిర్మలా సీతారామన్: | ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాలు |
| 7. రాంవిలాస్ పాసవాన్: | వినియోగవ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ |
| 8. నరేంద్రసింగ్ తోమర్: | వ్యవసాయం, రైతు సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ |
| 9. రవిశంకర్‌ప్రసాద్: | న్యాయ, జస్టిస్, కమ్యూనికేషన్లు, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ |
| 10. హర్‌సిమ్రత్‌కౌర్ బాదల్: | ఆహారశుద్ధి పరిశ్రమలు |
| 11. థావర్‌చంద్ గహ్లోత్: | సామాజిక న్యాయం, సాధికారత |
| 12. సుబ్రహ్మణ్యం జయ్‌శంకర్: | విదేశీ వ్యవహారాలు |
| 13. రమేష్ పోఖ్రియాల్ నిశాంక్: | మానవ వనరుల అభివృద్ధి |
| 14. అర్జున్‌ముండా: | గిరిజన వ్యవహారాలు |
| 15. స్మృతి జుబిన్ ఇరానీ: | మహిళ, శిశు అభివృద్ధి, జౌళిశాఖ |
| 16. హర్షవర్ధన్: | ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, శాస్త్ర, సాంకేతికం, భూవిజ్ఞానశాస్త్రం |
| 17. ప్రకాశ్ జావడేకర్: | పర్యావరణం, అడవులు, వాతావరణ మార్పులు, సమాచార, ప్రసారశాఖలు |
| 18. పీయూష్‌గోయల్: | రైల్వే, వాణిజ్యం, పరిశ్రమలు |
| 19. ధరేంద్రప్రధాన్: | పెట్రోలియం, సహజవాయువు, ఉక్కు |
| 20. ముఖ్తార్ అబ్బాస్ నక్వీ: | మైనారిటీ వ్యవహారాలు |
| 21. ప్రహ్లాద్ జోషీ: | పార్లమెంటరీ వ్యవహారాలు, బొగ్గు, గనులు |
| 22. మహేంద్రనాథ్ పాండే: | నైపుణ్యాభివృద్ధి, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ |
| 23. అరవింద్ గణపత్ సావంత్: | భారీ పరిశ్రమలు, ప్రభుత్వ రంగ సంస్థలు |
| 24. గిరిరాజ్ సింగ్: | పశుసంవర్ధకం, పాడి పరిశ్రమ, మత్స్య |
| 25. గజేంద్రసింగ్ షెకావత్: | జల్‌శక్తి |

## స్వతంత్ర హోదా సహాయ మంత్రులు

| | |
|---|---|
| 1. సంతోష్ కుమార్ గంగ్వార్: | కార్మిక, ఉపాధి కల్పన |
| 2. రావ్ ఇంద్రజిత్ సింగ్: | గణాంకాలు, కార్యక్రమాల అమలు, ప్రణాళిక |
| 3. శ్రీపాద యశోనాయక్: | ఆయుర్వేద, యోగా, న్యాచురోపతి, యునానీ, సిద్ధ, హోమియోపతి (స్వతంత్ర హోదా), రక్షణశాఖ (సహాయ మంత్రి) |
| 4. జితేంద్రసింగ్: | ఈశాన్యరాష్ట్రాల అభివృద్ధి (స్వతంత్రహోదా), ప్రధానమంత్రి కార్యాలయం, సిబ్బంది వ్యవహారాలు, ప్రజాఫిర్యాదులు, పింఛన్లు, అణుఇంధనం, అంతరిక్షం (సహాయమంత్రి) |
| 5. కిరణ్ రిజిజు: | యువజన వ్యవహారాలు, క్రీడలు (స్వతంత్రహోదా), మైనారిటీ వ్యవహారాలు (సహాయమంత్రి) |
| 6. ప్రహ్లాద్ సింగ్ పటేల్: | సంస్కృతి, పర్యాటకం |
| 7. రాజ్‌కుమార్‌సింగ్: | ఇంధనం, సంప్రదాయేతర ఇంధన వనరులు (స్వతంత్ర హోదా), నైపుణ్యాభివృద్ధి (సహాయమంత్రి) |
| 8. హర్‌దీప్‌సింగ్ పూరీ: | గృహనిర్మాణం, పట్టణాభివృద్ధి వ్యవహారాలు, పౌరవిమానయానం (స్వతంత్రహోదా), వాణిజ్యం, పరిశ్రమలు (సహాయమంత్రి) |
| 9. మన్‌సుఖ్ ఎల్. మాండవ్య: | నౌకాయానం (స్వతంత్రహోదా), ఎరువులు, రసాయనాలు (సహాయమంత్రి) |

## సహాయ మంత్రులు

| | |
|---|---|
| 1. ఫగన్‌సింగ్ కులస్తే: | ఉక్కు |
| 2. అశ్వనీకుమార్ చౌబే: | ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం |
| 3. అర్జున్ రామ్ మేఘ్‌వాల్: | పార్లమెంటరీ వ్యవహారాలు, భారీపరిశ్రమలు, ప్రభుత్వరంగ సంస్థలు |
| 4. జనరల్ (రిటైర్డ్) వీకేసింగ్: | రహదారి రవాణా, జాతీయ రహదారులు |
| 5. కృష్ణపాల్ గుజ్జర్: | సామాజిక న్యాయం, సాధికారత |
| 6. దన్వే రావ్‌సాహెబ్ దాదారావ్: | వినియోగవ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ |
| 7. జి.కిషన్‌రెడ్డి: | హోం |
| 8. పురుషోత్తం రూపాల: | వ్యవసాయం, రైతు సంక్షేమం |
| 9. రామ్‌దాస్ అథావలె: | సామాజిక న్యాయం, సాధికారత |
| 10. సాధ్వీ నిరంజన్ జ్యోతి: | గ్రామీణాభివృద్ధి |
| 11. బాబుల్ సుప్రియో: | పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పులు |
| 12. సంజీవ్‌కుమార్ బాల్యాన్: | పశుసంవర్ధకం, పాడిపరిశ్రమ, మత్స్య |
| 13. ధోత్రే సంజయ్ శ్యామ్‌రావ్: | మావన వనరుల అభివృద్ధి, కమ్యూనికేషన్లు, ఎలక్ట్రానిక్స్, ఐటీ |
| 14. అనురాగ్ ఠాకూర్: | ఆర్థికం, కార్పొరేట్ వ్యవహారాలు |
| 15. అంగడి సురేష్ చన్నబసప్ప: | రైల్వే |
| 16. నిత్యానంద రాయ్: | హోం |
| 17. రతన్ లాల్ కటారియా: | జల్‌శక్తి, సామాజిక న్యాయం, సాధికారత |
| 18. వి.మురళీధరన్: | విదేశాంగ, పార్లమెంటరీ వ్యవహారాలు |
| 19. రేణుకా సింగ్ సరుతా: | గిరిజన వ్యవహారాలు |
| 20. సోం ప్రకాశ్: | వాణిజ్యం, పరిశ్రమలు |
| 21. రామేశ్వర్ తెలి: | ఆహారశుద్ధి పరిశ్రమలు |
| 22. ప్రతాప్‌చంద్ర సారంగి: | సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, పశుసంవర్ధకం, పాడి, మత్స్య |
| 23. కైలాష్ చౌదురి: | వ్యవసాయం, రైతు సంక్షేమం |
| 24. దేబశ్రీ చౌదురి: | మహిళ, శిశు అభివృద్ధి |

# హోంమంత్రి అమిత్ షా

ఈనాడు - దిల్లీ

ఈ ఎన్నికల్లో భాజపా తిరుగులేని శక్తిగా అవతరించడంలో కీలక పాత్ర పోషించిన ఆ పార్టీ అధ్యక్షుడు అమిత్‌షాకు కేంద్ర మంత్రివర్గంలో కీలక స్థానం లభించింది. కేంద్ర మంత్రివర్గంలో ఒక ముఖ్యమైన స్థానంగా భావించే హోం మంత్రిత్వశాఖ బాధ్యతలను మోదీ ఆయనకు అప్పగించారు. ఇదే సమయంలో దేశ భద్రత వ్యవహారాల కేబినెట్ కమిటీని (సీసీఎస్) ప్రధాని పూర్తిగా పునర్వ్యవస్థీకరించారు. గత మంత్రివర్గంలో హోంశాఖను పర్యవేక్షించిన రాజ్‌నాథ్ సింగ్‌కు రక్షణ శాఖను, రక్షణ శాఖను నిర్వహించిన నిర్మలా సీతారామన్‌కు ఆర్థిక శాఖను అప్పగించారు. మరో కీలకమయిన మంత్రిత్వశాఖ విదేశీ వ్యవహారాల పగ్గాలను ఆ శాఖ కార్యదర్శిగా పని చేసిన సుబ్రహ్మణ్యం జయ్‌శంకర్‌కు అప్పగించారు. టాప్4గా చెప్పుకొనే రక్షణ, హోం, ఆర్థిక, విదేశీవ్యవహారాల మంత్రులు సీసీఎస్‌లో సభ్యులుగా ఉంటారు. ఆర్థిక శాఖ బాధ్యతలు చేపడుతున్న రెండో మహిళగా నిర్మలాసీతారామన్ చరిత్రపుటలకెక్కారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 1970లో ఏడాది పాటు ఈ బాధ్యతలు నిర్వర్తించారు.

కేంద్రమంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన వారికి ప్రధానమంత్రి సూచనలమేరకు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ శాఖలు కేటాయించారు. మొత్తం 24 మంది కేబినెట్ మంత్రులు, 9 మంది స్వతంత్ర, 24 మంది సహాయమంత్రులకు బాధ్యతలు కేటాయిస్తూ రాష్ట్రపతిభవన్ శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది.

వ్యవసాయశాఖను నరేంద్రసింగ్ తోమర్‌కు అప్పగించారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖలతోపాటు ఆయన వ్యవసాయశాఖ బాధ్యతలు చూస్తారు. గతంలో అనంతకుమార్ చేతిలో ఉన్న ఎరువులు, రసాయనశాఖ బాధ్యతలను కర్ణాటక నుంచే ప్రాతినిధ్యం వహిస్తున్న డి.వి.సదానందగౌడకు అప్పగించారు. మానవ వనరుల అభివృద్ధిశాఖను ఉత్తరాఖండ్ మాజీ ముఖ్యమంత్రి రమేష్ పోఖ్రియాల్ నిశాంక్‌కు కట్టబెట్టారు. ఇప్పటివరకూ ఈ బాధ్యతలు చూసిన ప్రకాశ్‌జావడేకర్‌కు పర్యావరణ, అటవీ బాధ్యతలతోపాటు సమాచార, ప్రసారశాఖలు అప్పగించారు. ఎన్డీయే-1లో ఆయన కొన్నాళ్లపాటు ఈ బాధ్యతలు చూశారు. పీయూష్ గోయల్‌కు రైల్వే శాఖ యథాతథంగా కొనసాగిస్తూనే కొత్తగా వాణిజ్యశాఖ అప్పగించారు. ఇప్పటివరకూ వాణిజ్య శాఖ చూసిన సురేష్‌ప్రభును తప్పించడంతో ఆ బాధ్యతలను గోయల్‌కు బదలాయించారు. కేంద్ర మంత్రివర్గంలో ఉన్న ఏకైక గిరిజన నేత అర్జున్ ముండాకు అందరూ ఊహించినట్లుగానే గిరిజన వ్యవహారాల బాధ్యతలు ఇచ్చారు. హర్షవర్ధన్‌కు గతంలో తానుచూసిన వైద్యఆరోగ్యశాఖతోపాటు, ప్రస్తుతం తాను నిర్వర్తిస్తున్న శాస్త్ర, సాంకేతిక శాఖ బాధ్యతలను అప్పగించారు. ధర్మేంద్రప్రధాన్‌కు పెట్రోలియంశాఖను యథాతథంగా కొనసాగిస్తూ కొత్తగా ఉక్కుశాఖ బాధ్యతలు ఇచ్చారు. ఇదివరకు ఆయన చేతుల్లో ఉన్న నైపుణ్యాభివృద్ధి శాఖ బాధ్యతలను మహేంద్రనాథ్‌పాండేకి బదలాయించారు. నితిన్‌గడ్కరీకి కొంతమేర కోతపెట్టారు. ఆయన నుంచి జలవనరులు, నౌకాయాన శాఖ బాధ్యతలు తప్పించి గిరిరాజ్‌కిశోర్ చేతుల్లో ఉన్న చిన్న, మధ్యతరహా, సూక్ష్మపరిశ్రమలను కేటాయించారు. జలవనరులశాఖను రాజస్థాన్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న గజేంద్రసింగ్ షెకావత్‌కు అప్పగించారు. శాఖ పేరును జల్‌శక్తిగా మార్చారు. పార్లమెంటరీ వ్యవహారాల బాధ్యతలను కొత్త మంత్రి ప్రహ్లాద్ జోషీకి అప్పగించారు. గతంలో ఈ బాధ్యతలను కర్ణాటక నుంచి ప్రాతినిధ్యం వహించిన అనంత్‌కుమార్ నిర్వర్తించారు. ఆయన మరణం తర్వాత నరేంద్రసింగ్ తోమర్ కొన్నాళ్లపాటు చూశారు. ఇప్పుడు కొత్త మంత్రివర్గంలో ఈ బాధ్యతలను మళ్లీ కర్ణాటక మంత్రికే అప్పగించారు. దీంతోపాటు ఇప్పటివరకూ పీయూష్ గోయల్ చేతుల్లోఉన్న బొగ్గు, గనులశాఖనూ ఈయనకు అదనంగా ఇచ్చారు. కేంద్రంలో కొత్తగా ఏర్పాటుచేసిన పశుసంవర్ధకం, పాడిపరిశ్రమ, మత్స్యశాఖ బాధ్యతలను బిహార్‌కు చెందిన గిరిరాజ్‌సింగ్‌కు అప్పగించారు.

స్వతంత్ర హోదా ఉన్న తొమ్మిది మంది సహాయమంత్రుల్లో ఏడుగురికి పాత శాఖలే కేటాయించారు. సహాయమంత్రి నుంచి స్వతంత్రహోదా పొందిన కిరణ్ రిజిజుకు రాజ్యవర్ధన్‌సింగ్ రాథోడ్ నిర్వర్తించిన యువజన వ్యవహారాలు, క్రీడల బాధ్యతలు అప్పగించారు. దీనికితోడు మైనారిటీ వ్యవహారాల సహాయమంత్రిత్వ బాధ్యతలు కేటాయించారు. కొత్తగా మంత్రివర్గంలో చేరిన ప్రహ్లాద్‌పటేల్‌కు ఇదివరకు మహేశ్‌శర్మ, ఆల్ఫోన్స్ కన్ననానం నిర్వహించిన సాంస్కృతిక, పర్యాటకశాఖ బాధ్యతలు అప్పగించారు. సంతోష్ గంగ్వార్, శ్రీపాద యశోనాయక్, జితేంద్రసింగ్, రాజ్‌కుమార్‌సింగ్, హర్‌దీప్‌సింగ్ పూరిలు పాత బాధ్యతలే యథాతథంగా నిర్వర్తిస్తారు. ఇదివరకు గణాంకాలు, ప్రణాళిక బాధ్యతలు సహాయ మంత్రిగా చూసిన రావ్‌ఇంద్రజిత్ సింగ్ ఇప్పుడు అవే బాధ్యతలు స్వతంత్రహోదాలో కొనసాగిస్తారు. ఇదివరకు నితిన్‌గడ్కరీ చేతిలో ఉన్న నౌకాయానశాఖ బాధ్యతలను మన్‌సుఖ్ ఎల్ మాండవ్యకు స్వతంత్రహోదా కింద అప్పగించారు. గతంలో ఈయన ఇవే బాధ్యతలు సహాయమంత్రిగా చూశారు. 24 మంది సహాయమంత్రుల్లో అశ్వినీకుమార్‌చౌబే, అర్జున్‌రామ్‌మేఘ్‌వాల్, పురుషోత్తం రూపాలా, రామ్‌దాస్ అథావలే, కృష్ణపాల్‌గుజ్జర్, దన్వే రావ్‌సాహెబ్ దాదారావ్‌లకు పాత శాఖలే కేటాయించారు. ఇదివరకు విదేశాంగవ్యవహారాలశాఖ సహాయ మంత్రిగా పనిచేసిన జనరల్ వీకేసింగ్‌కు ఈసారి రహదారులు, రవాణశాఖ బాధ్యతలు అప్పగించారు. సాధ్వి నిరంజన్ జ్యోతిని వినియోగవ్యవహారాల నుంచి గ్రామీణాభివృద్ధిశాఖకు మార్చారు. బాబుల్‌సుప్రియోని భారీ పరిశ్రమలనుంచి పర్యావరణ అటవీశాఖకు బదిలీచేశారు. భాజపా యువ ఎంపీ అనురాగ్‌సింగ్ ఠాకూర్‌కు ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల సహాయమంత్రిత్వశాఖ బాధ్యతలు అప్పగించారు. బిహార్‌కు చెందిన నిత్యానంద్‌రాయ్‌కి హోంశాఖ బాధ్యతలు కేటాయించారు. నరేంద్రసింగ్ తోమర్, రవిశంకర్‌ప్రసాద్, హర్షవర్ధన్, ప్రహ్లాద్‌జోషీలకు ఒకొక్కరికి మూడు మంత్రిత్వశాఖలు అప్పగించారు.

రాహుల్‌గాంధీపై విజయం సాధించిన స్మృతి ఇరానీకి మంచి శాఖలు అప్పగిస్తారని భావించినా ఆమెకు పాతశాఖతోపాటు, కొత్తగా మేనకాగాంధీ నిర్వర్తించిన మహిళాశిశుసంక్షేమ బాధ్యతలు అప్పగించారు. స్వతంత్రహోదా మంత్రుల్లో హర్‌దీప్ సింగ్ పూరీకి పట్టణాభివృద్ధితోపాటు కీలకమైన పౌర విమానాయశాఖ కూడా కేటాయించారు.





మంత్రిమండలి సమావేశం అనంతరం తిరిగి వెళ్తూ అభివాదం చేస్తున్న కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, నితిన్ గడ్కరీ, రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా

## హోంశాఖ సహాయమంత్రిగా కిషన్‌రెడ్డి

తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్‌రెడ్డికి హోంశాఖ సహాయమంత్రిగా బాధ్యతలు అప్పగించారు. శాఖలు మార్చిన కొందరికి గతంలో వారు నిర్వర్తించిన బాధ్యతలు అప్పగించారు. గతంలో ఏ రాష్ట్రం వారికి ఏ మంత్రిత్వశాఖ బాధ్యతలు అప్పగించి ఉంటే ఇప్పుడు కూడా అదే రాష్ట్రానికి చెందినవారికే కేటాయించారు. కేబినెట్ మంత్రుల్లో నితిన్ గడ్కరీ, నరేంద్రసింగ్ తోమర్, రాంవిలాస్ పాసవాన్, రవిశంకర్ ప్రసాద్, హరిసిమ్రత్ కౌర్, థావర్‌చంద్ గహ్లోత్, పీయూష్ గోయల్, ధర్మేంద్ర ప్రధాన్, ముక్తార్ అబ్బాస్ నక్వీలకు పాత బాధ్యతలే మళ్లీ అప్పగించారు. స్మృతి ఇరానీకి ఇదివరకున్న జౌళి శాఖతోపాటు అదనంగా మహిళా, శిశుసంక్షేమ బాధ్యతలు ఇచ్చారు. శివసేన తరఫున గతంలో మంత్రివర్గంలో పనిచేసిన అనంత్‌గీతే స్థానంలో ఇప్పుడు వచ్చిన అరవింద్ సావంత్‌కు పాత భారీపరిశ్రమల శాఖే అప్పగించారు. ఎన్డీయే పక్షాలకు గతంలో ఇచ్చిన శాఖల్లో ఎలాంటి మార్పులు చేయలేదు.

## కేంద్ర జలవనరుల మంత్రిత్వశాఖ పేరు మార్పు

**ఈనాడు, హైదరాబాద్:** కేంద్ర జలవనరుల మంత్రిత్వశాఖ పేరును కేంద్ర ప్రభుత్వం మార్చింది. ఇక నుంచి కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వశాఖగా వ్యవహరిస్తారు. భాజపా ఎన్నికల ప్రణాళికలో కూడా జల్‌శక్తి కింద నదుల అనుసంధానం, తుంపర సేద్యం అమలు, ప్రతి ఇంటికి నల్లా ద్వారా నీటి సరఫరా మొదలైనవి అమలు చేస్తామని ప్రకటించింది. తాజాగా కొత్త ప్రభుత్వం ఏర్పడగానే జలవనరుల మంత్రిత్వశాఖ పేరును మార్చింది. ఆ శాఖ వెబ్‌సైట్‌లోనూ ఈ మేరకు మార్పు చేసింది.

# ప్రతి రైతుకూ రూ.6,000

(మొదటి పేజీ తరువాయి)

దీంతో ఎన్నికల్లో భాజపా ఇచ్చిన ఈ హామీని నెరవేర్చినట్లయింది. పాడి పశువులకు వ్యాధులు ప్రబలకుండా కేంద్రప్రభుత్వ ఖర్చుతోనే వ్యాక్సీన్లు వేయించాలని తీర్మానించింది. ఈ నెల 17 నుంచి జులై 26వరకు పార్లమెంటు సమావేశాలు నిర్వహించాలని, జులై 5న బడ్జెట్ ప్రవేశపెట్టాలని నిర్ణయించింది.

- ఇప్పటివరకూ 2 హెక్టార్ల లోపు ఉన్న రైతులకే పీఎం కిసాన్ సమ్మాన్ యోజన వర్తింపజేస్తున్నారు. ప్రస్తుతం లబ్ధిదారుల సంఖ్య 12.50 కోట్లు. ఇక మీదట రైతులందరికీ వర్తింపజేయడం వల్ల లబ్ధిదారుల సంఖ్య 14.50 కోట్లకు చేరనుంది. వ్యవసాయం చేసే ప్రతి రైతుకూ సంవత్సరానికి రూ. 6వేలు మూడు విడతల్లో అందిస్తారు. అలాగే దీనిపై ప్రభుత్వం చేసే ఖర్చు రూ. 87 వేలకోట్లకు చేరుతుంది. దీనికి నిధుల సమస్య రానీయకుండా బడ్జెట్ నుంచే కేటాయిస్తారు. ఈ పథకంలో కొత్తగా చేరిన రైతులకు పాత బకాయిలు చెల్లించరు. చేరిన నాటినుంచి మాత్రమే వాయిదాలు చెల్లిస్తారు.
- చిన్న, సన్నకారు రైతులకు 60 ఏళ్ల తర్వాత నెలకు రూ.3వేల పింఛను అందించడానికి వీలుగా ప్రధానమంత్రి కిసాన్ పింఛన్ యోజన తీసుకొస్తున్నారు. దీని కింద 18 నుంచి 40 ఏళ్లలోపు రైతులు చేరొచ్చు. ఇందుకోసం వయస్సును బట్టి రోజుకు రూ. 2 నుంచి రూ.7వరకు చెల్లించాల్సి ఉంటుంది. అంతే మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం కూడా జమచేస్తుంది. 60 ఏళ్ల వయస్సు దాటిన తర్వాత నెలకు రూ.3వేలు పింఛను కింద అందిస్తారు. రైతు చనిపోతే ఆయన మీద ఆధారపడ్డ కుటుంబసభ్యులకు అందులో 50% ప్రయోజనం కల్పిస్తారు. దీనివల్ల 12-13 కోట్ల మంది రైతులకు ప్రయోజనం కలుగుతుందని అంచనా. ఇందుకోసం కేంద్రం రూ.10,774.5 కోట్లు కేటాయించనుంది. తొలి దశలో మొదటి మూడేళ్లలో కనీసం 5 కోట్ల మంది చిన్న, సన్నకారు రైతులకు ప్రయోజనం కల్పిస్తారు.
- ఇదే తరహా పింఛను పథకాన్ని జీఎస్‌టీ పరిధిలోకి రాని చిన్న వ్యాపారులకూ వర్తింపజేస్తారు. రూ.1.50 కోట్లలోపు వార్షిక టర్నోవర్ ఉన్న వ్యాపారులందరూ ఈ పథకాన్ని ఉపయోగించుకోవచ్చు. దీనివల్ల వచ్చే మూడేళ్లలో 5 కోట్ల మంది వ్యాపారులు లబ్ధిపొందుతారని అంచనా.
- పశువులను రోగ విముక్తం చేయడానికి కేంద్ర ప్రభుత్వ ఖర్చుతోనే పూర్తిగా వ్యాక్సీన్లు వేయించాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఇదివరకు ఈ ఖర్చును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో భరించాల్సి వచ్చేది. ఇప్పుడు ఆ నిబంధన తీసేసి 100% కేంద్రమే భరించాలన్న నిర్ణయానికొచ్చారు. దీనివల్ల రూ.13వేల కోట్లు ఖర్చవుతుందని అంచనా. అయిదేళ్లలో పశువులను రోగవిముక్తం చేయాలన్నది ప్రభుత్వ సంకల్పం. 30 కోట్ల ఆవులు, ఎద్దులు, గేదెలు, 20కోట్ల మేకలు, గొర్రెలు, కోటి పందులకు వ్యాక్సీన్లు వేస్తారు.
- 17వ లోక్‌సభ తొలి పార్లమెంటు సమావేశాలు జూన్ 17 నుంచి జులై 26 వరకు 40 రోజులు, 30 సిట్టింగ్‌ల్లో నిర్వహించాలని నిర్ణయించారు. తొలి రెండురోజులు సభ్యుల ప్రమాణ స్వీకారాలు ఉంటాయి. 19న స్పీకర్ ఎంపిక ఉంటుంది. 20న రాష్ట్రపతి ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. తర్వాత దానిపై చర్చ జరుగుతుంది. జులై 4న ఆర్థిక సర్వే, జులై 5న బడ్జెట్ ఉంటుంది. 26న సమావేశాలు ముగుస్తాయి.

## 'తుమ్మిళ్ల'లో 3 జలాశయాలు

(మొదటి పేజీ తరువాయి)

కాలువ కింద ఇరవై వేల ఎకరాలు సాగునీరు అందుతోంది. తుమ్మిళ్ల పంపులు, జలాశయాల కింద మిగిలిన ఆయకట్టును స్థిరీకరించనున్నారు. నిల్వ నీటి సామర్థ్యం పెంపు తదితర అంశాలపై ఇప్పటికే క్షేత్రస్థాయిలో ఓ సర్వే సంస్థ అధ్యయనం చేపట్టింది. సమగ్రనివేదిక త్వరలోనే పూర్తికానుంది. ఈ నేపథ్యంలో తాజా ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించి మార్పులకు అనుగుణంగా అనుమతులు తీసుకోవడానికి నీటిపారుదల శాఖ సిద్ధమవుతోంది.




## తృప్తి వాంఛల్లో కాదు!

ఉన్నతమైన ఆలోచనలు, సరళమైన జీవనం అన్న ఆదర్శాన్ని సాధించుకునేందుకు ఎంతోమంది ప్రయత్నిస్తుంటారుగానీ.. తమ వాంఛలు పెంచుకున్న మరుక్షణం ఆ లక్ష్య సాధనకు బారెడు దూరం జరిగి, జారిపడిపోతారు. మనిషికి సంతోషమన్నది వాంఛల్లో కాదు, సంతృప్తిలో ఉంటుంది.

– మహాత్మా గాంధీ

# కిమ్ కిరాతకం

(మొదటి పేజీ తరువాయి)

దక్షిణకొరియాకు చెందిన దినపత్రిక ఒకటి కథనం రాసింది. ఇందులో అమెరికాతో చర్చల కోసం అన్నీతానై వ్యవహరించి, స్వయంగా ప్రైవేటు రైల్లో కిమ్ జోంగ్ ఉన్‌ను తీసుకెళ్లిన ఉత్తర కొరియా రాయబారి కిమ్ హ్యోక్ చోల్ కూడా ఉన్నారు. మిగతా నలుగురు ఉన్నతాధికారుల వివరాలు తెలియరాలేదు. కిమ్‌తో చర్చల సమయంలో 'నో డీల్' అంటూ లేచి వెళ్లిపోతున్న ట్రంప్‌కు తన ప్రత్యామ్నాయ ప్రతిపాదన వివరించి చెప్పడంలో ఒక్క ఆంగ్ల పదం తప్పుగా పలికిన మహిళా దుబాసి షిన్ హై యాంగ్‌ని జైలుకు పంపించాడు. చర్చల సందర్భంగా అమెరికా తరఫున ప్రత్యేక ప్రతినిధిగా స్టీఫెన్ బీగన్, ఉత్తరకొరియా తరఫున చోల్ వ్యవహరించారు. అణ్వాయుధాలు వీడితే ఉత్తరకొరియాపై ఆంక్షలు తొలగిస్తామంటూ కిమ్‌తో ట్రంప్ వియత్నాం రాజధాని హనోయిలో ఈ ఏడాది ఫిబ్రవరిలో చర్చలు జరిపిన సంగతి తెలిసిందే. ఆ చర్చలు విఫలమయ్యాయి. దీంతో సుప్రీం నాయకుడైన కిమ్‌ను అధికారులు మోసగించారని వారిపై అభియోగాలు మోపారు. ఏకపక్ష దర్యాప్తు తరువాత ఐదుగుర్నీ చంపేశారు. దీనిపై అమెరికా విదేశాంగ మంత్రి మైక్ పాంపియో స్పందించారు. దినపత్రిక ప్రచురించిన వివరాలు నిజమో, కాదో తెలుసుకునే ప్రయత్నంలో ఉన్నామన్నారు. ఉత్తరకొరియాలో ప్రక్షాళనలు, మరణశిక్షలపై దక్షిణ కొరియా మీడియాలో వచ్చే వార్తలన్నీ నిజం కాదు. గతంలో కొన్ని తప్పుడు వార్తలు ప్రచురితమైన దాఖలాలున్నాయి.

### ప్రతినిధితో కూలి పనులు

అణ్వాయుధాల విషయమై అమెరికా విదేశాంగ మంత్రి మైక్ పాంపియోతో చర్చలు జరిపిన ఉత్తర కొరియా ప్రతినిధి కిమ్ యోంగ్ చోల్‌ను కూలి పనులు చేసే ప్రభుత్వ శిబిరానికి పంపించాడు. ఈయన కిమ్ అధ్యక్షతన పనిచేసే ఆ దేశ అత్యున్నత సంస్థ "స్టేట్ అఫైర్స్ కమిషన్"లో కమ్యూనిస్టు పార్టీ సీనియర్ సభ్యుడు కావడం గమనార్హం. ఇదే విషయాన్ని ఏప్రిల్‌లో దక్షిణ కొరియా పార్లమెంటరీ నిఘా కమిటీ కూడా వెల్లడించింది.

# అగ్రవర్ణాలకు ఎక్కువ ప్రాతినిధ్యం

- కేంద్ర మంత్రిమండలిలో 32 మంది అగ్ర కులాల వారే

**దిల్లీ:** మోదీ తన మంత్రిమండలిలో పలు కులాలకు ప్రాతినిధ్యం కల్పించడానికి ప్రయత్నించినప్పటికీ అగ్రవర్ణాలకు ఎక్కువ ప్రాతినిధ్యం దక్కింది. మొత్తం 58 మంది మంత్రుల్లో 32 మంది అగ్రవర్ణాల వారే. ఇతర వెనకబడిన వర్గాలకు 13 స్థానాలు దక్కాయి. కేంద్ర కేబినెట్‌లో నితిన్ గడ్కరీ సహా బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన 9 మందికి ప్రాతినిధ్యం లభించింది. ముగ్గురు ఠాకూర్లకు అవకాశం లభించింది. రాజ్‌నాథ్‌సింగ్, గజేంద్రసింగ్, నరేంద్ర సింగ్ తోమర్.. ఠాకూర్ సామాజిక వర్గానికి చెందిన వారు. ఓబీసీ మంత్రుల్లో ప్రధానితోపాటు ధరేంద్ర ప్రధాన్ ముఖ్యమైన వారు. ఆరుగురు షెడ్యూల్డ్ కులాలకు చెందిన వారు కాగా నలుగురు గిరిజన వర్గానికి చెందిన వారు. సిక్కు వర్గానికి రెండు బెర్తులు లభించాయి. హర్‌సిమ్రత్ కౌర్ (అకాలీదళ్), హర్‌దీప్ పూరి(భాజపా) ఆ వర్గానికి చెందిన వారు. ముస్లిం వర్గం నుంచి ఏకైక వ్యక్తి ముఖ్తార్ అబ్బాస్ నక్వీకి అవకాశం లభించింది. యూపీ ముఖ్యమంత్రిగా యోగి ఆదిత్యనాథ్ ఎంపిక పట్ల అభ్యంతరాలున్నప్పటికీ భాజపాకు గట్టిగా మద్దతు ఇచ్చిన బ్రాహ్మణ సామాజిక వర్గానికి సానుకూల సందేశాన్ని పంపించడానికే ఆ వర్గానికి చెందిన 9 మందికి కేబినెట్ హోదా ఇచ్చినట్లు భావిస్తున్నారు.

# గూగుల్‌లో మరిన్ని కొత్త ఫీచర్లు

- వినియోగదారుల సమాచార భద్రతే లక్ష్యం

**దిల్లీ:** వినియోగదారుల సమాచారాన్ని సురక్షితంగా, ఆన్‌లైన్‌లో వారి కార్యకలాపాల వివరాలను గోప్యంగా ఉంచడమే లక్ష్యంగా కొత్త ఫీచర్లు తీసుకొస్తున్నట్లు గూగుల్ ప్రకటించింది. గూగుల్ సేవలు వినియోగించుకుంటున్న వారందరికీ ఒకే రకమైన సమాచార భద్రత కల్పించడం తమ లక్ష్యమని వెల్లడించింది. 'గూగుల్ ఉత్పత్తులు, సేవలను వినియోగించుకుంటున్నవారి సమాచార గోప్యతకు మేం ప్రాధాన్యమిస్తాం. ఇందుకోసం సెట్టింగ్స్, కంట్రోల్స్‌ను ఎప్పటికప్పుడు నవీకరిస్తాం. తాజాగా గూగుల్ ఉత్పత్తులు, సేవలన్నింటినీ ఒకే ట్యాప్‌తో అందుకునే అవకాశం కల్పించాం. రహస్య శోధన (ఇన్‌కాగ్నిటో మోడ్) ఫీచర్‌ను గూగుల్ సెర్చ్, మ్యాప్స్‌కూ విస్తరించాం. థర్డ్ పార్టీ డెవలపర్స్ వినియోగదారుల సమాచారాన్ని ఇతరులతో పంచుకుంటున్నారని గుర్తించాం. దీన్ని నియంత్రించడానికి వారందరినీ గోప్యత విధానాన్ని ప్రకటించాలని సూచించాం. అంతేకాదు క్రోమ్ ఎక్స్‌టెన్షన్ డెవలపర్స్ కూడా వినియోగదారుల భద్రతను కాపాడేలా అదనపు మార్పులు చేశాం' అని గూగుల్ చీఫ్ ప్రైవసీ అధికారి కీత్ ఎన్‌రైట్ విలేకరులతో చెప్పారు.

# పొలానికి బలం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ రాష్ట్రం ఏర్పడేనాటికి లక్షల సంఖ్యలో దరఖాస్తులు కరెంటు కనెక్షన్ కోసం పెండింగ్‌లో ఉండగా వాటిని వేగంగా ఇస్తూ వచ్చారు. కొత్త కనెక్షన్ ఇవ్వడానికి ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ తీగలు వంటి వాటికి సగటున రూ.70 వేల వరకు డిస్కం భరిస్తోంది. అంతకుమించి ఖర్చయితే రైతు సొంతంగా భరించాలి. 2017 వరకు డిస్కం భరించే వ్యయం రూ.50 వేల వరకే ఉండేది. కానీ విద్యుత్ సామగ్రి ధరలు పెరిగాయని ఈ పరిమితిని రూ.70 వేల వరకు పెంచారు. ట్రాన్స్‌ఫార్మర్ బోరుకు దగ్గరలో ఉంటే రూ.40 వేలను డిస్కం భరిస్తుంది. ఒకవేళ అది దగ్గరలో లేకపోతే రూ.70 వేల దాకా ఇస్తుంది. గత ఐదేళ్లలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడానికే రూ. 2500 కోట్లకు పైగా డిస్కంలు వెచ్చించాయి. వ్యవసాయానికి ప్రభుత్వం ఉచితంగా కరెంటు ఇస్తున్నందున బోర్ల తవ్వకాలు, కరెంటు కనెక్షన్‌కు వచ్చే దరఖాస్తుల సంఖ్య పెరుగుతున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు.

### సౌరవిద్యుత్‌కిస్తే...

వ్యవసాయ బోరుకు వినియోగించే 5 అశ్వికశక్తి(హెచ్‌పీ) కరెంటు మోటారు కోసం ఐదు కిలోవాట్ల సౌరవిద్యుత్ ఫలకాల ఏర్పాటుకు రూ.2 లక్షల వరకు ఖర్చవుతుందని రాష్ట్ర పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ(టీఎస్ రెడ్కో) వర్గాలు తెలిపాయి. ఇందులో 30 శాతం కేంద్రం రాయితీగా ఇస్తోంది. అంటే మిగిలిన **రూ.1.40** లక్షలను రైతు భరించాలి. వ్యవసాయ బోరుకు సాధారణ కరెంటు కనెక్షన్ ఇవ్వడానికి డిస్కం ప్రస్తుతం వెచ్చిస్తున్న రూ.70 వేల ఖర్చును కూడా సౌరవిద్యుత్ ఏర్పాటుకిస్తే మిగిలిన రూ.70 వేలను రైతు భరించాలి. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం మరికొంత రాయితీ ఇస్తే వ్యవసాయ బోరుకు సౌరవిద్యుత్ పెట్టుకునేందుకు రైతులు ముందుకొస్తారని రెడ్కో అంచనా. ఒకసారి సౌరవిద్యుత్ ఏర్పాటు చేస్తే పదేళ్లలోగా దానికి పెట్టిన ఖర్చు మేర కరెంటు బిల్లు ప్రభుత్వానికి ఆదా అవుతుంది. ఆ తర్వాత సదరు బోరుకు సౌరవిద్యుత్ ఉచితంగా అందుతుందని, ప్రభుత్వానికి విద్యుత్‌కిచ్చే రాయితీ మిగులుతుందని రెడ్కో అధికారి ఒకరు తెలిపారు. గతేడాది వ్యవసాయ విద్యుత్ రాయితీ కింద రూ. 5 వేల కోట్లను ప్రభుత్వం ఇచ్చింది. ఈ ఏడాది ఇంకా ఎక్కువ ఇవ్వాల్సి ఉంటుందని డిస్కంల అంచనా. పంటల సాగు సమయంలో వ్యవసాయానికి విద్యుత్ డిమాండ్ గరిష్ఠంగా ఒక్కోరోజు 3 వేల మెగావాట్లను దాటుతోంది.

## గ్రహం అనుగ్రహం

1-6-2019 శనివారం

శ్రీ వికారి నామ సం॥రం॥ ఉత్తరాయణం
వసంత ఋతువు; వైశాఖ మాసం; బహుళ పక్షం
త్రయోదశి: సా. 4.08 తదుపరి చతుర్దశి
భరణి నక్షత్రం: రా. 12.11 తదుపరి కృత్తిక
అమృతఘడియలు: రా. 7.10 నుంచి 8.50 వరకు
వర్జ్యం: ఉ. 9.09 నుంచి 10.49 వరకు
దుర్ముహూర్తం: ఉ. 5.28 నుంచి 7.11 వరకు
రాహుకాలం: ఉ. 9.00 నుంచి 10.30 వరకు
సూర్యోదయం: ఉ.5-28; సూర్యాస్తమయం: సా.6.24
మాస శివరాత్రి, శనిత్రయోదశి

## ఎండాకాలం

| ప్రాంతం | గరిష్ఠ | కనిష్ఠ |
|---|---|---|
| కరీంనగర్ | 45.0 | 29.5 |
| మెదక్ | 44.7 | 27.7 |
| నల్గొండ | 44.6 | 26.8 |
| ఖమ్మం | 44.0 | 32.0 |
| సూర్యాపేట | 44.0 | 31.0 |
| రామగుండం | 44.0 | 30.8 |
| ఆదిలాబాద్ | 43.8 | 31.2 |
| నిజామాబాద్ | 42.3 | 32.7 |
| మహబూబ్‌నగర్ | 41.4 | 29.1 |
| హైదరాబాద్ | 41.2 | 30.0 |

Downloaded from Playstore: Todays NewsPaper Telugu

# బాలురూ సమిధలే..!

- రాష్ట్రంలో వారిపైనా లైంగిక అఘాయిత్యాలు
- ప్రబుద్ధుల్లో 90 శాతానికి పైగా సుపరిచితులే



హైదరాబాద్ శివారు జల్‌పల్లి వాది-ఎ-ముస్తఫా కాలనీకి చెందిన బాలుడు(7) ఇటీవల రాత్రి తొమ్మిది గంటల సమయంలో ఇంటికి సమీపంలోని దుకాణంలో సాఫ్ట్‌డ్రింక్ కొనేందుకు వెళ్లాడు. ఒంటరిగా వెళుతున్న బాలుడిని గమనించిన ఒమర్ బిన్ హసన్ (25) మభ్యపెట్టి నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లాడు. దుస్తులు విప్పి లైంగిక చర్యలకు దిగడంతో బాలుడు గట్టిగా కేకలు పెట్టాడు. ఓ మహిళ అటుగా రావడంతో హసన్ దొరికిపోతానేమోననే భయంతో బాలుడి తలను బండరాయికేసి మోది చంపేసి పారిపోయాడు.

హైదరాబాద్‌లోని ఒక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు అక్కడి బాలురపై లైంగికదాడికి యత్నించాడు. పిల్లలు పాఠశాలకు వెళ్లబోమని చెబితే.. తల్లిదండ్రులు వివరాలు అడగ్గా జరిగిన సంఘటన గురించి వివరించారు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఆ ఉపాధ్యాయుడిని అరెస్టు చేశారు.

ఈనాడు - హైదరాబాద్

జల్‌పల్లిలో బాలుడు... తాజాగా హాజీపూర్ ఘటనలో బాలికలు కామాంధుల చేతుల్లో బలయ్యారు. చాలాచోట్ల కుటుంబ సభ్యులు లేదా దగ్గరి సన్నిహితులే ఈ చర్యలకు దిగుతున్నారు. ప్రబుద్ధుల్లో 90 శాతానికి పైగా సుపరిచితులే.

## ఏడాదిలోనే 1093 కేసులు

రాష్ట్రంలో సగటున ప్రతిరోజూ ముగ్గురు చిన్నారులపై దాడులు జరుగుతున్నాయి. పోలీసు రికార్డుల ప్రకారం బాధిత బాలబాలికలకు సంబంధించి నమోదైన కేసులివి. ఇక కేసుల వరకు రాని ఘటనలు ఎన్నో ఉన్నాయి. ఏడాదిలోనే పోక్సో(ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ అఫెన్సెస్) చట్టం కింద 1093 కేసులు నమోదయ్యాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. చిన్నారులను దగ్గరకు తీసుకున్నట్లు నటిస్తూ లైంగిక దాడికి యత్నించే ఘటనలు పెరుగుతున్నాయి. బహుమతులు ఇస్తామని, చాక్లెట్లు కొనిస్తామని మాయమాటలు చెబుతూ అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. ఇటీవల హైదరాబాద్‌లో బాలురపై లైంగిక దాడుల కేసులు అధికంగా నమోదవుతున్నాయి. బాధితులు 30 మందికి పైగా ఉన్నట్లు సమాచారం. ఇలాంటి కేసుల్లో విచారణ ఆలస్యమవుతోంది. మరోపక్క బాధిత బాలికల పునరావాసానికి ప్రభుత్వమిస్తున్న ఆర్థిక సహాయం మాదిరి బాలుర విషయంలో ఇప్పటికీ స్పష్టమైన విధివిధానాలు లేవు. జీవో 28 సవరణ జరిగితే వేగంగా పూర్తి సహాయం అందించేందుకు వీలుంటుంది.

## అవగాహనకు కార్యాచరణ

సాధారణంగా లైంగిక వేధింపులకు గురైన చిన్నారులను గుర్తించే విషయంపై తల్లిదండ్రులు ముందుగా అవగాహన పెంచుకోవాల్సిన అవసరముంది. ఈ మేరకు శిశు సంక్షేమశాఖ నగరాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ అవగాహన కార్యక్రమాలకు కార్యాచరణ రూపొందించింది. దాడులకు గురైన చిన్నారుల్లో ఆకస్మిక మార్పులు చోటు చేసుకుంటాయని, తీవ్ర ఒత్తిడికి గురవుతారని మానసిక వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. పిల్లల ప్రవర్తనలో మార్పులు గమనిస్తే తల్లిదండ్రులు చేరదీసి విషయం తెలుసుకోవాలని పిల్లల మానసిక వైద్య నిపుణురాలు డా.సంహిత శర్మ సూచించారు.




## నోరు విప్పలేకపోతున్నారు

బాలికలపై లైంగిక వేధింపులు, దాడులు జరిగితే వెంటనే విషయం తెలుస్తోంది. కాని బాలురపై దాడులు పెరుగుతున్నాయి. తమపై దాడులు జరిగినా నోరు విప్పడం లేదు. ఎవరికి చెప్పాలో తెలియడం లేదు. - శిశు సంక్షేమ వర్గాలు

## ఆడపిల్లలా ఏడుస్తున్నావేంటని గద్దిస్తున్నారు

లైంగిక బాధితుల్లో బాలికలతో సమానంగా బాలురు ఉంటున్నారు. బాలురు ఎవరైనా ఏడ్వడం మొదలు పెట్టగానే ఇళ్లలో ఆడపిల్లలా ఏడుస్తున్నావేంటని గద్దిస్తారు. దీంతో ఆ బాలుడు ఏ విషయాన్ని చెప్పడం లేదు.

- పోక్సో చట్టం అమలుపై పనిచేస్తున్న ఒక అధికారి వెల్లడి

# తెలంగాణకు రూ.3480 కోట్లు

- రైతులందరికీ ఇస్తే వచ్చే సొమ్ము ఇది
- మొత్తం 58 లక్షల మంది అన్నదాతలు
- కొత్త పాసుపుస్తకాలు అందిన వారు 54.60 లక్షలు
- వీరికే ఇస్తే వచ్చేది రూ.3276 కోట్లు
- 'పీఎం-కిసాన్'పై రాష్ట్ర వ్యవసాయశాఖ అంచనా

**ఈనాడు, హైదరాబాద్:** పీఎం కిసాన్ పథకం కింద ప్రతి రైతుకు రూ.6 వేల చొప్పున ఇస్తే తెలంగాణకు రూ.3480 కోట్లు కేంద్రం నుంచి వస్తాయని రాష్ట్ర వ్యవసాయశాఖ తాజా అంచనా. ఈ పథకాన్ని గత డిసెంబరులో 2 హెక్టార్లలోపు భూమి ఉన్న రైతులకే కేంద్రం అమలుచేసింది. అప్పుడు తెలంగాణలో 25 లక్షల మందికి ఈ పథకం వర్తించింది. కానీ ప్రస్తుత ఏడాదిలో 2 హెక్టార్ల పరిమితి తొలగించి, ఎంత భూమి ఉన్నా... రైతులందరికీ రూ.6 వేలు ఇవ్వాలని కేంద్ర మంత్రివర్గం శుక్రవారం నిర్ణయించింది. తెలంగాణలో మొత్తం 58 లక్షల మంది రైతులున్నారు. వీరందరి బ్యాంకు ఖాతాల్లో రూ.6 వేల చొప్పున కేంద్రం వేస్తే రూ.3480 కోట్లు వస్తాయి. రూ.6 వేలను ఒకేసారి కాకుండా ప్రతి 4 నెలలకోమారు రూ.2 వేల చొప్పున కేంద్రం నేరుగా రైతు ఖాతాలో మూడు దఫాలుగా జమ చేయనుంది. మొత్తమ్మీద ఆర్థిక సంవత్సరం ముగిసే లోగా అంటే 2020 మార్చికల్లా రూ.6 వేలు రైతు ఖాతాలో వేస్తారు. మరోవైపు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు పథకం కింద ప్రస్తుత ఖరీఫ్(వానాకాలం) సీజన్ నుంచి ఎకరానికి రూ.5 వేల చొప్పున రైతు ఖాతాలో జమచేయాలని నిర్ణయించింది. ఈ సొమ్మును మరికొద్దిరోజుల్లో అన్నదాతల ఖాతాల్లో జమ చేయడం ప్రారంభిస్తామని వ్యవసాయశాఖ వర్గాలు తెలిపాయి. రైతు బంధు సొమ్ము జమ చేయడానికి కొత్త పట్టాదారు పాసు పుస్తకాలున్నవారి వివరాలన్నీ వ్యవసాయ శాఖ తీసుకుంది. మొత్తం 58 లక్షల మందిలో 54.60 లక్షల మంది రైతులకు కొత్త పాసు పుస్తకాలు ఇచ్చినట్లు రెవెన్యూ శాఖ వ్యవసాయశాఖకు తెలిపింది. వీరి బ్యాంకు ఖాతాల వివరాలే అందుబాటులో ఉన్నందున వీరికే రైతుబంధు సొమ్ము జమ చేయడానికి వ్యవసాయశాఖ ఏర్పాట్లు చేస్తోంది. ఒకవేళ పీఎం-కిసాన్ పథకం కింద సైతం వీరి ఖాతాలనే కేంద్రానికి పంపితే తెలంగాణకు వచ్చే సొమ్ము రూ.3276 కోట్లే ఉంటుంది. మిగిలిన రైతుల విషయంలో ఏం చేస్తారనేది కొద్దిరోజుల్లో తెలుస్తుంది.

### రైతుబంధులో కలుపుతారా...

రైతుబంధు పథకం కింద ప్రస్తుత ఖరీఫ్‌లో రూ.7 వేల కోట్ల వరకు రైతుల ఖాతాల్లో వేయాల్సి ఉంటుంది. వచ్చే అక్టోబరు నుంచి యాసంగిలో మరో రూ.7 వేల కోట్లు వేయాలి. ఈ నిధులను రాష్ట్ర ప్రభుత్వం భరించాలి. ఈ నేపథ్యంలో పీఎం-కిసాన్ కింద రైతుకు ఇచ్చే రూ.6 వేలను మినహాయించి మిగిలినవి రైతుబంధులో ఇస్తే రూ.3480 కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి ఆదా అవుతాయి. ఒకవేళ పీఎం-కిసాన్‌తో సంబంధం లేకుండా గతేడాది మాదిరిగానే రైతుబంధు సొమ్ము యథాతథంగా మొత్తం ఇచ్చేస్తారా అనే దానిపై రాష్ట్ర ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదు. పీఎం-కిసాన్ కింద రైతులందరికీ సాయం చేయాలని కేంద్రం శుక్రవారమే నిర్ణయించినందున దీనిని రైతుబంధులో కలపాలా వద్దా అనే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయని అధికార వర్గాలు తెలిపాయి.

# ఉయ్యాలే ఉరితాడై..

## ఆడుకుంటున్న పదేళ్ల చిన్నారి మెడకు బిగిసిన చీర


ఆనంద్

**జడ్చర్ల గ్రామీణం, న్యూస్‌టుడే:** ఇంట్లో చీరతో వేసిన ఉయ్యాలలో ఊగుతూ సరదాగా ఆడుకుంటున్న ఓ బాలుడు.. అది మెడకు బిగుసుకుపోయి ఊపిరాడక ప్రాణాలు కోల్పోయాడు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం గంగాపూర్‌లోని ఈ దుర్ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. గ్రామానికి చెందిన జంపాల కుమార్, అనిత దంపతుల కుమారుడు ఆనంద్ (10) గురువారం మధ్యాహ్నం- చంటి పిల్లల కోసం ఇంట్లో వేసిన ఉయ్యాలలో ఆడుతూ, చీర చుట్టూ తిరిగి బిగియడంతో ఊపిరందక తల్లడిల్లాడు. పక్క గదిలో ఉన్న కుటుంబసభ్యులు గుర్తించి అతడిని బాదేపల్లి ఆసుపత్రికి చేర్చారు. పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్ నిలోఫర్ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స చేసినా ఫలితం లేకపోయింది. ఉస్మానియా ఆసుపత్రిలో శవపరీక్ష దరిమిలా, శుక్రవారం రాత్రికి మృతదేహం స్వగ్రామానికి చేరుకొంది.

# కార్మికుల ఆరోగ్యంపై అప్రమత్తత అవసరం

- కార్మికశాఖ ముఖ్య కార్యదర్శి శశాంక్ గోయల్

**ఈనాడు, హైదరాబాద్:** క్రిమి సంహారక మందుల తయారీ సంస్థల్లో కార్మికుల ఆరోగ్యం పట్ల యాజమాన్యాలు అప్రమత్తంగా ఉండాలని కార్మిక శాఖ ముఖ్య కార్యదర్శి శశాంక్ గోయల్ సూచించారు. కార్మికులు ఆరోగ్యంగా లేని పక్షంలో కర్మాగారాల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని, తద్వారా మానవ వనరులు, ఆస్తులను పోగొట్టుకోవడంతో పాటు న్యాయపరమైన సమస్యలు తలెత్తుతాయని హెచ్చరించారు. శుక్రవారమిక్కడ కర్మాగారాల విభాగం, జాతీయ భద్రత మండలి తెలంగాణ శాఖ, పురుగుమందుల తయారీ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో 'క్రిమి సంహారక మందుల తయారీ-కార్మికుల వృత్తిపరమైన ఆరోగ్యం, భద్రత' అనే అంశంపై జరిగిన శిక్షణ సదస్సులో శశాంక్ గోయల్ ప్రసంగించారు. కర్మాగారాల్లో ప్రమాదాలు జరగకుండా యాజమాన్యాలు, కార్మికులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. పనివేళల్లో కార్మికులు తమ భద్రతకు అవసరమైన తొడుగులు, దుస్తులు ధరించాలని కర్మాగారాల విభాగం సంచాలకులు బి.రాజగోపాలరావు మార్గదర్శనం చేశారు. కార్యక్రమంలో కర్మాగారాల శాఖ సంగారెడ్డి జిల్లా డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఎం.ప్రవీణ్‌కుమార్, క్రాప్ కేర్ కెమికల్స్ తయారీదారుల సంఘం కార్యదర్శి వై.నాయుడమ్మ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న కర్మాగారాల విభాగం సంచాలకులు బి.రాజగోపాలరావు, కార్మిక శాఖ ముఖ్య కార్యదర్శి శశాంక్ గోయల్, వై.నాయుడమ్మ

# భారీగా నకిలీ పత్తి విత్తనాలు పట్టివేత

**గట్టు, ధరూర్, న్యూస్‌టుడే:** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో శుక్రవారం 13.05 క్వింటాళ్ల అనుమతి లేని నకిలీ విత్తనాలను పట్టుకున్నారు. టాస్క్‌ఫోర్స్ బృందాల తనిఖీల్లో జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం లింగాపురంలో 8 క్వింటాళ్లు, ఇదే జిల్లాలోని ధరూర్ మండలం మార్లబీడులో 4 క్వింటాళ్లు, నారాయణపేట జిల్లా ఊట్కూరు మండలం ఎర్గాట్‌పల్లిలో 1.5 క్వింటాళ్ల చొప్పున పట్టుకున్నట్లు ఆయా జిల్లాల అధికారులు తెలిపారు. నకిలీ పత్తి విత్తనాలతో ఏటా రైతులు తీవ్రంగా నష్టపోతుండటంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేకంగా దృష్టిసారించారు. నిషేధిత బీటీ-3 విత్తనాలు సాగయ్యే అవకాశం ఉండటంతో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు.

# 225 ఆసుపత్రులకు 'కాయకల్ప' పురస్కారాలు

**ఈనాడు, హైదరాబాద్:** సర్కారు ఆసుపత్రుల్లో స్వచ్ఛతను పెంపొందించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం 'కాయకల్ప' పేరిట రూపొందించిన పథకం కింద ఈ ఏడాది తెలంగాణలో 225 సర్కారు ఆసుపత్రులకు పురస్కారాలు దక్కాయి. ఈ పథకం కింద జిల్లా, ప్రాంతీయ, సామాజిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలనే నాలుగు విభాగాలకు పురస్కారాలు ఇస్తారు. జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిస్తే నగదు పారితోషికంగా రూ.50 లక్షలు, రెండో స్థానానికి రూ.10 లక్షలు, ప్రోత్సాహక బహుమతిగా రూ.3 లక్షలు అందజేస్తారు. అలాగే ప్రాంతీయ ఆసుపత్రుల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలకు రూ.20 లక్షలు, రూ.15 లక్షల చొప్పున, ప్రోత్సాహకానికి రూ.3 లక్షలు ఇస్తారు. సామాజిక ఆరోగ్య కేంద్ర స్థాయిలో మొదటి, ద్వితీయ స్థానాలకు రూ.15 లక్షల చొప్పున, ప్రోత్సాహక బహుమతిగా రూ.లక్ష అందజేస్తారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉత్తమ ఆసుపత్రికి రూ.2 లక్షలు అందిస్తారు. ఈ నిధుల్లో 25 శాతం సిబ్బందికి వ్యక్తిగత ప్రోత్సాహకంగా, 75 శాతం సొమ్మును ఆసుపత్రి అభివృద్ధికి ఖర్చు చేస్తారు.

### కామారెడ్డి ప్రథమం

జిల్లా విభాగంలో 89.80 శాతం మార్కులతో కామారెడ్డి జిల్లా ఆసుపత్రి, ప్రాంతీయ విభాగంలో భద్రాచలం ఆసుపత్రి(92.80 శాతం), సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో పాల్వంచ(77.10 శాతం) తొలి స్థానాలు దక్కించుకున్నాయి. 48 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉత్తమ స్వచ్ఛ పురస్కారాలు సొంతం చేసుకోగా, 166 పీహెచ్‌సీలకు ప్రోత్సాహక పురస్కారాలు(రూ.50 వేల చొప్పున ఇస్తారు) దక్కాయి. జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆరోగ్య కుటుంబ సంక్షేమ కమిషనర్ కార్యాలయంలో జరిగే కార్యక్రమంలో పురస్కారాలను అందజేయనున్నారు.

# గుండెకు మేలు.. నిల్వ సమయం అధికం

- కొత్త రకం వేరుసెనగ వంగడాల అభివృద్ధి
- ఇక్రిశాట్, ఐసీఏఆర్‌ల సంయుక్త పరిశోధన



శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన గిర్నార్-4 రకం వేరుసెనగ పంట

**ఈనాడు, సంగారెడ్డి:** ఆరోగ్యానికి మేలు చేసే సరికొత్త వేరుసెనగ వంగడాలను శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. అంతర్జాతీయ మెట్ట పంటల పరిశోధనా సంస్థ(ఇక్రిశాట్), భారత వ్యవసాయ పరిశోధన మండలి(ఐసీఏఆర్) సంయుక్తంగా ఎనిమిదేళ్ల పాటు కృషి చేసి, వాణిజ్యపరంగా వీటిని అందుబాటులోకి తేనున్నాయి. దేశంలోని రైతులు సాగు చేసేందుకు అనువుగా వీటిని విపణిలోకి విడుదల చేసేందుకు అంతా సిద్ధమైంది. ఈ నూతన వంగడాల్లో 80 శాతం మేర ఓలిక్ ఆమ్లం ఉంటుంది. వీటి గింజలతో తీసిన నూనెతో తయారుచేసిన ఆహార పదార్థాలను తింటే గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం తగ్గుతుందని శాస్త్రవేత్తలు వివరిస్తున్నారు. ఈ మేరకు వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సాధారణంగా మనం ఇప్పుడు పండిస్తున్న వేరుసెనగ రకాల్లో ఓలిక్ ఆమ్లం 40-50 శాతం వరకు మాత్రమే ఉంటుంది. త్వరలో అందుబాటులోకి రానున్న గిర్నార్-4(ఐసీజీవీ 15083), గిర్నార్-5(ఐసీజీవీ 15090) రకాల్లో ఇది 80 శాతం వరకు ఉంటుంది. శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను ఓలిక్ యాసిడ్ తగ్గిస్తుంది. అదే సమయంలో గుండెకు మేలు చేసే మంచి కొలెస్ట్రాల్ స్థాయి తగినంత ఉండేలా చూస్తుంది. మే 25 నుంచి 27వ తేదీ వరకు వేరుసెనగ పంటకు సంబంధించి నిర్వహించిన వార్షిక కార్యశాలలో 'వెరైటీ ఐడెంటిఫికేషన్ కమిటీ' ఈ రెండు రకాల వంగడాల్లో 80 శాతం ఓలిక్ ఆమ్లం ఉన్నట్లు గుర్తించిందని ఐసీఏఆర్‌లోని వేరుసెనగ పరిశోధన డైరెక్టరేట్ సంచాలకుడు డాక్టర్ రాధాక్రిష్ణన్ వివరించారు. ఈ వంగడాలతో పండించిన వేరుసెనగ నుంచి వచ్చే నూనెతో తయారు చేసే పదార్థాలు ఆరోగ్యానికి మేలు చేయడంతోపాటు ఎక్కువ కాలం నిల్వ ఉంటాయని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. వీటిలో అధికంగా ఉండే ఓలిక్ ఆమ్లం ఆక్సీకరణ వేగాన్ని అడ్డుకోవటమే ఇందుకు కారణం. ఇతర వంగడాలతో పోల్చిచూసినప్పుడు దిగుబడి కూడా అధికంగా వస్తుందని శాస్త్రవేత్తలు వివరిస్తున్నారు. గిర్నార్-4, గిర్నార్-5 రకాలు మామూలు వాటికంటే వరుసగా 42, 46 శాతం అధికంగా దిగుబడి ఇస్తాయంటున్నారు. అమెరికా, ఆస్ట్రేలియా, అర్జెంటీనాల్లో ఓలిక్ ఆమ్లం ఎక్కువగా ఉండే వంగడాల సాగుతో ఎగుమతులు పెరిగినట్లు ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ పీటర్ కార్‌బెర్రీ వివరించారు. నిల్వ సమయం అధికంగా ఉండటం, ఆరోగ్యపరమైన ప్రయోజనాలూ ఉండటంతో పండించే రైతుల నుంచి అమ్మకందారులు, వినియోగదారులు.. ఇలా అందరికీ ఈ వంగడాలు లబ్ధి చేకూరుస్తాయని ఇక్రిశాట్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ కిరణ్ శర్మ పేర్కొన్నారు.

# సిబ్బంది నిర్లక్ష్యానికి నిండుప్రాణం బలి


విద్యుత్ స్తంభంపై కార్మికుడు రాములు మృతదేహం

- నర్వ గ్రామంలో హృదయ విదారక ఘటన

**న్యూస్‌టుడే, నర్వ:** విద్యుత్‌శాఖ సిబ్బందిలో కొంతమంది నిర్లక్ష్యం ఫలితంగా..శుక్రవారం నారాయణపేట జిల్లా నర్వకు చెందిన కార్మికుడు రాములు(39) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. విద్యుదాఘాతానికి బలైన ఆయన మృతదేహం గ్రామంలోని విద్యుత్ స్తంభానికి వేలాడుతుండటం తీవ్ర సంచలనం రేకెత్తించింది. మండల కేంద్రంలో లైన్‌మెన్ నర్సింహులు వద్ద ఆయన రెండేళ్లుగా పనిచేస్తున్నారు. శివారులోని పొలంలో స్తంభానికి జంపర్లు తెగి వారం గడిచిపోవడంతో, ఉదయమే రాములును తీసుకొని నర్సింహులు వెళ్లారు. విద్యుత్ ఉపకేంద్రంలో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందిని లైన్‌కట్ (ఎల్‌సీ) కావాలని కోరగా, 10.20 నిమిషాలకు ఇచ్చారు. అదే సమయంలో లంకాల ఫీడర్ కింద ఏదో కరెంటు సమస్య ఏర్పడితే, అక్కడా ఎల్‌సీ ఇచ్చేశారు. సరిగ్గా అప్పుడే స్తంభం పైన ఉన్న రాములు..కాసేపటికే విద్యుత్ సరఫరా కావడంతో మృత్యువాత పడ్డారు. సంఘటన అనంతరం విద్యుత్ శాఖ సిబ్బంది పత్తా లేకుండాపోయారు. మధ్యాహ్నం 3గంటలకు ఆ శాఖ డీఈతో పాటు మరికల్ సీఐ ఇఫ్తెకార్ అహ్మద్ వచ్చి సమీప ఠాణాల నుంచి పోలీసులను రప్పించి గ్రామంలో మోహరించారు.



Downloaded from Playstore: Todays NewsPaper Telugu

# ఈనాడు

## మాయదారి వైద్యం

దాదాపు మూడేళ్లక్రితం, భారత వైద్యరంగం దుస్థితిపై ప్రపంచ ఆరోగ్య సంస్థ కొన్ని దిగ్భ్రాంతకర వాస్తవాలు వెల్లడించింది. ఇండియాలో అలోపతీ డాక్టర్లుగా చలామణీ అవుతున్నవారిలో 31శాతం కేవలం మాధ్యమిక విద్య అభ్యసించినవారేనని, ఎకాయెకి 57శాతానికి ఎటువంటి వైద్యపరమైన ప్రామాణిక అర్హతలూ లేవన్న నాటి అధ్యయన వివరాలు గగ్గోలు పుట్టించాయి. గ్రామీణ ప్రాంతాల్లోనైతే 19శాతంలోపు అలోపతీ వైద్యులే వృత్తిపరమైన నైపుణ్యం కలిగినవారన్న నివేదికను అబద్ధాల పుట్టగా కేంద్రం నిరుడు లోక్‌సభలో తోసిపుచ్చింది. దేశంలో ఇప్పటికీ అయోగ్య వైద్యసిబ్బంది ఉనికికి ఢోకా లేనేలేదని బ్రిటిష్ మెడికల్ జర్నల్ తాజా కథనం చాటుతోంది. భారత ప్రజారోగ్య సంస్థ(ఐఐపీహెచ్), పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ (పీహెచ్ఎఫ్ఐ) పరిశోధకులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి ఇంటింటా సేకరించిన సమాచారాన్ని, కేంద్ర ఆరోగ్య నిఘా బ్యూరో (సీబీహెచ్ఐ) సమీక్షాంశాల్ని క్రోడీకరించగా నిగ్గుతేలిన వివరాలివి. డాక్టర్లు, నర్సులు, మంత్రసానులు, ఇతర పారామెడికల్ సిబ్బంది అందరినీ కలిపి లెక్కిస్తే 54శాతందాకా సరైన అర్హతలు లేనివారేనంటున్న సరికొత్త అధ్యయనం- మరో భిన్నకోణాన్నీ ఆవిష్కరించింది. దేశంలో మొత్తం 38 లక్షల మేర ఆరోగ్య సిబ్బంది ఉన్నట్లు గణాంకాలు సూచిస్తున్నా, యథార్థ పరిస్థితి వేరే. తాము వృత్తిపర సేవలందిస్తున్నట్లు వివిధ సంఘాల్లో పేర్లు నమోదు చేయించుకున్నవారి సంఖ్య సుమారు పాతిక లక్షలేనంటే- నికరంగా వైద్య సిబ్బందికి కరవు అధికారిక గణాంకాలను మించి విస్తరిస్తున్నట్లే. అసలే కొరత, ఉన్నవారిలోనూ సరైన విద్యార్హతలు శిక్షణ కలిగినవారు తక్కువ... ఈ వాతావరణం నాటు, నకిలీ వైద్య పుంగవులకు అయాచితవరమవుతోంది. ఒకే సిరంజితో ఇంజెక్షన్లు పొడిచి 40మందికిపైగా హెచ్ఐవీ సోకడానికి కారకుడైన యూపీ, ఉన్నావ్ జిల్లా ప్రబుద్ధుడి బాగోతం- మిడిమిడి జ్ఞానంతో తెలిసీ తెలియని వైద్యం చేసి జనారోగ్యాన్ని కుళ్లబొడుస్తున్న మాయగాళ్ల ఉరవడికి ప్రబల దృష్టాంతం!

ప్రపంచ జనాభా(770 కోట్ల)లో రమారమి 17 శాతానికి నెలవైన దేశం మనదే. నవజాత శిశువుల మరణాల్లో 27శాతం, అయిదేళ్లలోపు పిల్లల చావుల్లో 21శాతం, అంతర్జాతీయ వ్యాధుల భారంలో అయిదోవంతు దాకా జమపడుతున్నది ఇండియా పద్దులోనే. వ్యవస్థాగతంగా వైద్యపరమైన తోడ్పాటుకు సంబంధించి ఎవరెంతగా మోతెక్కిస్తున్నా- నిస్సహాయ బాధితులు, వారి సంబంధీకులు గుడ్ల నీరు కుక్కుకుంటూనే ఉన్నారు. అంతర్జాతీయంగా పౌరుల సొంత ఆరోగ్య వ్యయ సగటు 18శాతం. దేశంలో అనారోగ్యం పాలైనవారు వైద్య వ్యయంలో 63శాతం దాకా భరించాల్సి వస్తోంది. అప్పో సప్పో చేసి ఏదోలాగా గట్టెక్కుదామనుకున్నా- అరకొర వైద్యసేవల ఉరవడి హడలెత్తిస్తోంది! సరైన వైద్య సేవలందక దేశంలో ఏటా లక్షలమంది మృత్యువాత పడుతున్నట్లు లోగడ పార్లమెంటరీ స్థాయీ సంఘమే నిర్ధారించింది. సకాలంలో తగిన శ్రద్ధ వహిస్తే ప్రాణాంతకం కాని 32 రకాల వ్యాధులు, గాయాల పాలబడి 195 దేశాల్లో ఎంతమంది మరణిస్తున్నారో మదింపు వేస్తే- ఆ సూచీలో రెండేళ్ల క్రితం ఇండియాకు దక్కిన స్థానం 154. చైనాతోపాటు శ్రీలంక, నేపాల్, భూటాన్, బంగ్లాదేశ్‌లు సైతం వైద్య సేవల్లో భారత్‌కన్నా మెరుగనిపించుకుంటున్నాయి. కొన్నేళ్లుగా పెచ్చరిల్లుతున్న గుండె జబ్బులు, మధుమేహం, మూత్రపిండ వ్యాధుల నివారణలో మందభాగ్యం ఇండియా ర్యాంకును దిగలాగుతున్నట్లు స్పష్టమవుతున్నా- సత్వరం కంతల్ని పూడ్చటంలో శ్రద్ధాసక్తులే కొరవడుతున్నాయి. దేశం నలుమూలలా 30 శాతం మేర సామాజిక ఆరోగ్య కేంద్రాలు, 20శాతానికిపైగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు తరుగుపడ్డట్లు కేంద్రమే ఆ మధ్య లోక్‌సభాముఖంగా అంగీకరించింది. సిబ్బందిపరంగా ఖాళీల భర్తీలో మందకొడితనం సంగతి అలా ఉంచి, ఉన్నవారిలో అర్హులు అంతంతమాత్రమేనంటే- స్వస్థభారత్ స్వప్నం సాకారమయ్యేదెలా?

తమ జీవితకాలంలో ఎన్నడూ స్పెషలిస్ట్ డాక్టర్ని చూడని భారతీయుల సంఖ్య 70 కోట్లు. డబ్బూపోయి శనీ పట్టిందని జనం ఆక్రోశించేలా నాటు, నకిలీ వైద్యులు తామరతంపరగా విస్తరించి రెచ్చిపోవడానికి ఇంతకన్నా అనుకూల వాతావరణం ఇంకేం కావాలి? ప్రజారోగ్య అవసరాల ప్రాతిపదికన వచ్చే పదేళ్లలో దేశీయ ఆస్పత్రుల్లో ఆరు లక్షల 40వేల పడకలు అదనంగా కావాలన్నది 'నీతి ఆయోగ్' అంచనా. 'ఆయుష్మాన్ భారత్' సజావుగా అమలు కావడానికి చిన్న పట్టణాల్లో సుమారు రెండున్నరవేల ఆధునిక ఆస్పత్రులు నెలకొల్పాల్సి ఉందని ఏడెనిమిది నెలల క్రితం కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఇప్పటికే నెలకొల్పిన, కొత్తగా అవతరించాల్సి ఉన్న ఆస్పత్రుల్లో పూర్తి స్థాయి వైద్య సిబ్బంది నియామకాలపై సమగ్ర కార్యాచరణ ప్రణాళికేదీ ఇంతవరకు సిద్ధం కాలేదు. ప్రతి వెయ్యిమంది జనాభాలో కనీసం ఒక వైద్యుడు ఉండాలన్నది ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశం. 135 కోట్లకు పైబడిన జనభారతంలో ఎనిమిది లక్షలమంది వరకు డాక్టర్లున్నా, కనీసం ఏడున్నర లక్షలమందికి కొరత ఉన్నట్లు కొన్ని అంచనాలు వెలుగు చూస్తున్నాయి. నిజానికి దేశంలో 20 లక్షలమంది వైద్యులు, 40 లక్షల మంది నర్సుల్ని అదనంగా నియమిస్తేనేగాని పరిస్థితి కుదుటపడబోదని 'ఆరోగ్య భారత్' నివేదిక గతంలోనే ధ్రువీకరించింది. ఆ స్థాయిలో నియామకాలు, ఆస్పత్రి పడకల విస్తరణ, మౌలిక వసతుల పరికల్పన, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వరకు అన్ని అంచెల పరిపుష్టీకరణలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అగ్ర ప్రాధాన్యమివ్వాలి. పదేళ్ల కార్యాచరణ ప్రణాళిక, దాన్ని కదం తొక్కించేలా బడ్జెట్లలో సమధిక కేటాయింపులు... అక్షరాలా నిజమైనప్పుడే- నాణ్యమైన వైద్య సేవలతో జాతి తెప్పరిల్లేది!

# ఎగుమతుల వృద్ధే లక్ష్యంగా...



వీబీఎస్ఎస్ కోటేశ్వరరావు



అమెరికా, చైనా వాణిజ్య వైరంవల్ల నేడు అంతర్జాతీయ వ్యవహారాల్లో విదేశీ వాణిజ్యం చాలా కీలకంగా మారింది. నరేంద్ర మోదీ నాయకత్వంలోని గత ఎన్డీయే ప్రభుత్వం వివిధ కారణాలవల్ల ఈ రంగంలో పలు ముఖ్య నిర్ణయాలను వాయిదా వేసింది. ఇటీవలి ఎన్నికల్లో మళ్లీ మోదీ అధికారంలోకి వచ్చినందున వస్తుసేవల ఎగుమతులను, తద్వారా ఉపాధి అవకాశాలను పెంచడానికి అత్యవసర ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రముఖ దేశాలతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవడం అవసరం. ప్రస్తుతం అమెరికా, భారత్‌ల మధ్య ఏర్పడిన వాణిజ్యపరమైన పొరపొచ్చాలను వెంటనే పరిష్కరించుకోవాలి. అమెరికా ఆంక్షల వల్ల ఇరాన్‌నుంచి చమురు దిగుమతులు నిలిచిపోనున్న దృష్ట్యా ప్రత్యామ్నాయాన్ని అన్వేషించడం తక్షణ కర్తవ్యం. అదేసమయంలో ఇరాన్‌తో వాణిజ్య బంధం చెడకుండా చూసుకోవాలి. చైనాతో భారీ వాణిజ్య ఒప్పందం కుదుర్చుకొనే ప్రయత్నాలను కొనసాగించడమూ ముఖ్యమే. మోదీ నాయకత్వంలో తిరిగి పగ్గాలు చేపట్టిన ఎన్డీయే ప్రభుత్వం వెంటనే నూతన ఎగుమతి విధానాన్ని వెలువరించాలి. ప్రస్తుతం కొన్ని ఎగుమతులకు ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) అనుమతి లేకపోయినా సబ్సిడీలు ఇస్తున్నాం. ఇది ఎంత కాలమో సాగదు కాబట్టి సబ్సిడీలకు బదులు ఇతర విధాలుగా ప్రోత్సాహకాలు ఇవ్వాలి.

### సబ్సిడీల కొనసాగింపుపై అభ్యంతరం

ప్రస్తుతం భారత్‌నుంచి సరకుల ఎగుమతి పథకం (మెయిస్) కింద ఎగుమతిదారులకు ఇస్తున్న ప్రోత్సాహకాలను సేవల ఎగుమతి పథకాని(సెయిస్)కీ వర్తింపజేయాలి. 2015-'20 కాలానికి మునుపటి ఎన్డీయే ప్రభుత్వం ప్రకటించిన విదేశీ వాణిజ్య విధానం భారతీయ ఎగుమతిదారులకు ఆర్థిక ప్రయోజనాలు సమకూర్చింది. దీనివల్ల భారతీయ వస్తుసేవలను విదేశాలకు చవక ధరలకు అమ్మగలుగుతున్నాం. కానీ ఇది తమ కార్మికులు, ఉత్పత్తిదారులకు నష్టదాయకంగా పరిణమించిందని అమెరికా డబ్ల్యూటీఓకు ఫిర్యాదు చేసింది. ఇంకా భారత ఎగుమతి యూనిట్ల పథకం, ఎలక్ట్రానిక్స్ హార్డ్‌వేర్ టెక్నాలజీ పార్కుల పథకం, ప్రత్యేక ఆర్థిక మండలాలు, ఉత్పాదక వస్తువుల ఎగుమతి వృద్ధి పథకం, సుంక రహిత దిగుమతులు-వీటన్నింటినీ కూడా అమెరికా సవాలు చేస్తోంది. ఈ పథకాల వల్ల భారతీయ చవక ఎగుమతులు అమెరికా మార్కెట్లను ముంచెత్తుతున్నాయనీ, ఫలితంగా తమ దేశంలో ఉత్పత్తి దెబ్బతిని ఉద్యోగాలు పోతున్నాయనీ, పరిశ్రమలు మూతపడుతున్నాయనీ అమెరికా ఆరోపిస్తోంది. వరసగా మూడేళ్లపాటు తలసరి ఆదాయం వెయ్యి డాలర్లకన్నా తక్కువగా ఉన్న దేశాలు మాత్రమే ఎగుమతి సబ్సిడీలు ఇవ్వాలని డబ్ల్యూటీఓ నిబంధనలు నిర్దేశిస్తున్నాయి. ఈ ఆదాయ పరిమితిని భారతదేశం 2015లోనే అధిగమించినా, ఇప్పటికీ ఎగుమతి సబ్సిడీలను కొనసాగించడంపై అమెరికా అభ్యంతరపెడుతోంది. సబ్సిడీలను మరి ఎనిమిదేళ్లపాటు కొనసాగించాలని భారత్ కోరుతున్నా డబ్ల్యూటీఓ అనుమతించే అవకాశాలు కనిపించడం లేదు. వర్ధమాన దేశాలకు ఈ విధమైన మినహాయింపు ఇచ్చే విధానానికి 2011-12లోనే స్వస్తిచెప్పింది.

గడచిన అయిదు ఆర్థిక సంవత్సరాల్లో భారత్ నుంచి సరకుల ఎగుమతులు వరసగా 31,050 కోట్ల డాలర్లు; 26,110 కోట్లు; 27,580 కోట్లు; 30,280 కోట్లు; 33,102 కోట్ల డాలర్లుగా ఉన్నాయి. సరకులను, సేవలను కలుపుకొంటే 2013-14లో 46,590 కోట్ల డాలర్ల ఎగుమతులు జరిగాయి. దీన్ని 2019-20కల్లా 90,000 కోట్ల డాలర్లకు పెంచాలని 2015-20 విదేశీ వాణిజ్య విధానం లక్షించింది. అది నెరవేరితే ప్రపంచ ఎగుమతుల్లో భారత్ వాటా 2 నుంచి 3.5 శాతానికి పెరుగుతుంది. ఎగుమతులను ఏటా 20 శాతం పెంచితే గానీ అవి రెట్టింపు కావు. ఈ లక్ష్యాన్ని మోదీ ప్రభుత్వం చేరుకోలేకపోయింది.

### నూతన విధానం నేటి అవసరం

చైనా, భారత్, జపాన్, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియాలతో సహా మొత్తం 10 'ఆసియాన్' సభ్య దేశాలు, ఆరు 'ఆసియాన్' భాగస్వాములు కలిసి సమగ్ర ప్రాంతీయ ఆర్థిక సహకార ఒప్పందం (ఆర్‌సీఈపీ) కుదుర్చుకోవాలని చాలా కాలంగా సంప్రదింపులు జరుపుతున్నాయి. ఈ దేశాల్లో 350 కోట్లమంది నివసిస్తున్నారు. ప్రపంచ జీడీపీలో 30 శాతం, ప్రపంచ వాణిజ్యంలో 30 శాతం, అంతర్జాతీయ ప్రత్యక్ష విదేశీ పెట్టుబడులలో 26 శాతం ఈ దేశాల సొంతం. ఆర్‌సీఈపీ సాకారం కాగానే ప్రపంచంలో అతి పెద్ద స్వేచ్ఛా వాణిజ్య కూటమి ఇదే అవుతుంది. కూటమి దేశాలు తమలో తాము భారీ రాయితీలు ఇచ్చుకుంటాయి. అయితే ఇప్పటికే కారు చౌక ఎగుమతులతో ప్రపంచ మార్కెట్‌ను ముంచెత్తుతున్న చైనాతో వేగడం కష్టమని భారత్ భావిస్తోంది. చైనాతో కలసి ఆర్‌సీఈపీలో చేరడం చివరకు నష్టదాయకంగా పరిణమిస్తుందా అని సందేహిస్తోంది. అయితే ఆగ్నేయాసియా దేశాల సంఘం (ఆసియాన్) సభ్య దేశాలకు రాయితీలు ఇవ్వడానికి భారత్‌కు అభ్యంతరం లేదు కానీ, చైనా విషయంలో మాత్రం సంకోచాలు ఉన్నాయి. కొత్త ప్రభుత్వం ఆర్‌సీఈపీలో చేరే విషయాన్ని ఖరారు చేయాలంటూ ఒత్తిడి పెరుగుతుంది. మరోవైపు చైనా, భారత్‌లు ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడానికి సంప్రదింపులు కొనసాగిస్తున్నాయి. ఈ ఒప్పందం భారత్‌కు అత్యంత ప్రయోజనకరంగా ఉండేట్లు చూడాల్సిన బాధ్యత కొత్త ప్రభుత్వం మీద ఉంది. అమెరికా ఆంక్షల మూలంగా ఇరాన్ నుంచి చమురు దిగుమతులను నిలిపేస్తే చమురు ధరలు మిన్నంటి ద్రవ్యోల్బణం పెరిగి సామాన్యుడు ఇక్కట్ల పాలవుతాడు. ఇరాన్ చమురుకు ప్రత్యామ్నాయాలు కనుగొనడం కొత్త ప్రభుత్వానికి సవాలు కానుంది.

### దిగుమతులకు ప్రత్యామ్నాయాలు

దుస్తులు, పాదరక్షలు, ఫర్నిచర్, ప్రయాణ సామగ్రి, వాచీలు, ఆఫీసు స్టేషనరీ, ప్లాస్టిక్, క్రీడా పరికరాలు, బొమ్మల తయారీ పరిశ్రమల్లో పెద్దయెత్తున ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ఈ పరిశ్రమల ఉత్పత్తులను భారీగా ఎగుమతి చేయడం ద్వారా చైనా ఉద్యోగాలను సృష్టించడంతో పాటు విదేశీ మారక ద్రవ్యాన్ని బాగా ఆర్జించింది. భారత్ ఈ రంగాల వృద్ధికి ఆటంకాలను తక్షణం తొలగించాలి. దిగుమతులపై ఒక రూపాయి పన్ను వేయడమంటే ఎగుమతులపైనా వేసినట్లే. భారత్‌కు ఎగుమతుల కన్నా దిగుమతులు ఎక్కువైపోవడంతో విదేశీ మారక ద్రవ్య లోటును ఎదుర్కొంటోంది. దీన్ని తగ్గించుకోవాలంటే దిగుమతులకు ప్రత్యామ్నాయాలను స్వదేశంలోనే తయారు చేసుకోవాలి. ఎలక్ట్రానిక్స్, టెలికం, ఎలక్ట్రికల్స్ సామగ్రి, ఔషధ రంగాల్లో దిగుమతులు ప్రధానంగా చైనా నుంచే వస్తున్నాయి. చైనాతో భారత్‌కు వాణిజ్య లోటు 6300 కోట్ల డాలర్లకు చేరిన దృష్ట్యా దిగుమతులకు ప్రత్యామ్నాయాలను స్వదేశంలోనే చేసుకుంటే ఈ లోటు తగ్గుతుంది. అదేసమయంలో వినూత్న మార్గాల్లో ఎగుమతులు పెంచే వ్యూహాలను చేపట్టాలి. డబ్ల్యూటీఓ నిబంధనల మూలంగా భారత్ అదేపనిగా సబ్సిడీలు, ప్రోత్సాహకాలు ఇవ్వడం కుదరదు. ఈ నిబంధనల పరిధిలోనే ఎగుమతులు వృద్ధి చేసే మార్గాలను అన్వేషించాలి. ప్రత్యామ్నాయ పథకాలు చేపట్టాలి. ఎగుమతుల రంగాన్ని జాతీయ ప్రాధాన్య రంగంగా గుర్తించాలి. విదేశీ పరిశ్రమలు ఇక్కడికి వచ్చి సులువుగా ఉత్పత్తి, వ్యాపారాలు ప్రారంభించే పరిస్థితులను కల్పించాలి.

తూర్పు ఐరోపా, మధ్యాసియా వంటి కొత్త మార్కెట్లకు ఎగుమతులను పెంచే సౌలభ్యం ఉంది కాబట్టి వెంటనే రంగంలోకి దిగాలి. ప్రస్తుతం అమెరికా, చైనాల మధ్య వాణిజ్య యుద్ధం జరుగుతోంది. రెండు దేశాలూ ఒకరిపై ఒకరు భారీగా సుంకాలు పెంచుకున్నాయి. దీన్ని అవకాశంగా తీసుకుని భారత్ తన ఎగుమతులు పెంచుకోవచ్చు. ఉదాహరణకు అమెరికా నుంచి సోయా దిగుమతులను తగ్గించేసిన చైనా ఇప్పుడు బ్రెజిల్ నుంచి ఎక్కువగా దిగుమతి చేసుకొంటోంది. భారత్ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు. మన ఎగుమతిదారులకు తక్కువ వడ్డీకి బ్యాంకు రుణాలు అందించి ఆర్థికంగా దన్ను ఇవ్వాలి. చైనాకు ఔషధాలు, వ్యవసాయ సరకుల ఎగుమతులు పెంచే మార్గాలను అన్వేషించాలి. అమెరికా, చైనాల మధ్య వాణిజ్య యుద్ధం వల్ల చైనా నుంచి అనేక అమెరికన్ పరిశ్రమలు ఇతర దేశాలకు తరలిపోతున్నాయి. వాటిని భారత్‌కు ఆకర్షించడానికి విధానపరంగా దూకుడు ప్రదర్శించాలి.

(రచయిత- ఎగుమతి దిగుమతి రంగ నిపుణులు)

### అవరోధాలను అధిగమించాలి



నూట ఇరవై పేద దేశాల నుంచి అమెరికాకు జరుగుతున్న ఎగుమతులను జీఎస్‌పీ (జనరలైజ్డ్ సిస్టమ్ ఆఫ్ ప్రిఫరెన్స్) పథకం కింద ఇంతకాలం సుంకాల నుంచి మినహాయించేవారు. తాజాగా ట్రంప్ సర్కారు ఈ దేశాల జాబితా నుంచి భారత్‌ను తొలగించింది. ఈ పథకం కింద భారత్ ఏటా 560 కోట్ల డాలర్ల విలువైన వస్తువులను అమెరికాకు ఎగుమతి చేస్తోంది. 2017లో జీఎస్పీ పథకం కింద అత్యధికంగా లబ్ధి పొందింది భారత దేశమే. దీని కింద ముడి సరకులను, ఆటోమొబైల్ విడి భాగాలను, రసాయనాలు, విలువైన లోహాలను భారత్ ఎగుమతి చేస్తోంది. జీఎస్పీ నుంచి భారత ఎగుమతులను తొలగించినందున పై రంగాల్లో వ్యాపారం, ఉపాధి కుంటుపడవచ్చు. భారత్‌తో పాటు టర్కీ సైతం తగినంత అభివృద్ధి చెందిన దేశమే కాబట్టి రెండు దేశాలకూ జీఎస్పీ కింద రాయితీలను రద్దు చేస్తున్నట్లు అమెరికా ప్రకటించింది. భారత్‌లో పార్లమెంటు ఎన్నికలు ముగిసిన తరవాతనే జీఎస్పీ రాయితీల రద్దును అమలు చేస్తామని అమెరికా హామీ ఇచ్చి నిలబెట్టుకోవడం కాస్త ఊరటనిచ్చింది. భాజపా మళ్లీ విజయం సాధించింది కాబట్టి ఇక ఆలస్యం చేయకుండా ఆపిల్ తదితర స్మార్ట్ ఫోన్లపై దిగుమతి సుంకాలను తగ్గించాలనీ, స్టెంట్ల వంటి వైద్య సాధనాలపై ధరల పరిమితిని ఎత్తివేయాలనీ అమెరికా కోరుతోంది. ఈ కామర్స్ నిబంధనలను సడలించాలనీ ఆశిస్తోంది.

# పనిచేసిన పథకాలు

'ఆ రెండు పక్షాలు (ఎస్పీ, బీఎస్పీ) కూటమిగా పోటీ చేస్తాయా? ఫర్వాలేదు... మేము వారితో పోరాడతాం' అని కొన్ని నెలల క్రితం భాజపా జాతీయాధ్యక్షుడు అమిత్ షా చేసిన ప్రకటనను అప్పట్లో రాజకీయ పరిశీలకులు పెద్దగా పట్టించుకోలేదు. కుల రాజకీయాలకు పెట్టింది పేరైన ఉత్తర్‌ప్రదేశ్‌లో ఎస్పీ, బీఎస్పీ, ఆర్ఎల్‌డీలతో ఏర్పాటైన మహాఘట్ బంధన్ కనీసం 50 స్థానాల్లో విజయం సాధిస్తుందని అప్పట్లో అంచనా వేశారు. అయితే మొత్తం 80 స్థానాలకు భాజపా 62, దాని మిత్రపక్షమైన అప్నాదళ్ రెండు స్థానాలను గెలుచుకున్నాయి. ఏళ్లనాటి శత్రుత్వాన్ని మరచి కూటమిగా అవతరించిన ఎస్పీ, బీఎస్పీలకు ఈ పరిణామం ఎంత మాత్రం మింగుడుపడేది కాదు.

గత లోక్‌సభ ఎన్నికల్లో భాజపా కూటమి 73 స్థానాల్లో విజయం సాధించగా ఈ సారి తొమ్మిది స్థానాలను కోల్పోయింది. నాటి ఎన్నికల్లో అయిదు స్థానాలను గెలుచుకున్న సమాజ్‌వాది పార్టీ ఈసారీ అదే సంఖ్యకు పరిమితమైంది. గతంలో ఒక్కస్థానం లోనూ గెలుపొందని బీఎస్పీ ఈ దఫా పది స్థానాల్లో విజయం సాధించింది. ఎస్పీ అయిదింటిలో గెలుపొందినా ఆ పార్టీకి కంచుకోటలైన కన్నౌజ్, బదౌన్, ఫిరోజాబాద్‌లను కోల్పోయింది. పార్టీ నేత, మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ భార్య, కన్నౌజ్ ఎంపీ డింపుల్ యాదవ్ ఓడిపోవడం పార్టీకి శరాఘాతమే. జాట్ల పార్టీగా పేరుపొందిన అజిత్‌సింగ్ నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్‌దళ్ (ఆర్ఎల్‌డీ) ఒక్కచోటా ఖాతా తెరవలేకపోయింది. ఆయన పోటీచేసిన బాగ్‌పత్ లోనూ పరాజయం పాలయ్యారు. ఈ స్థానం నుంచి గతంలో ఆయన తండ్రి, దివంగత మాజీ ప్రధాని చరణ్‌సింగ్ పలుమార్లు విజయం సాధించారు.

### పెరిగిన కమలం ఓట్లశాతం

గత లోక్‌సభ ఎన్నికలతో పోలిస్తే ఈ సారి భాజపా ఓట్ల శాతం 42.3 నుంచి 49.15 శాతానికి పెరిగింది. అమిత్ షా అనుసరించిన 60:40 సూత్రం ఫలించింది. ఎస్పీకి సంప్రదాయకంగా యాదవులు, ముస్లిములు, బీఎస్పీకి ఎస్సీల్లో ప్రధాన వర్గమైన జాతవ్‌ల మద్దతు ఉంది. వీరి జనాభా రాష్ట్రంలో దాదాపు 40 శాతం. దీంతో మిగిలిన 60 శాతం ఓటర్లపై భాజపా దృష్టి సారించింది. యాదవేతరులు, ఎస్సీల్లో జాతవ్‌లు తప్ప ఇతర వర్గాలను ఆకట్టుకునేందుకు భాజపా చేసిన యత్నాలు ఫలించాయి. భాజపాకు బ్రాహ్మణులు ఇతర అగ్రవర్ణాల మద్దతు ఉంది. అదే సమయంలో యువ ఓటర్లను ఆకర్షించింది. అగ్రవర్ణాల్లో ఆర్థికంగా వెనకబడిన వారికి 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న కేంద్రం నిర్ణయం భాజపా స్థానాన్ని మరింత సుస్థిరంచేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలను నేరుగా పేదలకు, దిగువ మధ్యతరగతి, గ్రామీణ ప్రాంతాలకు చేరవేయడంలో అధికార యంత్రాంగం సఫలీకృతమైంది. ఆయుష్మాన్ భారత్, పక్కా ఇళ్లు, మరుగుదొడ్ల నిర్మాణంతోపాటు ప్రధానమంత్రి ఆవాస్ యోజన... తదితర పథకాలతో లబ్ధి పొందినవారు కమలం వైపు మొగ్గు చూపారు. పార్టీ శ్రేణులు గ్రామాలకు వెళ్లి ప్రధాని మోదీ చేపట్టిన పథకాల గురించి విస్తృతంగా ప్రచారం చేశాయి. ఈ పథకాల అమలు తీరుతెన్నులపై ప్రధానమంత్రి కార్యాలయం ఎప్పటికప్పుడు సమీక్షించడం మేలు చేసింది.




యూపీలో భాజపా విజయమంత్రం

ఆవులను కబేళాలకు తరలించకుండా ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ తీసుకున్న నిర్ణయంతో వాటి సంఖ్య పెరిగి గ్రామాలు, పట్టణాల్లో సమస్యలు తలెత్తాయి. వాటిని సత్వరం గోశాలలకు తరలించడంతో సమస్య పరిష్కారమైంది. గతఏడాది గోరఖ్‌పూర్, ఫూల్పూర్, కైరానా లోక్‌సభ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో విపక్ష కూటమి అభ్యర్థులు విజయం సాధించారు. ఆ ఫలితాల ఆధారంగా సార్వత్రిక ఎన్నికల్లోనూ తమదే విజయమని కూటమి ఆశించింది. ఓటర్లు మోదీ నాయకత్వాన్ని మరోసారి బలపరచడంతో కూటమి చతికిలపడింది.

కాంగ్రెస్ ఒంటరిగా పోటీచేసిన రాయ్‌బరేలీలో సోనియాగాంధీ విజయం సాధించగా, ఆ పార్టీకి గట్టిపట్టున్న అమేఠీలో సాక్షాత్తు పార్టీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ భాజపా అభ్యర్థి స్మృతీ ఇరానీ చేతిలో ఓటమి పాలయ్యారు. కాంగ్రెస్ తమతో కలిసి పోటీ చేసి ఉంటే మరి కొన్ని స్థానాలు ఎక్కువ వచ్చేవని కూటమి ఆశించింది. కానీ కాంగ్రెస్ కొద్ది నియోజకవర్గాల్లో మాత్రమే ఓట్లను చీల్చిందని ఫలితాలు వెల్లడిస్తున్నాయి. నోట్లరద్దు, జీఎస్టీ, రఫేల్... తదితర అంశాలపై విపక్షాలు విస్తృతంగా ప్రచారం చేసినా ఓటర్లు పట్టించుకోలేదు. ఎస్పీ-బీఎస్పీ కూటమికి 2014 ఎన్నికల కన్నా ఈ దఫా ఓట్లు తక్కువగా పోల్ కావడం వారిని నిర్ఘాంతపరచింది. మోదీ విధానాలకు ఓటర్లు మరోసారి మద్దతు పలకడంతో ఈ ప్రభంజనం సాధ్యమైందని రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు.

ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ సర్కారుకు ఈ ఎన్నికలు మరింత ఊపునిచ్చాయని చెప్పవచ్చు. శాంతి భద్రతల విషయంలో గత ప్రభుత్వాల కంటే ఆయన ప్రభుత్వం అనుసరించిన కఠిన వైఖరి పార్టీ విజయానికి అనుకూలంగా మారి ఉండవచ్చని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. కుల రాజకీయాలు ప్రబలంగా ఉన్న ఉత్తర్‌ప్రదేశ్‌లో 2014, 2019 లోక్‌సభ ఎన్నికలు కొత్త మార్పును తీసుకువచ్చాయి. అవినీతి రహిత, సమర్థమైన కేంద్ర నాయకత్వానికి ప్రజలు కుల, మతాలకు అతీతంగా మద్దతు ఇస్తున్నారు. ప్రత్యేకించి దేశభద్రత అంశాన్ని సామాన్యులు సైతం గమనిస్తున్నారని ఓటింగ్ సరళి వెల్లడిస్తోంది. ఎస్పీ, బీఎస్పీ కూటమి కేవలం సామాజికవర్గాల గణాంకాలను చూసి అభ్యర్థులను నిలిపింది. గతంలో లోక్‌సభ ఉప ఎన్నికలు జరిగిన గోరఖ్‌పూర్, కైరానా, ఫూల్పూర్ స్థానాలను భాజపా తిరిగి గెలుచుకోవడంతో రాష్ట్రంలో కుల రాజకీయాలకు కాలం చెల్లినట్టయింది.

### అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన అంశాలు

అపార సహజసంపద, సారవంతమైన వ్యవసాయ భూములు, పర్యాటక రంగానికి తలమానికంగా నిలిచే ప్రాంతాలు, జీవనదులు ప్రవహించే రాష్ట్రంలో అభివృద్ధి అంతంతమాత్రమే. మూడుదశాబ్దాలుగా రాష్ట్రాన్ని కుల, మత రాజకీయాలు శాసించాయి. ప్రధాని నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ల హయాములో అభివృద్ధి, సంక్షేమం ప్రధానాంశాలుగా మారాయి. రాష్ట్రంలో వ్యవసాయమే ప్రధాన జీవనోపాధి. ఎన్డీయే సర్కారు ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి రాష్ట్రంలో లక్షలాది రైతులకు ఆర్థికంగా చేయూతనిచ్చింది. వ్యవసాయ, దేశభద్రత అంశాలకు సంబంధించి కేంద్రం తీసుకున్న నిర్ణయాలు ఓటర్లను ఆకట్టుకున్నాయి. 2014 సార్వత్రిక ఎన్నికల నుంచి రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులు వచ్చాయి. 2017 అసెంబ్లీ ఎన్నికల్లో భాజపాకు ఓటర్లు అపూర్వ విజయాన్ని చేకూర్చారు. దేశంలో పేదరికం ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో యూపీ ఒకటి. ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన పథకాలు రాష్ట్రంలో నూతన మార్పులకు శ్రీకారం చుట్టాయి. రాష్ట్రాభివృద్ధితో పాటు దేశాభివృద్ధికి మోదీ నాయకత్వమే సరైనదని ఓటర్లు భావించారు. దీంతో దిల్లీ రాజకీయాలను శాసించే ఉత్తర్‌ప్రదేశ్‌లో భాజపా మరోసారి విజయ కేతనం ఎగురవేసింది.

- కొలకలూరి శ్రీధర్

## సుందరకాండ

వాల్మీకి రామాయణానికి ముందు సామాన్యులకోసం వాఙ్మయాలేవీ లేవు. వేద సారస్వతం తప్ప మరే సాహిత్యం లేని కాలమది. అందుకే వాల్మీకిని ఆదికవి అన్నారు. తాను రాసిన కావ్యానికి వాల్మీకి మూడు పేర్లు ప్రతిపాదించాడు. కథానాయకుడి గురించిన రచన కనుక రామాయణం అన్నాడు. కథానాయిక సీతమ్మ చరిత కనుక ఆ పేరుతో ఈ కథను జనసమ్మతం చేయాలనుకున్నాడు. ప్రతినాయకుడి వధను రచించిన తీరుననుసరించి పౌలస్త్య వధం అనే పేరుతో సైతం ఈ వాఙ్మయాన్ని రంజింపజేయాలనుకొన్నాడు. రావణవధను అంత అద్భుతంగా వర్ణించాడు వాల్మీకి. చివరికి శ్రీరాముడి గొప్పదనం కారణంగా ఆ రచన శ్రీమద్రామాయణంగా విశ్వవ్యాప్తమైంది.

ఇరవై నాలుగువేల శ్లోకాలున్న రామాయణాన్ని వాల్మీకి ఆరు కాండలుగా విభజించాడు. బాలకాండలో శ్రీరాముడు, అతడి ముగ్గురి సోదరుల బాల్యం... అయోధ్య కాండలో ఆ నగరంలో నలుగురు అన్నదమ్ముల పెంపకం, సీతారామ కల్యాణం గురించి మనోహరమైన రీతిలో ఆసక్తిదాయకంగా వాల్మీకి రచన సాగుతుంది. సీత, లక్ష్మణ సమేతంగా పద్నాలుగేళ్ల పాటు శ్రీరాముడి వనవాసం, సీతాపహరణ గురించిన వర్ణనే అరణ్యకాండ. కిష్కింధ కాండలో రామలక్ష్మణులు హనుమను, సుగ్రీవుణ్ని కలుస్తారు. హనుమ చేసిన సీతాన్వేషణే సుందరకాండ.

సుందరకాండ రామాయణంలో అయిదో కాండ. హనుమంతుడు లంక చేరడానికి మహేంద్రగిరి మీదకు చేరుకోవడంతో కిష్కింధకాండ ముగుస్తుంది. ఇక్కడితో వాల్మీకి రామాయణం పదకొండు వేల తొమ్మిదివందల తొంభైతొమ్మిది శ్లోకాలు పూర్తి అయి, సుందరకాండ మొదటి శ్లోకం (పన్నెండు వేలో శ్లోకం)తో ప్రారంభం అవుతుంది. సుందరకాండలో అరవై ఎనిమిది సర్గలు ఉన్నాయి. ఈ కాండలో హనుమ సీతను అశోక వనంలో చూసిన తరవాత ఆమెకు కనిపించి తన వృత్తాంతాన్ని, రాముడి దుఃఖాన్ని వివరించి ఆయన ఇచ్చిన ఉంగరాన్ని అందిస్తాడు. సీత అందరి క్షేమసమాచారాలను తెలుసుకుని ఆపై రాముడి గురించి అడుగుతుంది. సుందరకాండలో హనుమ శ్రీరాముడి సౌందర్యాన్ని వర్ణించిన తీరు అద్భుతం. ఆజానుబాహుడు, అరవింద దళాయతాక్షుడు, శుభలక్షణాలు గలవాడు, అనన్య సుందరుడు అయిన రాముడి గురించి విని సీత ఊరడిల్లింది.



### అంతర్యామి

మిగతా అయిదు కాండల్లో శ్రీరాముడు ప్రత్యక్షంగా కనిపిస్తాడు. కానీ సుందరకాండలో ఆయన నేరుగా కనిపించడు. బ్రహ్మాండ పురాణంలో ఈ కాండ గురించి అద్భుత వివరణ ఉంది. ఇది రామాయణానికి బీజ కాండం. అసమానమైన మంత్రం. దీని పారాయణం వల్ల లభించని సిద్ధి మరో విధంగా సైతం లభించదన్నది బ్రహ్మ శాసనమని ఆ పురాణం ప్రశంసించింది.

సుందరకాండలో వాల్మీకి కవనం అందంగా ఉంటుంది. ఈ కాండలో శబ్ద సౌందర్యం సైతం రసజ్ఞాన సంబంధమై ఉంటుంది. నవ రసాలు ఇందులో పాఠకులను పారవశ్యానికి గురిచేస్తాయి.

హనుమ అన్వేషకుడు మాత్రమే కాదు. దూత, గూఢచారి, యోధుడు. రాముడికి తగిన బంటు. సుందరకాండ స్వారస్యం ఇంతా అంతా అని వివరించలేనిది. యుద్ధకాండలో హనుమ సమర నీతి గమనించగలం. విభీషణుడు రాముడి వద్దకు శరణార్థిగా రావడంలో హనుమ కీలక పాత్ర వహించాడు. విభీషణుడు శ్రీరామ శిబిరంలోకి రావడంవల్ల రావణుడి వధ మరింత సులువైంది. సుందరకాండ మహాద్భుత రచన. సుందరకాండ మంత్రయుక్తమని పౌరాణికులు అంటారు. సుందరకాండ పారాయణం చేస్తే కష్టాలు తీరతాయని, తలపెట్టిన కార్యం విజయవంతమవుతుందని ఎందరో విశ్వసిస్తారు. 'సుందరకాండ' అనే పేరే సచ్చిదానంద సౌందర్యమూర్తిని సూచిస్తుంది. శ్రీమద్రామాయణంలో ఈ భాగం మానవాళికి వాల్మీకి అందించిన మహాద్భుత వరమే!

- అప్పరుసు రమాకాంతరావు

Eenadu epaper

Downloaded from Playstore: Todays NewsPaper Telugu

# స్వర్ణయుగానికి బాటలు వేస్తాం



◆ జాతీయ రహదారుల విస్తరణను కొనసాగిస్తాం ◆ విభజన చట్టంలోని అన్ని రోడ్డు మార్గాలనూ ఇస్తాం
◆ వేగ నియంత్రణ అమలు బాధ్యత రాష్ట్రాలదే ◆ 'ఈనాడు'తో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

ఈనాడు - హైదరాబాద్

దేశ చరిత్రలో మునుపెన్నడూ లేనంతగా జాతీయ రహదారులను విస్తరించాం. ఆ ఒరవడిని కొనసాగిస్తాం. ఆసేతు హిమాచలానికి మెరుగైన అనుసంధానం(కనెక్టివిటీ) ఉండాలన్నదే కేంద్రం నిర్ణయం. అదే సమయంలో ప్రమాదాల నియంత్రణకు అధిక ప్రాధాన్యం ఇస్తాం. ప్రపంచ దేశాల్లో ఎక్కడెక్కడ మంచి చోదన విధానాలు(బెస్ట్ డ్రైవింగ్ ప్రాక్టీసెస్) ఉన్నాయో పరిశీలించి వాటిని అమలు చేసేందుకు ప్రయత్నిస్తాం. చిన్న పరిశ్రమలను ప్రోత్సహించటం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తాం. స్వయం ఉపాధి శిక్షణకు మరింత ప్రాధాన్యం ఇవ్వటం ద్వారా నిరుద్యోగాన్ని తగ్గిస్తాం'' అని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ చెప్పారు. రవాణా, జాతీయ రహదారులు, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రిగా శుక్రవారం ఆయన నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన 'ఈనాడు'తో మాట్లాడారు.

**● మళ్లీ రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖలు లభించడాన్ని ఎలా భావిస్తున్నారు?**

రహదారులు, రవాణా వ్యవస్థలు దేశాభివృద్ధిలో కీలకమైనవి. అలాంటి శాఖలు లభించడం కన్నా అదృష్టమేముంది. అయినా ఏ శాఖ అన్నది ముఖ్యం కాదు. ప్రజలను ఎంత మేరకు ప్రభావితం చేయగలిగామన్నదే ప్రధానం. ఆ శాఖపై ఐదేళ్లలో కొంత మేరకు పట్టు సాధించా. స్వాతంత్ర్యం వచ్చినప్పట్నుంచి 2014 వరకు ఎంత విస్తీర్ణంలో జాతీయ రహదారులు నిర్మించారో, గడిచిన ఐదేళ్లలో అంతకన్నా ఎక్కువ దూరం విస్తరించాం. ఇంకా చేయాల్సింది చాలా ఉంది.

**● రహదారుల విస్తరణతోపాటే..రోడ్డు ప్రమాదాలూ పెరుగుతున్నాయి? దీనికి పరిష్కారం ఏమిటి?**

రహదారులు బాగుంటే రైతుల నుంచి పారిశ్రామికవేత్తల వరకు, సామాన్యుల నుంచి సంపన్నుల వరకు అందరికీ వాటి ఫలాలు అందుతాయి. అదే సమయంలో ప్రమాదాల నియంత్రణకూ అధిక ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది. వాహనాలు నడిపే వ్యక్తుల్లో స్వీయ నియంత్రణ, సమతుల్యత ఉండాలి. రహదారి బాగుంది గదా? అని ఇష్టారాజ్యంగా నడపడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనాలు నడపడంలో ప్రపంచవ్యాప్తంగా ఎలాంటి ప్రమాణాలు పాటిస్తున్నారో పరిశీలించి, ఆచరణాత్మకంగా ఉన్న వాటిని అమలు చేసేందుకు ప్రయత్నించడం ద్వారా ప్రమాదాలను నివారిస్తాం.

**● వాహనాల వేగ పరిమితి విషయంలో కేంద్ర, రాష్ట్రాల మధ్య సమన్వయం లేదనే విమర్శలు న్నాయి. మీరేమంటారు?**

రహదారుల నాణ్యత, రవాణా రంగంలో వస్తున్న ఆధునికతకు, అంతర్జాతీయ ప్రమాణాలను మేళవించి వాహన సగటు వేగాన్ని నిర్ణయిస్తారు. కేంద్రం కొన్ని మార్గాల్లో వాహనాల వేగాన్ని పెంచినా, రాష్ట్రాలు అమలు చేయని విషయం వాస్తవమే. స్థానిక పరిస్థితుల ఆధారంగా వేగం ఎంత ఉండాలని నిర్ణయించుకునే స్వేచ్ఛ రాష్ట్రాలదే. అది సమన్వయ లోపం కాదు. సమన్వయంతో సాగడమే.

**● తెలుగు రాష్ట్రాలకు సంబంధించి విభజన చట్టంలో పేర్కొన్న మార్గాల అభివృద్ధి ఇంకా కొలిక్కి రాలేదు? వాటికేమైనా కాలపరిమితి నిర్ణయిస్తారా?**

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు కలిపి గడిచిన ఐదేళ్లలో దాదాపు రూ. లక్ష కోట్ల వరకు కేటాయించాం. విభజన చట్టంలోని లేని ఎన్నో రోడ్లు, ప్రాజెక్టులను ఇచ్చాం. ఇంకా కొన్ని అపరిష్కృతంగా ఉన్నాయి. రహదారి విస్తరణ విషయంలో విభజన చట్టంతో పని లేదు. ఆసేతు హిమాచలానికి మెరుగైన అనుసంధానం(కనెక్టివిటీ) ఉండాలన్నదే కేంద్రం నిర్ణయం. ప్రతి రాష్ట్రంలోని అన్ని ప్రధాన మార్గాలను జాతీయ రహదారులతో అనుసంధానం చేస్తాం. ఇప్పటికే చాలా భాగం చేయగలిగాం. ఆ విషయంలో రెండు తెలుగు రాష్ట్రాలకు సముచిత ప్రాధాన్యం ఇస్తాం.

**● మధ్య, చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి అంశంలో మీ వ్యూహం ఏమిటి?**

నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపడంలో పరిశ్రమలదే కీలక పాత్ర. చిన్న పరిశ్రమల ద్వారా స్వయం ఉపాధి మార్గాలను మెరుగుపరచవచ్చు. అందుకే ఆ రంగాన్ని ప్రోత్సహించటం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తాం. స్వయం ఉపాధిని విస్తృతం చేసేందుకు ఉన్న మార్గాలనూ అన్వేషిస్తాం.

## తెలంగాణలో తెదేపా పటిష్ఠానికి కృషి

● వారంలో రెండు రోజులు హైదరాబాద్‌లోనే
● రాష్ట్ర నేతలతో చంద్రబాబు



**ఈనాడు, హైదరాబాద్:** ఇక నుంచి వారానికి రెండు రోజులు తెలంగాణలో పార్టీని పటిష్ఠం చేయడానికి అందుబాటులో ఉంటానని రాష్ట్ర నేతలకు తెదేపా అధినేత చంద్రబాబు తెలిపారు. రాష్ట్ర ముఖ్య నేతలతో శుక్రవారం తన నివాసంలో ఆయన సమావేశమై చర్చించారు. ఇటీవల జరిగిన ఎన్నికలు, వాటి ఫలితాలపై నేతలు వారి అభిప్రాయాలను తెలిపారు. ఎన్నికల కారణంగా తెలంగాణలో తెదేపా సభ్యత్వ నమోదు ఇంతకాలం వాయిదా వేశామని, ఇక ప్రారంభిస్తామని రాష్ట్ర అధ్యక్షుడు రమణ ఆయనకు వివరించారు. సభ్యత్వ నమోదు రాష్ట్రమంతా చేపట్టడానికి ప్రణాళిక సిద్ధం చేయాలని చంద్రబాబు సూచించారు. వారానికి రెండు రోజులు హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటానన్నారు. అనంతరం తెలంగాణ లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై చంద్రబాబు నేతలతో చర్చించారు. నల్గొండ, భువనగిరి, మల్కాజిగిరి స్థానాల్లో తెదేపా శ్రేణులన్నీ గట్టిగా పనిచేసి మద్దతివ్వడం వల్లనే కాంగ్రెస్ నెగ్గిందని నేతలు వివరించారు. పెద్దగా డబ్బు ఖర్చు చేయకుండానే లోక్‌సభ ఎన్నికల్లో నెగ్గారని, దీన్నిబట్టి తెరాసపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని అర్థమవుతున్నట్లు వారు వివరించారు. తెదేపాను క్షేత్రస్థాయి నుంచి పటిష్ఠానికి కృషి చేయాలని తాను అందుబాటులో ఉంటానని చంద్రబాబు వారికి సూచించారు.

ఏపీ ఎన్నికలపై ఓ నాయకుడు మాట్లాడుతూ ఫలితాలు ఇంత దారుణంగా వస్తాయని తాము ఊహించలేదని, ఈవీఎంల నిర్వహణపై అనుమానాలున్నాయని చెప్పారు. చంద్రబాబు స్పందిస్తూ ఏ రాష్ట్రంలో లేనట్లు సంక్షేమ పథకాలను ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేశామని, అయినా ఇంత వ్యతిరేకత ఉందనుకోలేదని, ఇలా ఓడిపోతామని ఊహించలేదని పేర్కొన్నారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, ప్రజల తరపున తెదేపా ఎప్పుడూ పోరాడాలని చెప్పారు. తెదేపా నేతలు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, కంభంపాటి రామ్మోహన్‌రావు, బండ్రు శోభారాణి, ఎన్.దుర్గాప్రసాద్, బుచ్చిలింగం, బక్కని నర్సింహులు సమావేశంలో పాల్గొన్నారు.

### చంద్రబాబుకు వైద్య పరీక్షలు

**రాయదుర్గం, న్యూస్‌టుడే:** చంద్రబాబు గచ్చిబౌలిలోని ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంటరాలజీలో శుక్రవారం సాధారణ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఉదయం 7.50 గంటలకు అక్కడికి చేరుకున్న ఆయనకు వైద్యులు రెండు గంటలపాటు పరీక్షలు చేశారు.

## విభాగాధిపతికి మూడేళ్ల అనుభవం తప్పనిసరి

వైద్య కళాశాలల్లో తాజా సవరణ

**ఈనాడు, హైదరాబాద్:** ప్రభుత్వ వైద్య కళాశాలలు, బోధనాసుపత్రుల్లో ప్రతి రెండేళ్లకోసారి విభాగాధిపతులను మార్చే విధంగా ప్రభుత్వం మూడు నెలల కిందట తీసుకొచ్చిన ఉత్తర్వుల్లో తాజాగా కీలక మార్పులు చేసింది. విభాగాధిపతికి కనీసం మూడేళ్ల అర్హత తప్పనిసరి చేస్తూ శుక్రవారం వైద్యఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీచేశారు. సవరించిన ఉత్తర్వుల ప్రకారం మూడేళ్ల అనుభవం ఉన్న ఆచార్యులు ఎంతమంది ఉంటే.. వారందరూ విభాగాధిపతిగా రెండేళ్లకోసారి మారాల్సి ఉంటుంది. సంబంధిత విభాగాల్లో రెండేళ్లలోపే పదవీ విరమణ పొందే ఆచార్యులుంటే.. వారికి విభాగాధిపతిగా తొలి ప్రాధాన్యమిస్తారు. ఇలాంటి వాళ్లు ఒకరి కంటే ఎక్కువ మంది ఉంటే.. ఆ రెండేళ్ల విభాగాధిపతి హోదాను పంచుకోవాల్సి ఉంటుంది. ఈ మేరకు గత ఉత్తర్వులకు సవరణ చేస్తూ ఆదేశాలు జారీచేశారు.

### గాంధీ వైద్యకళాశాల ప్రధానాచార్యులుగా ప్రకాశ్‌రావు

**ఈనాడు, హైదరాబాద్:** సికింద్రాబాద్‌లోని గాంధీ వైద్యకళాశాల ఇన్‌ఛార్జి ప్రధానాచార్యులుగా న్యూరోసర్జరీ ఆచార్యులు డాక్టర్ జి.ప్రకాశ్‌రావును ప్రభుత్వం నియమించింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఈ ఆదేశాలు అమలవుతాయని పేర్కొంటూ శుక్రవారం వైద్యఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీచేశారు.

### సిద్దిపేట వైద్యకళాశాల సంచాలకులుగా తమిళ్ అరసి కొనసాగింపు

సిద్దిపేట వైద్యకళాశాల సంచాలకులుగా పనిచేసిన డాక్టర్ తమిళ్ అరసి గత నెల 31తో పదవీ విరమణ పొందడంతో.. ఆమెను తిరిగి అదే హోదాలో కొనసాగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. ఈ నెల 1 నుంచి మూడేళ్ల పాటు డాక్టర్ తమిళ్ అరసి సిద్దిపేట వైద్యకళాశాల సంచాలకులుగా కొనసాగుతారని పేర్కొంటూ శుక్రవారం వైద్యఆరోగ్య శాఖ ముఖ్యకార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీచేశారు.

## జవాబు పత్రాల పునఃలెక్కింపు పూర్తి

● త్వరలో పోలీసు అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన
● పోలీసు నియామక మండలి ఛైర్మన్ వెల్లడి

**ఈనాడు, హైదరాబాద్:** పోలీసు నియామకాలకు సంబంధించి ఇటీవల నిర్వహించిన పరీక్షల తాలూకు జవాబు పత్రాల రీకౌంటింగ్ ప్రక్రియ పూర్తయిందని తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీసు నియామక మండలి ఛైర్మన్ వి.వి.శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. ఎస్సై, కానిస్టేబుల్ తత్సమాన పరీక్షలకు గత నెల 26న తుది ఫలితాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. అభ్యర్థులకు మార్కుల విషయంలో అనుమానాలుంటే రీకౌంటింగ్‌కు మండలి అనుమతించింది. అన్ని పరీక్షలకు కలిపి మొత్తం 1,525 మంది దరఖాస్తు చేసుకున్నారు. అత్యధికంగా కానిస్టేబుల్ పరీక్షలో జనరల్ స్టడీస్ ప్రశ్న పత్రానికి 816 మంది దరఖాస్తులు సమర్పించారు. సంబంధిత రీకౌంటింగ్ ప్రక్రియ పూర్తయిందని, ఆ వివరాలను జూన్ 1 నుంచి మండలి వెబ్‌సైట్లోని ఆయా అభ్యర్థుల వ్యక్తిగత లాగిన్ ఖాతాలో అందుబాటులో ఉంచుతామని ఛైర్మన్ తెలిపారు. ఉత్తీర్ణులైన అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన త్వరలో మొదలవుతుందని చెప్పారు. ఆలోపే దరఖాస్తు పత్రంలో అభ్యర్థుల పేరు, కులం, విద్యార్హతలతోపాటు ఇతర వివరాల్లో తప్పులుంటే సరిదిద్దుకోవచ్చన్నారు. జూన్ 4వ తేదీ ఉదయం 8 గంటల నుంచి 7వ తేదీ రాత్రి 8 గంటల వరకు గడువు ఇచ్చినట్టు చెప్పారు. ధ్రువపత్రాల పరిశీలనకు హాజరయ్యే అభ్యర్థులు 2014 జూన్ 2 తర్వాత పొందిన కులధ్రువీకరణ పత్రాలను, ఏజెన్సీ ప్రాంత గిరిజనులు తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబరు 24 ప్రకారం అధీకృత ప్రభుత్వ విభాగం నుంచి పొందిన ధ్రువపత్రాన్ని వెంట తెచ్చుకోవాలని సూచించారు.

## 18వ అంతస్తు నుంచి దూకి యువతి ఆత్మహత్య

సీఏ పరీక్షల్లో తప్పడంతో మనస్తాపం



తేజస్వి మృతదేహం

**మాదాపూర్, న్యూస్‌టుడే:** సీఏ పరీక్షల్లో తప్పడంతో మనస్తాపానికి గురైన ఓ యువతి.. అపార్టుమెంట్ 18వ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన హైదరాబాద్ మాదాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా రఘుపతిపేటకు చెందిన అలేటి రవీందర్‌రెడ్డి ఎల్బీనగర్‌లో నివాసముంటూ కారు డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. ఈయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు. చిన్నకుమార్తె తేజస్వి(20) సీఏ విద్యార్థిని. 3నెలల క్రితం విడుదలైన సీఏ తుది పరీక్షల ఫలితాల్లో ఆమె తప్పింది. అప్పటినుంచి ముభావంగా ఉంటున్న ఆమె 20 రోజుల కిందట చందానగర్‌లో నివాసముంటున్న తన మామయ్య మధుసూదన్‌రెడ్డి ఇంటికి వచ్చి అక్కడే ఉంటోంది. మాదాపూర్ ఖానామెట్ ప్రాంతంలోని మీనాక్షి స్కైలాంజ్ అపార్టుమెంట్స్‌లో మధుసూదన్‌రెడ్డికి సూపర్‌మార్కెట్ ఉంది. తేజస్వి పక్షం రోజులుగా అందులో సూపర్‌వైజర్‌గా పనిచేస్తోంది. రోజూ మాదిరిగానే శుక్రవారం ఉదయం విధులకు వచ్చిన ఆమె మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో అపార్టుమెంట్ 18వ అంతస్తు పైకి వెళ్లి అక్కడి నుంచి కిందకు దూకింది. తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మృతిచెందింది. పరీక్షల్లో తప్పడంతో ముభావంగా ఉంటోందని, అందుకే ఆత్మహత్యకు పాల్పడిందని కుటుంబ సభ్యులు తెలిపినట్లు పోలీసులు చెప్పారు.

## ఎడ్‌సెట్‌కు 82% మంది హాజరు

**ఉస్మానియా యూనివర్సిటీ, న్యూస్‌టుడే:** బీఈడీ కోర్సుల్లో ప్రవేశం కోసం నిర్వహించిన టీఎస్‌ఎడ్‌సెట్-2019 పరీక్ష శుక్రవారం ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 52,380 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 43,113 (82.30శాతం) హాజరయ్యారు. ప్రాథమిక కీని ఈ నెల 4వ తేదీన విడుదల చేస్తారు. అభ్యంతరాలను 6వ తేదీ వరకు స్వీకరించి, 15వ తేదీన ఫలితాలను విడుదల చేస్తామని కన్వీనర్ ప్రొ.మృణాళిని తెలిపారు.

### ముగిసిన పీజీఈసెట్ పరీక్షలు

రాష్ట్రంలోని ఇంజినీరింగ్ పీజీ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించిన టీఎస్‌పీజీఈసెట్-2019 పరీక్షలు శుక్రవారం ముగిశాయి. రాష్ట్రవ్యాప్తంగా మే 28 నుంచి 31వ తేదీ వరకు పరీక్షలను నిర్వహించారు. 19 కోర్సులకు 20,415 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా వారిలో 17,722మంది హాజరయ్యారు. ఈ ప్రవేశ పరీక్షల ద్వారా రాష్ట్రంలోని ఎంఈ, ఎంటెక్, ఎంఫార్మసీ, ఎం.ఆర్క్ కోర్సుల్లో ప్రవేశాలు నిర్వహిస్తారు. ప్రాథమిక కీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉందని, అభ్యంతరాలను ఈ నెల 3వ తేదీ వరకు స్వీకరిస్తామని సెట్ కన్వీనర్ ప్రొ.కుమార్ తెలిపారు. ఫలితాలను జూన్ మూడో వారంలో ప్రకటిస్తామన్నారు.

## అన్ని వర్సిటీల్లో ఏకరూప డిగ్రీ

**ఈనాడు, హైదరాబాద్:** ఒక్కో విశ్వవిద్యాలయంలో ఒక్కోరకమైన డిగ్రీ కోర్సులు.. పాఠ్య ప్రణాళిక. పరీక్షలు, ప్రశ్నపత్రాల విధానమూ వేర్వేరు. క్రెడిట్లు ఎవరిష్టం వారిది. ఇదంతా గందరగోళంగా మారిందని భావించిన రాష్ట్ర ఉన్నత విద్యామండలి.. ఈ నూతన విద్యాసంవత్సరం నుంచి ఏకరూప విధానంలో ఉండే డిగ్రీ కోర్సులను అందుబాటులోకి తీసుకురానుంది. గత విద్యాసంవత్సరమే దీనిపై కొంత అధ్యయనం చేసిన అధికారులు సంప్రదాయ డిగ్రీ కోర్సులైన బీఏ, బీకాం, బీఎస్సీలను అందించే 6 రాష్ట్ర విశ్వవిద్యాలయాల పరిధిలో ఈసారి అమలు చేయనున్నారు. ఆయా సబ్జెక్టులపై ఏకాభిప్రాయానికి వచ్చేందుకు మండలి.. ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, శాతవాహన, మహాత్మాగాంధీ, పాలమూరు విశ్వవిద్యాలయాల బోర్డు ఆఫ్ స్టడీస్ అధికారులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే కొన్ని సబ్జెక్టులపై ఏకాభిప్రాయానికి రాగా..శుక్రవారం ఆంగ్లం, ఇతర భాషా సబ్జెక్టులపై చర్చించారు. సమావేశంలో మండలి ఛైర్మన్ పాపిరెడ్డి, ఉపాధ్యక్షుడు ఆర్.లింబాద్రి తదితరులు పాల్గొని సూచనలు చేశారు. ఆ నిర్ణయాలను సమావేశం అనంతరం వారు విలేకర్లకు వివరించారు.

### డిగ్రీలో మార్పులపై ముఖ్య నిర్ణయాలివీ

★ రాష్ట్రంలో 2016-17 విద్యాసంవత్సరం నుంచి ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్ (సీబీసీఎస్) అమలు చేస్తున్నారు. అందులో భాగంగా సెమిస్టర్ విధానం అమలవుతోంది. ఒక్కో సెమిస్టర్‌కు 90 పనిదినాలు ఉంటాయి. ఈసారి కొంత సిలబస్ తగ్గించారు. దీంతో బీకాంలో 180 క్రెడిట్లకు ఉన్న సిలబస్ కాస్తా ఇప్పుడు 150 క్రెడిట్లకు కుదించారు.

★ గతంలో బీకాంలో 180, బీఏలో 160 క్రెడిట్లు ఉండేవి. వర్సిటీని బట్టి మారేవి. ఇక నుంచి ప్రతి డిగ్రీ కోర్సుకు మూడేళ్లలో 150 క్రెడిట్లు ఉంటాయి. అంటే ప్రతిసెమిస్టర్‌కు 25క్రెడిట్లు ఉంటాయి. గ్రేడ్లు కూడా అన్ని వర్సిటీల్లో ఒకేవిధంగా ఉంటాయి.

★ ప్రతి వర్సిటీలో ఒకే పాఠ్య ప్రణాళిక ఉంటుంది. సబ్జెక్టుల్లోఅధ్యాయాలు, పాఠాలూ ఒకేలా ఉంటాయి. ప్రశ్నపత్రాల విధానమూ ఒకేలా ఉంటుంది.

★ గతేడాది వరకు మూడో సంవత్సరంలో భాషా సబ్జెక్టులు ఉండేవి కావు. ఈసారి చివరి ఏడాదీ ఆంగ్లం సబ్జెక్టు అందరికీ తప్పనిసరి. ఇక ద్వితీయ భాషగా తెలుగు, సంస్కృతం, హిందీ, ఉర్దూ, పర్షియన్, అరబిక్, మరాఠీ ఉంటాయి. కమ్యూనికేషన్ నైపుణ్యాలు అవసరమని భావించి చివరి ఏడాదిలో ఆంగ్లాన్ని తెచ్చారు. అందులో భాగంగా లింగ సమానత్వం లాంటివి చదవాల్సి ఉంటుంది.

★ ఆంగ్లం సబ్జెక్టుకు మొదటి, రెండో సెమిస్టర్‌లో 4 క్రెడిట్లు.. మిగిలిన 4 సెమిస్టర్లలో 3 చొప్పున క్రెడిట్లు ఇస్తారు. అంటే మొత్తం 20 క్రెడిట్లు వస్తాయి. గతంలో 18 క్రెడిట్లు ఇవ్వాలని భావించినా దానివల్ల ఉన్నత విద్యకు వెళ్లినప్పుడు సమస్య అవుతుందని ఆంగ్లం సబ్జెక్టుకు క్రెడిట్లు పెంచారు.

★ ప్రతిభను పెంచుకోవడం, నైపుణ్యాలను నేర్చుకోవడంపైనే ఈసారి దృష్టిపెట్టారు. నైపుణ్య పెంపులో భాగంగా కంప్యూటర్ కోర్సుల లాంటివి అందుబాటులోకి తెస్తారు. నైపుణ్యాల అభివృద్ధి కోసం ఇప్పటికే యూజీసీ తయారు చేసిన జాబితాతోపాటు తెలంగాణ ఉన్నత విద్యామండలి మరో జాబితాను రూపొందించింది. వాటిని వర్సిటీలకు పంపిస్తారు. వాటికి కూడా కొన్ని క్రెడిట్లు ఇస్తారు. అవన్నీ 150 క్రెడిట్లలోనే ఉంటాయి.

# వ్యవసాయానికి రుణమేదీ?

అన్నదాతకు బ్యాంకుల అండ అంతంతే ◆ అమలుకు నోచుకోని ఆర్‌బీఐ నిబంధనలు ◆ ఎస్ఎల్‌బీసీ నివేదికలో వెల్లడి




ఈనాడు - హైదరాబాద్

వ్యవసాయం ఏటికేడు భారమవుతోంది.. ఏటా పెట్టుబడి వ్యయం అంతకంతకూ పెరుగుతోంది.. అయినా, దీనికి అనుగుణంగా బ్యాంకుల నుంచి సాగు రుణాలు మాత్రం పెరగడం లేదు. నిర్దేశించుకున్న లక్ష్యాల మేరకైనా బ్యాంకులు పంట రుణాలు అందించలేకపోవడంతో అన్నదాతకు ఇబ్బందులు తప్పడంలేదు. విద్యా రుణాలు కూడా గగనంగా మారాయి. తాజాగా రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి (ఎస్ఎల్‌బీసీ) సమావేశం జరిగిన నేపథ్యంలో రుణాలకు సంబంధించిన వివరాలను ఎస్ఎల్‌బీసీ విడుదల చేసింది. అందులోని ముఖ్యాంశాలివీ..

◆ 2018-19 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకులు పంట రుణాల్లో 80 శాతంలోపే లక్ష్యాలను పూర్తి చేశాయి. ఏటా వాటి పెరుగుదల నామమాత్రంగానే ఉంటోంది.
◆ ఖరీఫ్ రుణ లక్ష్యంలో 77 శాతం మాత్రమే చేరుకోగా రబీలో ఇది 82.3 శాతంగా ఉంది.
◆ గత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో బ్యాంకుల ద్వారా పంట రుణంగా రూ.42,494 కోట్లు అందించాలని లక్ష్యంగా పెట్టుకోగా.. రూ.33,751 కోట్లు మాత్రమే అందించగలిగారు.
◆ పంట రుణాల లక్ష్యాన్ని ఖరీఫ్‌లో 77 శాతం మాత్రమే చేరుకోగా.. రబీలో ఆ శాతం 82గా ఉంది.

### సహకార, గ్రామీణ బ్యాంకుల వెనుకబాటు

గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు అండగా నిలవాల్సిన సహకార, గ్రామీణ బ్యాంకులు రుణాలను అందించడంలో వెనుకబడుతున్నాయి. వ్యవసాయానికి పెట్టుబడి రుణాలు, ఈ రంగంలో మౌలిక సదుపాయాలు, వ్యవసాయ అనుబంధ రంగాలకు రుణాలు ఇవ్వాల్సిన లక్ష్యాల్లో 40 శాతం కూడా చేరుకోవడంలేదు.

◆ 2018-19 ఆర్థిక సంవత్సరంలో ఖరీఫ్‌లో రూ.2747 కోట్లు, రబీలో రూ.2584 కోట్లు పంట రుణాలను అందించిన సహకార బ్యాంకులు.. వ్యవసాయ, ఇతర రుణాల లక్ష్యంలో 34.6 శాతం మాత్రమే చేరుకున్నాయి. దీర్ఘకాలిక వ్యవసాయ అనుబంధ రుణాలు విభాగంలో రూ.1,272 కోట్లు అందించాలని నిర్ణయించగా.. రూ.440 కోట్లు మాత్రమే ఇచ్చాయి.
◆ పంట రుణాలు అందించడంలో గ్రామీణ బ్యాంకులు దారుణంగా వెనుకబడ్డాయి. లక్ష్యంలో 51 శాతం మాత్రమే పూర్తి చేశాయి.

### విద్యకు రుణం గగనమే

విద్యారుణాల ఇవ్వడానికి కూడా బ్యాంకులు ఆసక్తి చూపడంలేదు. ఓ వైపు విద్యార్థులు, కోర్సు ఫీజులు పెరుగుతున్నా.. తక్కువ లక్ష్యాలను నిర్దేశించుకుంటున్న బ్యాంకులు ఆ మేరకు కూడా రుణాలు ఇవ్వడం లేదు.

రాష్ట్రంలో బ్యాంకులు విద్యారుణాల లక్ష్యంలో కేవలం 29.6 శాతం మాత్రమే అందజేశాయి. గత ఏడాది రూ.1798 కోట్లు రుణాలుగా అందించాలని లక్ష్యంగా పెట్టుకొని.. రూ.533 కోట్లు మాత్రమే ఇచ్చాయి.

### ఆర్‌బీఐ నిబంధనలు..

◆ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నిబంధనలు అమలు కావడం లేదు. రాష్ట్రంలో ప్రాధాన్య రంగంలో రుణాలు 40 శాతం ఉండాలని ఆర్‌బీఐ నిర్దేశించగా.. అది 33.77 శాతంగా మాత్రమే ఉంది.
◆ చిన్న, మధ్య తరగతి రైతులకు ఆర్‌బీఐ నిబంధనల మేరకు 8 శాతం మేర రుణాలు ఇవ్వాల్సి ఉండగా.. అది 6.15 శాతంగానే ఉంది.
◆ సూక్ష్మ పరిశ్రమలకు రుణాలు 7.5 శాతం అందాల్సి ఉండగా.. 4.64 శాతమే అందాయి.
◆ అదేవిధంగా బలహీనవర్గాలకు రుణాల తోడ్పాటు పదిశాతానికిగాను 9.53 శాతం, మహిళలకు ఐదు శాతం నిర్దేశించగా.. అంతకంటే ఎక్కువగా 6.69 శాతం రుణాలు అందించారు.

### నెరవేరని ప్రధాని టాస్క్‌ఫోర్సు సిఫార్సులు

సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలకు ఇచ్చే రుణాల్లో ఏటా 20 శాతం పెంపు ఉండాలని ప్రధానమంత్రి నేతృత్వంలోని టాస్క్‌ఫోర్సు సిఫార్సు చేసినా.. అది నెరవేరడం లేదు. గత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో ఈ రంగంలో రుణాల పెరుగుదల 8.3 శాతమే.

### వ్యవసాయ రుణాల్లో 4.7 శాతం ఎన్‌పీఏలు

మొత్తంగా వ్యవసాయ రుణాల్లో 17.23 శాతం చెల్లించాల్సిన గడువు దాటినా చెల్లించకుండా (ఓవర్‌డ్యూ) ఉండగా.. 4.7 శాతం నిరర్థక ఆస్తులు(ఎన్‌పీఏ)గా ఉన్నట్లు నివేదికలో వివరించారు. విద్యా రుణాల్లో గడువు తీరినా చెల్లించనవి 13.96 శాతం కాగా.. ఎన్‌పీఏలుగా 3.83 శాతంగా ఉన్నాయని తెలిపారు.

**రాష్ట్రంలో మూడేళ్లుగా బ్యాంకులు అందించిన రుణాలు ఇలా.. (రూ.కోట్లలో)**

| విభాగం | 2016–17 | 2017–18 | 2018–19 |
|---|---|---|---|
| పంట రుణాలు | 28,661 | 31,410 | 33,751 |
| వ్యవసాయ దీర్ఘకాలిక రుణాల | 6,143 | 7,320 | 12,672 |
| వ్యవసాయ మౌలిక సదుపాయాలు | 234 | 391 | 591 |
| వ్యవసాయ అనుబంధ రంగాలు | 2,374 | 3,261 | 4,336 |

**పంట రుణాల్లో బ్యాంకుల వాటా ఇలా.. (రూ. కోట్లలో)**

| బ్యాంకు | లక్ష్యం | అందించింది | శాతం |
|---|---|---|---|
| ప్రభుత్వరంగ బ్యాంకులు | 25,213 | 19,957 | 79 |
| ప్రైవేటురంగ బ్యాంకులు | 2,828 | 2,701 | 95 |
| గ్రామీణ బ్యాంకులు | 9,038 | 5,760 | 64 |
| సహకార బ్యాంకులు | 5,411 | 5,331 | 98 |

## నీటి కోసం... మూగజీవాల విలవిల



మండుటెండలో మూగజీవాలకు తాగునీటి తిప్పలు తప్పడం లేదు. హైదరాబాద్ శివారులోని తుర్కయాంజాల్ చెరువు చుక్క నీరు లేకుండా ఎండిపోయింది. మొత్తం నెర్రెలిచ్చి బురద మట్టితో దర్శనమిస్తోంది. అందులో తాగునీటి కోసం వచ్చిన గొర్రెలు, మేకలు బురదలో కూరుకుపోతున్నాయి. కాపర్లు అతి కష్టం మీద వాటిని బయటకు తీస్తున్నారు.

- ఈనాడు, హైదరాబాద్

## జగన్‌ను అభినందించేందుకు 2 రోజులు ప్రయత్నించాం

● తిరుమలలో తెదేపా ఎమ్మెల్యే గంటా

**తిరుమల, న్యూస్‌టుడే:** ఏపీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన జగన్‌మోహన్‌రెడ్డికి తెదేపా తరపున శుభాకాంక్షలు తెలిపేందుకు రెండు రోజుల పాటు ప్రయత్నించినా అవకాశం లభించలేదని తెదేపా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. తిరుమల శ్రీవారిని శుక్రవారం దర్శించుకున్న గంటా.. ఆలయం ఎదుట విలేకరులతో మాట్లాడుతూ.. 'జగన్ వద్దకు వెళ్లి స్వయంగా శుభాకాంక్షలు తెలపడానికి నాతో పాటు మా పార్టీ ఎమ్మెల్యేలు పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడును పార్టీ అధిష్ఠానం నియమించింది. జగన్‌ను కలిసే ప్రయత్నం చేసినా కుదరలేదు. ప్రమాణ స్వీకారం సందర్భంగా జగన్ చేసిన వ్యాఖ్యలు సమంజసంగా లేవు. ప్రతిపక్షంతో పాటు మీడియానూ బెదిరిస్తున్నట్లుగా మాట్లాడారు. ఎన్నికల వేళ నవరత్నాల పేరిట ఇచ్చిన హామీల నుంచి అప్పుడే తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. టెండర్ల రద్దు విషయంలో గత ప్రభుత్వంపై కక్ష తీర్చుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. దిల్లీలో మోదీని కలిశాక ప్రత్యేక హోదాపై స్పష్టంగా మాట్లాడలేక జగన్ డొంకతిరుగుడుగా వ్యవహరించారు. వృద్ధుల పింఛన్లు రూ.3వేలకు పెంచుతామని చెప్పి.. కేవలం రూ.250 పెంచి రూ.2,250కి పరిమితం చేశారు. మద్యపాన నిషేధం విషయంలోనూ మాట దాటవేస్తూ దశలవారీగా అమలుచేసి ఆఖరుగా హోటళ్లలో విక్రయిస్తామని అంటున్నారు'ని వ్యాఖ్యానించారు.

Eenadu epaper

Downloaded from Playstore: Todays NewsPaper Telugu



వేములవాడలో రాజరాజేశ్వరి అమ్మవారికి అగ్గిపెట్టె చీరను సమర్పిస్తున్న నేత కార్మికుడు విజయకుమార్

## అమ్మవారికి కానుకగా అగ్గిపెట్టెలో చీర

వేములవాడ, న్యూస్‌టుడే: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ ఆలయంలోని రాజరాజేశ్వరిదేవికి అగ్గిపెట్టెలో ఇమిడే చీరను శుక్రవారం ఓ నేత కార్మికుడు బహూకరించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన నల్లా విజయ్‌కుమార్ తాను రూపొందించిన చీరను పూజల అనంతరం దేవాలయ కార్యనిర్వహణాధికారి దూస రాజేశ్వర్‌కు అందజేశారు. ఆ భక్తుడికి ఆలయ అర్చకులు, అధికారులు ప్రసాదాలు అందించి సత్కరించారు.



శాసనసభ కార్యదర్శి నుంచి ధ్రువీకరణ పత్రాన్ని అందుకుంటున్న నవీన్‌రావు. పక్కన మంత్రులు మల్లారెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, మహమూద్ అలీ, ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ తదితరులు

## ఎమ్మెల్సీగా నవీన్‌రావు ఏకగ్రీవం

ఈనాడు, హైదరాబాద్: ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెరాస అభ్యర్థి కుర్మయ్యగారి నవీన్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన ఒక్కరే నామినేషన్ వేయడం.. నామినేషన్ల దాఖలు, ఉపసంహరణ గడువు ముగియడంతో నవీన్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, శాసనసభ కార్యదర్శి నరసింహచార్యులు శుక్రవారం ఎన్నిక ధ్రువపత్రాన్ని ఆయనకు అందజేశారు. మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్‌యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నవీన్‌రావును అభినందించారు. అనంతరం నవీన్ శాసనసభ నుంచి గన్‌పార్కు వెళ్లి అమరవీరుల స్తూపానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "పెద్దల సభకు ఎన్నికయ్యేందుకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు. నాకు అవకాశం కల్పించిన సీఎం కేసీఆర్, పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌లకు రుణపడి ఉంటా. అంకితభావంతో పనిచేస్తూ పార్టీ ప్రతిష్ఠను మరింతగా పెంపొందించేందుకు కృషి చేస్తా" అని అన్నారు. మంత్రులు మహమూద్ అలీ, తలసాని, శ్రీనివాస్‌గౌడ్‌లు మాట్లాడుతూ.. "నవీన్‌రావు విజయంతో మండలిలో తెరాస బలం మరింత పెరిగింది. శుక్రవారం జరిగిన వరంగల్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాల స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ మా పార్టీయే ఘన విజయం సాధిస్తుంది" అని చెప్పారు.

### నవీన్‌రావుకు ముఖ్యమంత్రి అభినందనలు

ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన నవీన్‌రావును ముఖ్యమంత్రి కేసీఆర్ అభినందించారు. ఫలితం వెల్లడి అనంతరం నవీన్‌రావు శుక్రవారం రాత్రి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. సీఎం ఆయనను అభినందిస్తూ, ఎమ్మెల్సీగా రాణించాలని ఆకాంక్షించారు.

## తెలంగాణలో చలనచిత్ర రంగ అభివృద్ధికి సహకరించాలి

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణలో చలనచిత్ర రంగం మరింత ముందుకెళ్లేందుకు ఈ రంగ ప్రముఖులు సహకరించాలని రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పి.రామ్మోహన్‌రావు కోరారు. కొత్తగా ఎన్నికైన మా (మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్) కార్యవర్గ ప్రతినిధులు శుక్రవారమిక్కడ ఎఫ్‌డీసీ కార్యాలయంలో రామ్మోహన్‌రావును కలిశారు. చిత్రరంగానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. త్వరలో విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేస్తామని రామ్మోహన్‌రావు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో 'మా' అధ్యక్షుడు నరేష్, ఉపాధ్యక్షుడు రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి జీవితలతోపాటు సంయుక్త కార్యదర్శి గౌతం రాజు, కల్యాణి, సురేష్, శ్రీనివాస్, రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

### ఎఫ్‌డీసీ ఈడీగా పవన్‌కుమార్

తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థ(ఎఫ్‌డీసీ) కార్యనిర్వాహక సంచాలకునిగా జె.పవన్‌కుమార్ బాధ్యతలు చేపట్టారు. సమాచార, పౌర సంబంధాల శాఖలో సహాయ సంచాలకులుగా ఉన్న ఆయనకు ఉపసంచాలకులుగా ప్రభుత్వ పదోన్నతి కల్పించి ఎఫ్‌డీసీలో నియమించింది.

## 3న ఎమ్మెల్యే పదవికి ఉత్తమ్ రాజీనామా!

హుజూర్‌నగర్, న్యూస్‌టుడే: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హుజూర్‌నగర్ శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేయనున్నారు. రాజీనామా పత్రాన్ని సభాపతికి సోమవారం అందజేయనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఉత్తమ్ 2018 డిసెంబరులో జరిగిన శాసనసభ ఎన్నికల్లో హుజూర్‌నగర్ నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు. అనంతరం కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయం మేరకు నల్గొండ లోక్‌సభ స్థానానికి పోటీ చేసి గెలుపొందారు. గురువారం ఎంపీగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

### పోటీకి పద్మావతి విముఖత!

హుజూర్‌నగర్ శాసనసభ సభ్యత్వానికి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రాజీనామా అనంతరం జరిగే ఉప ఎన్నికలో ఆయన సతీమణి పద్మావతి అక్కడి నుంచి పోటీ చేస్తారని ప్రచారం జరుగుతోంది. కానీ ఆమె హుజూర్‌నగర్ నుంచి పోటీ చేసేందుకు విముఖత చూపుతున్నట్లు సమాచారం. 2014లో కోదాడ నుంచి గెలుపొందిన పద్మావతి 2018 ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు.


భారత ఆహార సంస్థ
ఫోన్ నెం: 040 23422366
ఫ్యాక్స్ నెం: 23235033
ఈమెయిల్: srmap.fci@nic.in
ప్రాంతీయ కార్యాలయం, 3వ అంతస్తు, హెచ్ఏసీఏ భవన్, పబ్లిక్ గార్డెన్ రోడ్డు, హైదరాబాద్ - 500004
No. S&C 15(54)/2019-21/BSC CHPLY/TNK/CONT తేది:01.06.2019
ఈ-టెండర్ల కోసం ఆహ్వానం
భారత ఆహార సంస్థ, ప్రాంతీయ కార్యాలయం: హైదరాబాద్ ఈ-టెండరింగ్/ఈ-సంపాదన ద్వారా జీబీఎస్ చర్లపల్లి వద్ద ఐటీసీ నియామకం కోసం టెండర్ ఆహ్వానిస్తుంది. టెండర్ డాక్యుమెంట్‌ను www.fci.gov.in & www.eprocure.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. బిడ్డర్లు తమ టెండర్ డాక్యుమెంట్లను (పీడీఎఫ్ రూపంలో) www.eprocure.gov.in పై మాత్రమే సమర్పించాలి. ఈ కార్యాలయం భారత ఆహార సంస్థ, ప్రాంతీయ కార్యాలయం, హైదరాబాద్‌లో శ్రీ-బిడ్ సమావేశాన్ని 07-06-2019న మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహిస్తుంది.
జనరల్ మేనేజర్ (ప్రాంతీయ)


జులై 4 నుంచి ఆరో తేదీ వరకు వాషింగ్టన్‌లో తానా 22వ మహాసభలకు హాజరు కావాలని సంఘం అధ్యక్షుడు సతీశ్ వేమన, ఇతర ప్రతినిధులు రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక శాఖల మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్‌ను ఆహ్వానించారు. మంగళవారం మంత్రిని సచివాలయంలో కలిసి ఆ మేరకు ఆహ్వాన పత్రికను అందజేశారు.


JAWAHARLAL NEHRU TECHNOLOGICAL UNIVERSITY HYDERABAD
Kukatpally, Hyderabad - 500 085, Telangana State, India
CONVENTIONAL TENDER BOX NOTICE

| Sl. No. | NIT No. & Date | Details of Lease |
|---|---|---|
| 1. | JNTUH/ED/KBD/3736/ 2019-20 Dt: 01.06.2019 | Running of hostel mess for Boys and Girls hostels at JNTUH, College of Engineering, Jagithyal, Nachupally (Kondagattu), Kodimial (M), Jagithyal District. |

Further details available on www.jntuhcej.ac.in
Sd/- REGISTRAR


# ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు

- క్యాంపుల నుంచి నేరుగా పోలింగు కేంద్రాలకు వచ్చిన ఓటర్లు



నల్గొండ గడియారం కూడలిలో ఆర్ అండ్ బీ అతిథిగృహం వద్ద పోటాపోటీగా నినాదాలు చేస్తూ గుమిగూడిన కాంగ్రెస్, తెరాస కార్యకర్తలు



వరంగల్ అర్బన్ జిల్లా హన్మకొండలోని జిల్లా పరిషత్ కార్యాలయానికి ఓటు వేసేందుకు క్యూలైన్లలో వస్తున్న జడ్పీటీసీలు, ఎంపీటీసీ సభ్యులు

ఈనాడు, హైదరాబాద్, నల్గొండ, వరంగల్: రాష్ట్ర శాసనమండలిలో ఖాళీ అయిన మూడు ఎమ్మెల్సీ స్థానాల భర్తీకి శుక్రవారం పోలింగు ప్రశాంతంగా ముగిసింది. వరంగల్, రంగారెడ్డి, నల్గొండ ఎమ్మెల్సీ స్థానాల్లో ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. మూడు నియోజకవర్గాల్లో కలిసి మొత్తం పోలింగు శాతం 98.66గా నమోదైంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో తెరాస కాంగ్రెస్ శ్రేణుల మధ్య జరిగిన వాగ్వాదం మినహా రెండు స్థానాల్లో ఎలాంటి ఘటనలు చోటుచేసుకోలేదు. ఆయా పార్టీల కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ సభ్యులు నేరుగా పోలింగు కేంద్రాలకు చేరుకొని ఓట్లు వేశారు. మూడు జిల్లాల పరిధిలో ఎక్స్‌అఫిషియో సభ్యులుగా ఓట్లను నమోదు చేసుకున్న ఎంపీలు, ఎమ్మెల్యేలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సోమవారం ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

### అధికార పార్టీ ధీమా

మూడు స్థానాల్లో ఉప ఎన్నికల ఫలితాలపై తెలంగాణ రాష్ట్రసమితి ధీమాతో ఉంది. పోలింగు సరళిని బట్టి మూడు స్థానాల్లోనూ తమకు అనుకూల ఫలితాలు వస్తాయని ఆశిస్తోంది. అన్ని జిల్లాల్లో పకడ్బందీ వ్యూహంతో అధికార పార్టీ రంగంలోకి దిగింది. ఆయా జిల్లాల్లో మంత్రులతో పాటు ఇతర జిల్లాల నుంచి మంత్రులను, ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను మోహరించింది. పార్టీ అభ్యర్థులైన మాజీ మంత్రి మహేందర్‌రెడ్డి (రంగారెడ్డి), పార్టీ కార్యదర్శి పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి (వరంగల్), పార్టీనేత తేర చిన్నపరెడ్డి (నల్గొండ)లు పోలింగు కేంద్రాలను సందర్శించారు. ఎమ్మెల్సీ ఎన్నికల సరళి, పార్టీ సభ్యుల పాల్గొనడం, జిల్లాల వారీగా ఓటింగు శాతాలు ఇతర అంశాలను తెరాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ఎన్నికల్లో ఆశాజనకంగా పోలింగు జరిగిందని మంత్రులు కేటీఆర్‌కు వెల్లడించారు. కేటీఆర్ శుక్రవారం రాత్రి ఎమ్మెల్సీ ఎన్నికల సరళిపై సీఎంను కలిసి వివరాలను అందించారు.

| నియోజకవర్గం | మొత్తం ఓటర్లు | ఓటేసిన వారు | పోలింగ్ శాతం |
|---|---|---|---|
| రంగారెడ్డి | 806 | 797 | 98.88 |
| నల్గొండ | 1086 | 1073 | 98.80 |
| వరంగల్ | 902 | 883 | 97.89 |
| పోలింగ్ శాతం | 2794 | 2753 | 98.66 |

### కాంగ్రెస్, తెరాస వర్గాల స్వల్ప ఘర్షణ

- నల్గొండ, సూర్యాపేటల్లో కాంగ్రెస్, తెరాస వర్గాల మధ్య స్వల్ప ఘర్షణ నెలకొంది. పోలింగ్ కేంద్రం సమీపంలోని ఆర్‌అండ్‌బీ శాఖకు చెందిన గెస్ట్‌హౌస్‌లో మాజీ ఎమ్మెల్యే వీరేశం, తెరాస నాయకులు ఉన్నారని.. ఇది ఎన్నికల కోడ్ ఉల్లంఘన అని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పోలీసులతో వాగ్వాదానికి దిగారు. పోటీగా తెరాస శ్రేణులు కోమటిరెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో ఉద్రిక్తత నెలకొంది. రెండు వర్గాలు తోపులాటకు దిగడంతో పోలీసులు చెదరగొట్టారు.
- సూర్యాపేట పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకొన్న మంత్రి జగదీశ్‌రెడ్డి కొద్దిసేపు లోపలే ఉండటంతో బయట ఉన్న కాంగ్రెస్ శ్రేణులు మంత్రి బయటకు రావాలని నినాదాలు చేశారు.
- ఎంపీటీసీ సభ్యులకు నిధులు, విధులు కేటాయించలేదని నిరసన తెలుపుతూ శాలిగౌరారం మండల కేంద్రం, అదే మండలం ఊట్కూరుకు చెందిన ఇద్దరు ఎంపీటీసీ సభ్యులు అంజయ్య, పాపిరెడ్డి అర్ధనగ్నంగా పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేశారు.

### వరంగల్‌లో ప్రశాంతం

వరంగల్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా మొత్తం పది పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇక్కడ ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఉన్న ఎంపీలు పసునూరి దయాకర్, బండా ప్రకాశ్, ఎమ్మెల్సీ, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, వినయ్‌భాస్కర్, నన్నపునేని నరేందర్ తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

### రంగారెడ్డిలో ఓటర్లు ససేమిరా

రంగారెడ్డి ఎమ్మెల్సీ నియోజకవర్గంలోని కొందరు ఓటర్లు బరిలో ఉన్న ఒక అభ్యర్థికి చుక్కలు చూపించారు. ఆయన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో వారం రోజులకుపైగా శిబిరం నిర్వహించారు. అక్కడే ఒక్కో ఓటరుకు రూ.లక్ష అందజేశారు. మరో రూ.లక్ష ఇవ్వాల్సి ఉండగా పోలింగ్ రోజు శుక్రవారం ఉదయం చెక్కు ఇచ్చేందుకు అంగీకరించారు. గత ఎన్నికల్లో ఇలా చెక్కు తీసుకుని బ్యాంకుకు వెళితే డబ్బులు లేవని, ఈసారి తాము చెక్కు తీసుకోబోమంటూ ఓటర్లు చెప్పారు. దీంతో క్రాస్ ఓటింగ్ జరిగే ప్రమాదం ఉందని భావించిన ఆ పార్టీ ముఖ్యనాయకుల్లో ఒకరు నగదును సర్దుబాటు చేయడంతో ఓటర్లు పోలింగు కేంద్రాలకు వెళ్లినట్లు సమాచారం.

# 8న ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ విస్తరణ

- అదేరోజు ఉదయం 8:39 గంటలకు సచివాలయంలోకి జగన్ ప్రవేశం
- మంత్రుల ప్రమాణస్వీకారం వెంటనే కేబినెట్ భేటీ



ఈనాడు, అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన మంత్రివర్గాన్ని ఈనెల 8న విస్తరించనున్నారు. ఆ రోజు వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం వద్ద మైదానంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేయనున్న వేదికపై కొత్త మంత్రులతో రాష్ట్ర గవర్నర్ నరసింహన్ ప్రమాణం చేయించనున్నారు. ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో పూర్తి స్థాయి మంత్రివర్గాన్ని ఒకేసారి ఏర్పాటుచేసే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని వైకాపా వర్గాలు తెలిపాయి. శనివారంనుంచి వివిధ శాఖల సమీక్షను ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. ఆయా శాఖల స్థితిగతులు, ఏ స్థాయిలో మార్పుచేర్పులు చేయాలి? ఎవరికి బాధ్యతలు అప్పగిస్తే బాగుంటుందనేదీ అంచనా వేయనున్నారని పార్టీ సీనియర్ నేత ఒకరు చెప్పారు. దీని ఆధారంగా మంత్రుల జాబితాను ప్రకటించే అవకాశం ఉందని వివరించారు. మంత్రుల ప్రమాణస్వీకార కార్యక్రమం ముగిశాక ఉదయం 11:49 గంటలకు ముఖ్యమంత్రి జగన్ అధ్యక్షతన రాష్ట్ర నూతన మంత్రివర్గం తొలిసారి సమావేశం కానుంది. ముఖ్యమంత్రి జగన్ ఈ నెల 8న తొలిసారి వెలగపూడిలోని సచివాలయంలోకి అడుగుపెట్టనున్నారు. ఆ రోజు ఉదయం 8:39 గంటలకు సచివాలయంలోని మొదటి బ్లాక్‌లో ఉన్న ముఖ్యమంత్రి కార్యాలయంలోకి ప్రవేశించనున్నారు. చిన్న మార్పులు చేస్తూ ముఖ్యమంత్రి కార్యాలయానికి అధికారులు తుది మెరుగులు దిద్దుతున్నారు. ఛాంబర్‌లోకి ప్రవేశించాక జగన్ కొన్ని ముఖ్యమైన దస్త్రాలపై సంతకాలు చేయనున్నారు. జగన్ శనివారం సాయంత్రం హైదరాబాద్‌కు వెళ్లి గవర్నర్ నరసింహన్ రాజ్‌భవన్‌లో ఇవ్వనున్న ఇఫ్తార్ విందులో పాల్గొననున్నారు. ఆదివారం హైదరాబాద్‌లోనే ఉంటారని పార్టీ వర్గాలు తెలిపాయి. సోమవారం నుంచి తాడేపల్లిలో ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో శాఖల సమీక్షను జగన్ కొనసాగించనున్నారు.

తెలంగాణకు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మి శుక్రవారం తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయానికి వచ్చారు. అక్కడ రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి అజేయకల్లంతో భేటీ అయ్యారు. తెలంగాణ నుంచి ఏపీకి వచ్చేందుకు సిద్ధమైనందున ఈ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. శనివారం ఆమె సీఎం జగన్ని కలిసే అవకాశం ఉందని అధికారవర్గాలు తెలిపాయి.

# 4 నుంచి 16 దిశగా..

- తెలంగాణ నుంచి ఎంపీ స్థానాలన్నీ గెలిచేలా కృషి చేస్తాం
- భాజపా రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ ధీమా



శుక్రవారం దిల్లీలో కేంద్ర హోంశాఖ సహాయమంత్రి కిషన్ రెడ్డిని సత్కరిస్తున్న తెలంగాణ భాజపా అధ్యక్షుడు కె.లక్ష్మణ్. చిత్రంలో పార్టీ ప్రధాన కార్యదర్శి మురళీధర్ రావు, పొంగులేటి సుధాకర్ రెడ్డి తదితరులు

ఈనాడు, దిల్లీ: తెలంగాణలో ప్రస్తుతం ఉన్న నాలుగు ఎంపీ స్థానాల నుంచి పదహారు స్థానాలనూ భాజపానే గెలుచుకునేలా కృషి సాగిస్తామని ఆ పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు లక్ష్మణ్ అన్నారు. వారసత్వ, కుటుంబ రాజకీయాలకు స్వస్తి పలికిన ప్రజలు నరేంద్ర మోదీని రెండోసారి ప్రధానిగా అఖండ మెజారిటీతో గెలిపించారన్నారు. చాయ్‌వాలాగా ఉండి ప్రధాని అయిన మోదీ మొదలు..ఎప్పుడూ సైకిల్‌పైనే తిరిగే అర్జున్‌రాం, ఇప్పటి దాకా పూరిపాకలో ఉన్న సారంగి వంటివారిని భాజపా హయాంలోనే పార్లమెంటులో చూడగలమని చెప్పారు. భాజపా నేతలతో కలిసి శుక్రవారం దిల్లీలో మీడియాతో మాట్లాడిన లక్ష్మణ్- పార్టీ తెలంగాణ నేత కిషన్‌రెడ్డి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కావడం సంతోషకరమని తెలిపారు. రాష్ట్రంలో భాజపా మరింత పటిష్ఠం కావడానికి నిర్మాణాత్మక వ్యూహాలు అనుసరిస్తామన్నారు. పలు పార్టీల నుంచి నాయకులు భాజపాలో చేరడానికి ఆసక్తి చూపుతున్నారన్నారు. ఆదిలాబాద్ వంటి ప్రాంతంలోనూ భాజపా గెలుపు స్ఫూర్తితో ఇకముందు గ్రామాల్లోకీ పార్టీని విస్తృతంగా తీసుకెళ్తామన్నారు. పశ్చిమ బెంగాల్ సీఎం మమత, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్..ఇద్దరూ ఒకే మనస్తత్వం కలిగినవారని విమర్శించారు.

**ఆత్మీయ సమ్మేళనం:** కేంద్ర మాజీమంత్రి బండారు దత్తాత్రేయ నివాసంలో తెలంగాణ భాజపా నేతల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఇందులో లక్ష్మణ్‌తో పాటు హోంశాఖ సహాయ మంత్రి కిషన్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర నేత శ్రీరాం వెదిరె, జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు, ఎంపీ అర్వింద్, మాజీ ఎంపీ రాపోలు ఆనందభాస్కర్, మాజీ మంత్రి డీకే అరుణ, తెలంగాణ పార్టీ నాయకులు ప్రేమేందర్‌రెడ్డి, శ్రీనివాసులు, బాల్‌రాజ్, సుధాకర్‌రెడ్డి, యడ్ల గీత ఉన్నారు.

**భాజపాలో చేరనున్న పెద్దిరెడ్డి, సురేశ్‌రెడ్డి?:** తెదేపా తెలంగాణ సీనియర్ నాయకులు ఇనగాల పెద్దిరెడ్డి, చాడ సురేశ్‌రెడ్డి భాజపాలో చేరనున్నట్లు సమాచారం. వారిద్దరూ శుక్రవారం దిల్లీలో హోంశాఖ సహాయమంత్రి కిషన్‌రెడ్డితో సమావేశమై అభినందించారు. లక్ష్మణ్‌తోనూ భేటీ అయ్యారు. పార్టీలో చేరికపైనే చర్చించినట్లు తెలిసింది.

**కిషన్‌రెడ్డికి అభినందనలు:** తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు భాజపా నేతలు కిషన్‌రెడ్డిని అభినందించారు. ఏపీ భాజపా నాయకులు మాణిక్యాలరావు, సోము వీర్రాజు, విష్ణుకుమార్‌రాజు శాలువాలతో సత్కరించారు. తెరాస నాయకులు వేణుగోపాలచారి, రామచంద్రు తేజావత్‌లు శుభాకాంక్షలు తెలిపారు.

### హోంశాఖలో ఐదో తెలుగు వ్యక్తి కిషన్‌రెడ్డి

ఈనాడు, దిల్లీ: కేంద్ర హోం శాఖలో మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తున్న ఐదో తెలుగువ్యక్తి జి.కిషన్‌రెడ్డి. ఇదివరకు ఈ బాధ్యతలను కాసు బ్రహ్మానందరెడ్డి, పీవీ నరసింహారావు, పెండేకంటి వెంకటసుబ్బయ్య, సీహెచ్ విద్యాసాగర్‌రావు నిర్వర్తించారు. ఇందిరాగాంధీ మంత్రివర్గంలో 1974 అక్టోబరు నుంచి 1977 మార్చి 24 వరకు కేబినెట్ మంత్రి హోదాలో కాసు బ్రహ్మానందరెడ్డి పని చేశారు. కేంద్రంలో ప్రతిష్ఠాత్మక పోర్టుఫోలియోగా చెప్పుకొనే హోంశాఖ బాధ్యతలు చేపట్టిన తొలివ్యక్తిగా కాసు బ్రహ్మానందరెడ్డి చరిత్రపుటలకెక్కారు. తర్వాత పీవీ నరసింహారావు రెండుసార్లు హోంశాఖ కేబినెట్ మంత్రిగా సేవలందించారు. రాజీవ్‌గాంధీ మంత్రివర్గంలో 1984 జులై 19 నుంచి డిసెంబరు 31 వరకు ఒక విడత, 1986 మార్చి 12 నుంచి మే 12 వరకు రెండో విడత హోంశాఖ బాధ్యతలను పీవీ నిర్వర్తించారు. 1985లో రాజీవ్‌గాంధీ మంత్రివర్గంలోనే కర్నూలు జిల్లాకు చెందిన పెండేకంటి వెంకటసుబ్బయ్య హోంశాఖ సహాయమంత్రిగా పనిచేశారు. మళ్లీ 1999లో వాజ్‌పేయీ మంత్రివర్గంలో ప్రస్తుత మహారాష్ట్ర గవర్నర్‌గా ఉన్న సీహెచ్ విద్యాసాగర్‌రావు హోంశాఖ సహాయ మంత్రిగా సేవలందించారు. ఇప్పుడు ఆ అవకాశం సికింద్రాబాద్ ఎంపీ జి.కిషన్‌రెడ్డికి వచ్చింది.

# జేఎల్, డీఎల్ నియామకాలు ఆలస్యం?

- మెరిట్ జాబితాలోని 30 శాతం మంది సెట్ అర్హతపై సందిగ్ధం
- తదుపరి అర్హుల గుర్తింపునకు నిర్ణయం

ఈనాడు, హైదరాబాద్: గురుకుల నియామక బోర్డు కింద చేపట్టిన గురుకుల జూనియర్, డిగ్రీ కళాశాలల్లో లెక్చరర్ల నియామకాలు మరింత ఆలస్యం కానున్నాయి. ఈ పోస్టులకు నిర్వహించిన రాత పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా 1:2 నిష్పత్తిలో ఎంపికైన అభ్యర్థుల్లో దాదాపు 30 శాతం మంది స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ (సెట్) అర్హతపై సందిగ్ధం నెలకొనడమే జాప్యానికి కారణం. గురుకులాల్లో 281 జూనియర్ లెక్చరర్ల(జేఎల్), 466 డిగ్రీ లెక్చరర్ల (డీఎల్) పోస్టుల భర్తీకి బోర్డు గతేడు జులై 31న ప్రకటన వెలువరించింది. డీఎల్ పోస్టులకు యూజీసీ నిర్వహించే నెట్ లేదా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే సెట్ పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి. ప్రకటన వెలువడే నాటికి సెట్ పరీక్ష జరిగినా ఫలితాలు రెండు నెలలు ఆలస్యంగా విడుదలయ్యాయి. ఇదే ఇప్పుడు అభ్యర్థులకు సమస్యగా మారింది.

### వారి పాపం వీరికి శాపం

డీఎల్ రాత పరీక్ష ఫలితాల విడుదల అనంతరం ప్రతిభ ఆధారంగా 1:2 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేసిన బోర్డు ధ్రువీకరణ పత్రాలను పరిశీలించింది. దాదాపు 30 శాతం మంది అభ్యర్థులకు నెట్ అర్హత లేదని, సెట్ అర్హత ఆలస్యంగా లభించిందని గుర్తించింది. వారిని జాబితా నుంచి తొలగించాలని, వారి స్థానంలో తదుపరి మెరిట్ కలిగిన అభ్యర్థుల్ని ఎంపిక చేసి ధ్రువీకరణ పత్రాలు పరిశీలించాలని నిర్ణయించింది. డీఎల్ మెరిట్ జాబితాను సవరించాలని నిర్ణయించడం, ఆ పోస్టులు భర్తీ తర్వాతనే జూనియర్ లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలని బోర్డు భావిస్తున్న క్రమంలో భర్తీ ప్రక్రియ మరింత ఆలస్యం కానుంది. "ముందుగానే జేఎల్ పోస్టులు భర్తీ చేసేందుకు సాంకేతిక సమస్యలున్నాయి. జేఎల్‌కు ఎంపికైన వారు డీఎల్ పోస్టుకు కూడా ఎంపికైన పక్షంలో సదరు జేఎల్ పోస్టు బ్యాక్‌లాగ్‌గా మిగిలిపోతుంది. నియామకాలు కొంత ఆలస్యమైనప్పటికీ ప్రతిభ కలిగిన అర్హులందరికీ ఉద్యోగాలు లభించేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకున్నాం" అని బోర్డు వర్గాలు పేర్కొంటున్నాయి. వీరి వాదన ఇలా ఉంటే సెట్ పరీక్ష ముందుగానే నిర్వహించినప్పటికీ, నోటిఫికేషన్ తేదీ నాటికి యూనివర్సిటీ ఫలితాలు విడుదల చేయలేదని అభ్యర్థులు వాదిస్తున్నారు. అందులో తమ తప్పేముందని ప్రశ్నిస్తున్నారు. ఈ పోస్టులకు అర్హులుగా ప్రకటించాలని కోరుతూ న్యాయస్థానాన్ని ఆశ్రయించేందుకు సిద్ధమవుతున్నారు.

## ఏపీలో అభయహస్తం అర్హత వయసు తగ్గింపు

ఈనాడు డిజిటల్, అమరావతి: వృద్ధాప్య పింఛను అర్హత వయసు తగ్గిస్తూ ఏపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభయహస్తం పింఛనుదారులకువరం కానుంది. 65 ఏళ్లుగా ఉన్న పింఛను అర్హత వయసును ప్రభుత్వం 60 ఏళ్లకు తగ్గించింది. సర్కారు తాజా నిర్ణయంతో 60 ఏళ్లు నిండి అభయహస్తం పథకం కింద ప్రతి నెల రూ.500 తీసుకుంటున్న లబ్ధిదారులకు జులై నుంచి రూ.2,250 అందించేందుకు అధికారులు కసరత్తు ప్రారంభించారు.

### మధ్యాహ్న భోజన పథకం.. ఇక వైఎస్ఆర్ అక్షయపాత్ర

పాఠశాలల మధ్యాహ్న భోజన పథకానికి వైఎస్ఆర్ అక్షయపాత్రగా నామకరణం చేశారు. ఈ పథకాన్ని ఇకపై ఆ పేరుతోనే పిలుస్తామని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారు. మధ్యాహ్న భోజన పథకం వంట కార్మికులకు ప్రస్తుతం నెలకు ఇస్తున్న రూ.1000 గౌరవవేతనాన్ని రూ.3వేలకు పెంచనున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత జగన్ తొలిసారిగా శుక్రవారం మధ్యాహ్నభోజన పథకం, అక్షయపాత్ర ఫౌండేషన్ భోజన సరఫరా, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలపై అధికారులతో సమీక్షించారు.

## నేడు గవర్నర్ ఇఫ్తార్ విందు

- హాజరుకానున్న ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు
- పలు ఉమ్మడి అంశాలపై చర్చలు

ఈనాడు, హైదరాబాద్: రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఉమ్మడి రాష్ట్రాల గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ శనివారం రాజ్‌భవన్‌లో ఇఫ్తార్ విందు నిర్వహించనున్నారు. దీనికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేసీఆర్, వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిలు హాజరవ్వనున్నారు. సాయంత్రం 6.53 గంటలకు జరిగే విందుకు ఇద్దరు సీఎంలను గవర్నర్ ఆహ్వానించగా వారు అంగీకరించారు. జగన్ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత హైదరాబాద్‌లో కేసీఆర్‌తో కలిసి పాల్గొనే మొదటి కార్యక్రమం ఇదే.

### గవర్నర్ సమక్షంలో సీఎంల భేటీ

ఇఫ్తార్ విందు ముగిసిన తర్వాత గవర్నర్ నరసింహన్ సమక్షంలో ఇద్దరు సీఎంలు కేసీఆర్, జగన్ సమావేశం కానున్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా ఇరురాష్ట్రాలకు సంబంధించిన అంశాలను చర్చించనున్నారు. ప్రధానంగా సచివాలయ భవనాలు, శాఖాధిపతుల కార్యాలయాల భవనాలను అప్పగించే అంశంపై చర్చించనున్నారని తెలిసింది. తొమ్మిదో, పదో షెడ్యూలు సంస్థల విభజనను ఆర్నెల్ల వ్యవధిలో పూర్తి చేయాలనే ఆలోచన వీరిద్దరికీ ఉన్నట్లు తెలిసింది. వీటన్నింటి కోసం ముందుగా ఇరురాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల సమావేశాన్ని ముందుగా నిర్వహించాలని భావిస్తున్నారు. ఈ తేదీని ఖరారు చేయనున్నారు. ఇరురాష్ట్రాల్లో ఉద్యోగుల పరస్పర బదిలీలకు ఆంక్షలను పూర్తిగా తొలగించనున్నారు.

## దిల్లీకి వెళ్లిన ఉత్తమ్, కోమటిరెడ్డి, రేవంత్

పీపీసీ సమావేశానికి హాజరవాల్సిందిగా అధిష్ఠానం నుంచి పిలుపు

హైదరాబాద్, న్యూస్‌టుడే: కొత్తగా ఎన్నికైన తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు ముగ్గురు దిల్లీకి వెళ్లారు. నల్గొండ పార్లమెంటు సభ్యుడు, టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మల్కాజిగిరి ఎంపీ ఎ.రేవంత్‌రెడ్డిలు శుక్రవారం దిల్లీకి పయనమయ్యారు. శనివారం దిల్లీలో జరిగే కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ కమిటీ (పీపీసీ) సమావేశానికి హాజరు కావాల్సిందిగా అధిష్ఠానం నుంచి వారికి పిలుపు వచ్చింది. ఈ నేపథ్యంలో ముగ్గురూ దిల్లీకి వెళ్లారు. ఇదిలాఉండగా.. లోక్‌సభ ఎన్నికల తర్వాత టీపీసీసీ ప్రక్షాళన ఉంటుందని అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడినప్పటి నుంచీ పార్టీలో విస్తృత చర్చ జరుగుతోంది. ప్రస్తుతం లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో ఈ అంశంపైనా ముగ్గురు ఎంపీలతో అధిష్ఠానం చర్చించే అవకాశముందని గాంధీభవన్ వర్గాలు పేర్కొన్నాయి.

Eenadu epaper

Downloaded from Playstore: Todays NewsPaper Telugu

# నవభారత నిర్మాణానికే ఈ తీర్పు

• **రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్**



**దిల్లీ:** ప్రధాని మోదీకి అనుకూలంగా వచ్చిన విస్పష్టమైన తీర్పు.. నవభారత నిర్మాణానికి ప్రజలు ఇచ్చిన పిలుపు అని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అన్నారు. ఈ నవభారత్‌లో అందరి పురోగతి ఉంటుందని, ప్రపంచ పురోగతికి చోదక శక్తిగా భారత్ రూపాంతరం చెందుతుందని చెప్పారు. రాష్ట్రపతి భవన్‌లో ప్రధాని, మంత్రి వర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయిన వివిధ దేశాల అధిపతులు, ప్రతినిధుల గౌరవార్థం ఇచ్చిన విందు సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించారు. ఇటీవలి ఎన్నికల్లో వచ్చిన తీర్పు మోదీ దార్శనిక నాయకత్వానికి లభించిన ఆమోదమని కోవింద్ అన్నారు. దేశ ప్రజల్లో ఆకాంక్షలు పెరిగిపోతున్నాయని చెప్పారు. ప్రజలు తమకు, తమ పిల్లలకు మెరుగైన జీవితం కోసం నిరంతరం తపిస్తున్నారని, సుపరిపాలన, సమాన అవకాశాలు, సేవలు సమర్థంగా అందించాలని డిమాండ్ చేయడంలో వారు ఏ మాత్రం వెనకంజ వేయడం లేదని అన్నారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి, వారు హుందాగా జీవితాన్ని గడపడానికి మోదీ ప్రభుత్వం నిస్వార్థంగా, అలుపు లేకుండా కృషిని కొనసాగిస్తుందని చెప్పారు. భారత్ కంటున్న కలలు ఈ ఒక్క దేశానికే కాదని కోవింద్ స్పష్టం చేశారు. 'మా పురోగతికి కృషి చేస్తూనే.. మా సన్నిహిత మిత్రులు, సన్నిహిత పొరుగు దేశాల నుంచి లభించిన మద్దతు గురించి ఏ మాత్రం మరవం. మన ప్రజల కోసం, అంతర్జాతీయ సమాజం కోసం శాంతి, సౌభాగ్యాలను వెల్లివిరిసేలా చేయడానికి మనమంతా కలిసికట్టుగా కృషి చేయాలి." అని అన్నారు. బంగ్లాదేశ్ అధ్యక్షుడు మహ్మద్ అబ్దుల్ హమీద్, శ్రీలంక అధ్యక్షుడు మైత్రిపాల సిరిసేన, కిర్గిజ్ రిపబ్లిక్ అధ్యక్షుడు సూరన్‌బయ్ జెన్‌బెకవ్, మయన్మార్ అధ్యక్షుడు వు-విన్-మైంట్, మారిషస్ ప్రధాని ప్రవీణ్ కుమార్ జగన్నాథ్, నేపాల్ ప్రధాని కె.పి.శర్మ ఓలి, భూటాన్ ప్రధాని లోటే ఛ్సెరింగ్ తదితర ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. విందులో రాష్ట్రపతి భవన్ ప్రత్యేక వంటకమయిన 'దాల్ రైసానా'ను అతిథులకు వడ్డించారు. ఈ వంటకాన్ని 48 గంటల పాటు వండుతారు. ఇందుకోసం వాడే ముఖ్యమైన దినుసులను లఖ్‌నవూ నుంచి తీసుకొచ్చారు.

## మోదీ గెలుపు చరిత్రాత్మకం: అమెరికా

**వాషింగ్టన్:** వివక్షకు తావు లేకుండా దేశంలో ప్రజలందరికీ అభివృద్ధిలో భాగస్వామ్యం కల్పిస్తామని ప్రధాని మోదీ ఎన్నికల ఫలితాల అనంతరం చేసిన ప్రకటనను అమెరికా స్వాగతించింది. చరిత్రాత్మక విజయం సాధించిన మోదీ ప్రభుత్వం ప్రజలందరి విశ్వాసాన్ని చూరగొనేలా పరిపాలన కొనసాగించాలని ఆకాంక్షించింది. ప్రధానిగా మోదీ రెండోసారి ప్రమాణస్వీకారం చేసిన అనంతరం అమెరికా విదేశాంగ శాఖ సీనియర్ అధికారి ఒకరు విలేకర్లతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. సరికొత్త భారతాన్ని ఆవిష్కరించడానికి నవ శక్తితో మా కొత్త ప్రయాణం మొదలుపెడతామని ఎన్నికల ఫలితాల అనంతరం మోదీ చేసిన వ్యాఖ్యలను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. 'భారతదేశంలో జరిగిన ఎన్నికల్లో 60 కోట్ల మంది ఓటేశారు. అంటే ప్రపంచంలోని ప్రతి 8 మందిలో ఒకరు ఓటేసి ప్రజాస్వామ్యానికి ఊపిరులూదారు. ఈ పోరులో మోదీకి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. దేశాన్ని సుదృఢంగా, సమగ్రంగా, సుసంపన్నంగా తీర్చిదిద్ది విశ్వవేదికపై అగ్రస్థానంలో నిలబెట్టాలన్న ఆయన ఆలోచనకు మద్దతిచ్చారు' అని పేరు వెల్లడించడానికి ఇష్టపడని ఆ అధికారి పేర్కొన్నారు.

**అంచనాలు అందుకోవడమే మోదీకి సవాల్**

మోదీ ప్రభుత్వం రెండోసారి ప్రమాణస్వీకారం చేసిన అనంతరం అమెరికా మీడియా స్పందించింది. 'మోదీ ఎన్నికల ప్రచారమంతా జాతీయ భద్రత మీదే సాగింది. కానీ ఓటర్లు ఆర్థికాభివృద్ధిని మోదీ పరుగులు పెట్టిస్తారని, అభివృద్ధి అంశాలపై లోతుగా దృష్టిస్తారని కూడా విశ్వసిస్తున్నారు. ఈ అంచనాలు అందుకోవడం, హామీలు నెరవేర్చడం మోదీ ముందున్న సవాళ్లు' అని 'వాషింగ్టన్ పోస్ట్' అభిప్రాయపడింది. వరుసగా రెండోసారి అధికారంలోకి వచ్చిన భాజపా.. ఇకపై ఆర్థిక వ్యవస్థలో క్రమంగా మార్పులు చేస్తుందని వాల్‌స్ట్రీట్ జర్నల్ పత్రిక వ్యాఖ్యానించింది.

## గాంధీ, పటేల్‌లకు అభివందనం



దిల్లీలో ప్రధానిగా రెండోసారి బాధ్యతలు స్వీకరించిన అనంతరం శుక్రవారం మహాత్మాగాంధీ, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ ప్రతిమలకు నమస్కరిస్తున్న మోదీ

## రాష్ట్రాల పనితీరు మదింపునకు కొత్త విధానం

**కేంద్ర ప్రభుత్వ కసరత్తు**

**ఈనాడు, దిల్లీ:** కీలకమైన పది రంగాల్లో 51 సూచీల ద్వారా దేశంలోని అన్ని రాష్ట్రాల పనితీరును కేంద్ర ప్రభుత్వం మదింపు చేయబోతోంది. ఇందుకోసం సుపరిపాలన సూచీ (సీజీఐ)కి సంబంధించిన మెరుగుపరచిన వెర్షన్‌ను ఉపయోగించబోతోంది. కేంద్రం దృష్టి సారించే రంగాల్లో వ్యవసాయం, ప్రజారోగ్యం, మౌలిక వసతులు, సాంఘిక సంక్షేమ పథకాలు, న్యాయ, ప్రజా భద్రత, పర్యావరణం, వాణిజ్యం, పరిశ్రమలు వంటివి ఉంటాయి. సీజీఐ కొత్త వెర్షన్‌ను ఈ ఏడాది జులైలో ప్రారంభించే అవకాశం ఉంది. సదరు రాష్ట్రం ఎక్కడ వెనుకబడి ఉందన్నది తొలుత ఇది గుర్తిస్తుంది. ఆ తర్వాత పరిష్కార చర్యలను గుర్తిస్తుంది. ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నిర్దిష్ట పాత్ర ఉంటుంది. మరోవైపు ఈ-ఆఫీసుకు సంబంధించిన వ్యవస్థ ద్వారా కేంద్ర మంత్రిత్వశాఖలు రాష్ట్రాల సచివాలయాలతో అనుసంధానమవుతాయి. అదే రీతిలో కేంద్రీకృత ప్రజా ఫిర్యాదుల పరిష్కార, పర్యవేక్షణ వ్యవస్థకు సంబంధించిన కొత్త వెర్షన్‌ను కూడా కేంద్ర ప్రభుత్వం ప్రారంభించబోతోంది. అది ఈ ఏడాది ఆగస్టు 1 నుంచి ఆరంభమయ్యే అవకాశం ఉంది. ఇది అన్ని ప్రభుత్వ దస్త్రాలను డిజిటల్ రూపంలోకి మార్చేస్తుంది. దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వాల ఫిర్యాదులపై పరిశీలన సమయం తగ్గుతుందని భావిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వాల ఫిర్యాదులను ప్రధాన మంత్రి కార్యాలయం ప్రతి నెలా సమీక్షిస్తుంది. రైల్వేలు, పోస్టల్, టెలికం, మౌలిక వసతుల ప్రాజెక్టుల అంశాలకు తొలి ప్రాధాన్యం ఉంటుంది. 2014లో మోదీ సర్కారు తొలిసారిగా ఫిర్యాదు పరిష్కార వ్యవస్థను ప్రారంభించింది. అప్పట్లో ఏటా 2.98 లక్షల ఫిర్యాదులు అందేవి. ఆ తర్వాత వాటి సంఖ్య క్రమంగా పెరిగింది. ఈ ఏడాది మే 24 నాటికి అవి 6 లక్షలకు చేరాయి. ఫిర్యాదుల పరిష్కార శాతం 2014లో 75 శాతం ఉండగా, గత ఏడాది చివరి నాటికి అది 94 శాతానికి చేరుకుంది.

## నౌకాదళ 24వ అధిపతిగా అడ్మిరల్ కరంబీర్ సింగ్



**దిల్లీ:** భారత నౌకాదళ 24వ అధిపతిగా అడ్మిరల్ కరంబీర్ సింగ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. హెలికాప్టర్ పైలెట్‌గా పనిచేసి ఈ పదవిలోకి వచ్చిన తొలి వ్యక్తి ఆయన. అడ్మిరల్ సునీల్ లాంబా పదవీ విరమణ చేసిన నేపథ్యంలో కొత్త నౌకాదళ అధిపతిగా ఆయన బాధ్యతలు నిర్వర్తిస్తారు. కరంబీర్ సింగ్ ఈ పదవిలోకి రాక ముందు విశాఖపట్నం తూర్పు నేవల్ కమాండ్‌లో ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్‌గా పనిచేశారు. భారత నౌకాదళ ఆధునికీకరణ ప్రక్రియను వేగవంతం చేయడం ఆయన ప్రాధాన్యాంశాల్లో కీలకం. ఇందులో భాగంగా కొత్త యుద్ధనౌకలు, జలాంతర్గాములు, యుద్ధవిమానాలను నౌకాదళంలోకి చేర్చాల్సి ఉంది. అలాగే హిందూ మహాసముద్ర ప్రాంతంలో చైనా ఉనికి పెరుగుతున్న నేపథ్యంలో ఆ ప్రాంతంలో భారత ప్రాబల్యాన్ని కూడా విస్తరించాల్సి ఉంది. 2021 నవంబరు వరకు కరంబీర్ సింగ్ ఆ పదవిలో కొనసాగుతారు. 1980లో భారత నౌకాదళంలో చేరిన కరంబీర్ సింగ్ తరువాతి సంవత్సరంలో హెలికాప్టర్ పైలెట్ అయ్యారు. తన 39 ఏళ్ల కెరీర్‌లో నౌకాదళంలో అనేక కీలక పదవులు చేపట్టారు. వైస్ అడ్మిరల్ హోదాలో ప్రాజెక్ట్ సీబర్డ్‌కు డైరెక్టర్ జనరల్‌గా పనిచేశారు.

## బిమ్‌స్టెక్‌తో సంబంధాలు బలోపేతం

• ప్రమాణ స్వీకారానికి హాజరైన నేతలకు మోదీ కృతజ్ఞతలు
• దేశాధినేతలతో ద్వైపాక్షిక చర్చలు

**దిల్లీ:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బిమ్‌స్టెక్ నేతలతో శుక్రవారం వేర్వేరుగా సమావేశమయ్యారు. ఆయా దేశాలతో ద్వైపాక్షిక సంబంధాల మెరుగుదలపై ఈ సందర్భంగా చర్చించారు. బిమ్‌స్టెక్‌లో భారత్‌తోపాటు శ్రీలంక, బంగ్లాదేశ్, మయన్మార్, థాయ్‌ల్యాండ్, నేపాల్, భూటాన్, మారిషస్ దేశాలున్నాయి. గురువారం మోదీ ప్రమాణ స్వీకారానికి హాజరయ్యేందుకు శ్రీలంక, బంగ్లాదేశ్ అధ్యక్షులు మైత్రిపాల సిరిసేన, అబ్దుల్ హమీద్, నేపాల్, భూటాన్, మారిషస్ ప్రధానమంత్రులు కేపీ శర్మ ఓలీ, లొటే సెరింగ్, ప్రవింద్ కుమార్ జగన్నాథ్ దిల్లీ వచ్చారు. ప్రధాని మోదీ శుక్రవారం వీరితో విడివిడిగా భేటీ అయ్యారు. శ్రీలంక అధ్యక్షుడు మైత్రిపాల సిరిసేన తన ప్రమాణ స్వీకారానికి హాజరైనందుకు ప్రధాని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. లంకతో స్నేహపూర్వక సంబంధాల మెరుగుదలకు కృషి చేస్తామని చెప్పారు. ఉగ్రవాదం, తీవ్రవాదాలను అడ్డుకునేలా ఇరుదేశాల మధ్య సంబంధాలు పటిష్టపరుచుకోవాలని ఆకాంక్షించారు. దక్షిణాసియాలో శాంతి భద్రతల పరిరక్షణకు కలిసి పని చేయాలని మోదీ, సిరిసేన నిర్ణయించారు. నేపాల్, భారత్ సంబంధాలను మరింత బలపరుచుకునేందుకు కృషి చేయాలని ఇరుదేశాల ప్రధానుల భేటీలో ప్రస్తావించారు. తన ప్రమాణ స్వీకారానికి హాజరైనందుకు మారిషస్ ప్రధాని జగన్నాథ్‌కు ధన్యవాదాలు తెలిపిన మోదీ.. మారిషస్‌తో అన్ని రంగాల్లోనూ సంబంధాలను మరింత బలపరుచుకుందామని స్నేహహస్తం అందించారు. రెండు దేశాలతోపాటు హిందూ మహాసముద్రం పరిధిలో భద్రతపై దృష్టి సారించాలన్నారు. బంగ్లాదేశ్ అధ్యక్షుడు అబ్దుల్ హమీద్‌తో సమావేశంలోనూ ఇరుదేశాల సంబంధాలపై చర్చించారు' అని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

ప్రధానిగా ప్రమాణ స్వీకారం అనంతరం మోదీ తొలి సమావేశాన్ని కిర్గిజ్ అధ్యక్షుడు సురన్బే జీన్‌బెకోవ్‌తో నిర్వహించారు. కిర్గిజిస్థాన్‌తో భారత్‌కున్న స్నేహపూర్వక సంబంధాలు ప్రస్తావనకు వచ్చాయి. ఇరుదేశాల మధ్య సంబంధాలపై నేతలిద్దరూ సంతృప్తి వ్యక్తం చేశారని విదేశీ వ్యవహారాల శాఖ వర్గాలు తెలిపాయి.



దిల్లీలో ద్వైపాక్షిక సమావేశానికి ముందు శ్రీలంక అధ్యక్షుడు మైత్రిపాల సిరిసేనతో కరచాలనం చేస్తున్న మోదీ

## అక్రమ వలసదారులను పంపించేయడమే లక్ష్యం

**ఈనాడు, దిల్లీ:** అమిత్ షాకు కేంద్ర మంత్రివర్గంలో నంబర్-3 స్థానం కల్పించడం మోదీ జట్టుకు కొత్త ఊపునిస్తుందని భావిస్తున్నారు. ఐదేళ్ల పాటు భాజపా అధ్యక్షుడిగా పని చేసిన అమిత్ షా పార్టీని తిరుగులేని శక్తిగా మార్చారు. మంత్రివర్గంలో అమిత్ షా చేరిక మోదీ లక్ష్యాల సాధనకు దోహదం చేస్తుందనడంలో సందేహం లేదు. హోం మంత్రిగా ఆయన ముఖ్యమైన అజెండా బంగ్లాదేశ్ నుంచి వచ్చిన అక్రమ వలసదారులను గుర్తించి వారిని పంపించేయడం. ఆయన పలు ఎన్నికల సభల్లో ఈ అంశం గురించి ప్రస్తావించిన సంగతి తెలిసిందే. ఉగ్రవాదాన్ని అణచివేయడం ఆయన ముందున్న మరో ముఖ్యమయిన అజెండా. మానవవనరుల అభివృద్ధి మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఉత్తరాఖండ్ మాజీ ముఖ్యమంత్రి రమేష్ పోఖ్రియాల్ నిశాంక్ కూడా తన శాఖ కింద కీలక మార్పులు చేస్తారని భావిస్తున్నారు. విద్యాసంస్థల్లో వామపక్ష భావజాలమున్న మేధావులను తప్పించి హిందుత్వ భావజాలమున్న వారిని నియమించే ప్రక్రియను వేగవంతం చేసే అవకాశాలున్నాయి. పాఠశాల విద్య, ఉన్నత విద్య పాఠ్యాంశాల్లో హిందూ భావజాలాన్ని చేర్చే ప్రక్రియను ప్రారంభించి వేగవంతం చేస్తారని భావిస్తున్నారు.

## ఎన్డీయేలోనే కొనసాగుతాం: నీతీశ్

**పట్నా:** కేంద్ర మంత్రిమండలిలో చేరకపోవటంపై విచారించాల్సిందేమీ లేదని, దాని వల్ల ఎన్డీయేలో కొనసాగటానికి ఇబ్బందేమీ ఉండబోదని జేడీయూ అధ్యక్షుడు, బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్‌కుమార్ స్పష్టం చేశారు. మోదీ ప్రమాణ స్వీకారం అనంతరం శుక్రవారం పట్నాకు తిరిగొచ్చిన నీతీశ్ కుమార్ విలేకరులతో మాట్లాడారు. ఎన్డీయేలో భాగస్వామి అయిన జేడీయూను మోదీ ప్రభుత్వంలో భాగస్వామి చేయాలన్న భాజపా అధ్యక్షుడు అమిత్‌షా ప్రయత్నాల గురించి వివరించారు. తమకు కేవలం ఒక మంత్రి పదవినే ఇవ్వజూపటంతో తాము తిరస్కరించిన అంశాన్ని పేర్కొంటూ... కేంద్ర మంత్రిమండలిలో నామమాత్ర ప్రాతినిధ్యం జేడీయూకి ఆమోద యోగ్యం కాదని చెప్పారు.

## కమలదళంపై దీదీ కన్నెర్ర

**కోల్‌కతా:** కంచుకోటగా భావిస్తున్న పశ్చిమ బెంగాల్‌లో అనూహ్య విజయాలతో సవాల్ విసిరిన భారతీయ జనతా పార్టీ(భాజపా)తో ముఖాముఖి తలపడేందుకు తృణమూల్ కాంగ్రెస్ అధ్యక్షురాలు, రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సిద్ధమయ్యారు. సంఘ్‌పరివార్ వ్యాప్తిని అడ్డుకొనేందుకు రెండు సంఘాలను ఏర్పాటు చేశారు. గురువారం ప్రారంభించిన జైహింద్ వాహిని, బంగ జనని వాహినీలకు శుక్రవారం అధ్యక్షులను నియమించటమే కాకుండా వాటికి దిశానిర్దేశం చేశారు. అంతే కాకుండా లోక్‌సభ ఎన్నికల విజయోత్సాహంతో భాజపా కార్యకర్తలు ఆక్రమించారని చెబుతున్న టీఎంసీ కార్యాలయాలను తిరిగి స్వాధీన పరచుకోవాలని పార్టీ శ్రేణులకు ఆమె పిలుపునిచ్చారు. శుక్రవారం నిర్వహించిన టీఎంసీ కోర్ కమిటీలో పలు కీలకమైన నిర్ణయాలను తీసుకున్నారు. జైహింద్ వాహిని అధ్యక్షునిగా తన సోదరుడు కార్తీక్ బెనర్జీని, ఛైర్మన్‌గా రాష్ట్ర మంత్రి బ్రత్య బసును నియమించారు. బంగ జనని వాహనీ బాధ్యతలను పార్టీ ఎంపి కకోలి ఘోష్ దస్తిదార్‌కు అప్పగించారు. సార్వత్రిక ఎన్నికల్లో భాజపా ప్రలోభాలకు లొంగిపోయిన నాయకుల జాబితానూ సిద్ధం చేయాలని మమత ఆదేశించినట్లు తెలిసింది.

## స్పెల్‌బీ పోటీల్లో భారతీయుల రికార్డు

• విజేతలుగా ఏడుగురు విద్యార్థులు
• మరో అమెరికా విద్యార్థి కూడా..
• ఒక్కొక్కరికి 50 వేల డాలర్ల నగదు, బహుమతులు




'స్క్రిప్స్ నేషనల్ స్పెల్లింగ్ బీ' ట్రోఫీతో విజేతల బృందం

**వాషింగ్టన్:** అగ్రరాజ్యంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే 'స్క్రిప్స్ నేషనల్ స్పెల్లింగ్ బీ' పోటీల్లో ఈ ఏడాది భారతీయ మూలాలున్న ఏడుగురు విద్యార్థులు రికార్డు సృష్టించారు. వీరితోపాటు ఒక అమెరికా బాలుడు విజేతగా నిలిచాడు. భారతీయుల్లో ఐదుగురు బాలురు, ఇద్దరు బాలికలు ఉన్నారు. వీరంతా 50 వేల డాలర్ల విలువైన నగదు, బహుమతులు చొప్పున గెలుచుకున్నారు. 94 ఏళ్ల స్పెల్‌బీ పోటీల చరిత్రలో ఇద్దరి కంటే ఎక్కువ మంది విజేతలుగా నిలవడం ఇదే తొలిసారి. వరుసగా ఐదు రౌండ్లలో 47 పదాలకు కచ్చితమైన స్పెల్లింగ్ చెప్పి పైఎనిమిది మంది సంయుక్తంగా విజేతలుగా నిలిచారు. మేరీల్యాండ్‌లోని నేషనల్ హార్బర్‌లో గల గేలార్డ్ నేషనల్ రిసార్టులో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని 'ఈఎస్‌పీఎన్'లో ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఏడు నుంచి 14 ఏళ్ల వయస్సు గల మొత్తం 565 మంది బాలబాలికలు పోటీలో పాల్గొన్నారు. అమెరికాతో పాటు కెనడా, ఘనా, జమైకా విద్యార్థులూ ఇందులో ఉన్నారు.

## రాజధానిలో ఉష్ణతాపం

• 47 డిగ్రీలకు పెరిగిన వేడిమి

**దిల్లీ:** వేసవి తీవ్రతతో దిల్లీలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో అవి 47 డిగ్రీల సెల్సియస్‌కు చేరాయి. శుక్రవారం అయానగర్‌లో 46 డిగ్రీలు, పాలమ్‌లో 46.2 డిగ్రీల సెల్సియస్‌ను తాకాయి. దౌత్యవేత్తలు ఉండే చాణక్యపురిలో ఉష్ణోగ్రతలు 47 డిగ్రీలకు చేరినట్లు ప్రైవేటు వాతావరణ సంస్థ స్కైమెట్ పేర్కొంది. నగరానికి సంబంధించి అధికారిక రికార్డింగ్‌గా పరిగణించే సఫ్దర్‌గంజ్ అబ్జర్వేటరీలో 44.8 డిగ్రీ సెల్సియస్ గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు 28.4 డిగ్రీల సెల్సియస్‌గా ఉన్నాయి. గాల్లో తేమ స్థాయి 20 నుంచి 59 శాతం మధ్య ఉంటోంది. ఈ నేపథ్యంలో జాతీయ రాజధాని ప్రాంతంలో అసాధారణ వాతావరణ పరిస్థితిని చూస్తూ 'ఎరుపు రంగు' హెచ్చరికను వాతావరణ శాఖ జారీ చేసింది. శనివారం కూడా తీవ్రస్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతాయని పేర్కొంది. అయితే గాలుల్లో వచ్చే మార్పుల వల్ల జూన్ 2 నుంచి ఉష్ణోగ్రతలు స్వల్పంగా తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని తెలిపింది. అయితే ఆ మార్పుల వల్ల ధూళి తుపాన్లు రావొచ్చని కూడా వివరించింది. ప్రస్తుతం ధూళి ఎక్కువగా ఉన్నందువల్ల గాలి నాణ్యత కూడా పేలవంగా ఉందని అధికారులు చెప్పారు.

**జులైలో వర్షాలు తక్కువే..**

**దిల్లీ:** ఈ వర్షాకాలంలో ఉత్తర-దక్షిణ భారతదేశాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదు కావొచ్చని భారత వాతావరణశాఖ (ఐఎండీ) శుక్రవారం వెల్లడించింది. ఎల్‌నినో ప్రభావం చూపనుందని తెలిపింది. వర్షాకాలం రెండో కాలావధిలో దీని ప్రభావం తటస్థంగా ఉంటుందని పేర్కొంది. జులైలో తక్కువ వర్షాలు పడినా, ఆగస్టులో సాధారణ వర్షపాతం నమోదు అయ్యే అవకాశాలున్నాయంది. 2019 ఏడాది మొత్తానికి మాత్రం సాధారణ వర్షపాతం నమోదు కానుంది. జూన్ 1న కేరళను తాకాల్సిన నైరుతి రుతుపవనాలు ఐదురోజులు ఆలస్యంగా జూన్ 6న తాకనున్నాయి. ప్రైవేటు వాతావరణ సంస్థ 'స్కైమెట్' ఈ నెల మొదట్లో అంచనా వేసినట్లు కాకుండా, భారతీయ వాతావరణ శాఖ అంచనాలు అందుకు విరుద్ధంగా ఉండటం గమనార్హం.

## ఐరాసలో భారత సంతతి మహిళకు కీలక పదవి

**ఐరాస:** ఐరాసలోని ప్రతిష్ఠాత్మక పదవిలో భారత సంతతికి చెందిన మహిళ అనితా భాటియా నియమితులయ్యారు. మహిళా సాధికారత, స్త్రీ-పురుష సమానత్వంపై కృషి చేసే 'యూఎన్-ఉమెన్' సంస్థకు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఆమెను నియమిస్తున్నట్లు ఐరాస సెక్రటరీ జనరల్ ప్రకటించారు. వ్యూహాత్మక భాగస్వామ్యాలు, వనరుల సమీకరణ, నిర్వహణలో అనిత నిష్ణాతురాలు. ఆమె కలకత్తా విశ్వవిద్యాలయంలో బీఏ చదివారు. అమెరికాలోని యేల్ వర్సిటీ నుంచి రాజకీయ శాస్త్రంలో పీజీ పూర్తిచేశారు. జార్జిటౌన్ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ అందుకున్నారు. ప్రపంచ బ్యాంక్ గ్రూప్‌లో క్షేత్రస్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకూ వివిధ హోదాల్లో పనిచేశారు. ఈ బ్యాంకులోని ప్రైవేటురంగ విభాగమైన అంతర్జాతీయ ఆర్థిక కార్పొరేషన్‌లో డైరెక్టర్‌గా కూడా వ్యవహరించారు. గతంలో భారత్‌కు చెందిన లక్ష్మీపురి యూఎన్-ఉమెన్‌కు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేశారు.

## నేడు కాంగ్రెస్ ఎంపీల సమావేశం

**దిల్లీ:** లోక్‌సభకు ఎన్నికైన కాంగ్రెస్ సభ్యులు శనివారం సమావేశం కానున్నారు. ఎంపీలుగా ఎన్నికయిన తర్వాత తొలిసారి భేటీ అవుతున్న వీరంతా పార్టీ పార్లమెంటరీ పక్షనేతను ఎన్నుకునే అవకాశం ఉంది. పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో జరిగే ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ (సీపీపీ) అధ్యక్షురాలు సోనియా గాంధీ, పార్టీ లోక్‌సభ సభ్యులతోపాటు రాజ్యసభ సభ్యులు కూడా హాజరవుతారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. రానున్న లోక్‌సభ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఈ సందర్భంగా చర్చించనున్నారు. ఎన్నికల్లో పార్టీ ఓటమికి బాధ్యతగా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తానని రాహుల్ గాంధీ ఇప్పటికే సీడబ్ల్యూసీకి స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఆయన ఏం మాట్లాడనున్నారనేది ప్రాధాన్యం సంతరించుకుంది.

## కేంద్ర మంత్రుల్లో 91% కోటీశ్వరులు

• 39 శాతం మందిపై కేసులు
• ఏడీఆర్ విశ్లేషణలో వెల్లడి

**ఈనాడు, దిల్లీ:** కేంద్ర మంత్రివర్గంలో చేరిన వారిలో 91% మంది కోటీశ్వరులు కాగా.. 39% మందిపై వివిధ కేసులున్నట్లు అసోసియేషన్ ఫర్ డెమోక్రాటిక్ రీఫామ్స్ (ఏడీఆర్) సంస్థ పేర్కొంది. మంత్రులుగా నియమితులైన 56 మంది ఎన్నికల్లో పోటీ సందర్భంగా ఈసీకి సమర్పించిన ప్రమాణపత్రాలను ఏడీఆర్ విశ్లేషించి ఈ అంశాలను వెల్లడించింది. 2014లో మంత్రుల్లో 92% కోటీశ్వరులుండగా తాజా మంత్రివర్గంలో ఒక శాతం తగ్గారు. ప్రస్తుత మంత్రుల్లో 51 మంది ధనవంతులు. పంజాబ్‌కు చెందిన హర్‌సిమ్రత్‌కౌర్ బాదల్ రూ.217 కోట్ల ఆస్తులతో మొదటి స్థానంలో ఉన్నారు. ఆ తర్వాతి స్థానాల్లో పీయూష్ గోయల్ (రూ.95 కోట్లు), రావ్ ఇంద్రజిత్‌సింగ్ (రూ.42 కోట్లు), అమిత్ షా (రూ.40 కోట్లు) ఉన్నారు. హర్‌సిమ్రత్ కౌర్‌కు అందరి కంటే ఎక్కువగా రూ.95 కోట్ల అప్పు ఉంది.

■ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆస్తి రూ.2.74 కోట్లు, అప్పు రూ.1.04 కోట్లు.
■ సహాయ మంత్రి ప్రతాప్‌చంద్ర సారంగి మొత్తం ఆస్తుల విలువ రూ.13 లక్షలు. ఆస్తుల పరంగా చిట్టచివరన నిలిచిన మంత్రి ఆయనే.
■ మంత్రుల్లో 22 మందిపై కేసులున్నాయి. అత్యధికంగా ప్రతాప్‌చంద్ర సారంగిపై 7 కేసులున్నాయి. గిరిరాజ్ సింగ్ (6), అమిత్ షా (4), బాబుల్ సుప్రియో (4), నితిన్ గడ్కరీ (4), అశ్వనీకుమార్ చౌబే (3) నిత్యానందరాయ్ (3) తదితరులపై ఎన్నికల నిబంధనల ఉల్లంఘన, మత విద్వేషాలను రెచ్చగొట్టడం వంటి కేసులు నమోదయ్యాయి.

## 2జీ కేసుపై అప్పీళ్లను త్వరగా విచారించండి

**దిల్లీ:** 2జీ స్పెక్ట్రం కేటాయింపుల కేసు నిందితులను నిర్దోషులుగా ప్రత్యేక న్యాయస్థానం విడుదల చేయడాన్ని సవాలు చేస్తూ దాఖలు చేసిన వ్యాజ్యంపై త్వరగా విచారణ జరపాలని కోరుతూ సీబీఐ శుక్రవారం దిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. ఇందుకు సంబంధించిన అప్పీళ్లపై అక్టోబరు 24న విచారణ జరపాలని తొలుత న్యాయస్థానం నిర్ణయించగా, వాటిని జులై 30నే విచారించాలని కోరింది. అంత అత్యవసరంగా విచారించాల్సిన అవసరమేమొచ్చిందని న్యాయమూర్తి జస్టిస్ ఎ.కె.చావ్లా సీబీఐ తరపు న్యాయవాదిని ప్రశ్నించారు. ఈ కేసులో అంతర్జాతీయ అంశాలు ముడిపడి ఉన్నాయని న్యాయవాది సమాధానమిచ్చారు. దీనిపై సమాధానం చెప్పాలంటూ నిందితులైన టెలికాం శాఖ మాజీ మంత్రి ఎ.రాజా సహా మరికొందరికి హైకోర్టు నోటీసులు పంపించింది.

## 6.1 శాతంగా నిరుద్యోగ స్థాయి

**45 ఏళ్లలో ఇదే అధికం**

**దిల్లీ:** దేశంలో నిరుద్యోగ స్థాయి 6.1 శాతంగా ఉందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. గడిచిన 45 ఏళ్లలో ఇదే అత్యధిక స్థాయి కావడం గమనార్హం. ఎన్నికలకు ముందు లీకైన ఒక పత్రాన్ని ఇది ధ్రువీకరించింది. కేంద్రంలో నరేంద్ర మోదీ నేతృత్వంలోని సర్కారు రెండోసారి బాధ్యతలు చేపట్టిన రోజునే ఈ వివరాలను కేంద్ర కార్మిక శాఖ విడుదల చేసింది. ఉద్యోగ అర్హత కలిగిన యువతకు సంబంధించి పట్టణాల్లో 7.8 శాతం, గ్రామాల్లో 5.3 శాతం మేర నిరుద్యోగం ఉన్నట్లు వెల్లడైంది. పురుషుల్లో 6.2 శాతం, మహిళల్లో 5.7 శాతం మందికి ఉద్యోగాలు లేవు.

## అస్థానా కేసు దర్యాప్తునకు మరో 4 నెలల గడువు

**దిల్లీ:** కేంద్ర దర్యాప్తు సంస్థ(సీబీఐ) మాజీ ప్రత్యేక డైరెక్టర్ రాకేశ్ అస్థానా ప్రమేయం ఉందని భావిస్తున్న ముడుపుల కేసు దర్యాప్తును పూర్తి చేయటానికి సీబీఐకి దిల్లీ హైకోర్టు మరో నాలుగు నెలల గడువు ఇచ్చింది. ఈ మేరకు జస్టిస్ ముక్తా గుప్త శుక్రవారం ఆదేశాలిచ్చారు. ఈ ముడుపుల కేసులో అస్థానాతో పాటు డీఎస్పీ దేవేందర్ కుమార్, మధ్యవర్తి మనోజ్ ప్రసాద్ కూడా నిందితులు. కేసు దర్యాప్తును పది వారాల్లో పూర్తి చేయాలని జనవరి 11న దిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది. అయితే, తమకు మరింత సమయం కావాలని సీబీఐ అభ్యర్థించగా కోర్టు మంజూరు చేసింది.

## బెయిలు కోసం బ్రిటన్ హైకోర్టుకు నీరవ్



**లండన్:** భారత్‌లో మోసం, నగదు అక్రమ చలామణీ వంటి అభియోగాలను ఎదుర్కొంటున్న వ్యాపారవేత్త నీరవ్ మోదీ బ్రిటన్ హైకోర్టులో బెయిలు కోసం దరఖాస్తు చేశారు. తన రిమాండ్‌ను జూన్ 27 వరకూ పొడిగిస్తూ స్థానిక కోర్టు ఉత్తర్వులిచ్చిన నేపథ్యంలో ఆయన ఈ చర్యను చేపట్టారు. ఆయన బెయిలు పిటిషన్‌పై జూన్ 11న విచారణ జరుగుతుందని బ్రిటన్ క్రౌన్ ప్రాసిక్యూషన్ సర్వీస్ (సీపీఎస్) తెలిపింది. నీరవ్ అప్పగింత కేసులో భారత ప్రభుత్వానికి సీపీఎస్ ప్రాతినిధ్యం వహిస్తోంది. బెయిల్ కోసం నీరవ్ మూడుసార్లు చేసిన ప్రయత్నాలను లండన్‌లోని వెస్ట్‌మినిస్టర్ మేజిస్ట్రేట్ కోర్టు తిరస్కరించింది. ఆయన తిరిగి లొంగిపోయే అవకాశం తక్కువేనని, బెయిలు కోసం ఆయన ఇవ్వజూపిన పూచీకత్తు సరిపోదని పేర్కొంది. ఆయనపై వచ్చిన చాలా తీవ్రమైన మోసం ఆరోపణలు ఉన్నాయని వ్యాఖ్యానించింది. ఈ నేపథ్యంలో ఆయన హైకోర్టును ఆశ్రయించారు.

## యూపీలో ఇద్దరు సమాజ్‌వాదీ నాయకుల హత్య

**నొయిడా/జౌన్‌పూర్:** ఉత్తర్‌ప్రదేశ్‌లో రెండు వేర్వేరు ఘటనల్లో సమాజ్‌వాదీ పార్టీకి చెందిన ఇద్దరు నాయకులు హత్యకు గురయ్యారు. దుండగుల నేరానికి పాల్పడిన విధానం రెండు చోట్లా ఒకే విధంగా ఉంది. జౌన్‌పూర్ జిల్లా సిద్ధిఖ్‌పూర్‌లో శుక్రవారం ఉదయం లాల్జీ యాదవ్(41) కారులో ప్రయాణిస్తుండగా దుండగులు బైక్‌పై అడ్డువచ్చి కాల్పులు జరిపి పరారయ్యారు. లాల్జీని ఆస్పత్రికి తరలించగా అప్పటికే తుదిశ్వాస విడిచారు. లాల్జీ యాదవ్‌పై హత్య, క్రిమినల్ కేసులున్నట్లు పోలీసులు తెలిపారు. గౌతమ్‌బుద్ధనగర్‌లో జరిగిన మరో ఘటనలో సమాజ్‌వాదీ పార్టీకే చెందిన రామ్‌టెక్ కటారియా ప్రాణాలు కోల్పోయారు. శుక్రవారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో ముసుగులు ధరించి వచ్చిన నలుగురు దుండగులు రహదారి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కటారియాపై పది రౌండ్ల కాల్పులు జరిపారు. బాధితుడిని సమీప ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందారు. ఆయన దాద్రీ అసెంబ్లీ సెగ్మెంట్‌కు సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడిగా ఉన్నారు. ఈ రెండు ఘటనలకు వ్యక్తిగత కక్షలే కారణమై ఉంటాయని పోలీసులు తెలిపారు.

## ఎదురు కాల్పుల్లో నలుగురి మృతి

**శ్రీనగర్:** జమ్ము-కశ్మీర్‌లోని శోపియాన్ జిల్లా ద్రాగడ్ సుగాన్ ప్రాంతంలో శుక్రవారం జరిగిన ఎదురు కాల్పుల్లో నలుగురు మరణించారు. ఇందులో ఇద్దరు హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాదులు కాగా, మరొకరు ఆ సంస్థ సానుభూతిపరుడు. మరణించిన ఉగ్రవాదుల్లో ఒకరిని అబిద్ మంజూర్ మాగ్రే అలియాస్ సజ్జు టైగర్‌గా పోలీసులు గుర్తించారు. అతనికి పేలుళ్ల సహా పలు హింసాత్మక సంఘటనలతో సంబంధం ఉంది. మిగిలిన ఇద్దర్ని బిలాల్ అహ్మద్ భట్, జసీం రషీద్ షాగా గుర్తించారు. మరొకరి వివరాలు తెలియాల్సి ఉంది.

Eenadu epaper TG

Downloaded from Playstore: Todays NewsPaper Telugu

సెన్సెక్స్ ▼ 118 **39714** | నిఫ్టీ ▼ 23 **11923** | డోజోన్స్ 24923 ▼ 247 | నాస్‌డాక్ 7488 ▼ 80 | రూపాయి 69.70 ▲ 17 పైసలు (ఒక అమెరికా డాలరుకు) | ముడి చమురు 64.48 ▼ (బ్రెంట్ ధర డాలర్లలో)

అమెరికా కాలమానం ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం 1.00కు (భారత కాలమానం ప్రకారం రాత్రి 11:30 గంటలకు).

ఈనాడు బిజినెస్

| ఘనం (+) నిఫ్టీ | 31న | మార్పు% | గ్రహణం (-) నిఫ్టీ | 31న | మార్పు% |
|---|---|---|---|---|---|
| TECH MAHINDRA | 760.35 | 3.45 | YES BANK | 147.80 | -4.65 |
| ASIAN PAINTS | 1407.30 | 2.38 | ITC | 278.55 | -3.50 |
| TCS | 2196.55 | 2.34 | GRASIM INDUS | 886.10 | -2.78 |
| IOCL | 165.55 | 2.22 | M&M | 647.05 | -2.21 |
| ADANI P&S | 416.40 | 1.73 | ZEE ENTER ENT | 357.45 | -2.14 |
| INDIABULLS HSG FIN | 786.55 | 1.61 | VEDANTA | 160.55 | -2.10 |
| ONGC | 171.95 | 1.48 | JSW STEEL | 271.70 | -1.77 |

**విదేశీ మారకపు రేట్లు**

(థామస్ కుక్) (రూ.లలో)



| కరెన్సీ | కొనుగోలు | అమ్మకం | కరెన్సీ | కొనుగోలు | అమ్మకం |
|---|---|---|---|---|---|
| అమెరికా డాలరు | 63.49 | 73.61 | బ్రహ్రెయిన్ దీనార్ | 171.55 | 196.58 |
| పౌండ్ స్టెర్లింగ్ | 80.06 | 92.84 | కువైట్ దీనార్ | 189.45 | 235.99 |
| యూరో | 70.67 | 81.95 | ఒమన్ రియాల్ | 167.71 | 192.61 |
| జపనీస్ యెన్/100 | 58.12 | 67.40 | సౌదీ రియాల్ | 16.84 | 20.01 |
| ఆస్ట్రేలియా డాలరు | 43.88 | 50.78 | యూఏఈ దిర్హమ్ | 17.24 | 20.20 |
| సింగపూర్ డాలరు | 46.03 | 54.55 | మలేషియా రింగిట్ | 14.81 | 18.21 |
| థాయ్ బాత్/100 | 199.64 | 238.77 | చైనీస్ యువాన్ | 7.15 | 11.59 |




## ఎన్‌ఏసీఎల్ నూతన ఎండీగా పవన్ కుమార్

ఈనాడు, హైదరాబాద్: హైదరాబాద్‌కు చెందిన క్రిమిసంహారక మందుల తయారీ సంస్థ అయిన ఎన్ఏసీఎల్ లిమిటెడ్‌కు నూతన మేనేజింగ్ డైరెక్టర్‌గా ఎం.పవన్ కుమార్ నియమితులయ్యారు. జూన్ 1 నుంచి ఆయన నియామకం అమల్లోకి వస్తుంది. కెనడాలో మాస్టర్స్ ఇన్ బిజినెస్ మేనేజ్‌మెంట్ చేసిన ఆయనకు మూడు దశాబ్దాల పాటు వివిధ వ్యాపార సంస్థల్లో పనిచేసిన అనుభవం ఉన్నట్లు కంపెనీ వెల్లడించింది. ఇప్పటి వరకూ ఈ సంస్థకు ఎండీగా ఉన్న విజయ్‌శంకర్ వ్యక్తిగత కారణాల వల్ల వైదొలగినట్లు పేర్కొంది. మరోపక్క కంపెనీ బోర్డులోకి ముగ్గురు కొత్త డైరెక్టర్లను తీసుకున్నారు. క్రిషి రసాయన్ ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున డైరెక్టర్లుగా అతుల్ చతుర్వేది, రాజేశ్ కుమార్ అగర్వాల్ నియమితులయ్యారు. అదేవిధంగా ఎరువులు, క్రిమిసంహారక మందుల రంగంలో అయిదు దశాబ్దాలపాటు అనుభవం ఉన్న కె.దొరైరాజ్‌ను బోర్డులోకి తీసుకున్నారు. 2018-19 ఆర్థిక సంవత్సరానికి ఎన్ఏసీఎల్ రూ.891.19 కోట్ల మొత్తం ఆదాయాన్ని నమోదు చేసింది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరంలో నమోదైన రూ.865.12 కోట్ల మొత్తం ఆదాయంతో పోలిస్తే ఇది 3 శాతం ఎక్కువ. 2018-19 ఆర్థిక సంవత్సరానికి రూ.8.35 కోట్ల నష్టం నమోదైంది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరంలో రూ.11.18 కోట్ల లాభం ఉండటం గమనార్హం. గత ఆర్థిక సంవత్సరంలో ఎగుమతులు పెరిగాయి. కానీ దేశీయ ఆదాయాలు తగ్గాయి. కొన్ని అత్యాధునిక అగ్రోకెమికల్ ఇంటర్మీడియేట్ల తయారీకి యూపీఎల్‌తో అయిదేళ్ల కాలానికి ఒప్పందం కుదుర్చుకున్నట్లు, దీనివల్ల ఏటా రూ.75 కోట్ల ఆదాయం లభిస్తుందని కంపెనీ తెలియజేసింది.

# మార్కెట్‌కు సీతమ్మ నష్టాలు

- గరిష్ఠాల నుంచి సూచీలు వెనక్కి
- వాహన, ఆర్థిక షేర్లు డీలా
- జీడీపీ గణాంకాల ముందు అప్రమత్తత

సమీక్ష

కేంద్ర ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ నియామకం స్టాక్ మార్కెట్లను ఆశ్చర్యపరిచింది. ప్రతికూల అంతర్జాతీయ సంకేతాలు ఇందుకు తోడవ్వడంతో సూచీల ఆరంభ జోరుకు కళ్లెం పడింది. మార్కెట్లు ముగిసిన అనంతరం జీడీపీ గణాంకాలు వెలువడనుండటంతో మదుపర్లు అప్రమత్తమయ్యారు. డాలర్‌తో పోలిస్తే రూపాయి 17 పైసలు బలపడి 69.70 వద్ద ముగిసింది. మెక్సికోపై సుంకాల మోతకు ట్రంప్ సిద్ధపడటం, నిరుత్సాహకరమైన చైనా గణాంకాలు అంతర్జాతీయ మార్కెట్లను కలవరపెట్టింది. ఆసియా మార్కెట్లు మిశ్రమంగా ముగియగా, ఐరోపా షేర్లు నష్టాల్లో ట్రేడయ్యాయి. వారం ప్రాతిపదికన చూస్తే.. సెన్సెక్స్ 279.4 పాయింట్లు, నిఫ్టీ 78.70 పాయింట్లు చొప్పున లాభాలు నమోదు చేశాయి.

### ప్రకటన వెలువడగానే..

సెన్సెక్స్ ఉదయం 39,998.91 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. అనంతరం అదే జోరు కొనసాగించిన సూచీ 40,000 పాయింట్ల మైలురాయిని అధిగమించింది. ఇంట్రాడేలో 40,122.34 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. అయితే ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్‌ను నియమిస్తున్నట్లు ప్రకటించగానే ఒక్కసారిగా మార్కెట్లు కుప్పకూలాయి. 39,374.24 పాయింట్ల వద్ద కనిష్ఠానికి చేరాయి. అనంతరం కోలుకున్నప్పటికీ.. చివరకు 117.77 పాయింట్ల నష్టంతో 39,714.20 వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ సైతం 23.10 పాయింట్లు కోల్పోయి 11,922.80 దగ్గర స్థిరపడింది.



ఇంట్రాడేలో ఈ సూచీ 11,829.45- 12,039.25 పాయింట్ల మధ్య కదలాడింది.

- సానుకూల త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో బెర్జర్ పెయింట్స్ షేరు పరుగులు తీసింది. ఇంట్రాడేలో 14.18 శాతం దూసుకెళ్లిన షేరు రూ.343 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరకు 10.04 శాతం లాభంతో రూ.330.55 వద్ద ముగిసింది.
- మన్‌పసంద్ బెవరేజెస్ షేర్ల పతనం అయిదో రోజుకు చేరింది. జీఎస్‌టీ ఎగవేత కేసులో కంపెనీ అధికారులను జ్యూడీషియల్ కస్టడీకి తీసుకోవడమే ఇందుకు నేపథ్యం. బీఎస్ఈలో 9.98 శాతం కోల్పోయిన షేరు రూ.51.40 వద్ద ముగిసింది. షేరుకు ఇది 52 వారాల కనిష్ఠ స్థాయి. గత 5 సెషన్లలో షేరు 53 శాతం కుప్పకూలింది.

సెన్సెక్స్ 30 షేర్లలో 19 నష్టాలు చవిచూశాయి. యెస్ బ్యాంక్ 4.27%, ఐటీసీ 3.61%, ఎం అండ్ ఎం 2.17%, వేదాంతా 2.01%, ఎన్‌టీపీసీ 1.59%, టాటా మోటార్స్ 1.46%, హీరో మోటోకార్ప్ 1.34%, పవర్‌గ్రిడ్ 1.05%, కోటక్ మహీంద్రా బ్యాంక్ 0.90% చొప్పున డీలాపడ్డాయి. ఏషియన్ పెయింట్స్ 2.43%, టీసీఎస్ 2.40%, హెచ్‌సీఎల్ టెక్ 1.52%, ఓఎన్‌జీసీ 1.30%, ఇండస్ఇండ్ బ్యాంక్ 1.16% రాణించిన వాటిలో ఉన్నాయి. రంగాల వారీ సూచీల్లో విద్యుత్, లోహ, ఎఫ్ఎమ్‌సీజీ, యుటిలిటీస్, వాహన, బ్యాంకింగ్ 1.30% వరకు నష్టపోయాయి. టెక్, చమురు-గ్యాస్, టెలికాం ఇంధన సూచీలు రాణించాయి. బీఎస్ఈలో 1592 స్క్రిప్‌లు ప్రతికూలంగా, 996 షేర్లు సానుకూలంగాను ముగిశాయి. 149 షేర్లలో ఎటువంటి మార్పు లేదు.

## పెన్నార్ ఇండస్ట్రీస్ జాయింట్ ఎండీగా పీవీ రావు



ఈనాడు, హైదరాబాద్: పెన్నార్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ జాయింట్ ఎండీగా పీవీ రావు నియమితులయ్యారు. ఇప్పటి వరకూ ఆయన పెన్నార్ ఇంజనీర్డ్ బిల్డింగ్ సిస్టమ్స్ లిమిటెడ్ (పెబ్స్) ఎండీగా వ్యవహరించారు. పెన్నార్ ఇంజనీర్డ్ బిల్డింగ్ సిస్టమ్స్, పెన్నార్ ఎన్విరో లిమిటెడ్ లను మాతృ సంస్థ అయిన పెన్నార్ ఇండస్ట్రీస్‌లో విలీనం చేస్తున్న విషయం విదితమే. దీనికి ఇటీవల నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ) అనుమతి కూడా లభించింది. దీంతో పీవీ రావును పెన్నార్ ఇండస్ట్రీస్‌లో జాయింట్ ఎండీగా నియమిస్తూ కంపెనీ డైరెక్టర్ల బోర్డు నిర్ణయం తీసుకుంది. ఈ కొత్త హోదాలో ఆయన ప్రీ-ఇంజనీర్డ్ బిల్డింగ్స్, స్ట్రక్చరల్ స్టీల్, సోలార్ మాడ్యూల్ మౌంటింగ్ స్ట్రక్చర్స్ తయారీ, ఇంజనీరింగ్ సేవలను పర్యవేక్షిస్తారని కంపెనీ వెల్లడించింది. అంతేగాక హాట్ రోల్డ్ స్టీల్ సెక్షన్స్, సోలార్ పీవీ ప్యానెళ్ల తయారీ కార్యకలాపాలను ఆయన చూస్తారని పేర్కొంది. కంపెనీలో ప్రణాళిక, వ్యూహరచన, కొత్త కార్యకలాపాలు, విలీనాలు-కొనుగోళ్లు పర్యవేక్షించే 'కోర్ కమిటీ' సభ్యుడిగా కూడా వ్యవహరిస్తారు. ఆడిట్ సబ్‌కమిటీ, ఫైనాన్స్ సబ్‌కమిటీ, ట్రెజరీ కమిటీ సభ్యుడిగా కూడా ఉంటారు. ఈ సందర్భంగా పీవీ రావు స్పందిస్తూ గత దశాబ్దకాలంలో పెబ్స్ పెన్నార్ ఇంజనీర్డ్ బిల్డింగ్స్ విభాగంలో క్రియాశీలకంగా ఎదిగినట్లు, సోలార్, ఇంజనీరింగ్ సేవల్లోకి విస్తరించినట్లు తెలిపారు.

## రూ. 698.51 కోట్లకు డీసీఐ టర్నోవర్

- నికరలాభం రూ. 44.59 కోట్లు

ఈనాడు, విశాఖపట్నం: విశాఖలోని డ్రెడ్జింగ్ కార్పొరేషన్ (డీసీఐ) గత ఆర్థిక సంవత్సరంలో రూ. 698.51 కోట్ల మార్కు టర్నోవర్‌కు చేరుకున్నట్లు సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. గురువారం జరిగిన బోర్డు మీటింగ్‌లో గత ఆర్థిక సంవత్సర ఫలితాలను విశ్లేషించినట్లు తెలిపింది. అంతకుముందటి ఆర్థిక సంవత్సరంలో నమోదైన రూ.17.14 కోట్ల నికరలాభం గత ఆర్థిక సంవత్సరం రూ. 44.59 కోట్లకు చేరుకున్నట్లు వివరించింది. ప్రతి షేరుకు వచ్చిన రాబడి(ఇ.పి.ఎస్.) రూ. 15.92కు పెరిగినట్లు పేర్కొంది. ఈ నేపథ్యంలో వాటాదారులకు 30% డివిడెండ్ ఇవ్వాలని బోర్డు నిర్ణయించింది.

## పిల్లలకు అధిక వడ్డీతో బజాజ్ ఫైనాన్స్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు

లఖ్‌నవూ: పిల్లల చదువుల ఖర్చు భారీగా పెరిగిపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో తల్లిదండ్రులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో బజాజ్ ఫైనాన్స్ అధిక వడ్డీ రేటుతో ఫిక్స్‌డ్ డిపాజిట్లను ప్రారంభించింది. వీటి ద్వారా పొదుపు ఖాతాలతో పోలిస్తే ఎక్కువ రాబడి పొందే అవకాశం ఉంటుందని సంస్థ తెలిపింది. 'తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును సురక్షితం చేసేందుకు వీలుగా బజాజ్ ఫైనాన్స్ ఫిక్స్‌డ్ డిపాజిట్లలో పెట్టుబడి పెటొచ్చు. ఆన్‌లైన్ ఖాతా నిర్వహణకు అవకాశం కల్పిస్తున్నామ'ని సంస్థ ప్రతినిధి ఒకరు వెల్లడించారు. కొత్త ఖాతాదారులకు 8.6 శాతం, ఇప్పటికే ఉన్న ఖాతాదారులకు 8.85 శాతం, సీనియర్ సిటిజన్లకు 8.95 శాతం చొప్పున వడ్డీని బజాజ్ ఫైనాన్స్ అందించనుంది. పెట్టుబడి పెట్టిన 5 ఏళ్లలో ఆ మొత్తంలో 50 శాతం వడ్డీ అందుకొనే అవకాశం ఉన్నట్లు సంస్థ తెలిపింది. ఈ డిపాజిట్లకు ఇక్రా, క్రిసిల్ విశ్వసనీయ రేటింగ్‌లను ఇచ్చాయి.

### జనవరి-మార్చి త్రైమాసిక ఫలితాలు

(రూ.కోట్లలో)

| కంపెనీ | నికర లాభం/(నష్టం) 2018–19 | నికర లాభం/(నష్టం) 2017–18 | మొత్తం ఆదాయం 2018–19 | మొత్తం ఆదాయం 2017–18 |
|---|---|---|---|---|
| హిమాద్రి స్పెషాల్టీ కెమికల్స్ | 324.00 | 248.00 | 2,422.00 | 2,022.00 |
| ఆర్ఈపీఎల్ | 8.44 | 5.04 | 53.46 | 43.98 |
| కాక్స్ అండ్ కింగ్స్ | 1388.84 | (53.36) | 1262.89 | 1214.04 |
| హిందుజా గ్లోబల్ సొల్యూషన్స్ | 54.55 | 51.36 | 1284.58 | 1003.88 |
| పీసీ జువెలర్ | (376.80) | 118.28 | 2203.91 | 2114.64 |

### 31న ఫారంగేటు అమ్మకం ధరలు (నెక్)

(100కు రూపాయలలో)



కోడిగుడ్లు

| | | | |
|---|---|---|---|
| హైదరాబాద్ | 305 | వరంగల్ | 308 |
| చిల్లరగా (ఒక గుడ్డు) | 3.65 | విశాఖపట్నం | 310 |
| బెంగళూరు | 345 | చెన్నై | 375 |
| 1వ తేదీకి... | | చిత్తూరు | 368 |
| విజయవాడ/గోదావరి | 307 | నమక్కల్ | 370 |

# 17% పడిపోయిన ఎన్‌సీసీ షేరు

- ఏపీలో కొన్ని కాంట్రాక్టులు రద్దవుతాయనే ప్రచారం

ఈనాడు, హైదరాబాద్: మౌలిక సదుపాయాల రంగంలో కార్యకలాపాలు నిర్వహించే సంస్థ అయిన ఎన్‌సీసీ లిమిటెడ్ షేరు శుక్రవారం స్టాక్ మార్కెట్లో తీవ్రమైన అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొంది. పెద్ద సంఖ్యలో మదుపరులు ఈ షేరును విక్రయించేందుకు సిద్ధపడ్డారు. తత్ఫలితంగా ఇటీవల కాలంలో ఎన్నడూ లేనంతగా ఎన్‌సీసీ షేరు ధర ఒకేరోజు 16.82 శాతం పతనం అయింది. ఎన్ఎస్ఈలో క్రితం రోజు ముగింపు ధర రూ.116.85 కాగా, శుక్రవారం నాడు రూ.19.65 నష్టపోయి రూ.97.20 ముగింపు ధరను నమోదు చేసింది. ఒక దశలో కనిష్ఠంగా రూ.95.20 ధర కూడా పలికింది. ఎన్ఎస్ఈలో రికార్డు స్థాయిలో 9.87 కోట్ల షేర్లు ట్రేడయ్యాయి. బీఎస్ఈలో మరో 76.56 లక్షల షేర్ల క్రయవిక్రయాలు నమోదయ్యాయి.

ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం, పాత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన కాంట్రాక్టులను సమీక్షించేందుకు సిద్ధమవుతోందనే ప్రచారం సాగటం వల్ల ఎన్‌సీసీ షేర్లకు స్టాక్ మార్కెట్లో అమ్మకాల ఒత్తిడి ఎదురైనట్లు మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. ఏప్రిల్ 1, 2019 నాటి కంటే ముందు ఇచ్చిన కాంట్రాక్టు పనుల్లో... ఇంకా పనులు మొదలు కాని కాంట్రాక్టులు ఉంటే వాటిని రద్దు చేసే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు. ఇటువంటివి దాదాపు రూ.6,100 కోట్ల విలువైన కాంట్రాక్టు పనులు ఎన్‌సీసీ వద్ద ఉన్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రారంభం నాటికి ఈ కంపెనీకి రూ.41,197 కోట్ల విలువైన కాంట్రాక్టులు చేతిలో ఉన్నాయి. ఒకవేళ ఏపీలో తమకు లభించిన రూ.6,100 కోట్ల విలువైన కాంట్రాక్టులు రద్దయినప్పటికీ, ఇంకా తమ వద్ద రూ.35,097 కోట్ల ఆర్డర్లు ఉంటాయని ఎన్‌సీసీ వెల్లడించింది. దీని వల్ల ఇప్పటికిప్పుడు తమకు పెద్దగా నష్టం ఉండదనే అభిప్రాయాన్ని కంపెనీ వ్యక్తం చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇంతకు ముందే తాము అంచనా వేసిన విధంగా ఆదాయాలు నమోదు చేసే అవకాశం ఉంటుందని పేర్కొంది.

# 'సాగర్' కొత్త యూనిట్లకు ప్రజాభిప్రాయ సేకరణ పూర్తి

- ఒడిశా, మధ్యప్రదేశ్‌లలో రూ.733 కోట్ల పెట్టుబడి
- సిమెంటు నాణ్యతకు రోబో టెక్నాలజీ
- బయ్యవరం ప్లాంట్‌లో ఇప్పటికే ఈ నూతన పరిజ్ఞానం

ఈనాడు డిజిటల్ – విశాఖపట్నం

హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న సాగర్ సిమెంట్స్ పొరుగు రాష్ట్రాలో కొత్తగా రెండు యూనిట్లను ఏర్పాటు చేయడానికి 'ప్రజాభిప్రాయ సేకరణ' ప్రక్రియను పూర్తిచేసింది. ఈ సంస్థ ఒడిశాలో కటక్‌కు సమీపంలోని జాజ్‌పూర్ వద్ద గ్రైండింగ్ ప్లాంట్, మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్‌లో ఇంటిగ్రేటెడ్ ప్లాంట్‌ను నెలకొల్పనుంది. దీనికి సంబంధించిన ప్రజాభిప్రాయ సేకరణ పూర్తి కావటంతో కొత్త ప్లాంట్ల నిర్మాణ పనులు మొదలుపెట్టేందుకు సమాయత్తమవుతోంది. ఇందుకోసం రూ.733 కోట్ల పెట్టుబడి పెడుతున్నారు. ఒడిశాలో రూ.302 కోట్లతో ఏడాదికి 1.5 మిలియన్ టన్నుల సామర్థ్యంతో కూడిన గ్రైండింగ్ ప్లాంట్‌ను నిర్మించనుండగా ఇండోర్‌లో రూ.425 కోట్లతో 1.5 మిలియన్ టన్నుల సామర్థ్యం కలిగిన ఇంటిగ్రేటెడ్ ప్లాంట్‌ను నెలకొల్పనున్నారు. 2021 మార్చి నాటికి కొత్త ప్లాంట్లలో ఉత్పత్తిని ప్రారంభిస్తామని సాగర్ సిమెంట్స్ యాజమాన్యం చెబుతోంది.

గతేడాది విశాఖ జిల్లా బయ్యవరంలో తొషాలి సంస్థ నుంచి 0.75 మిలియన్ టన్నుల సామర్థ్యంతో ఉన్న గ్రైండింగ్ యూనిట్‌ను ఈ సంస్థ రూ.60 కోట్లకు కొనుగోలు చేసింది. గతంలో ఈ ప్లాంట్‌ను సాగర్ సిమెంట్స్ వాళ్లే నెలకొల్పారు. కొన్నాళ్ల తరువాత తొషాలి సంస్థకు అమ్మేశారు. సరిగ్గా పదేళ్ల తరువాత మరలా ఆ ప్లాంట్‌ను కొని తిరిగి తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారు. ఆ తరువాత రూ.175 కోట్లతో ఈ యూనిట్‌ను ఆధునికీకరించారు. బయ్యవరం ప్లాంట్‌లో అధునాతన రోబోటిక్ సాంకేతిక పరిజ్ఞానాన్ని అమలు చేస్తున్నారు. ఇక్కడి ప్రత్యేకతలను సాగర్ సిమెంట్స్ సంయుక్త ఎండీ శ్రీకాంత్ రెడ్డి వివరించారు.

ఇంటిగ్రేటెడ్ ప్లాంట్లలో మొదటిసారిగా సాగర్ సిమెంట్సే రోబోటిక్ టెక్నాలజీని ప్రవేశపెట్టింది. ఆ తరువాత మరి



సిమెంటు తయారీలో నాణ్యతను పరీక్షించడానికి వినియోగిస్తున్న రోబోటిక్ టెక్నాలజీ

కొన్ని కంపెనీలు తమ ఇంటిగ్రేటెడ్ ప్లాంట్లలో ఈ సాంకేతికతను వినియోగంలోకి తెచ్చాయి. గ్రైండింగ్ ప్లాంట్లలో మాత్రం ఇప్పటి వరకు ఎవరూ రోబోటిక్ టెక్నాలజీ వినియోగించలేదు. తాజాగా సాగర్ సిమెంట్సే బయ్యవరం గ్రైండింగ్ ప్లాంట్‌లో ఈ పరిజ్ఞానాన్ని అమలులోకి తెచ్చింది. మనుషులు చేసే రసాయన పరీక్షల కంటే కచ్చితంగా పరిశీలించటం, తయారీ సమయంలోనే సిమెంటు నాణ్యత ఎలా వుందో తేల్చి చెప్పడం ఈ రోబోటిక్ పరిజ్ఞానం ప్రత్యేకత. సాధారణంగా గ్రైండింగ్ యూనిట్లలో సిమెంటుకు మాన్యువల్ పద్ధతిలోనే రసాయన పరీక్షలు చేస్తుంటారు. వాటి ఫలితం మాత్రం ఒకరోజు తరువాత వస్తుంది. దీనివల్ల సిమెంట్ తయారీ అంతా ఒకేలా ఉండదు. బ్యాచ్ బ్యాచ్‌కు మారిపోయే అవకాశం ఉంటుంది. రోబోటిక్ టెక్నాలజీతో ఈ రసాయన పరీక్షల ఫలితాల కోసం 24 గంటలు నిరీక్షించాల్సిన అవసరం లేదు. కొత్తగా ఒడిశా, మధ్యప్రదేశ్‌లలో ఏర్పాటు చేయబోయే ప్లాంట్లలోను ఈ రోబో టెక్నాలజీని వినియోగిస్తామని జేఎండీ శ్రీకాంత్‌రెడ్డి చెప్పారు.

## 10 మిలియన్ టన్నులకు ఉత్పత్తి సామర్థ్యం

ఈనాడు, హైదరాబాద్: సాగర్ సిమెంట్స్ ఉత్పత్తి సామర్థ్యం దాదాపు రెట్టింపు కాబోతోంది. ప్రస్తుతం సాగర్ సిమెంట్స్ ఉత్పత్తి సామర్థ్యం 5.75 మిలియన్ టన్నులు కాగా, విస్తరణ ఫలితంగా ఇది 10 మిలియన్ టన్నులకు చేరుకుంటుంది. 2025 నాటికి 10 మిలియన్ టన్నుల సామర్థ్యం సాధిస్తామని సాగర్ సిమెంట్స్ వెల్లడించింది. ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోవటం వల్ల దక్షిణాది రాష్ట్రాల్లో పూర్తి స్థాయిలో విక్రయాలు సాగించటంతో పాటు ఉత్తరాది రాష్ట్రాలకు విస్తరించే అవకాశం ఏర్పడుతుందని అంచనా. ముఖ్యంగా మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, గుజరాత్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు వెళ్లే అవకాశం లభిస్తుంది. ఈ సంస్థ కొద్దికాలం క్రితం మధ్యప్రదేశ్‌లోని సద్గురు సిమెంట్స్‌ను, ఒడిశాలోని జాజ్‌పూర్ సిమెంట్స్‌ను సొంతం చేసుకుంది. ఇవి ఒక్కొక్కటీ 1 మిలియన్ టన్నుల సామర్థ్యం కల యూనిట్లు. కాకపోతే ఇంకా కొన్ని పనులు మిగిలిపోయి ఉన్నాయి. ఈ పనులు పూర్తిచేసి ఉత్పత్తి కార్యకలాపాలు చేపట్టేందుకు సాగర్ సిమెంట్స్ సన్నాహాలు చేస్తుంది. దీనికి అవసరమైన నిధులను కూడా ఇటీవల ప్రమోటర్లు తీసుకువచ్చారు.

### ఎన్ఎస్ఈ

శుక్రవారం ముగింపు, క్రితం ముగింపు, ట్రేడింగ్ పరిమాణం (వరుసగా)

#### నిఫ్టీ 50

ADANI PORT & 416.40 (409.30) 4217665
ASIAN PAINTS 1407.30 (1374.60) 2559888
AXIS BANK LT 808.30 (807.55) 11140585
BAJAJ AUTO L 2925.90 (2945.00) 376941
BAJAJ FINANC 3467.10 (3481.65) 2172866
BAJAJ FINSER 8187.95 (8226.90) 252199
BHARTI AIRTE 348.80 (346.70) 10825441
BHARTI INFRA 269.00 (271.90) 2066116
BPCL 409.35 (407.65) 13817796
BRITANNIA 2921.95 (2887.15) 577546
CIPLA 558.85 (561.95) 1912387
COAL INDIA L 253.50 (252.95) 22235393
DR. REDDYS 2678.35 (2652.40) 939491
EICHER MOTOR 19947.75 (19891.50) 111855
GAIL 361.00 (359.25) 4580735
GRASIM IND 886.10 (911.45) 2989460
HCL TECH 1092.55 (1078.20) 2127547
HDFC 2182.65 (2184.40) 5769576
HDFC BANK 2425.35 (2439.55) 4946270
HERO MOTOCOR 2680.25 (2715.20) 683661
HINDALCO IND 197.00 (198.55) 8803541
HINDUSTAN UN 1788.50 (1784.25) 1329926
ICICI BANK 423.70 (426.20) 24644955
INDIABULLS H 786.55 (774.05) 8739765
INDIAN OIL 165.55 (161.95) 21171057
INDUSINDBANK 1605.35 (1586.90) 3138032
INFOSYS LTD 737.75 (733.55) 8290306
ITC 278.55 (288.65) 26281811
JSW STEEL LT 271.70 (276.60) 7316925
KOTAK MAHIND 1522.15 (1535.35) 2760214
LARSEN & TOU 1557.55 (1558.60) 3945900
M&M 647.05 (661.70) 4226041
MARUTI SUZIK 6869.85 (6867.70) 1084204
NTPC LTD 133.25 (135.10) 11325445
ONGC 171.95 (169.45) 17113729
POWER GRID C 189.30 (191.20) 6665541
RELIANCE IND 1330.15 (1329.75) 11760178
SBI 352.50 (353.55) 32588069
SUN PHARMA 409.85 (412.75) 5643400
TATA CONSULT 2196.55 (2146.30) 4265370
TATA MOTORS 172.60 (175.15) 21488115
TATA STEEL L 488.30 (487.95) 10276991
TECH MAHINDR 760.35 (735.00) 5503111
TITAN IND 1235.75 (1240.60) 1213810
ULTRATECH 4760.10 (4758.90) 577772
UPL LIMITED 998.95 (1005.85) 1586324
VEDANTA LIMI 160.55 (164.00) 13343850
WIPRO 286.40 (288.00) 7324481
YES BANK LTD 147.80 (155.00) 63368992
ZEE ENTERTAI 357.45 (365.25) 8797856

#### నిఫ్టీ నెక్స్ 50

ABB 1569.30 (1574.30) 44434
ACC 1686.00 (1708.15) 624323
AMBUJA CEMEN 230.60 (233.00) 2038520
ASHOK LEYLAN 88.85 (90.45) 20759367
AUROBIND PHA 672.40 (684.35) 2821414
AVENUE SUPER 1323.10 (1303.90) 466619
BAJAJ HOLDIN 3496.40 (3510.15) 22538
BANDHAN BANK 591.70 (595.65) 202268
BANK OFBAROD 133.25 (135.10) 26941798
BHEL 70.20 (71.65) 11824619
BIOCON LTD 541.90 (542.90) 877526
BOSCH LTD 17722.85 (17213.20) 26187
CADILA HEALT 248.00 (256.85) 5127827
COLGATE PALM 1152.35 (1159.15) 631905
CONTAINER 530.05 (529.60) 1424077
DABUR INDIA 395.95 (396.35) 3194649
DIVIS LAB 1592.30 (1585.45) 787381
DLF LIMITED 191.20 (194.70) 11214402
GENERAL INS 225.40 (225.90) 50367
GODREJ CONSU 688.05 (658.45) 2502037
HAVELLS INDI 747.95 (720.40) 2684803
HDFC AMC LIM 1772.30 (1758.25) 112877
HDFC STAND L 441.65 (435.60) 2807954
HINDUSTAN ZI 245.80 (249.85) 880270
HPCL 324.25 (317.65) 14126695
ICICI LOMBAR 1176.50 (1146.75) 727432
ICICI PRU LI 387.75 (386.80) 3400155
IDEA CELLULR 13.95 (13.30) 151171664
INTERGLOBE A 1676.30 (1644.05) 1715992
L&TFIN.HOLD 134.05 (131.90) 9944429
LUPIN 745.55 (744.00) 1198282
MARICO LIMIT 371.95 (364.50) 2211020
MCDOWELL 554.05 (539.60) 2997826
MOTHERSON 115.35 (117.90) 14287150
MRF 55265.10 (55185.25) 6656
NHPC LTD 25.05 (24.85) 4725937
NMDC LTD 101.30 (102.95) 5193951
ORACLE FIN S 3418.25 (3403.35) 22921
P&G HYG&HEAL 10983.00 (10985.55) 962
PAGE INDUSTR 19757.30 (19347.95) 56321
PETRONET LNG 247.05 (242.55) 2438902
PIDILITE IND 1289.65 (1268.70) 1080171
PIRAMAL ENTE 2222.95 (2198.30) 811116
SAIL 50.15 (50.55) 38814328
SBI LIFE INS 694.25 (679.90) 650980
SHREE CEMENT 21618.75 (21435.70) 51448
SHRIRAM TRAN 1164.30 (1127.75) 3924356
SIEMENS 1271.80 (1299.15) 784906
THE NEW INDI 163.45 (163.10) 27552
UNITED BREWE 1344.60 (1354.65) 407000

### బీఎస్ఈలో రాష్ట్ర కంపెనీలు

ADITYA SPIN 4 (4.05) 160
AISHWARYA TE 2.12 (2.11) 100
ALPHAGEO 476.95 (473.85) 157
AMAR RAJA BA 634.25 (639.15) 62992
ANDHRA BANK 25.45 (25.30) 38647
ANDHRA CEMEN 4.70 (4.75) 6996
ANDHRA PAPER 424.50 (423.95) 22314
ANDHRA PETRO 57.75 (59.40) 33324
ANDHRA SUGAR 388 (391.55) 12096
ANJANI PORTL 180.10 (188.45) 518
ASTRA MICROW 87.95 (88.65) 4341
AUROBINDO PH 672.75 (684.85) 133418
AVANTEL SOFT 274.40 (274.90) 1220
AVANTI FEEDS 371.85 (378.30) 54565
BALAJI AMIN 404.60 (405.35) 474
BARTRONICS 5.90 (5.85) 1850
BHAGIRA CHEM 506.95 (509.35) 2941
BHAGYA NAG 27.45 (28.25) 1120
BN RATHI SEC 21.50 (20.95) 977
BRILLIANT SE 1.36 (1.36) 24402
CAMBRIDGE TE 42.25 (44) 745
CIL SECURI 13.98 (14) 2516
COMBAT DRUGS 23.50 (24.70) 3
CONT COFFEE 257.55 (263.50) 1899
COROMAN FERT 436.10 (436.55) 27659
CYBERMATE 2.15 (2.24) 50403
CYIENT LIMIT 559.70 (551.90) 6700
DECCAN CEMEN 419.05 (416.30) 1129
DIVI'S LAB 1590.45 (1585) 41083
DIVYA GRANIT 80 (83.75) 30
DR REDDY 2677.70 (2651.40) 21721
FOUR SOFT 33.95 (37.35) 1734
GATI CORPN 77.95 (80.90) 121563
GAYATRI PROJ 184.15 (175.30) 4889
GMR INFRASTR 15.60 (16.05) 1218412
GOLDEN CARPE 4.60 (4.60) 74
GOLDST INFRA 209.95 (213.50) 2264
GOLDSTONE EN 12.50 (12.14) 1000
GRANULES (I) 110.50 (112.25) 35959
GSS AMERICA 123.90 (124.40) 109855
GVK POWER 7.04 (7.15) 130645
HBL NIFE POW 25.35 (26.55) 10233
HERITAGE FOO 413.40 (422.60) 4120
HIL LTD 1820.80 (1841.05) 540
HIND FLUROCA 14.83 (14.60) 2387
IDL INDUSTRS 280.25 (285.20) 1962
ILFS ENGINEE 6.16 (6.35) 9504
INCAP 37 (35.45) 815
INNAREDY COM 1.18 (1.24) 1
IVRCL INFRAS 0.64 (0.61) 66699
JEEVAN SCIEN 28.50 (31.80) 5445
KAKATIYA CEM 203.20 (210.70) 5712
KALLAM SPG 15.45 (16) 3190
KAVERI SEED 547.80 (540.05) 29818
KCP LTD 91.55 (91.85) 3012
KERNEX MICRO 25.50 (25.10) 675
KNR CONSTRUC 280 (284.15) 28505
KREBS BIO 90 (90.50) 721
LANCO INDUS 185.30 (188.75) 4154
LAURUS LABS 359.75 (362.85) 4893
LOKESH MACH 47.80 (46.75) 1457
MADHUCON PRO 9.39 (9.88) 7464
MEDINOVA DIA 14.55 (14.85) 300
MEGA SOFT 6.65 (7.33) 65723
MIC ELECTRON 1.01 (1.05) 92989
MOLD-TEK.TEC 56 (59.80) 4030
MOLDTK PLA 249.20 (248.55) 4122
MSR INDIA LT 9.60 (9.50) 1862
NAGARJAGRICH 28.85 (28.55) 3825
NATCO PHARMA 528.85 (515.90) 13368
NAVA BH VENT 94.80 (97.20) 28456
NCC 97.85 (116.95) 7656140
NCL IND 152.35 (151.80) 12007
NEHA INTER 2.67 (2.96) 96717
NETTLINX 36.40 (35.80) 57050
NEULAND LAB 596.05 (609.55) 393
NIHAR INFO 9.55 (10) 202
NILE 273.50 (275.35) 431
NORTHGATE TE 0.43 (0.45) 713
OIL COUNTRY 11.55 (11.80) 5003
PENNER IND 37.15 (37.65) 11173
PHYTOCHEM I 29 (30.05) 50
PIONEER DIST 120.20 (127.80) 1845
PITTI LAMIN 48.50 (49.40) 1076
POKARNA 182.45 (176.10) 445
PRAJAY ENGS 8.30 (8.68) 2207
PREMIER EXPL 210.80 (207.40) 1081
PRISM CEMENT 96.70 (98.55) 23249
PRUDENTL PHA 4.24 (4.05) 665569
RAASI REFRAC 5.20 (5.11) 48
RAGSAN PETRO 90.85 (93) 60
RAIN INDUSTR 114.05 (118.95) 161241
RAJ PACKAGIN 23.90 (24) 56
RAM INFORMAT 41.55 (41.50) 4336
REG.CERAMIC 2.80 (2.80) 10
SAGAR CEM 682.05 (680.30) 583
SAMKRG PIST 157.40 (159.10) 2875
SAMPRE NUTRI 16.70 (15.95) 250
SATVAH. ISPA 8.20 (8.62) 3125
SOUTH BIO TE 1.03 (1.03) 15050
SREE RAYAL A 36.80 (37.60) 96218
SRI KPR INDU 16.90 (16.10) 10
SRINIVASA SH 28.85 (28.90) 30
STARCHIK SP 63.15 (66.45) 100
STEEL EXCHAN 12 (12.80) 93623
SUJANA TOWER 0.98 (0.94) 1
SUJANA UNIVE 0.26 (0.25) 14885
SURANA TELE 4.15 (4.50) 4869
SURYALAKSH.C 30.95 (32.20) 5782
SURYALATA SP 149.35 (142.25) 624
SURYAVA SPIN 5.10 (4.90) 10
SUVEN PHARMA 271.45 (277.60) 39658
TAJ GVK HOTE 205.55 (202.95) 567
TANLA 53.25 (50.75) 435858
TERA SOFTWAR 40.70 (42.10) 1770
TRANS BIOTEK 4.02 (3.93) 12216
TRENDY KNIT 0.20 (0.19) 7050
VICEROY HOTE 2.90 (2.99) 4150
VIJAY TEXTIL 21.15 (24.15) 17484
VIMTA LABS 192.05 (192.60) 279
VISAKA IND 409.10 (431.75) 20257
VISTA PHARMA 15.20 (15.95) 6184
VIVIMED LABS 20.75 (22.70) 81810
VST INDUS 3625.10 (3476) 1063
XL TELENE 0.88 (0.92) 5001
YBRANT DIGIT 4.81 (4.87) 251191
ZENOTECH LAB 21.50 (22) 2154
ZENTECH 72.70 (74.25) 918

Eenadu epaper TG

Downloaded from Playstore: Todays NewsPaper Telugu

ఈనాడు బిజినెస్

# రావమ్మా మహాలక్ష్మీ..!!

దాదాపు అయిదు దశాబ్దాల తర్వాత భారత్‌లో తొలిసారిగా ఒక మహిళ ఆర్థిక మంత్రి అయ్యారు. ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో ఆర్థిక మంత్రి బాధ్యతలనూ ఇందిరే కొన్నేళ్ల పాటు నిర్వర్తించారు. ఆ తర్వాత ఒక మహిళ అటువంటి అతి ప్రాధాన్యమైన స్థానంలోకి రావడం ఇదే తొలిసారి. అమిత్ షా వంటి ఉద్దండుడు ఆ పదవిలోకి వస్తారని సర్వత్రా అంచనాలు వెలువడినా.. ఆశ్చర్యకరరీతిలో మన తెలుగింటి కోడలు నిర్మలా సీతారామన్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ఎంపిక చేశారు. మోదీ 1.0 సమయంలో కొంత కాలం పాటు ఆర్థిక శాఖలో పనిచేయడం ఆమెకు కలిసివచ్చినట్లుంది. జీడీపీ మందగించిందంటూ గణాంకాలు వెల్లడైన రోజే బాధ్యతలు స్వీకరించిన నిర్మలా సీతారామన్‌కు సవాళ్లు స్వాగతం పలుకుతున్నాయి.



## మంచి ఎంపిక: విశ్లేషకులు

ఒక ఆర్థికవేత్తను నియమించి ఉంటే బాగుండేది. అంతర్జాతీయంగా వాణిజ్య యుద్ధ పరిస్థితులను, దేశీయంగా ఐటీ, ఫార్మా, ఎగుమతి రంగాల పరిస్థితులను అర్థం చేసుకోవడానికి వీలయ్యేది. వినియోగదారు రంగంలోనూ క్లిష్టసమయం నడుస్తోంది. గిరాకీ బాగా తగ్గింది. ఇటువంటి సమయంలో ఒక వృత్తినిపుణుడు లేదా ఆర్థికవేత్తను నియమించాల్సింది.

**- చొక్కలింగం, ఎండీ, ఈక్వినామిక్స్ రీసెర్చ్**

అమిత్ షా ఈ పదవికి అత్యుత్తమ ఎంపిక అని చాలా మంది భావిస్తూ వచ్చారు. నేనైతే పీయూష్ గోయెల్‌ను నియమించాల్సిందని అనుకుంటున్నాను. మార్కెట్ కూడా అదే భావించింది. అమిత్ షా కంటే నిర్మలా సీతారామన్‌కు ఆ శాఖలో అనుభవం ఉంది కాబట్టి ఎలా పనిచేస్తారో చూడాల్సి ఉంది.

**- అంబరీశ్ బాలిగ, మార్కెట్ విశ్లేషకుడు**

భారత ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపించే సమర్థత సీతారామన్‌కు ఉంది. పన్ను, జీడీపీ నిష్పత్తిని పెంచడంపై ఆమె దృష్టి సారించాల్సి ఉంది. బలమైన ద్రవ్య ఉద్దీపనలూ ప్రవేశపెట్టాల్సి ఉంది. వచ్చే అయిదేళ్లలో రైతు ఆదాయాన్ని రెట్టింపు చేయడంతో పాటు.. ఉద్యోగ సృష్టికి ఊతమివ్వాల్సి ఉంది.

**- అజయ్ బోడ్కె, సీఈఓ, ప్రభుదాస్ లీలాధర్**

ఆర్థిక శాస్త్రంలో ఎమ్‌ఏ పట్టా పొందడమే కాకుండా.. ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖల్లో స్వతంత్ర మంత్రిగా పనిచేసిన అనుభవం; వాణిజ్య, పరిశ్రమల మంత్రిగా మూడేళ్ల అనుభవం సీతారామన్‌ను ఆర్థిక మంత్రిగా ముందు వరుసలో నిలబెట్టినట్లుంది. ఇప్పటిదాకా ఆమె చేపట్టిన శాఖలన్నిటికీ న్యాయం చేసింది. కొత్త బాధ్యతలనూ సమర్థంగానే నిర్వర్తించగలరు.

**- అమర్ అంబానీ, ప్రెసిడెంట్, రీసెర్చ్ హెడ్, యెస్ సెక్యూరిటీస్**

మంత్రిత్వ శాఖల కేటాయింపుపై అనిశ్చితి తొలగడం మార్కెట్‌కు మంచిదే. ఇక ఒక నెల వ్యవధిలో బడ్జెట్‌పై నిర్మలా సీతారామన్ ప్రతిపాదనలను మనం చూడబోతున్నాం. ఆర్థిక వ్యవస్థను ఉద్దీపన చేసే విధానాలు, చర్యలను చేపట్టడం ఇపుడు అత్యంత ముఖ్యం.

**- జగన్నాథం తునుగుంట్ల, సీనియర్ వీపీ, సెంట్రల్ బ్రోకింగ్**

**ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ — మోదీ 2.0**

## తెలుగింటి కోడలి అరుదైన ఘనత

రాబోయే బడ్జెట్‌లో హల్వా కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించేదెవరో తెలిసిపోయింది. ఆవకాయను ఇష్టంగా తయారుచేసే నిర్మలా సీతారామనే హల్వానూ తన సిబ్బందికి పంచనున్నారు. ఆవకాయను తయారు చేయడానికి కావల్సిన పదార్థాలను సమపాళ్లలో ఎలా కలపాలో; ఎటువంటి కాయలను ఎంచుకోవాలో; ఎలా ఊరబెట్టాలో తెలిసిన ఆమెకు ఇపుడు దేశంలో ఏ రంగానికి ఎంత కేటాయించాలో. . దేనికి ప్రాధాన్యం ఇవ్వాలో.. వంటి వాటిపై కసరత్తులు చేయాల్సిన సమయం ఆసన్నమైంది. ఆర్థిక శాఖతో ఉన్న పాత అనుభవం ఆమెకు పనికివచ్చే అవకాశం ఉంది. ఆసియాలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థకు ఆర్థిక మంత్రిగా ఆమె ఎటువంటి చర్యలు తీసుకుంటుందన్న దానిపైనే ఆర్థిక స్థూల అంశాలన్నీ ఆధారపడి ఉండబోతున్నాయి.

అయితే కొన్ని వర్గాలు మాత్రం ఈమెను ఆర్థిక శాఖామాత్యులుగా నియమించడంపై ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశాయి. అసలు ఊహించని పరిణామమని పేర్కొన్నాయి. అందుకు తగ్గట్లుగానే స్టాక్ మార్కెట్లు కూడా స్పందించినట్లున్నాయి. గురువారం రాత్రి అంచనాల ప్రకారం అమిత్ షాను ఆర్థిక మంత్రిగా ప్రకటిస్తారన్న భావనలతో సెన్సెక్స్ మొదట్లో లాభాలందుకుంది. కొత్త ఆర్థిక మంత్రి ప్రకటన రాగానే క్రమంగా సెన్సెక్స్ నష్టాల్లోకి వెళ్లింది. జైట్లీ ఆరోగ్యం బాగాలేనపుడు ఆ స్థానంలో రెండు సార్లు బాధ్యతలు నిర్వర్తించిన పీయూష్ గోయెల్‌ను ఎంచుకొని ఉండి ఉంటే బాగుండేదని కొన్ని మార్కెట్ వర్గాలు సైతం అభిప్రాయపడ్డాయి. అయితే గోయెల్‌కు రైల్వేలు, వాణిజ్య మంత్రిత్వ శాఖను అప్పగించారు. అమెరికాతో ఉన్న వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడం మోదీ ఉద్దేశం కావొచ్చు. పలు ఆర్థిక సవాళ్లను దేశం ఎదుర్కొంటున్న సమయంలో నిర్మలా సీతారామన్ రాక చోటు చేసుకోవడం విశేషం. ముఖ్యంగా పరిశ్రమ నుంచి ఉద్దీపనల విషయంలో ప్రభుత్వం తీవ్ర ఒత్తిళ్లను ఎదుర్కొంటోంది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న దేశంగా చైనాకు తన స్థానాన్ని భారత్ కోల్పోయే ప్రమాదంలో ఇపుడుంది. దేశీయ, అంతర్జాతీయ వినియోగ గిరాకీ మందగమనం పాలు కావడంతో తయారీ కంపెనీలు ఇబ్బందుల్లో ఉన్న సంగతి తెలిసిందే.



ఆర్థిక మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం తన శాఖ అధికారులతో నిర్మలా సీతారామన్

## సవాళ్లు ఎన్నో..

అరుణ్ జైట్లీ ఆరోగ్యం సరిగా లేకపోవడంతో ఈసారి మంత్రిత్వ పదవిని సున్నితంగా తిరస్కరించడంతో ఆర్థిక శాఖ పగ్గాలు నిర్మలా సీతారామన్ చేపట్టబోతున్నారు. అయితే ఆమె ముందు పలు సవాళ్లు ఉన్నాయి. ముఖ్యంగా..

**ప్రభుత్వ పెట్టుబడులు**

పీఎమ్ కిసాన్ వంటి సంక్షేమ పథకాల ప్రకటన నేపథ్యంలో సాధారణంగానే ప్రభుత్వ పెట్టుబడులు పెరుగుతాయి. ప్రభుత్వ బ్యాంకులకు ఇవ్వాల్సిన మూలధన నిధులు సరేసరి. ఈ నేపథ్యంలో ద్రవ్యలోటుపై ఒత్తిడి పెరగకుండా.. ప్రత్యామ్నాయ వనరులపై దృష్టి సారించాల్సి ఉంది. ఆర్‌బీఐ అదనపు నిధులు వచ్చినా.. మౌలిక రంగంపై పెట్టే పెట్టుబడుల్లో అవి 10 శాతంలోపే ఉండడం గమనార్హం.

**వృద్ధి మందగమనం**

శుక్రవారం విడుదలైన గణాంకాల ప్రకారం.. భారత జీడీపీ వృద్ధి రేటు జనవరి-మార్చిలో 5.8 శాతంగా నమోదైంది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న దేశంగా ఉన్న భారత్ ఒకటిన్నరేళ్లలో తొలిసారిగా తన స్థానాన్ని చైనాకు కోల్పోయింది. (మార్చి త్రైమాసికంలో చైనా ఆర్థిక వ్యవస్థ 6.4 శాతం వృద్ధిని నమోదు చేయడం గమనార్హం.) పూర్తి ఏడాది(2018-19)కి కూడా అయిదేళ్ల కనిష్ఠ స్థాయి అయిన 6.8 శాతంగా వృద్ధి రేటు నమోదైంది. ఈ సమయంలో తిరిగి ఆర్థిక వ్యవస్థను పుంజుకునేలా చేయాల్సిన మహత్తర బాధ్యత సీతారామన్‌పై ఉంది.

**ద్రవ్యలభ్యత సమస్యలు**

ప్రభుత్వ రంగ బ్యాంకులకు ప్రభుత్వం హామీనిచ్చినట్లుగా మూలధన పునర్నిర్మాణం చేస్తే మొండి బకాయిల సమస్య వెనక్కి వెళ్లే అవకాశం ఉంది. అయితే ఐఎల్ అండ్ ఎఫ్‌ఎస్ ఉదంతం తర్వాత ఎన్‌బీఎఫ్‌సీ రంగానికి ఏర్పడ్డ ద్రవ్యలభ్యత సమస్యలను దూరం చేయాల్సిన అవసరం ఉంది. ఇందు కోసం ప్రత్యేక గవాక్షాన్ని ఏర్పాటు చేస్తారన్న అంచనాలున్నాయి.

**ఉద్యోగాలు**

ఇపుడు ప్రపంచమంతా వినిపిస్తున్న పదం ఉద్యోగాలతో కూడిన వృద్ధి. ఉద్యోగాల్లేకుండా వృద్ధి సాధించినా అది వాస్తవ వృద్ధి కాదన్న భావన నెలకొంటోంది. ఈ నేపథ్యంలో ప్రతీ ఏటా 81 లక్షల కొత్త ఉద్యోగాల అవసరం ఉన్న భారత్‌కు ఏ చర్యలు తీసుకుని కొత్త ప్రభుత్వం వాటిని సృష్టిస్తుందో చూడాలి. ముఖ్యంగా 2017-18లో దేశంలో నిరుద్యోగ రేటు 45 ఏళ్లలోనే గరిష్ఠ స్థాయి అయిన 6.1 శాతానికి చేరిన తరుణంలో.. ఉద్యోగ సృష్టి దిశగా ఏ అడుగులు పడతాయో చూడాలి.

**ప్రైవేటు పెట్టుబడులు**

గత కొంత కాలంగా ప్రైవేటు పెట్టుబడుల వాటా తగ్గుతూ వస్తోంది. 2014-15లో జీడీపీలో ప్రైవేటు పెట్టుబడుల వాటా 30.1 శాతంగా ఉండగా.. 2018-19 నాటికి అది 28.9 శాతానికి చేరింది. పెరగాల్సిన వాటా తగ్గింది. ఈ నేపథ్యంలో ప్రైవేటు పెట్టుబడులకు ఊతమిచ్చే చర్యలనూ ప్రకటించాల్సిన బాధ్యత సీతారామన్‌పైనే ఉంది.

**తగ్గిన ఎగుమతులు**

దిగుమతులను ఎక్కువగా చేసుకునే భారత్.. ఎగుమతుల విషయంలో మాత్రం వెనకడుగు వేస్తోంది. 2013-14లో జీడీపీలో ఎగుమతుల వాటా 25.4 శాతంగా ఉండగా.. 2018-19 నాటికి అది 19.7 శాతానికి తగ్గింది. మరో పక్క ముడి చమురు ధరలు పెరగడంతో దిగుమతుల విలువ పెరిగి అది అధిక ద్రవ్యలోటుకు దారితీస్తోంది. కరెన్సీ బలహీనతలూ దీని పుణ్యమే. వీటన్నిటికీ ముకుతాడు వేయాల్సిన అవసరం ఎంతో ఉంది.

**గ్రామీణ గిరాకీ**

గత కొంత కాలంగా గ్రామీణ గిరాకీ మందగమనం పాలవుతోంది. దీంతో ఎఫ్‌ఎమ్‌సీజీ కంపెనీలు తమ ధరలను కూడా పెంచలేని పరిస్థితి. ముఖ్యంగా గ్రామీణ ఆదాయాలు తగ్గడం ఇందుకు నేపథ్యం.

## రంగాల వారీగా..

**✦ పన్నులు**

జీఎస్‌టీని తక్కువ రేట్లకు(శ్లాబులకు) పరిమితం చేయాల్సిన అవసరం ఉంది. మినహాయింపునిచ్చిన వాటిని కూడా జీఎస్‌టీ పరిధిలోకి తీసుకురావాలి. కార్పొరేట్ పన్నుల్లో కోత విధించి.. మినహాయింపులను ఎత్తివేయాల్సి ఉంది.

**✦ చమురు-గ్యాస్**

భారత్ నికర చమురు దిగుమతి దేశం. మన అవసరాల్లో 80 శాతానికి పైగా దిగుమతులపైనే ఆధారపడ్డాం. ఈ నేపథ్యంలో ప్రత్యామ్నాయ వనరులను సృష్టించుకోవాలి. అప్‌స్ట్రీమ్ రంగానికి చమురు దిగ్గజాలను ఆకర్షించేలా విధాన సంస్కరణలను తీసుకోవాలి. బొగ్గు బ్లాకులను వేలం వేసి ఉత్పత్తిని పెంచాలి.

**✦ టెలికాం**

కొన్ని విధానాల కారణంగా ప్రైవేటు ఆపరేటర్లతో పోలిస్తే వెనకబడ్డ బీఎస్ఎన్ఎల్, ఎమ్‌టీఎన్ఎల్‌లను గాడిలో పెట్టాలి. ఈ రంగంలోని పన్నులు, ఫీజులను పునః సమీక్షించాలి. తక్కువ రేట్లకు రుణాలు లభ్యమయ్యేలా ఈ రంగానికి మౌలిక హోదా కల్పించాలి.

**✦ అంకురాలు**

ఏంజెల్ పన్ను సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి. అంకురాల నమోదుకు నిబంధనలను సరళీకరించాలి. ఇ-కామర్స్ విధానాన్ని అందరూ పోటీపడేవిధంగా మార్చాలి.

**✦ రోడ్లు, జాతీయ రహదారులు, నౌకాయానం**

ప్రైవేటు పెట్టుబడులు పెంచాలి. పీపీపీ మోడల్‌ను బలోపేతం చేయాలి. పోర్టుల ప్రైవేటీకరణ, నదుల అనుసంధాన ప్రాజెక్టులపై దృష్టి సారించాలి.

ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతీ రంగంలోనూ కొన్ని సమస్యలున్నాయి. వీటన్నిటినీ పరిష్కరిస్తూ విస్తృత వృద్ధికి ఊతమిచ్చే చర్యలు చేపట్టాల్సిన బృహత్తర బాధ్యత నిర్మలా సీతారామన్‌పై ఉంది. మోదీ ఆధ్వర్యంలో బడ్జెట్‌కు రూపు కల్పించడం నుంచి ఆర్థిక అంశాలన్నిటిపై ఈమె తనదైన ముద్రను వేస్తుందా లేదా అన్నది కూడా వేచిచూడాల్సి ఉంది.

# అంతర్జాతీయ స్థాయికి భారత్ మౌలిక రంగం!

### ముసాయిదా సిద్ధం చేస్తున్న అమితాబ్ కాంత్ బృందం

**దిల్లీ:** భారత్‌లో ప్రాజెక్టుల నిర్వహణపై నీతి ఆయోగ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అమితాబ్ కాంత్ నేతృత్వంలో ఓ బృందం (టాస్క్‌ఫోర్స్) ఏర్పాటైంది. వీరు ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య, ప్రభుత్వ రంగంలోని ప్రాజెక్టుల సామర్థ్యం మెరుగుపరచడానికి ముసాయిదాను రూపొందిస్తున్నారు. ఇందుకోసం ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసి దాని అమలు, సమీక్ష, ప్రభుత్వ రంగ ప్రాజెక్టుల పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలనే ప్రతిపాదన చేశారు. భవిష్యత్తులో చేపట్టబోయే కాంట్రాక్టులకు 'జాతీయ ప్రాజెక్టులు/కార్యక్రమ నిర్వహణ విధాన ముసాయిదా'లోని మార్గదర్శకాలు అమలు చేయాలని సూచించారు. అంతర్జాతీయ స్థాయిలో మౌలిక అభివృద్ధి లక్ష్యంతో ఈ ప్రతిపాదనను కొత్తగా ఏర్పాటైన కేంద్ర ప్రభుత్వం పరిశీలనలోకి తీసుకొనే అవకాశం ఉంది. అమితాబ్ టాస్క్‌ఫోర్స్ అంచనాల ప్రకారం..



- ✦ ప్రాజెక్టుల నిర్వహణ బలహీనంగా ఉండటంతో వాటిపై అదనపు వ్యయం అవుతోంది. ఇది ఆర్థిక వ్యవస్థకు భారంగా మారుతోంది. అలా కాకపోతే అర్హమైన ప్రాజెక్టులకు ఇంకా అధిక నిధులు కేటాయించే అవకాశం ఉంటుంది.
- ✦ నిర్మాణాత్మకమైన ప్రాజెక్టు నిర్వహణతో (స్ట్రక్చర్డ్ ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్) తక్కువ వనరులున్నప్పటికీ వాటిని బాగా వినియోగించుకోవచ్చు. ప్రాజెక్టు అవసరాలు ఎప్పటికప్పుడు మారినా సమర్థంగా స్పందించవచ్చు. క్లిష్టమైన ప్రాజెక్టులను కూడా కోరుకున్న నాణ్యతతో, అనుకున్న బడ్జెట్‌లో, నిర్దిష్ట సమయంలో పూర్తి చేయడానికి వీలుంటుంది.
- ✦ అన్ని ప్రాజెక్టులను సులభంగా పూర్తి చేసేందుకు వీలుగా ఉద్యోగుల్లో అంకిత భావాన్ని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దీంతోపాటు వారిని పనిలో నిపుణులుగా తీర్చిదిద్దాలి. యూఎస్, యూకే తరహాలో ప్రాజెక్టుల అమలులో వారి సహాయం తీసుకోవాలి.
- ✦ ప్రతి ప్రభుత్వ కార్యక్రమాన్ని ప్రాజెక్టులు, ఉప ప్రాజెక్టులుగా విడదీసుకొని జాతీయ ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకొని పెట్టుబడి ఎంత పెట్టాలి? దాని ప్రభావం ఆర్థిక వ్యవస్థపై, సమాజంపై ఏ స్థాయిలో పడుతుందనేది విశ్లేషించాలి.
- ✦ ఇవన్నీ అమలు కావాలంటే వచ్చే పదేళ్లలో 70 లక్షల మంది నైపుణ్యం కలిగిన ప్రాజెక్టు మేనేజర్లు అవసరమవుతారు.

# అయిదేళ్ల కనిష్ఠానికి.. జీడీపీ

- **నాలుగో త్రైమాసికంలో 5.8 శాతం**
- **2018-19లో 6.8 శాతం**

**దిల్లీ:** కొత్తగా పగ్గాలు చేపట్టిన ప్రభుత్వానికి తొలిరోజే చేదువార్త. భారత ఆర్థిక వ్యవస్థ గత అయిదేళ్లలోనే అత్యల్ప వృద్ధి రేటును నమోదుచేసింది. 2018-19 నాలుగో త్రైమాసికంలో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) వృద్ధి రేటు 5.8 శాతంగా నమోదు కావడంతో.. మొత్తం 2018-19 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు 6.8 శాతానికి పరిమితమైంది. వ్యవసాయ, తయారీ రంగాలు నిరాశపరచడం ప్రతికూల ప్రభావం చూపింది. కేంద్ర గణక కార్యాలయం (సీఎస్ఓ) విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. 2017-18లో నమోదైన 7.2 శాతం వృద్ధితో పోలిస్తే ఈసారి మరింత తగ్గింది. 2014-15 తర్వాత ఇదే అత్యల్ప జీడీపీ వృద్ధి కావడం గమనార్హం. నాలుగో త్రైమాసిక వృద్ధి చైనా వృద్ధి అయిన 6.4 శాతం కంటే తక్కువ.

### ద్రవ్యలోటు 3.39 శాతం

గత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యలోటు జీడీపీలో 3.39 శాతంగా నమోదైంది. బడ్జెట్‌లో సవరించిన అంచనా అయిన 3.4 శాతంతో పోలిస్తే స్వల్పంగా తక్కువ. వ్యయాలు తగ్గడం, పన్నుయేతర ఆదాయం పెరగడం దోహదపడింది. కంట్రోలర్ జనరల్ ఆఫ్ అకౌంట్స్ (సీజీఏ) ప్రకారం.. విలువ పరంగా చూస్తే ద్రవ్యలోటు రూ.6.45 లక్షల కోట్లుగా నమోదైంది.

### తలసరి ఆదాయం నెలకు రూ.10,534

మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో దేశ తలసరి ఆదాయం నెలకు రూ.10,534కు పెరిగింది. 2017-18లో నమోదైన నెలవారీ తలసరి ఆదాయం రూ.9,580తో పోలిస్తే ఇది దాదాపు 10 శాతం అధికం. ప్రస్తుత ధరల వద్ద తలసరి ఆదాయం 2018- 19లో రూ.1,26,406గా నమోదైంది. అంతక్రితం ఆర్థిక సంవత్సరంలో నమోదైన రూ.1,14,958తో పోలిస్తే 10 శాతం ఎక్కువ.

### ఎన్‌బీఎఫ్‌సీ సంక్షోభమే కారణం: గార్గ్

మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికంలో జీడీపీ వృద్ధి తగ్గడానికి బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు (ఎన్‌బీఎఫ్‌సీలు) సంక్షోభమే కారణమని ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి సుభాష్ చంద్ర గార్గ్ పేర్కొన్నారు. 'ఎన్‌బీఎఫ్‌సీ రంగంలో ఒత్తిడి వినియోగంపై పడింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2019-20) మొదటి త్రైమాసికంలో సైతం వృద్ధి నెమ్మదించొచ్చు. రెండో త్రైమాసికం నుంచి వృద్ధి పుంజుకోనుంది' అని అన్నారు. ప్రైవేటుతో పాటు ప్రభుత్వ పెట్టుబడులు సైతం పుంజుకునే అవకాశం ఉందని తెలిపారు.




# ఏప్రిల్‌లో నెమ్మదించిన మౌలికం

**దిల్లీ:** ఎనిమిది కీలక మౌలిక రంగాలు నిరాశపరిచాయి. ఏప్రిల్‌లో 2.6 శాతానికి నెమ్మదించింది. ముడిచమురు, సహజ వాయువు, ఎరువుల ఉత్పత్తి తగ్గడం ప్రతికూల ప్రభావం చూపింది. ఎనిమిది కీలక రంగాలు (బొగ్గు, ముడి చమురు, సహజవాయువు, రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువులు, ఉక్కు, సిమెంటు, విద్యుత్తు) వృద్ధి గతేడాది ఏప్రిల్‌లో 4.7 శాతంగా నమోదు కావడం విశేషం. పారిశ్రామికోత్పత్తిలో మౌలిక రంగానికి 41 శాతం వాటా ఉండటం గమనార్హం.

# మెక్సికో ఎగుమతులపై 5% సుంకం

### అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనూహ్య ప్రకటన

**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనూహ్య ప్రకటన చేశారు. అన్ని మెక్సికో దిగుమతులపై 5 శాతం సుంకాన్ని విధిస్తున్నట్లు.. ఇది జూన్ 10 నుంచి అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. 'చట్టవ్యతిరేక వలసల సమస్య తీరేంత వరకూ ఈ సుంకం శాతాన్ని 25 శాతానికీ క్రమంగా పెంచుతామ'ని ఆ ప్రకటనలో పేర్కొనడం గమనార్హం. ఈ నిర్ణయంతో వాణిజ్య ఒప్పందాలు కూడా జరగకుండా పోయే ప్రమాదం ఉన్నా.. ట్రంప్ ముందుకే అడుగు వేశారు. మెక్సికో అధ్యక్షుడు ఆండ్రూస్ మాన్యూవల్ లోపెస్ ఆబ్రాడర్ ఈ పరిణామంపై మాట్లాడుతూ 'ఈ తరహా సుంకాలు లేదా బలవంతపు చర్యల వల్ల సామాజిక సమస్యలు పరిష్కారం కావ'ని ఘాటుగానే స్పందించారు.

# ఆర్‌కామ్ రూ.49,193 కోట్లు చెల్లించాలి

- సీడీబీ, ఎల్ఐసీ, ఎస్‌బీఐలది అధిక వాటా
- రూ.47,038 కోట్లను ధ్రువీకరించిన ఐఆర్‌పీ

**దిల్లీ:** రిలయన్స్ కమ్యూనికేషన్స్(ఆర్‌కామ్) తమకు రూ.49,193 కోట్ల మేర బకాయిలు ఉన్నట్లు రుణదాతలు పేర్కొన్నారు. చైనా డెవలప్‌మెంట్ బ్యాంక్, ఎల్ఐసీ, ఎస్‌బీఐలు ఎక్కువ రుణాలిచ్చిన వాటిలో ఉన్నాయి. పరిష్కార వృత్తి నిపుణుడు(ఐఆర్‌పీ) పర్దీప్‌కుమార్ సేథి ఆ మేరకు రూ.47,038.79 కోట్ల రుణాలకు సంబంధించిన వివరాలను ధ్రువీకరించారు. మిగతా మొత్తం తనిఖీలో ఉందని వివరించారు. రుణదాతలిచ్చిన జాబితా ప్రకారం.. సీడీబీకి రూ.9,863.89 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉన్నట్లు తెలిపింది. అదే సమయంలో ఎల్ఐసీ(రూ.4,758 కోట్లు), ఎగ్జిమ్ బ్యాంక్ ఆఫ్ చైనా(రూ.3,356.44 కోట్లు), స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంక్(రూ.2130.23 కోట్లు), ఐసీబీసీ(రూ.1832.89 కోట్లు), సిండికేట్ బ్యాంక్(రూ.1225.19 కోట్లు), పీఎన్‌బీ (రూ.1126.87 కోట్లు) తదితరాలిచ్చిన రుణ బకాయిలన్నిటినీ ఐఆర్‌పీ అంగీకరించారు. ఇక ఎస్‌బీఐ దాఖలు చేసిన రూ.4905.37 కోట్ల బకాయిల్లో రూ.4,714.52 కోట్లకు పచ్చజెండా ఊపారు. బీఓబీ కూడా రూ.2,707.67 కోట్లను క్లెయిము చేయగా.. రూ.2531.87 కోట్లనే అంగీకరించారు. ఇతర రుణదాతల వివరాలు వెల్లడి కావాల్సి ఉంది.

Eenadu epaper

Downloaded from Playstore: Todays NewsPaper Telugu



## కోహ్లీసేన ఖుషీఖుషీగా..

ప్రపంచకప్ దిశగా టీమ్‌ఇండియా సాధన వివిధ పద్ధతుల్లో సాగుతోంది. వార్మప్ మ్యాచ్‌లు ముగిశాక రెండు రోజులు నెట్స్‌లో సాధన చేసిన ఆటగాళ్లు.. శుక్రవారం క్రికెట్‌ను విడిచిపెట్టారు. జట్టు సభ్యులు, సహాయ సిబ్బంది, రిజర్వ్ ఆటగాళ్లు కలిసి సౌథాంప్టన్‌లో విహారానికి వెళ్లారు. ఈ సందర్భంగా వీళ్లంతా కలిసి 'పెయింట్ బాల్' అనే వైవిధ్యమైన ఆటలో పాల్గొన్నారు. ఆటగాళ్లు సైనిక దుస్తుల తరహాలో యూనిఫాం ధరించిన ఒక ఫొటోను తన ట్విటర్ అకౌంట్లో కోహ్లి పంచుకున్నాడు. బీసీసీఐ సైతం ధోని, చాహల్, కుల్‌దీప్ తదితరులు ఈ దుస్తుల్లో ఉన్న ఫొటోల్ని ట్విటర్లో పెట్టింది. బుధవారం దక్షిణాఫ్రికా మ్యాచ్‌తో కోహ్లీసేన తన ప్రపంచకప్ పోరాటాన్ని ప్రారంభించనున్న సంగతి తెలిసిందే. ఐతే ప్రపంచకప్ లాంటి కీలక టోర్నీకి ముందు ఆటగాళ్లు నెట్స్‌లో సాధన చేయకుండా ఇలా విహారానికి వెళ్లడంపై అభిమానులు సామాజిక మాధ్యమాల్లో విమర్శలు గుప్పించారు.

# ఛాంపియన్



"గౌరవం దక్కించుకోవాలని మీడియా మాట్లాడుతోంది. కానీ గౌరవం ఇవ్వడం కూడా ముఖ్యమన్న విషయాన్ని ప్రజలు గ్రహించాలి. స్మిత్, వార్నర్ పెద్ద తప్పు చేశారు. దానికి మూల్యం కూడా చెల్లించుకున్నారు. కాబట్టి వారు మైదానంలో అడుగుపెట్టేటప్పుడు కనీస మర్యాద పాటిస్తే మంచిది. వారిని ఎగతాళి చేయకూడదు. వీళ్లననే కాదు... మైదానంలోకి దిగుతున్నపుడు ఏ దేశానికి చెందిన ఆటగాడినైనా గేలి చేయడం సరికాదు"

– జస్టిన్ లాంగర్, ఆస్ట్రేలియా కోచ్




## టెన్నిస్ బంతికి టేపు చుట్టి..



ఒషేన్ థామస్.. ప్రపంచకప్ రెండో రోజు మార్మోగిపోయిన పేరు. 5.4-0-27-4.. శుక్రవారం పాకిస్థాన్‌తో మ్యాచ్‌లో ఈ వెస్టిండీస్ యువ ఫాస్ట్‌బౌలర్ గణాంకాలివి. పరుగుల వరద పారుతుందనుకున్న ప్రపంచకప్‌లో బలమైన బ్యాటింగ్ ఆర్డర్ ఉన్న పాకిస్థాన్ జట్టుపై ఇలాంటి గణాంకాలు నమోదవుతాయని ఎవరూ అనుకోలేదు. నిలకడగా 145 కిలోమీటర్ల వేగంతో, బంతుల్లో వైవిధ్యం చూపిస్తూ సాగిన అతడి బౌలింగ్‌ను ఎదుర్కోవడం పాక్ బ్యాట్స్‌మెన్‌కు శక్తికి మించిన పనే అయింది. 22 ఏళ్ల ఈ కుర్రాడు.. ఈ మ్యాచ్‌కు ముందు వెస్టిండీస్ తరపున ఆడింది 9 వన్డేలు, 7 టీ20లు మాత్రమే. భారత క్రికెట్ అభిమానులు ఐపీఎల్‌లో ఇప్పటికే అతడి బౌలింగ్ మెరుపులు చూశారు. ఈ సీజన్లోనే లీగ్ అరంగేట్రం చేసిన ఒషేన్.. రాజస్థాన్ రాయల్స్ తరపున మెరిశాడు.

వెస్టిండీస్ జట్టులోకి ఒషేన్ ఆగమనం ఆసక్తికర రీతిలో జరిగింది. అతడి నేపథ్యం, క్రికెట్లోకి ప్రవేశం, బౌలర్‌గా మారడం కూడా ఆసక్తికరమే. జమైకాలో హింసకు నిలయమైన ఓ ప్రాంతంలో పుట్టి పెరిగిన ఒషేన్.. తమ ఇంట్లో ఐదుగురు సంతానంలో ఒకడు. ఒషేన్‌కు 11 ఏళ్ల వయసుండగా.. అతడి కంటే ఐదేళ్లు పెద్దవాడైన సోదరుడిని దుండగులు కాల్చి చంపేశారు. దీంతో చిన్నతనంలో థామస్ ఇంటి నుంచి బయటికి వచ్చే పరిస్థితే ఉండేది కాదట. కాస్త పెద్దవాడయ్యాక క్రికెట్ మీద ఇష్టంతో మైదానాలకు వెళ్లడం మొదలు పెట్టాడు. మొదట్నుంచి అతడికి బౌలింగ్ అంటేనే ఆసక్తి. ఒషేన్ సోదరులు కూడా క్రికెట్ ఆడేవాళ్లు. ఐతే హార్డ్ బాల్ అయితే దెబ్బ తాకుతుందని అతడికి ఎప్పుడూ టెన్నిస్ బంతినే ఇచ్చేవారట. దాంతో బౌలింగ్ చేస్తే అతడికి మజా ఉండేది కాదు. దీంతో టెన్నిస్ బంతికే టేపు అంటించి దాని బరువు పెంచేవాడు. హార్డ్ బాల్ లాగే తయారు చేసేవాడు. దాంతోనే బౌలింగ్ సాధన సాగించేవాడు. ఇలాగే ఫాస్ట్ బౌలింగ్‌పై పట్టు సాధించాడు. టీనేజీలోనే వివిధ వయసు విభాగాల్లో ఆడి సత్తా చాటిన అతను.. స్టార్ క్రికెటర్ క్రిస్ గేల్ కళ్లల్లో పడటం కెరీర్‌ను మలుపు తిప్పింది. ఓ దేశవాళీ టోర్నీలో ఒషేన్ బౌలింగ్‌ను ఎదుర్కొన్న గేల్‌కు అతడి సత్తా తెలిసింది. కరీబియన్ లీగ్‌లో ఆడించే అవకాశం కల్పించాడు. అక్కడ సత్తా చాటాక ఒషేన్ వెనుదిరిగి చూసుకోలేదు. చూస్తుండగానే వెస్టిండీస్ జట్టులోకి వచ్చేశాడు. ఐపీఎల్ ఆడేశాడు. ఇప్పుడు ప్రపంచకప్‌లో విండీస్ రహస్య అస్త్రంలా అతడిని దింపింది. కీమర్ రోచ్ లాంటి సీనియర్‌ను పక్కన పెట్టి ఒషేన్‌కు అవకాశమిచ్చింది. ఆ నిర్ణయం సరైందే అని అతను తొలి మ్యాచ్‌లోనే రుజువు చేశాడు.

'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' థామస్ (4/27)

**2** ప్రపంచకప్‌లో పాకిస్థాన్‌కు ఇది (105) రెండో అత్యల్ప స్కోరు. అత్యల్ప స్కోరు 74. 1992లో ఇంగ్లాండ్‌పై చేసింది.



ఇంగ్లాండ్‌లో పిచ్‌లు ఇప్పుడు బ్యాటింగ్‌కు స్వర్గధామాలు.. ప్రపంచకప్‌లో పరుగుల వరద ఖాయం అన్నది అందరి అభిప్రాయం. కానీ పాకిస్థాన్ పాకిస్థానే. ఎప్పుడెలా ఆడుతుందో తెలియని ఆ జట్టు 'అలవాటు' ప్రకారమే ఆడింది. అస్థిరత్వంలో స్థిరత్వాన్ని కొనసాగిస్తూ.. తన ఆరంభ మ్యాచ్‌లో ఘోరంగా విఫలమైంది. ఒషేన్ థామస్, రసెల్, హోల్డర్‌ల పదునైన పేస్‌కు 21.4 ఓవర్లలో కేవలం 105 పరుగులకే కుప్పకూలిన పాక్.. వెస్టిండీస్ చేతిలో చిత్తు చిత్తుగా ఓడింది. ఈ మ్యాచ్ కనీసం టీ20 మ్యాచ్ అంతసేపైనా సాగలేదు. 218 బంతులు మిగిలి ఉండగానే కరీబియన్ జట్టు పాక్ కథను ముగించడం విశేషం.

# పాక్ ఢమాల్..

**105కే ఆలౌట్ • వెస్టిండీస్ చేతిలో చిత్తు • విజృంభించిన థామస్**

నాటింగ్‌హామ్

అక్కడ ఇంగ్లాండ్ 481 పరుగులు బాది ఎంతో కాలం కాలేదు. కానీ అదే వేదికలో పాకిస్థాన్ పేకమేడలా కుప్పకూలింది. బ్యాటింగ్‌లో దారుణంగా విఫలమైన ఆ జట్టు శుక్రవారం అత్యంత ఏకపక్షంగా సాగిన ప్రపంచకప్ మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో వెస్టిండీస్ చేతిలో భంగపడింది. పేస్ బౌలర్లు ఒషేన్ థామస్ (4/27), జేసన్ హోల్డర్ (3/42), రసెల్ (2/4)ల ధాటికి విలవిల్లాడిన పాకిస్థాన్.. 21.4 ఓవర్లలో 105 పరుగులకే ఆలౌటైంది. ప్రపంచకప్ చరిత్రలో ఆ జట్టుకిది రెండో అత్యల్ప స్కోరు. ఫకర్ జమాన్ (22), బాబర్ అజామ్ (22) టాప్ స్కోరర్లు. స్వల్ప లక్ష్యాన్ని వెస్టిండీస్ 13.4 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి అలవోకగా ఛేదించింది. గేల్ (50; 34 బంతుల్లో 6×4, 3×6) తనదైన శైలిలో విధ్వంసం సృష్టించగా.. నికోలస్ పూరన్ 34 పరుగులతో అజేయంగా నిలిచాడు. మిగిలి ఉన్న బంతుల పరంగా పాకిస్థాన్‌కు ప్రపంచకప్‌లో ఇదే అతి పెద్ద ఓటమి. గత 12 వన్డేల్లో పాక్‌కు ఇది 11వ పరాజయం. మిగిలిన ఒక్క మ్యాచ్ కూడా వర్షం కారణంగా రద్దయింది.

**పాక్ గిలగిల:** టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన పాక్‌ది మొదటి నుంచి తడబాటే. విండీస్ పేసర్ల ధాటికి ఆ జట్టు బ్యాట్స్‌మెన్ పిచ్‌పై డాన్స్ చేయక తప్పలేదు. ఆరంభంలో పిచ్ నుంచి లభించిన సహకారాన్ని వెస్టిండీస్ పేసర్లు పూర్తిగా ఉపయోగించుకున్నారు. హోల్డర్ పరుగులిచ్చినా.. ఎడమచేతి వాటం పేసర్ కోట్రెల్ (1/18) పాక్‌కు సమస్యలు సృష్టించాడు. తన తొలి మూడు ఓవర్లలో 13 పరుగులే ఇచ్చి ఓపెనర్ ఇమామ్ ఉల్ హక్ (2)ను వెనక్కి పంపాడు. ఆ తర్వాత రసెల్.. పాక్‌ను గట్టి దెబ్బతీశాడు. ఇన్నింగ్స్ ఆరో ఓవర్లో ఫకర్ జమాన్‌ను బౌల్డ్ చేసిన అతడు.. పదో ఓవర్లో సొహైల్ (8)నూ వెనక్కి పంపాడు. కాసేపటికే బాబర్ అజామ్ కూడా నిష్క్రమించాడు. ఆ తర్వాత హోల్డర్.. పాక్‌ను హడలెత్తించాడు. తొమ్మిది బంతుల వ్యవధిలో సర్ఫరాజ్ అహ్మద్, ఇమాద్ వసీమ్, హసన్ అలీలను ఔట్ చేశాడు. మధ్యలో షాదాబ్ ఖాన్‌ను థామస్ వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. ఆఖర్లో వాహబ్ రియాజ్ (18; 11 బంతుల్లో 1×4, 2×6) బ్యాట్ ఝుళిపించకపోయి ఉంటే పాకిస్థాన్ స్కోరు వంద కూడా దాటేది కాదు.

**గేల్ ధనాధన్:** ఓటమిలో పాకిస్థాన్‌కు కాస్త ఊరటనిచ్చే విషయం.. పేస్ బౌలర్ ఆమిర్ రాణించడం. హసన్ అలీ (4 ఓవర్లలో 39), వాహబ్ రియాజ్ (3.4 ఓవర్లలో 40) ధారాళంగా పరుగులిచ్చినా.. ఆమిర్ చక్కగా బౌలింగ్ చేశాడు. విండీస్ ఇన్నింగ్స్‌లో పడ్డ మూడు వికెట్లూ అతడికే చిక్కడం విశేషం. విండీస్ తేలిగ్గానే విజయాన్ని అందుకుంది. గేల్ తనదైన శైలిలో ఆరు ఫోర్లు, మూడు భారీ సిక్స్‌లతో అలరించాడు. షై హోప్ (11), డారెన్ బ్రావో (0) విఫలమయ్యారు. జట్టు స్కోరు 77 వద్ద గేల్ ఔట్ కాగా.. హెట్‌మయర్ (7 నాటౌట్)తో కలిసి పూరన్ (34 నాటౌట్) లాంఛనాన్ని పూర్తి చేశాడు.

**పాకిస్థాన్ ఇన్నింగ్స్:** ఇమాముల్ హక్ (సి) హోప్ (బి) కోట్రెల్ 2; ఫకర్ జమాన్ (బి) రసెల్ 22; బాబర్ అజామ్ (సి) హోప్ (బి) థామస్ 22; సోహైల్ (సి) హోప్ (బి) రసెల్ 8; సర్ఫరాజ్ అహ్మద్ (సి) హోప్ (బి) హోల్డర్ 8; హఫీజ్ (సి) కోట్రెల్ (బి) థామస్ 16; ఇమాద్ వసీమ్ (సి) గేల్ (బి) హోల్డర్ 1; షాదాబ్ ఖాన్ ఎల్బీ (బి) థామస్ 0; హసన్ అలీ (సి) కోట్రెల్ (బి) హోల్డర్ 1; వాహబ్ రియాజ్ (బి) థామస్ 18; ఆమిర్ నాటౌట్ 3; ఎక్స్‌ట్రాలు 4 **మొత్తం:** (21.4 ఓవర్లలో ఆలౌట్) **105**

**వికెట్ల పతనం:** 1-17, 2-35, 3-45, 4-62, 5-75, 6-77, 7-78, 8-81, 9-83; **బౌలింగ్:** కోట్రెల్ 4-0-18-1; హోల్డర్ 5-0-42-3; రసెల్ 3-1-4-2; కార్లోస్ బ్రాత్‌వైట్ 4-0-14-0; ఒషేన్ థామస్ 5.4-0-27-4

**వెస్టిండీస్ ఇన్నింగ్స్:** క్రిస్ గేల్ (సి) షాదాబ్ (సి) ఆమిర్ 50; షై హోప్ (సి) హఫీజ్ (బి) ఆమిర్ 11; డారెన్ బ్రావో (సి) అజామ్ (బి) ఆమిర్ 0; నికోలస్ పూరన్ నాటౌట్ 34; హెట్‌మయర్ నాటౌట్ 7; ఎక్స్‌ట్రాలు 6 **మొత్తం:** (13.4 ఓవర్లలో 3 వికెట్లకు) **108**

**వికెట్ల పతనం:** 1-36, 2-46, 3-77

**బౌలింగ్:** మహ్మద్ ఆమిర్ 6-0-26-3; హసన్ అలీ 4-0-39-0; వాహబ్ రియాజ్ 3.4-1-40-0

**218** మిగిలిన బంతుల పరంగా పాక్ ఓటమి అంతరం. ప్రపంచకప్ చరిత్రలో ఆ జట్టుకిది అతి పెద్ద ఓటమి.




గేల్ (50)

**40** తాజాగా పాకిస్థాన్‌పై కొట్టిన మూడు సిక్స్‌లతో కలిపి ప్రపంచకప్‌లో గేల్ కొట్టిన సిక్స్‌ల సంఖ్య. దీంతో ప్రపంచకప్ చరిత్రలో అత్యధిక సిక్స్‌లు కొట్టిన బ్యాట్స్‌మన్‌గా అతడు రికార్డు సృష్టించాడు. ఏబీ డివిలియర్స్ (23 మ్యాచ్‌ల్లో 37 సిక్స్‌లు)ను అతడు అధిగమించాడు ఇప్పటివరకు గేల్ 27 ప్రపంచకప్ మ్యాచ్‌లు ఆడాడు. 31 సిక్స్‌లతో పాంటింగ్ మూడో స్థానంలో ఉన్నాడు.

ప్రపంచకప్‌లో ఆసక్తికర పోరుకు రంగం సిద్ధమైంది. తొలి రెండు రోజులూ ఒకే మ్యాచ్ చూసిన అభిమానులు.. శనివారం మూడోరోజు రెండు మ్యాచ్‌లను తిలకించనున్నారు. బ్రిస్టల్‌లో ప్రపంచ ఛాంపియన్ ఆస్ట్రేలియా.. అఫ్గానిస్థాన్‌తో తలపడనుండగా.. కార్డిఫ్‌లో శ్రీలంకతో న్యూజిలాండ్ పోటీపడనుంది.

# ఆస్ట్రేలియాతో అఫ్గానిస్థాన్ ఢీ

- కివీస్‌తో లంక పోరు
- ప్రపంచకప్‌లో నేడు రెండు మ్యాచ్‌లు

**ఆస్ట్రేలియా × అఫ్గానిస్థాన్** (సాయంత్రం 6 నుంచి) వేదిక: బ్రిస్టల్



ఏంటి ప్రత్యేకత: బాల్ టాంపరింగ్ ఉదంతంలో ఏడాది నిషేధం పూర్తి చేసుకున్న తర్వాత స్టీవ్ స్మిత్, వార్నర్‌లకు ఇదే తొలి అంతర్జాతీయ మ్యాచ్.

చూడదగ్గ ఆటగాళ్లు: స్మిత్, వార్నర్, కమిన్స్, స్టార్క్, బెరెన్‌డార్ఫ్ (ఆస్ట్రేలియా), రషీద్ ఖాన్, ముజీబ్ రెహ్మాన్, నబి (అఫ్గానిస్థాన్)

**1** ప్రపంచకప్‌లో (2015) ఈ రెండు జట్లు ఒకసారి తలపడగా ఆసీస్ 275 పరుగుల భారీ తేడాతో అఫ్గాన్‌ను చిత్తు చేసింది.

**2** ఇప్పటిదాకా ఆసీస్-అఫ్గాన్ ఆడిన వన్డేలు. రెండింట్లో కంగారూ జట్టే గెలిచింది

ఫిట్‌నెస్ అలర్ట్

ఆస్ట్రేలియా ఓపెనర్ డేవిడ్ వార్నర్ గాయపడినట్లు అతను ఈ మ్యాచ్‌కు అనుమానం అన్నట్లు మొదట వార్తలొచ్చాయి. అయితే వార్నర్ తొలి మ్యాచ్ ఆడేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆస్ట్రేలియా బోర్డు తెలిపింది.

**న్యూజిలాండ్ × శ్రీలంక** (మ.3 నుంచి) వేదిక: కార్డిఫ్





ఏంటి ప్రత్యేకత: న్యూజిలాండ్ జోరు మీదుంది. వార్మప్ మ్యాచ్‌లో బలమైన భారత్‌ను చిత్తుగా ఓడించింది. గత ప్రపంచకప్‌లో ఫైనల్ చేరిన కివీస్.. ఈసారి కూడా బలమైన జట్టును బరిలో దించింది. మరోవైపు ఇటీవల వన్డేల్లో పెద్దగా రాణించని శ్రీలంక.. ఉనికిని చాటుకోవాలని అనుకుంటోంది.

చూడదగ్గ ఆటగాళ్లు: రాస్ టేలర్, కేన్ విలియమ్సన్, బౌల్ట్ (న్యూజిలాండ్), కుశాల్ పెరీరా, ఏంజెలో మాథ్యూస్, తిసార పెరీరా (శ్రీలంక)

**98** శ్రీలంక, న్యూజిలాండ్ ఆడిన వన్డేలు. కివీస్ 48 గెలిస్తే.. లంక 41 నెగ్గింది. ఒక మ్యాచ్ టై కాగా.. 8 మ్యాచ్‌లు రద్దయ్యాయి.

**10** ప్రపంచకప్‌లో కివీస్, లంక ఆడిన మ్యాచ్‌లు. న్యూజిలాండ్ 4 నెగ్గితే.. లంక ఆరింట్లో గెలిచింది.

టీమ్ న్యూస్: న్యూజిలాండ్ వికెట్‌కీపర్ టామ్ లేథమ్ వేలి గాయం నుంచి కోలుకున్నాడు. సన్నాహక మ్యాచ్‌లో లేథమ్ బదులుగా బరిలో దిగి.. సెంచరీ సాధించిన బ్లండెల్‌కు చోటు దక్కుతుందో లేదో ఆసక్తికరం.

**మ్యాచ్‌లు స్టార్‌స్పోర్ట్స్‌లో ప్రసారం**

## చాహల్ టీవీ కొనసాగుతోంది...



భారత జట్టులో సహచరుల్ని, సహాయ సిబ్బందిని సరదాగా ఇంటర్వ్యూలు చేస్తూ వీడియోల్ని సామాజిక మాధ్యమాల్లో పంచుకుంటూ ఉంటాడు స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్. ఇంతకుముందు బీసీసీఐ టీవీ స్వయంగా 'చాహల్ టీవీ' అనే పేరు పెట్టి ఈ వీడియోల్ని తన వెబ్‌సైట్లో పెట్టింది. ఇప్పుడు ఇంగ్లాండ్‌లో ప్రపంచకప్ సందర్భంగా కూడా చాహల్.. తన మార్కు ఇంటర్వ్యూల్ని కొనసాగిస్తున్నాడు. తాజాగా సౌథాంప్టన్‌లో జట్టు, సహాయ సిబ్బంది ఓ వాహనంలో ప్రయాణిస్తున్న సమయంలో చాహల్.. ఇంటర్వ్యూయర్ అవతారం ఎత్తాడు. వీడియో రికార్డవుతుండగా.. కోచ్‌లు రవిశాస్త్రి, భరత్ అరుణ్, ఆర్.శ్రీధర్‌లను ఇంటర్వ్యూ చేశాడు. సరదాగా సాగిన ఈ ఇంటర్వ్యూలు బీసీసీఐ టీవీలో ప్రత్యక్షమయ్యాయి.

"దూకుడుగా ఆడడం మా శైలి. ఏ జట్టుపైనైనా ఇలాగే ఆడాలనుకుంటాం. వికెట్లు తీయడానికి కూడా మేం దూకుడుగా ఉండాల్సిన అవసరముంది. ఈ రోజుల్లో ఇన్నింగ్స్ ఆసాంతం వికెట్లు తీయకపోతే ప్రత్యర్థి జట్లను అడ్డుకోలేం. అందుకే కొన్ని పరుగులిచ్చినా పాక్‌పై దూకుడుగా ఉండాలనుకున్నాం. ఇక ముందూ ఇలాగే ఉంటాం"

– హోల్డర్, విండీస్ కెప్టెన్

## నేను ఫాస్ట్‌బౌలర్‌ను కూడా..

*నాటింగ్‌హామ్:* ఆండ్రీ రసెల్.. అనగానే గుర్తొచ్చేది అదిరిపోయే అతని బ్యాటింగే. అయితే ఈ విండీస్ వీరుడు తన బ్యాటింగ్‌నే కాదు.. బౌలింగ్‌నూ గుర్తుంచుకోమంటున్నాడు. తానో ఫాస్ట్ బౌలర్ అన్న విషయాన్ని చాలా మంది మరిచిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. "చాలా మంది నేను భారీ షాట్లు కొట్టే హిట్టర్‌ననే అనుకుంటున్నారు, నేనో ఫాస్ట్ బౌలరన్న విషయాన్ని గుర్తుంచుకోవడం లేదు" అని శుక్రవారం ప్రపంచకప్‌లో పాకిస్థాన్‌తో మ్యాచ్ అనంతరం రసెల్ అన్నాడు. ఈ మ్యాచ్‌లో రసెల్ నాలుగు పరుగులకే 2 వికెట్లు తీశాడు. "బౌలింగ్ విషయంలో నన్ను చాలా తక్కువ అంచనా వేస్తున్నారు. నేను బౌలింగ్‌కు దిగగానే భారీ తెరపై మీడియం పేసర్ అని వేస్తున్నారు. ఇది చూసినపుడు చాలా చిరాగ్గా ఉంటుంది. ఫాస్ట్ బౌలర్ అని వేయడం లేదు. దీనికి ఎవరు బాధ్యులు. గంటకు 90 మైళ్ల కంటే ఎక్కువ వేగంతో బౌలింగ్ చేస్తాను. నా పేరుకైనా కొంచెం గౌరవమివ్వాలి కదా" అని రసెల్ అన్నాడు.



Eenadu epaper

Downloaded from Playstore: Todays NewsPaper Telugu

చాంపియన్స్

# ప్రీక్వార్టర్స్‌లో ఫెదరర్, నాదల్

- ముగురుజ, నిషికోరి ముందంజ
- ప్లిస్కోవాకు షాక్
- ఫ్రెంచ్ ఓపెన్



పారిస్: ఫ్రెంచ్ ఓపెన్లో మాజీ ఛాంపియన్ రోజర్ ఫెదరర్ దూసుకెళ్తున్నాడు. ఈ స్విస్ మాస్టర్ ప్రీక్వార్టర్స్‌లో ప్రవేశించాడు. శుక్రవారం జరిగిన పురుషుల సింగిల్స్ మూడో రౌండ్లో మూడో సీడ్ ఫెదరర్ 6-3, 6-1, 7-6 (10-8)తో నార్వే టీనేజర్ కాస్పర్ రూడ్‌ను ఓడించాడు. తొలి రెండు సెట్లలో పెద్ద కష్టపడకుండానే గెలిచిన రోజర్‌కు మూడో సెట్లో రూడ్ నుంచి అనూహ్య ప్రతిఘటన ఎదురైంది. టైబ్రేకర్‌కు మళ్లిన ఈ సెట్లో.. 7-6 (10-8)తో గెలిచిన ఫెదరర్.. సెట్‌తో పాటు మ్యాచ్ గెలుచుకున్నాడు. ఈ మ్యాచ్‌లో రోజర్ 11 ఏస్‌లతో పాటు 52 విన్నర్లు కొట్టాడు. ఐదుసార్లు ప్రత్యర్థి సర్వీస్ బ్రేక్ చేశాడు. టైటిల్ ఫేవరెట్ రఫెల్ నాదల్ (స్పెయిన్) కూడా ప్రీక్వార్టర్స్ చేరాడు. రెండో సీడ్ నాదల్ 6-1, 6-3, 4-6, 6-3తో డేవిడ్ గోఫిన్ (బెల్జియం)ను ఓడించాడు. తొలి రెండు సెట్లు అలవోకగా గెలిచిన రఫా.. మూడో సెట్‌ను అనూహ్యంగా ఓడిపోయాడు. కానీ నాలుగో సెట్లో పుంజుకున్న ఈ స్పెయిన్ స్టార్.. సెట్‌తో పాటు మ్యాచ్‌ను దక్కించుకున్నాడు. ఏడో సీడ్ నిషికోరి (జపాన్) కొద్దిలో ఓటమి తప్పించుకున్నాడు. అతను 6-4, 6-7 (6-8), 6-3, 4-6, 8-6తో లాస్లో డెరె (సెర్బియా)పై చెమటోడ్చి గెలిచాడు. పౌలీ (ఇటలీ), బెన్నెట్ పైర్ (ఫ్రాన్స్) కూడా ప్రీక్వార్టర్స్‌లో ప్రవేశించారు.



ముగురుజ

**ప్లిస్కోవా ఇంటికి:** మహిళల సింగిల్స్‌లో రెండో సీడ్ కరోలినా ప్లిస్కోవా (చెక్ రిపబ్లిక్) ఇంటిముఖం పట్టింది. మూడో రౌండ్లో ప్లిస్కోవా 3-6, 3-6తో అన్‌సీడెడ్ పెట్రా మార్టిచ్ (క్రొయేషియా) చేతిలో పరాజయం చవిచూసింది. ఈ మ్యాచ్‌లో మూడు డబుల్‌ఫాల్ట్‌లు చేసిన ప్లిస్కోవా.. ఐదుసార్లు సర్వీస్ కోల్పోయి ఓటమి చవిచూసింది. తొమ్మిదో సీడ్ స్వితోలినా (ఉక్రెయిన్) ఓడిపోయింది. స్వితోలినా 3-6, 3-6తో ముగురుజ (స్పెయిన్) చేతిలో పరాజయం చవిచూసింది. వొంద్రొసోవా (రష్యా), సెవెత్సోవా (లాత్వియా) కూడా ప్రీక్వార్టర్స్ చేరారు. పురుషుల డబుల్స్‌లో రోహన్ బోపన్న, లియాండర్ పేస్ ముందంజ వేశారు. రెండో రౌండ్లో బోపన్న-మారిస్ కోపిల్ 6-4, 6-4తో బెంజిమన్-హోయాంగ్‌లపై గెలవగా.. తొలి రౌండ్లో పేస్-పెయిర్ 6-4, 6-4తో ఇంగ్లాట్-క్రైజాన్‌ను ఓడించారు. దివిజ్ శరణ్-డిమోలియర్ జోడీ 3-6, 4-6తో కొంటినెన్-పియర్స్ చేతిలో ఓడింది.

### రోజర్ @ 400

*ఫెదరర్ మరో ఘనత సాధించాడు. ఫ్రెంచ్ ఓపెన్లో మూడో రౌండ్లో గెలిచిన రోజర్.. 400వ గ్రాండ్‌స్లామ్ మ్యాచ్ ఆడిన తొలి ఆటగాడిగా నిలిచాడు. 14వ సారి ఫ్రెంచ్ ఓపెన్ ప్రీక్వార్టర్స్ చేరిన ఈ 37 ఏళ్ల స్విస్ స్టార్.. పీట్రాంగెలి (ట్యునీసియా, 1972, 38 ఏళ్లు) తర్వాత ఈ దశకు చేరిన పెద్ద వయస్కుడిగా నిలిచాడు. మూడో రౌండ్లో ఫెదరర్ గెలిచిన రూడ్‌కు కూడా ఒక కథ ఉంది. అతని తండ్రి కూడా రోజర్‌తో ఆడాడు. 1999 వైల్డ్‌కార్డ్ ఎంట్రీతో రోజర్.. ఫ్రెంచ్ ఓపెన్ ఆడినప్పుడు రూడ్ తండ్రి క్రిస్టియన్‌తో తలపడి విజయం సాధించాడు. అప్పుడు తండ్రిపై గెలిచి ప్రీక్వార్టర్స్ చేరిన ఫెదరర్.. ఇప్పుడు తనయుడిపై గెలిచి ప్రీక్వార్టర్స్ చేరడం విశేషం.*





## లంక కోసం దిగ్గజాలు దిగొచ్చారు

కార్డిఫ్: దిగ్గజ ఆటగాళ్లు మహేల జయవర్దనె, కుమార సంగక్కరల నిష్క్రమణ తర్వాత శ్రీలంక క్రికెట్ జట్టు ఎంతగా ఇబ్బంది పడితే, ప్రమాణాలు ఏ స్థాయిలో పడిపోయాయో తెలిసిందే. అసలే ప్రదర్శన అంతంతమాత్రంగా ఉంటే.. జట్టును, కెప్టెన్లను ఎలా పడితే అలా మార్చేస్తూ లంక క్రికెట్‌ను మరింత దిగజార్చింది ఆ దేశ బోర్డు. గత ఏడాదిగా ఆ జట్టు ప్రదర్శన ప్రకారం చూస్తే ఈ ప్రపంచకప్‌లో శ్రీలంక చివరి స్థానంలో నిలిచినా ఆశ్చర్యపోనక్కర్లేదంటున్నారు విశ్లేషకులు. ఇలాంటి తరుణంలో లంకను ఆదుకోవడానికి మహేల, సంగ ముందుకొచ్చారు. ప్రపంచకప్‌లో మెరుగైన ప్రదర్శన చేసేలా లంక ఆటగాళ్లలో స్ఫూర్తి నింపేందుకు వీళ్లిద్దరూ నడుం బిగించారట. "గత ప్రపంచకప్‌లో సంగ చాలా బాగా ఆడాడు. ఇప్పుడతను మా కోసం వచ్చి విలువైన సలహాలు ఇచ్చాడు. మహేల సైతం మాకు సలహాలివ్వడానికి ముందుకొచ్చాడు. ఇది మాకెంతో తోడ్పాటు అందించే విషయం" అని కరుణరత్నె తెలిపాడు. శనివారం న్యూజిలాండ్‌తో లంక తన తొలి ప్రపంచకప్ మ్యాచ్ ఆడనుంది.

## అదంత గొప్ప క్యాచ్ కాదు



లండన్: దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌లో తాను పట్టిన క్యాచ్ అంత గొప్పది కాదంటున్నాడు ఇంగ్లాండ్ ఆల్‌రౌండర్ బెన్ స్టోక్స్. 35వ ఓవర్లో దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మన్ ఫెలుక్వాయో కొట్టిన బంతిని బౌండరీ దగ్గర బెన్‌స్టోక్స్ గాల్లోకి ఎగురుతూ అద్భుతంగా పట్టుకున్న సంగతి తెలిసిందే. కొందరు దీన్ని 'క్యాచ్ ఆఫ్ ది సెంచరీ'గా కూడా అభివర్ణించారు. బెన్ స్టోక్స్ మాత్రం ఇది కాకతాళీయంగా పట్టిన క్యాచ్ అని అంటున్నాడు. "కాకతాళీయంగానే పట్టాను. నిజానికి ఆ సమయంలో నేను సరైన స్థితిలో లేను. నేను గానీ సరిగ్గా ఉంటే అది మామూలు క్యాచే. అయితే క్యాచ్ పట్టినపుడు.. ప్రేక్షకులు కొట్టిన చప్పట్లు మాత్రం అద్భుతంగా అనిపించాయి" అని స్టోక్స్ అన్నాడు.

## రెజ్లర్లకు డబ్ల్యూఎఫ్ఐ హెచ్చరిక

దిల్లీ: నిషిద్ధ ఉత్ప్రేరకాలను తీసుకోవద్దని రెజ్లర్లను భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) హెచ్చరించింది. అలా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. అండర్-23 ఆసియా ఛాంపియన్‌షిప్ రజత పతక విజేత రీనా డోప్ పరీక్షలో విఫలమైన నేపథ్యంలో డబ్ల్యూఎఫ్ఐ ఈ వ్యాఖ్యలు చేసింది. "ఏ రెజ్లరైనా డోప్ పరీక్షలో విఫలమైతే కఠిన చర్యలు తీసుకుంటామని కోచ్‌లు, రెజ్లర్లు, సహాయ సిబ్బంది అందరికీ చెప్పాం. ఇది దేశ ప్రతిష్టకు, రెజ్లింగ్ భవిష్యత్తుకు సంబంధించిన విషయం. కాబట్టి క్రీడాస్ఫూర్తితో ఆడండి. డ్రగ్స్ తీసుకోకండి. అది మీ భవిష్యత్తుకు, ఆరోగ్యానికి హాని చేస్తుంది" అని రెజ్లర్లను ఉద్దేశించి డబ్ల్యూఎఫ్ఐ ట్విటర్లో పేర్కొంది.



## రాఠోడ్ కార్యక్రమాల్ని కొనసాగిస్తా: కిరణ్ రిజిజు

దిల్లీ: మాజీ క్రీడల మంత్రి రాజ్యవర్ధన్‌సింగ్ రాఠోడ్ చేపట్టిన కార్యక్రమాల్ని కొనసాగిస్తామని కేంద్ర క్రీడల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. 'గతంలో ప్రారంభమైన కార్యక్రమాలు కొనసాగాలి. మంచి కార్యక్రమాలుంటే కొత్తగా వాటికి జతచేయాలి. ప్రధాన మంత్రి ప్రారంభించిన ఖేలో ఇండియా కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తాం. ఆధునిక క్రీడలతో పాటు సంప్రదాయ క్రీడల్ని ప్రోత్సహిస్తాం. మంత్రులు, అధికారులు సమష్టిగా పని చేయాలి. అప్పుడే విజయం సాధ్యం. దేశంలో యువత కోసం పనిచేసే అవకాశం కల్పించిన ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు. యువతే దేశం శక్తి" అని రిజిజు తెలిపారు.

## అట్టడుగున నిలిచేది ఆ జట్టే!

గ్రేమ్‌స్మిత్

ఈ ప్రపంచకప్‌లో చాలా ఆశ్చర్యాలు చూడొచ్చు. కానీ శ్రీలంక విషయంలో మాత్రం చూడలేం. ఆ జట్టు పరిస్థితి ఏమంత ఆశాజనకంగా లేదు. మైదానం బయట జరుగుతున్న చాలా విషయాలు లంకను ప్రభావితం చేస్తున్నాయి, నా అంచనా ప్రకారం పాయింట్ల పట్టికలో శ్రీలంక అట్టడుగున నిలిచే అవకాశముంది. 30 ఏళ్ల కంటే తక్కువ వయసున్న ఆటగాళ్లు ఆ జట్టులో కేవలం ఆరు మందే ఉన్నారు. ఏంజెలో మాథ్యూస్, తిసారా పెరీరా మాత్రమే ఎలాంటి బౌలింగ్‌నైనా ఎదుర్కొగల సమర్థులు. అయితే వాళ్లిద్దరి సత్తా సరిపోదు. కెప్టెన్ కూడా కొత్త వాడే. కేవలం 18 వన్డేలు ఆడిన అనుభవం ఉంది. లంక బౌలింగ్‌లో గానీ, బ్యాటింగ్‌లో గానీ ఎలాంటి పదును లేదు. లంక కంటే బంగ్లాదేశే బలంగా, ప్రమాదకరంగా కనిపిస్తోంది. బౌలింగ్‌లో లసిత్ మలింగ కీలకమే గానీ.. ఇప్పుడు అతడి వయసు 35. గత ప్రపంచ కప్‌ల్లో ఆడినట్లు ఇప్పుడు మలింగ ఆడకపోవచ్చు. అయితే అతడిని పూర్తిగా కొట్టిపారేయలేం. నాలుగో స్థానం కోసం దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ రేసులో ఉన్నాయి. కివీస్ జట్టులో రాస్‌టేలర్, కేన్ విలియమ్సన్, మార్టిన్ గప్టిల్ కీలక ఆటగాళ్లు. తుది జట్టు ఎంపికలో న్యూజిలాండ్ జాగ్రత్తగా వ్యవహరించాలి. అరకొర ఆటగాళ్లను కాకుండా స్పెషలిస్టులను ఎంపిక చేయాలి.

కొద్ది ఓవర్ల కోసం పార్ట్ టైం బౌలర్
స్వల్ప వ్యవధి అవసరాలకు డెట్ ఫండ్స్
FRANKLIN TEMPLETON
9010340000కి మిస్డ్ కాల్ ఇచ్చి, iPhone X మరియు ఇతర ఉత్తేజభరితమైన కానుకలు గెలుచుకునే అవకాశాన్ని పొందండి*

# అసంపూర్తిగా ఇంటర్ పునఃపరిశీలన ఫలితాలు

- ఇంకా పూర్తికాని 8 వేల జవాబుపత్రాల స్కానింగ్

ఈనాడు - హైదరాబాద్

హైకోర్టుకు ఇంటర్ బోర్డు ఇచ్చిన హామీ గడువు ముగిసి నాలుగు రోజులు దాటినా, ఇంటర్‌లో తప్పిన వారి జవాబుపత్రాల పునఃపరిశీలన ఫలితాలు పూర్తి కాలేదు. ఉత్తీర్ణులైనా.. మార్కులు తక్కువ వచ్చాయని, పెరిగే అవకాశం ఉందని ఆశాభావంతో దరఖాస్తు చేసుకున్నవారి ఫలితాలను శుక్రవారం విడుదల చేసినా- అవి కూడా అసంపూర్ణంగానే ఉన్నట్లు సమాచారం. ఇలా ఎందుకు ఆలస్యమవుతోందన్నదానిపై బోర్డు అధికారులు నోరు తెరవడం లేదు. ఇంటర్ ఫలితాల పొరపాట్ల నేపథ్యంలో- తప్పిన 3.82 లక్షలమంది ప్రథమ, ద్వితీయ విద్యార్థుల జవాబుపత్రాలను పునఃపరిశీలన చేసి మే 27వ తేదీన ఫలితాలు వెల్లడిస్తామని బోర్డు 15వ తేదీనే హైకోర్టుకు హామీ ఇచ్చింది. ఆ మేరకు 27వ తేదీ రాత్రి 9 గంటలకు.. మార్కులు పెరిగి పాసైనవారికి సంబంధించి పూర్తి వివరాలు వెల్లడించింది. జవాబు పత్రాలను వెబ్‌సైట్‌లో ఉంచింది. ఇంకా 19,788 పత్రాల స్కానింగ్ పూర్తికాలేదని, 28వ తేదీలోపు చేస్తామని బోర్డు వెల్లడించింది. అయితే 31వ తేదీ సాయంత్రం జవాబుపత్రాలను వెబ్‌సైట్‌లో ఉంచామని, ఇంకా 8 వేల పత్రాల స్కానింగ్ జరుగుతోందని శుక్రవారం పేర్కొంది. ఎందుకు జాప్యం అవుతోందన్నది మాత్రం చెప్పలేదు.

**పాసైనవారి జవాబుపత్రాలదీ అంతే..**

సుమారు 40 వేల మంది విద్యార్థులు 85 వేల జవాబుపత్రాలకు పునఃపరిశీలన గురించి దరఖాస్తు చేశారు. వాటిని కూడా శుక్రవారం వెబ్‌సైట్‌లో ఉంచామని, డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఇంటర్‌బోర్డు పేర్కొంది. కానీ దాదాపు 79 వేల పత్రాలను మాత్రమే వెబ్‌సైట్‌లో ఉంచినట్లు తెలిసింది. అంటే ఇంకా 6 వేల జవాబుపత్రాలను స్కానింగ్ చేయాల్సి ఉంది.

**ఎంసెట్ అధికారుల ఎదురుచూపులు**

ఇంటర్‌బోర్డు ఫలితాలను వెల్లడించడంతోపాటు, డేటాను ఎంసెట్ అధికారులకు పంపిస్తేనే ఎంసెట్ ర్యాంకులు వెల్లడించడానికి వీలవుతుంది. బోర్డు అధికారులు గడువులు మారుస్తున్నట్లు తెలుస్తోంది. ఫలితాల డేటా ఇవ్వకపోవడంతో, తెలంగాణతో పాటు ఏపీ ఎంసెట్ ర్యాంకుల వెల్లడి సైతం ఆగిపోయింది.

### పదో తరగతికి తగ్గిన పునఃపరిశీలన దరఖాస్తులు

ఈనాడు, హైదరాబాద్: పదో తరగతి జవాబుపత్రాలకు పునఃపరిశీలన దరఖాస్తుల సంఖ్య ఈసారి తగ్గింది. 6వేల జవాబుపత్రాలకే దరఖాస్తులు అందాయి. గతేడాది ఆ సంఖ్య సుమారు 10 వేలు. ఈసారి పదో తరగతి పరీక్షల ఉత్తీర్ణత 92 శాతం దాటడంతో, దరఖాస్తు చేసేవారు తగ్గిపోయారని భావిస్తున్నారు. పునఃపరిశీలన ఫలితాలను మరో వారం రోజుల్లో వెల్లడిస్తామని ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకుడు సుధాకర్ చెప్పారు. పదో తరగతిలో గ్రేడ్ల విధానం ఉండటంతో, ఒక వేళ మార్కులు పెరిగినా గ్రేడ్ మారితేనే కొత్తమెమోలు ఇస్తారు. లేకుంటే పాతవే ఉంటాయని అధికార వర్గాలు తెలిపాయి.

## పాలసీ బాండ్ అందనందున సొమ్ము చెల్లించాల్సిందే

### ఎడిల్‌వీస్ టోకియో లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీకి రాష్ట్ర వినియోగదారుల కమిషన్ ఆదేశం

ఈనాడు హైదరాబాద్: నిబంధనలు సక్రమంగా చెప్పకపోవడంతో పాటు పాలసీ బాండ్‌ను అందజేయకపోవడంతో పాలసీని రద్దు చేసుకోవచ్చని, పాలసీదారు చెల్లించిన సొమ్మును వాపసు ఇవ్వాలంటూ ఎడిల్‌వీస్ టోకియో లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్‌ను రాష్ట్ర వినియోగదారుల కమిషన్ ఆదేశించింది. పాలసీ బాండ్‌ను అందించినట్లు కంపెనీ చెబుతున్నప్పటికీ దానికి తగ్గ ఆధారాలను సమర్పించనందున బాధ్యత కంపెనీ వహించాల్సిందేనని స్పష్టం చేసింది. రంగారెడ్డి జిల్లాకు చెందిన మధుకర్ 2013 డిసెంబరులో రూ.3.15 కోట్ల బీమా మొత్తానికి ఏకకాలం చెల్లింపుగా రూ.15.44 లక్షలు చెల్లించారు. మరుసటి ఏడాది రెండో వాయిదా చెల్లించాలంటూ నోటీసులు అందడంతో ఆయన విజయవాడ, హైదరాబాద్ స్థానిక శాఖలతోపాటు ముంబయి ప్రధాన కార్యాలయానికి లేఖ రాశారు. ఫలితం లేకపోవడంతో పాలసీ రద్దు చేయాలంటూ నోటీసు ఇవ్వగా కంపెనీ నిరాకరించింది. దీంతో ఆయన జిల్లా వినియోగదారుల ఫోరాన్ని ఆశ్రయించారు. పాలసీదారు చెల్లించిన సొమ్ము రూ.15.44 లక్షలను 2013 నుంచి 9 శాతం వడ్డీతోపాటు పరిహారంగా రూ.25 వేలు, ఖర్చుల కింద రూ.5 వేలు చెల్లించాలని ఆదేశించింది. దీనిపై బీమా కంపెనీ రాష్ట్ర వినియోగదారుల కమిషన్‌లో అప్పీలు చేయగా కమిషన్ ఛైర్మన్ జస్టిస్ ఎంఎస్‌కే జైశ్వాల్, సభ్యులు కె.రమేశ్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. బాండ్‌ను తమ స్థానిక శాఖ మేనేజరు ద్వారా అందజేశామని, 20 ఏళ్లపాటు ఏటా చెల్లించాల్సి ఉందని తెలిపింది. ఒకవేళ పాలసీ నచ్చకపోతే 15 రోజుల్లో రద్దు చేసుకోవడానికి అవకాశం ఉందని, ఇందులో సేవా లోపం లేదని వాదించింది. బాండ్‌ను ప్రధాన కార్యాలయంలో పంపినట్లు, స్థానిక శాఖలో మేనేజరు తీసుకున్నట్లు ఆధారాలు చూపారని, పాలసీదారుకు అందించినట్లు ఎలాంటి ఆధారాలు చూపలేదని ధర్మాసనం పేర్కొంది. పాలసీదారు ఏకకాలం చెల్లింపు అని భావించగా, కంపెనీ మాత్రం 20 ఏళ్లు చెల్లించాలన్న నిబంధన పాలసీలో ఉందని చెబుతుందని, కానీ పాలసీ బాండ్ అందకపోవడంతో పాలసీదారుకు నిర్ణయం తీసుకునే అవకాశం లేకపోయిందని పేర్కొంది. అందువల్ల పాలసీ నిమిత్తం చెల్లించిన 15.44 లక్షలను 6 శాతం వడ్డీతో, పరిహారం కింద రూ.5 వేలు, ఖర్చుల కింద రూ.1000 చెల్లించాలంటూ బీమా కంపెనీని ఆదేశిస్తూ జిల్లా ఫోరం తీర్పును సవరించింది.

## కర్ణాటక స్థానికంలో భాజపాకు చేదు ఫలాలు

ఈనాడు డిజిటల్, బెంగళూరు: లోక్‌సభ ఎన్నికల తర్వాత వారం రోజుల వ్యవధిలో నిర్వహించిన కర్ణాటక పురపాలక సంస్థల ఎన్నికల్లో మిత్రపక్షాలు విజయభేరి మోగించాయి. లోక్‌సభ ఎన్నికల ఫలితాలతో కుదేలైన కాంగ్రెస్‌కు స్థానిక ఎన్నికలు ఊపిరులూదాయి. శుక్రవారం వెల్లడైన ఈ ఫలితాల్లో వివిధ పురపాలికల్లోని మొత్తం 1,221 వార్డులకుగాను కాంగ్రెస్ 509, భాజపా 366, జేడీఎస్ 174 వార్డులను గెలుచుకున్నాయి. స్వతంత్రులు, ఇతరులు కలిపి 167 స్థానాలు దక్కించుకున్నారు. 31 పురసభల పరిధిలో కాంగ్రెస్ 13, భాజపా 5, జేడీఎస్ 2, ఇతరులు 11 స్థానాల్లో ఆధిపత్యం సాధించారు. 18 పట్టణ పంచాయతీల్లో మాత్రం భాజపా 8 చోట్ల, కాంగ్రెస్ 3 చోట్ల గెలుపొందగా, ఎవ్వరికీ ఆధిక్యం దక్కనివి 7 స్థానాలు ఉన్నాయి. ఈ ఎన్నికలు ఓటర్ల నాడికి నిదర్శనమని మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వ్యాఖ్యానించగా, పట్టున్నచోట్ల భాజపా నెగ్గిందని ఆ పార్టీ రాష్ట్రాధ్యక్షుడు యడ్యూరప్ప అన్నారు.

## ఎంపికైన అభ్యర్థులకు నియామక ఉత్తర్వులివ్వాలి

- బీసీ సంక్షేమ సంఘం నేత ఆర్.కృష్ణయ్య

కవాడిగూడ, న్యూస్‌టుడే: నూతన విద్యా సంవత్సరం ప్రారంభమయ్యేలోగా టీఆర్టీలో ఎంపికైన అభ్యర్థులకు ఉపాధ్యాయ నియామకాలకు సంబంధించిన ఉత్తర్వులు ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. టీఆర్టీ రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని ధర్నాచౌక్‌లో 2017 టీఆర్టీలో ఎంపికైన అభ్యర్థులు నిరాహార దీక్ష చేశారు. కృష్ణయ్య మాట్లాడుతూ.. ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేసేందుకు టీఎస్‌పీఎస్సీ రెండేళ్ల కిందట ప్రకటన విడుదల చేసి, పరీక్షలు నిర్వహించి 8792 మందిని ఎంపిక చేసిందన్నారు. దస్త్రం ఆరు నెలలుగా సీఎం కేసీఆర్ సంతకంకోసం మూలుగుతోందన్నారు. ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ.. ఎంపికైన తర్వాత నియామకాలను నిలిపి ఉంచడం సరికాదన్నారు. మాజీ శాసనసభ్యుడు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్నది అసమర్థ ప్రభుత్వమని విమర్శించారు. కార్యక్రమంలో టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రఘునందన్, పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ, నిరుద్యోగ పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీల వెంకటేశ్, టీఆర్టీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.లక్ష్మణ్ పాల్గొన్నారు.

## కోర్టు కార్యక్రమాలను చిత్రీకరించినందుకు పాస్టర్‌కు 14 రోజుల జైలు

కంటోన్మెంట్, న్యూస్‌టుడే: న్యాయస్థానం కార్యకలాపాలను చిత్రీకరించినందుకు కోర్టు ఓ పాస్టర్‌కు 14 రోజుల జైలు శిక్షతోపాటు రూ.250 జరిమానా విధించింది. సికింద్రాబాద్ మారేడుపల్లి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు కథనం ప్రకారం.. హుమాయున్‌నగర్‌కు చెందిన ప్రభుత్వ ఉద్యోగి కనకరాజు కొద్ది నెలలుగా వెస్ట్‌మారేడుపల్లి సంజీవయ్యనగర్‌కు చెందిన పాస్టర్ శ్యాంసన్ అంబాలా కుమార్తెను ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. పాస్టర్ భార్య ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వారు కనకరాజుపై కేసు నమోదు చేసి మే 30న సికింద్రాబాద్ 15వ స్పెషల్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ న్యాయస్థానంలో హాజరుపరిచారు. అయితే, కేసువిచారణ సమయంలో.. శ్యాంసన్ న్యాయస్థానంలో సన్నివేశాలను చిత్రీకరించారు. ఈవిషయాన్ని సిబ్బంది న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లడంతో.. శ్యాంసన్‌ను కోర్టులో హాజరుపరచాలని న్యాయమూర్తి పోలీసులకు ఆదేశాలు జారీచేశారు. పోలీసులు శ్యాంసన్‌ను శుక్రవారం న్యాయస్థానంలో హాజరుపరచగా.. ఆయనకు 14 రోజుల జైలుశిక్షతోపాటు రూ.250 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించారు.



### మూడున్నర కిలోల మామిడికాయ

ఆలమూరు, న్యూస్‌టుడే: సాధారణంగా మామిడికాయ వంద గ్రాముల నుంచి కిలో వరకు బరువు ఉంటుంది. కొన్నిరకాలైతే కిలో నుంచి రెండు కిలోల వరకు కూడా బరువు తూగుతాయి. ఏపీలోని తూర్పు గోదావరిజిల్లా ఆలమూరు మండలంలోని మడికి కూరగాయల మార్కెట్లో శుక్రవారం మూడున్నర కిలోల బరువున్న మామిడికాయ దర్శనమిచ్చింది. రాజానగరం మండలం తుంగపాడుకు చెందిన మామిడి రైతు కొత్తపల్లి శ్రీను తెచ్చిన కాయల్లో ఇది ఉంది. ఇది ఏనుగుతొండంగా పిలిచే మామిడి రకానికి చెందింది. ఈ తరహా కాయలు కిలో నుంచి కిలోన్నర వరకు బరువు ఉంటాయి. ఈ భారీ మామిడి కాయను రూ.200కు స్థానికుడొకరు కొనుగోలు చేశారు. మామిడికాయ ఇంత బరువైనది కాయడం అరుదైన విషయమని రాజమహేంద్రవరం ఉద్యాన వనశాఖ ఏడీ ఆర్.దేవానందకుమార్ పేర్కొన్నారు.

# నెలాఖరున గొర్రెల పంపిణీ పునఃప్రారంభం

- మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్



పశుసంవర్ధక శాఖ వార్షిక నివేదికను ఆవిష్కరిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్. చిత్రంలో రాంచందర్, సువర్ణ, నీల్‌కుమార్ సింగ్, సందీప్‌కుమార్ సుల్తానియా, మంజువాణి, లక్ష్మారెడ్డి

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: పశుసంవర్ధకశాఖలో వేల కోట్ల రూపాయల సంపద సృష్టించామని పశుసంవర్ధక, మత్స్యశాఖల మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుచూపుతో చేపట్టిన గొర్రెలు, గేదెల పంపిణీ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. శుక్రవారం సచివాలయంలో పశుసంవర్ధక శాఖ వార్షిక నివేదికను విడుదల చేసిన సందర్భంగా మంత్రి మాట్లాడారు. నిలిచిపోయిన రెండో విడత గొర్రెల పంపిణీని ఈ నెలాఖరున ప్రారంభిస్తామన్నారు. ఇప్పటి వరకు 3.65 లక్షల మందికి గొర్రెల యూనిట్లు పంపిణీ చేశామని, వాటికి పుట్టిన గొర్రె పిల్లల ద్వారా రూ.3,189 కోట్ల ఆదాయం వచ్చిందని చెప్పారు. మత్స్యకారులకు ఉచితంగా చేపపిల్లలు పంపిణీ చేయడంతో పాటు, రూ.1000 కోట్లతో సమీకృత మత్స్య అభివృద్ధి పథకాన్ని మొదలుపెట్టామన్నారు. మూగ జీవాల కోసం 1962 అంబులెన్స్ సేవలను తీసుకువచ్చిన ఏకైక రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తుందన్నారు. సహకార డెయిరీలకు పాలుపోసే 2.13 లక్షల మంది రైతులకు మేలు చేసేందుకు రూ.1677 కోట్ల అంచనా వ్యయంతో గేదెలు, ఆవుల పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ పథకం కింద గతేడాది 57,538 మందికి పశువులను పంపిణీ చేశామని వివరించారు. ఇటీవలే మార్కెట్‌లోకి వచ్చిన విజయ తాగునీటిని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, దేవాలయాల్లో వినియోగించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. విజయ డెయిరీ ఆధునికీకరణకు రూ.75 కోట్లు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని పశుసంవర్ధకశాఖ కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా తెలిపారు. ఇకపై ప్రతి ఏడాది నివేదికలు విడుదల చేస్తామని ప్రకటించారు. మత్స్యశాఖ కమిషనర్ సువర్ణ, టీఎస్ఎల్‌డీఏ సీఈవో మంజువాణి, గొర్రెలు, మేకల ఫెడరేషన్ ఎండీ లక్ష్మారెడ్డి, పశుసంవర్ధకశాఖ అదనపు సంచాలకులు రాంచందర్ పాల్గొన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంచార పశువైద్యశాల పథకాన్ని పరిశీలించడానికి వచ్చిన కేంద్ర పశుసంవర్ధకశాఖ సంయుక్త కార్యదర్శి నీల్‌కుమార్ సింగ్ వార్షిక నివేదిక ఆవిష్కరణలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గొర్రెల పంపిణీ ఆలోచన ఉత్తమమని కొనియాడారు.

Eenadu epaper

Downloaded from Playstore: Todays NewsPaper Telugu

# జాతీయ రహదారిపై దారుణ హత్య

- ప్రాణాలు తీసిన చౌక బియ్యం అక్రమ రవాణా
- గతంలోనూ ఒక వ్యాపారి హతం
- దానికి ప్రతీకారంగానే ప్రస్తుత ఘటన
- అంతర్జాలంలో వీడియో వైరల్



హతుడు మహబూబ్ హుస్సేన్ ★ మహబూబ్‌ను హత్య చేసి, పారిపోతున్న నిందితుడు (గుర్తు తెలియని వ్యక్తి తీసిన వీడియో చిత్రాలు)

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: పాత కక్షల నేపథ్యంలో సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం రుద్రారం సమీపంలో 65వ నంబరు జాతీయ రహదారిపై పట్టపగలే ఒక యువకుడిని కొబ్బరి బోండాలు నరికే కత్తితో అతి కిరాతకంగా హత్య చేశారు. జిల్లా ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, డీఎస్పీ రాజేశ్వరావుల కథనం ప్రకారం.. హైదరాబాద్ చర్లపల్లికి చెందిన హర్షద్ హుస్సేన్, ముషీరాబాద్‌లోని భోలక్‌పూర్‌కు చెందిన మహబూబ్ హుస్సేన్(28)ల మధ్య చౌక బియ్యం వ్యాపారానికి సంబంధించి విభేదాలు ఉన్నాయి. కోపం పెంచుకున్న మహబూబ్ తన స్నేహితులతో కలిసి గతంలో హర్షద్‌ను సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం లక్డారం శివారులో ఇనుప రాడ్డుతో కొట్టి హత్య చేసి రహదారి ప్రమాదంగా చిత్రీకరించేందుకు ప్రయత్నించాడు. కేసు విచారణలో భాగంగా పోలీసులు హత్యగా తేల్చారు. ప్రధాన నిందితుడు మహబూబ్ హుస్సేన్, అతనికి సహకరించిన సమీర్‌ను అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. బెయిల్‌పై వచ్చిన మహబూబ్ శుక్రవారం అదే కేసుకు సంబంధించి సంగారెడ్డి కోర్టుకు హాజరై ద్విచక్ర వాహనంపై హైదరాబాద్‌కు బయలుదేరాడు. ఇద్దరు వ్యక్తులు మరో ద్విచక్ర వాహనంపై వెంబడిస్తూ వచ్చి, పటాన్‌చెరు మండలం రుద్రారం సమీపంలో అటకాయించారు. భయాందోళనకు గురైన మహబూబ్ తన వాహనాన్ని వదిలిపెట్టి జాతీయ రహదారి అవతలి వైపు పరుగుదీశాడు. ఇద్దరిలో ఒక వ్యక్తి వచ్చి, అతనిపై కత్తితో దాడి చేశాడు. దాంతో మొదట చేయి తెగడంతో తప్పించుకునే ప్రయత్నం చేసినా సాధ్యం కాలేదు. నిందితుడు అతని మెడ పైభాగంలో కత్తితో వేటువేశాడు. ప్రాణం విడిచిన తర్వాత కూడా అతి కర్కశంగా నరికేశాడు. తర్వాత ద్విచక్ర వాహనంపై వేచి ఉన్న మరో వ్యక్తితో కలిసి పరారయ్యాడు. వారంతా రేషన్ బియ్యంతో అక్రమ దందా నిర్వహించేవారని, పాతకక్షలు ఉండటంతోనే గతంలో హత్యకు గురైన హర్షద్ హుస్సేన్ అనుచరులే ఈ ఘాతుకానికి పాల్పడి ఉంటారని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. నిందితులను అతి త్వరలో పట్టుకుంటామని, ఇప్పటికే రెండు బృందాలను నియమించామని సంగారెడ్డి ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. హత్య జరుగుతున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తి వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పెట్టడంతో వైరల్‌గా మారింది. సీసీ కెమెరాల సాయంతో పోలీసులు ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. మరో పది మంది ఆచూకీ కోసం గాలిస్తున్నట్లు సమాచారం. ఈ ఘటనతో జాతీయ రహదారిపై వాహనాలు భారీగా నిలిచిపోయాయి. పోలీసులు వచ్చి రాకపోకలను పునరుద్ధరించారు.

## బెంగళూరు వెళ్లే ప్యాసింజరు రైలు రద్దు

గుంటూరు రైల్వే, న్యూస్‌టుడే: బెంగళూరు డివిజన్ పరిధిలో నూతన కోచింగ్ టర్మినల్ ఏర్పాటు చేస్తున్నందున విజయవాడ-బెంగళూరు-విజయవాడ మధ్య నడిచే ప్యాసింజరు రైలు(నెం. 56503/56504)ను జూన్ 1 నుంచి 30 వరకు రద్దు చేసినట్లు రైల్వే సీనియర్ మండల వాణిజ్య అధికారి వాసుదేవరెడ్డి శుక్రవారం తెలిపారు. అదే విధంగా కాజీపేట సెక్షన్‌లో వంతెన నిర్మాణ పనులు జరుగుతున్నందున ఈ నెల 2వ తేదీన గుంటూరు నుంచి సికింద్రాబాద్ వెళ్లే గోల్కొండ ఎక్స్‌ప్రెస్(నం.17201) మళ్లింపు మార్గంలో నల్గొండ, పగిడిపల్లి మీదుగా సికింద్రాబాద్ వెళ్తుందని తెలిపారు.

INTER : MEC/CEC - 06 June
B.Com+CMA(ICWA)/CA - 19 June
CMA(ICWA) INTER / FINAL - 24 June
MODERN ACADEMY
• B.Com (Hons, Tax, Comp) • BBA, with HOSTEL FACILITY
VIJAYAWADA. Cell : 94401 90494




## శారీరక దివ్యాంగులకు ఉచిత విద్యావకాశం

ఈనాడు, హైదరాబాద్: శారీరక దివ్యాంగులకు ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు ఉచిత ప్రవేశం కల్పించనున్నట్లు వేగేశ్న పద్మావతి ఫిజికల్లీ హ్యాండీకాప్డ్(ఇంగ్లిష్ మీడియం) పాఠశాల యాజమాన్యం ప్రకటించింది. పాఠశాలలో చేరిన దివ్యాంగులకు విద్యతో పాటు శస్త్ర చికిత్సలు, ప్రతి రోజు ఫిజియోథెరపీ, భోజన, వసతి సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొంది. హైదరాబాద్ శివారు పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ పరిధిలోని కుంట్లూరులో ఉన్న తమ పాఠశాల ద్వారా మూడు దశాబ్దాలుగా దివ్యాంగులకు సేవ చేస్తున్నట్లు పాఠశాల కరెస్పాండెంట్ సుంకరపల్లి శైలజ తెలిపారు. మరిన్ని వివరాలకు 9848493536 నంబరులో సంప్రదించవచ్చన్నారు.

సైనిక్ స్కూల్
నవోదయ 6వ త॥
2019 ప్రవేశ ఫలితాలలో వివిధ జిల్లాల నుండి విజేతలైన మా 93 చిన్నారులకు అభినందనలు
క్రాంతి కిన్ రెసిడెన్షియల్ స్కూల్ & ఇనిస్టిట్యూట్. నిజామాబాద్, నల్గొండ, హైదరాబాద్. ఫోన్: 9032252521, 9030409797. మెరిట్ టెస్ట్ 2nd & 9th జూన్. 3rd, 4th & 6th తరగతులకు అడ్మిషన్స్ ADVT

## న్యాయం జరిగేలా కేంద్రానికి నివేదిస్తాం

- హాజీపూర్, మైసిరెడ్డిపల్లిలో జాతీయ బీసీ కమిషన్ సభ్యుల పర్యటన

బొమ్మలరామారం, బీబీనగర్ - న్యూస్‌టుడే: సైకో శ్రీనివాస్‌రెడ్డి బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా కేంద్రానికి నివేదిస్తామని జాతీయ బీసీ కమిషన్ ఉపాధ్యక్షుడు లోకేష్‌కుమార్ ప్రజాపతి చెప్పారు. యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని హాజీపూర్, మైసిరెడ్డిపల్లి గ్రామాల్లో వరుస హత్యలకు గురైన విద్యార్థినుల కుటుంబాలను శుక్రవారం కమిషన్ సభ్యులు కౌషలేంద్రసింగ్ పటేల్, తల్లోజు ఆచారిలతో కలిసి పరిశీలించారు. ఆయా గ్రామాల్లోని బాధితుల ఇళ్లకు వెళ్లి వారి కుటుంబసభ్యులను పలకరించారు. ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటుచేసి శ్రీనివాస్‌రెడ్డికి ఉరిశిక్ష పడేలా చూడాలని, నిందితుడి ఆస్తులను ప్రభుత్వం జప్తు చేసి బాధిత కుటుంబ సభ్యులకు పంచాలని ఈ సందర్భంగా గ్రామస్థులు కోరారు. వరుస హత్యల ఘటనపై కేంద్ర ప్రభుత్వం స్పందించినా.. రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని సభ్యుల దృష్టికి తీసుకెళ్లామని గ్రామస్థులు తెలిపారు.

## ఐసెట్-2019 ప్రాథమిక 'కీ' విడుదల

### 3వ తేదీలోగా అభ్యంతరాల స్వీకరణ

కేయూ క్యాంపస్, న్యూస్‌టుడే: తెలంగాణలోని ఎంబీఏ, ఎంసీఏలలో 2019-20 విద్యాసంవత్సరానికిగాను నిర్వహించిన ప్రవేశ పరీక్ష (టీఎస్‌ఐసెట్-2019)కు సంబంధించిన ప్రాథమిక 'కీ'ని శుక్రవారం విడుదల చేశారు. కాకతీయ విశ్వవిద్యాలయం మే 23, 24 తేదీల్లో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో 58 పరీక్ష కేంద్రాల్లో ఆన్‌లైన్ ద్వారా ఈ పరీక్ష నిర్వహించింది. జూన్ 3వ తేదీ సాయంత్రం 5 గంటల్లోగా ప్రాథమిక 'కీ'పై అభ్యంతరాలను స్వీకరిస్తామని ఐసెట్-2019 కన్వీనర్, కేయూ వాణిజ్యశాస్త్రం సీనియర్ ఆచార్యులు సీహెచ్.రాజేశం తెలిపారు. "డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.టీఎస్‌సీహెచ్ఈ.ఏసీ.ఇన్" అనే వెబ్‌సైట్ నుంచి ఆన్‌లైన్ ద్వారా అభ్యంతరాలను పంపించవచ్చని తెలిపారు.

## లైబ్రేరియన్ పోస్టుల మెరిట్ జాబితా వెల్లడి

ఈనాడు, హైదరాబాద్: వైద్య విద్య విభాగంలో సహాయ లైబ్రేరియన్ పోస్టులకు నిర్వహించిన రాత పరీక్షలో కనీస అర్హత మార్కులు సాధించిన అభ్యర్థుల మెరిట్ జాబితాను టీఎస్‌పీఎస్సీ వెల్లడించింది. పరీక్షకు 1,270 మంది దరఖాస్తు చేసుకున్నారని 602 మందికి మెరిట్ జాబితాలో చోటు దక్కిందని కార్యదర్శి వాణిప్రసాద్ వెల్లడించారు.

## పది రోజుల్లో ధాన్యం రైతులకు చెల్లింపులు

### మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

ఈనాడు, హైదరాబాద్: సాంకేతిక సమస్యలను అధిగమించి పది రోజుల్లో ధాన్యం రైతులకు చెల్లింపులు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, పౌరసరఫరాల శాఖల మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రైతులకు చెల్లించాల్సిన మొత్తాన్ని వారి ఖాతాల్లో జమ చేసేందుకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 'యాసంగిలో ధాన్యం రైతులకు చెల్లించేందుకు అవసరమైన రూ. ఏడువేల కోట్లు అందుబాటులో ఉన్నాయి. 3,520 కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 6.17 లక్షల మంది రైతుల నుంచి 35.18 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశాం. మరో మూడు నుంచి అయిదు లక్షల మెట్రిక్ టన్నులు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉంది. ధాన్యం కొనుగోలు వివరాలను కేంద్రాల నిర్వాహకులు ఆన్‌లైన్ ద్వారా జిల్లా కార్యాలయానికి పంపగా, అక్కడి నుంచి ప్రధాన కార్యాలయానికి వస్తాయి. ఇక్కడ ఆమోదం లభించగానే రైతుల ఖాతాల్లో సొమ్ము జమ అవుతుంది. సాఫ్ట్‌వేర్‌లో అక్కడక్కడా సాంకేతిక సమస్యలు వస్తున్నాయి. ఫలితంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియలో జాప్యం జరుగుతోంది. జాప్యం లేకుండా చూడాలని స్పష్టం చేశాం'అని మంత్రి తెలిపారు.




Editor: Ramoji Rao, Printed and Published by him on behalf of Ushodaya Publications, a division of Ushodaya Enterprises Private Limited, and printed at Eenadu Press, Alugunoor, Karimnagar - 505 527, Telangana. Cell: 99590 21802, 99590 21803 RNI No. 52793/92, Regd. No. G/RN/KAR/48/2018-20 Eenadu, Karimnagar. Air surcharge extra. Mumbai, Kolkata, Goa. Re.1-00, Portblair Rs.10.00

Eenadu epaper

Downloaded from Playstore: Todays NewsPaper Telugu



క్రికెట్ ప్రపంచకప్.. అన్ని జట్లూ ఈ ట్రోఫీని దక్కించుకోవడం కోసం ఉవ్విళ్లూరతాయి. అంతటి విశిష్టత ఉన్న ఈ ట్రోఫీ చూడటానికి ఎంత గొప్పగా ఉండాలి. దీన్ని చూస్తే అభిమానులు ఎంతగా పులకరించాలి. అందుకే ప్రపంచకప్ ఎప్పటికప్పుడు పరిస్థితులకు తగ్గట్టుగా మారుతూ వచ్చింది. 1975 నుంచి 2015 వరకు ఈ కప్ పరిమాణం, ఆకృతిలో ఎన్నో మార్పులొచ్చాయి. మరి కప్ ఎలా మారిందో తెలుసుకుందామా?

# మారింది ఐదుసార్లు...











## ప్రుడెన్షియల్ ట్రోఫీ

ఇంగ్లాండ్ వేదికగా జరిగిన తొలి మూడు టోర్నీల్లో విజేతకు బహూకరించింది ఒకే ఆకృతి ఉన్న కప్‌నే. 1975 తొలి ప్రపంచకప్ మొదలుకొని 1979, 1983ల్లో జరిగిన టోర్నీలో గెలిచిన జట్టుకు ప్రుడెన్షియల్ ట్రోఫీ పేరుతో కప్‌ను బహూకరించారు. ప్రస్తుత ప్రపంచకప్ కన్నా తక్కువ ఎత్తులో ఉండి.. బంగారు పూత పూసిన ప్రుడెన్షియల్ ట్రోఫీ చూడటానికి చాలా ఆకర్షణీయంగా ఉండేది. ఈ కప్‌ను రెండుసార్లు వెస్టిండీస్ గెలవగా.. భారత్ ఒకసారి సొంతం చేసుకుంది.

## పరిమాణం మారింది

1987లో ఉపఖండం వేదికగా జరిగిన ప్రపంచకప్‌లో ట్రోఫీ పూర్తిగా మారిపోయింది. ప్రుడెన్షియల్ ట్రోఫీ కన్నా పెద్దగా ఉండి..సులభంగా పట్టుకునేలా తయారైంది. రిలయన్స్ ఈ టోర్నీకి స్పాన్సర్ కావడంతో రియలన్స్ ప్రపంచకప్ అని దీనికి పేరు పెట్టారు. ఆస్ట్రేలియా ఈ కప్‌ను గెలుచుకుంది.

## ఫుట్‌బాల్ ప్రపంచకప్‌లా..

1992 ప్రపంచకప్ ఇంకా భిన్నం. ఈసారి క్రికెట్లోకి ఫుట్‌బాల్ కళ వచ్చింది. ఫుట్‌బాల్ ప్రపంచకప్ మాదిరిగానే గ్లోబ్ ఆకారం పోలి ఉండేలా తయారు చేశారు. గత ప్రపంచకప్‌లకు దీనికి ఉన్న ఇంకో తేడా ఏంటంటే ఇది పూర్తిగా వెండి రంగుతో పోలి ఉండడం. దీనికి బెన్సన్ హెడ్జెస్ ట్రోఫీ అని పేరు పెట్టారు. పాకిస్థాన్ ఈ కప్‌ను సొంతం చేసుకుంది.

## ఏమా సొగసు

ఉపఖండం వేదికగా జరిగిన 1996 ప్రపంచకప్ ఇంకా భిన్నంగా తయారైంది. గత కప్‌తో పోలిస్తే పొడుగ్గా.. బంగారు పూతతో.. కప్‌పై బ్యాట్స్‌మెన్ నిలబడినట్లు.. కింద బ్యాట్‌లపై బంతులు నిల్చున్నట్లు చాలా అందంగా తయారు చేశారు. దీనిపై బ్యాట్స్‌మెన్ షాట్ కొడుతున్నట్లుండే లోగో ఇంకా హైలైట్. జైపూర్‌లో ఈ ట్రోఫీని రూపొందించారు. శ్రీలంక ఈ కప్ గెలుచుకుంది.



## అప్పటి నుంచి ఒకటే..

1999 నుంచి ప్రపంచకప్ ఒకే ఆకృతిలో స్థిరపడిపోయింది. గత ప్రపంచకప్‌లకు భిన్నంగా తయారైన ఈ కప్ 60 సెంటీమీటర్ల ఎత్తుండి.. బంగారు, వెండిని మేళవించిన గోల్డెన్ గ్లోబ్‌లా తయారు చేశారు. సుమారు 11 కేజీల బరువుండే ఈ ట్రోఫీని 1999 నుంచి 2007 వరకు ఆస్ట్రేలియానే సొంతం చేసుకుంది. 2011లో భారత్‌ను అక్కున చేర్చుకున్న ఈ ట్రోఫీ.. 2015లో మళ్లీ కంగారూల ఒడిలో వాలింది.

సచిన్ అప్పర్‌కట్..
ధోని హెలికాప్టర్ షాట్
కుంబ్లే గూగ్లీ,
అఫ్రిది ధనాధన్ బ్యాటింగ్
టీవీల్లో చూసి స్ఫూర్తి పొందిన వాళ్లు
ఆరాధ్య ఆటగాళ్లనే గురువులుగా
చేసుకుని క్రికెట్లో ఓనమాలు
నేర్చుకున్న అభినవ ఏకలవ్యులు
ప్రపంచ క్రికెట్లో తమకంటూ ఒక
స్థానాన్ని సంపాదించుకున్న గాంధార
ఘటికులు... అఫ్గానిస్థాన్ క్రికెటర్లు!

ఈసారి ప్రపంచకప్‌లో బరిలో దిగిన జట్లలో అఫ్గాన్ ప్రత్యేకం.
ఒక అసోసియేట్ జట్టు నుంచి టెస్టు హోదా వరకు ఎదిగి..
ర్యాంకుల్లో పెద్ద జట్లను వెనక్కి నెట్టి సంచలన విజయాలతో ముందుకెళుతున్న అఫ్గాన్ జట్టుపై అభిమానులు ఒక కన్నేయాల్సిందే.

# కప్పులో ఏకలవ్యులు

సరిగ్గా పదేళ్ల క్రితం అఫ్గాన్ ప్రత్యర్థి జట్లు.. జపాన్, బోట్స్‌వానా, మొజాంబిక్, జర్మనీ! ఐసీసీ ప్రపంచ క్రికెట్ లీగ్‌లో ఐదో డివిజన్ మ్యాచ్‌లు ఆడిన అఫ్గాన్ ఇప్పుడు వన్డేల్లో ప్రపంచ టాప్-10 జట్టు. శనివారం బ్రిస్టల్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియాతో అఫ్గాన్ తొలి పోరు. ప్రాక్టీస్ మ్యాచ్‌లో పాకిస్థాన్ (1992 ఛాంపియన్)ను మట్టికరిపించిన అఫ్గాన్ రానున్న రోజుల్లో ఎన్ని జట్లకు షాకిస్తుందన్నదే ఈ టోర్నీలో ఇప్పుడు హాట్ టాపిక్!

రషీద్‌ఖాన్, ముజీబ్ రెహ్మాన్, నబి ఈ పేర్లను అభిమానులకు పరిచయం చేయక్కర్లేదు. ప్రపంచ క్రికెట్లో అఫ్గాన్ విజయాల్లో ముగ్గురి పాత్ర కీలకం. కానీ ఒకప్పుడు రబ్బరు బంతి పగిలితే మరో బంతి కొనుక్కునే స్తోమత కూడా లేదు మిస్టరీ స్పిన్నర్ రషీద్‌ఖాన్‌కు! టీవీలు, ఇంటర్నెట్‌లో చూసి నేర్చుకోవాల్సిందే తప్ప సొంతంగా కోచ్‌లు పెట్టుకునే సామర్థ్యం లేదు అఫ్గాన్ ఆటగాళ్లకు! బయటికి వెళితే ప్రాణాలతో తిరిగొస్తామా లేదా అన్న గడ్డ నుంచి ప్రపంచ స్థాయి ఆటగాళ్లుగా ఎదుగుతామని వాళ్లే ఊహించి ఉండరు. అసలు అఫ్గాన్ ఏంటి ఒక ప్రపంచకప్ ఆడడం ఏంటి! 2015కు ముందు ఎవరైనా ఇలాగే అనుకొని ఉంటారు. కానీ 2015 ప్రపంచకప్‌కు ఈ జట్టు అర్హత సాధించి పెద్ద ఘనతే అందుకుంది. చిన్న జట్లలో స్ఫూర్తిని నింపింది. ఈ జట్టు టీ20, వన్డేలకు మాత్రమే పరిమితం అనుకునేలోపు టెస్టుల్లోకి వచ్చేసింది పఠాన్ల జట్టు.

అఫ్గాన్‌లో ఉండే భయానక పరిస్థితుల వల్ల అక్కడికి వచ్చి కోచింగ్ ఇవ్వడానికి ఎవరూ ముందుకు రాలేదు. దీంతో వాళ్లకు క్రికెట్‌పై ఎంతో ఆసక్తి ఉన్నా చాలారోజులు వెలుగులోకి రాకుండా ఉండిపోయారు. టీవీల్లో తమ ఇష్టమైన ఆటగాళ్లు సచిన్, అఫ్రిది, కుంబ్లేలను చూస్తూ వారిని అనుకరిస్తూ బ్యాటింగ్, బౌలింగ్ సాధన చేసేవాళ్లు పఠాన్లు. యూట్యూబ్ ప్రాచుర్యంలోకి వచ్చాక అఫ్గాన్ ఆటగాళ్లకు క్రికెట్ నేర్చుకోవడం ఇంకా సులభం అయింది. రషీద్‌ఖాన్, ముజీబ్ లాంటి స్టార్లు ఇలా ఎదిగినవాళ్లే. "కుంబ్లే, అఫ్రిది బౌలింగ్‌ను చూసే నేను లెగ్‌స్పిన్ నేర్చుకున్నా. టీవీ, యూట్యూబ్‌లో చూసి వాళ్ల బౌలింగ్ శైలిలోనే బంతులు వేయడం సాధన చేశాను" అని రషీద్‌ఖాన్ అన్నాడు. "అశ్విన్‌లా బౌలింగ్ చేయాలనేది నా కోరిక. అతనిలా క్యారమ్ బంతి ఎలా వేయాలో ప్రాక్టీస్ చేశాను. కొత్త బంతిపై ఎలా పట్టు సాధించి స్పిన్ రాబట్టాలో తెలుసుకున్నా" అని అశ్విన్‌తో కలిసి కింగ్స్ ఎలెవన్ పంజాబ్ తరఫున ఆడిన ముజీబ్ రెహ్మాన్ చెప్పాడు.



## భారత్ సాయంతో..

ఈసారి అఫ్గాన్ జట్టు ఈ స్థాయిలో ఉందంటే కారణం కచ్చితంగా భారతే. ఆర్థికంగానే కాక వారికి సాంకేతికంగా సాయం చేస్తూ అఫ్గాన్ బలపడడంలో తెర వెనుక ఎంతో కృషి చేసింది భారత్. అఫ్గాన్‌లో సరైన మౌలిక వసతులు లేకపోవడంతో గ్రేటర్ నోయిడాలో ఆ జట్టుకు స్థావరం కల్పించింది. నిరుడు డెహ్రాడూన్‌లో రెండో స్థావరం కేటాయించింది. అఫ్గాన్ ఆటగాళ్లంతా ఇక్కడే ఉంటూ.. సాధన చేస్తూ.. మ్యాచ్‌లు ఆడుతున్నారు. డెహ్రాడూన్‌లో అఫ్గాన్ టెస్టు మ్యాచ్‌కు ఆతిథ్యమిచ్చింది కూడా. అన్నిటికంటే ముఖ్యంగా రషీద్‌ఖాన్, ముజీబ్ రెహ్మాన్, మహ్మద్ నబి లాంటి ఆటగాళ్లను ఐపీఎల్ సూపర్‌స్టార్లుగా మార్చింది. వీరిని దక్కించుకోవడం కోసం ఫ్రాంఛైజీలు కోట్లు కుమ్మరించాయి. అఫ్గాన్ పసికూన స్థాయి నుంచి ఒక టెస్టు హోదా స్థాయికి చేర్చడంలో వీళ్ల పాత్ర ఎంతో ఉండడమే దీనికి కారణం.

## ఆ కప్పు తర్వాత..

గత ప్రపంచకప్‌లో స్కాట్లాండ్‌పై గెలిచి ఈ టోర్నీలో తొలి విజయాన్ని నమోదు చేసిన అఫ్గాన్ జట్టు.. ఆత్మవిశ్వాసాన్ని ఎంతో పెంచుకుంది. మళ్లీ ప్రపంచకప్ వచ్చేసరికే అఫ్గాన్ స్థాయి కూడా పెరిగింది. టీ20, వన్డే ర్యాంకింగ్స్‌లో టాప్-10లో చోటు సంపాదించిన ఈ జట్టు.. టెస్టు హోదానూ సొంతం చేసుకుంది. 2018లో బంగ్లాదేశ్‌ను టీ20 సిరీస్‌లో 3-0తో ఓడించడం అఫ్గాన్ జోరుకు నిదర్శనం. అదే ఏడాది ఆసియా కప్ టీ20 టోర్నీలో శ్రీలంకను చిత్తు చేసిన అఫ్గాన్.. అదే కప్‌లో భారత్‌ను ఓడించినంత పని చేసింది. ఈ మ్యాచ్ టైగా ముగిసింది. ఐర్లాండ్‌పై వన్డే, టీ20 సిరీస్‌లలో స్వీప్ చేసింది అఫ్గాన్.

## చిన్న జట్టేం కాదు..

అఫ్గానిస్థాన్ ప్రపంచకప్‌కు కొత్త కావొచ్చు. మిగిలిన జట్లతో పోలిస్తే అనుభవం తక్కువై ఉండొచ్చు. కానీ పసికూన మాత్రం కాదు. సులభంగా లొంగిపోయే రకం అసలే కాదు. అందుకే ఈ జట్టుపై అభిమానులకు నమ్మకం ఉంది. పెద్ద జట్లను కూడా కంగుతినిపించగల సత్తా తమ జట్టుకు ఉందని వాళ్లు నమ్ముతున్నారు. ప్రపంచకప్ వార్మప్ మ్యాచ్‌లో అఫ్గాన్ జట్టు పాకిస్థాన్‌ను ఓడించడమే ఇందుకు నిదర్శనం. ప్రపంచకప్ ఫార్మాట్ ప్రకారం ఒక జట్టు మిగతా జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడాలి. అంటే.. లీగ్ దశలో ఒక్కో జట్టు 9 మ్యాచ్‌లు ఆడుతుంది. సెమీఫైనల్ రేసులో ఉండాలంటే కనీసం ఐదింట్లో గెలవాలి! అఫ్గాన్ ఆటగాళ్ల ప్రతిభ.. ఫామ్ ప్రకారం అస్థిరంగా ఆడే శ్రీలంక, పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లపై నెగ్గితే ఆశ్చర్యపోనవసరం లేదు. ప్రాక్టీస్ మ్యాచ్‌లో పాక్‌ను ఓడించిన అఫ్గాన్ మరో 2 సంచలనాలు సృష్టించినా షాకవ్వాల్సిందేమీ లేదు. మిస్టరీ స్పిన్నర్లు రషీద్‌ఖాన్, ముజీబ్ రెహ్మాన్‌తో పాటు ఆల్‌రౌండర్ నబి, అస్గర్ అఫ్గాన్ రాణించడం ఆ జట్టుకు కీలకం.

ప్రపంచ అత్యుత్తమ బౌలింగ్ దళాల్లో అఫ్గానిస్థాన్ ఒకటి. వాళ్ల స్పిన్ విభాగం చాలా పటిష్ఠంగా ఉంది. ఇంగ్లాండ్‌లో స్పిన్‌కు అనుకూలించే వాతావరణం ఉన్నప్పుడు ఎంతటి స్టార్ బ్యాట్స్‌మన్‌కైనా చెమటలు పట్టిస్తారు. కచ్చితంగా ఈ ప్రపంచకప్‌లో కొన్ని మ్యాచ్‌ల్లో అయినా అఫ్గాన్ జట్టు సంచలన విజయాలు సాధిస్తుందని అనుకుంటున్నా

– లాల్‌చంద్ రాజ్‌పుత్, అఫ్గాన్ మాజీ కోచ్

ఫుట్‌బాల్ ప్రపంచకప్ అయినా..
క్రికెట్ ప్రపంచకప్ అయినా..
క్రికెట్ లీగ్‌లు అయినా ఆమె కనబడితే కళ్లు జిగేల్!
అందంతోనే కాదు మాటలతో ఆకట్టి పడేసే ఈ భామ టీవీలో కనబడితే అభిమానులకు కనువిందూ.. వీనుల విందూ రెండూనూ!
క్రికెట్, ఫుట్‌బాల్ ప్రేమికులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని ఆ పేరు మయంతి లాంగర్.
స్టార్‌స్పోర్ట్స్ యాంకర్‌గా తనదైన ముద్ర వేసిన ఈ మగువ.. క్రికెట్ ప్రపంచకప్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.



# ఓ మగువా నీ మాటల కోసం..

2010 ఫిఫా ప్రపంచకప్.. ఈఎస్‌పీఎన్ స్టార్‌స్పోర్ట్స్ టీవీ ప్రెజెంటర్‌గా తొలిసారి మయంతి కనబడిందప్పుడే. చూడగానే ఆకట్టుకునే రూపంతో పాటు ఫుట్‌బాల్‌పై ఎంతో అనుభవం ఉన్న దానిలా గలాగలా ఆమె మాట్లాడుతుంటే అభిమానులకు ఊపిరాడలేదు. ఆమె టీవీ ప్రెజెంటర్‌గా మయంతి విజయవంతం కావడానికి తొలి అడుగుపడింది అప్పుడే. ఈమె ఫుట్‌బాల్‌కి మాత్రమే పరిమితం కాలేదు.. క్రికెట్ యాంకరింగ్‌లోనూ ఆకట్టుకుంది. 2010 దిల్లీ వేదికగా జరిగిన కామన్వెల్త్ క్రీడలకూ టీవీ ప్రెజెంటర్‌గా చేసింది. అంతకుముందు మహిళా టీవీ ప్రెజెంటర్లు ఉన్నా.. ఆటపై మయంతికి ఉన్న జ్ఞానం, సమయస్ఫూర్తి అందర్నీ ఆకర్షించాయి. ముఖ్యంగా ఐపీఎల్.. 2011, 2015 క్రికెట్ ప్రపంచకప్‌లలో మయంతి తన వాక్చాతుర్యంతో అభిమానులకు దగ్గరైపోయింది.



## ట్రోల్ చేసినా తగ్గలేదు..

స్టువర్ట్ బిన్నీని పెళ్లి చేసుకున్నాక.. ఆమె కెరీర్‌లో క్రికెటే ప్రధానం అయిన తర్వాత అభిమానుల నుంచి ట్రోలింగ్ మొదలైంది. దీనికి కారణం ఆమె వస్త్ర ధారణే. ఒక టీ షర్టు.. దానిపై ఒక చిన్న స్కర్టు.. ఆపై ఐదంగుళాల హీల్స్! ఇలా ఆమె యాంకరింగ్ చేస్తుంటే ఆమెను సోషల్ మీడియాలో ఫాలో అయ్యే వాళ్లే కాదు.. ట్రోల్ చేసేవాళ్లు కూడా పెరిగిపోయారు. ముఖ్యంగా బిన్నీ క్రికెట్లో విఫలం అయినప్పుడు ఆమెను ట్రోలర్స్ బాగా వేధించేవాళ్లు. కానీ మయంతి మాత్రం ఎప్పుడూ తగ్గలేదు. ట్విటర్ వేదికగా తనను, భర్తను ట్రోల్ చేస్తున్న వారికి తన మాటల బాణాలతో బుద్ధి చెప్పేది. తాను పద్దెమిదేళ్లకే ఒక ఉద్యోగంలో చేరానని.. ఇలా పనికి రాని ట్వీట్లు చేసుకుంటూ కూర్చోలేదని ఆమె ఘాటుగా సమాధానం చెప్పింది.

## ఫుట్‌బాల్ ఆడి..

దిల్లీలో పుట్టి బాల్యమంతా అమెరికాలో గడిపిన మయంతికి చిన్నప్పటి నుంచి ఫుట్‌బాల్ అంటే చాలా ఇష్టం. చదువు కోసం మళ్లీ దిల్లీ వచ్చేసిన ఈ భామ తన పాఠశాల తరఫున ఫుట్‌బాల్ ఆడేది. దిల్లీ సూపర్ సాకర్ అకాడమీలో శిక్షణ పొందిన ఆమె ఆ తర్వాత ఆటను వదిలేసింది. చదువు అయ్యాక మొదట గ్రాఫిక్ డిజైనర్‌గా కెరీర్‌ను ప్రారంభించాలని అనుకుంది. కానీ ఫిఫా బీచ్ ఫుట్‌బాల్‌కు యాంకర్‌గా ఎంపిక కావడం మయంతి కెరీర్‌ను మలుపు తిప్పింది. ఆ తర్వాత జీ స్పోర్ట్స్‌లో ఫుట్‌బాల్ కేఫ్ అనే షోకు పని చేసిన మయంతి..నెహ్రూ కప్‌కు కూడా యాంకర్‌గా చేసింది. 2008లో ఇండియన్ క్రికెట్ లీగ్‌తో తొలిసారి క్రికెట్‌కు టీవీ ప్రెజెంటర్‌గా పని చేసిన మయంతి పేరు 2010 ఫిఫా ప్రపంచకప్‌తో అందరికి తెలిసిపోయింది. 2012లో క్రికెటర్ స్టువర్ట్ బిన్నీని పెళ్లాడిన మయంతి.. ఇక తన కెరీర్‌ను ప్రధానంగా క్రికెట్‌కే కేటాయించింది. స్టార్ స్పోర్ట్స్ ఐపీఎల్ ప్రసార హక్కులు సొంతం చేసుకున్నాక ఆ లీగ్ సమయంలో ఛానెల్ ముఖచిత్రంగా మారిపోయింది మయంతి.

Eenadu epaper

Downloaded from Playstore: Todays NewsPaper Telugu

# ఈనాడు సినిమా



దిల్‌రాజు, శ్యామ్‌ప్రసాద్ రెడ్డి, రష్మిక, కె.రాఘవేంద్రరావు, అనిల్ రావిపూడి, లక్ష్మణ్, రామబ్రహ్మం సుంకర, శిరీష్, అనిల్ సుంకర

## మహేష్... 'సరిలేరు నీకెవ్వరు'

మహేష్‌బాబు కథానాయకుడుగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జి.ఎం.బి ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎ.కె.ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా రూపొందిస్తున్న చిత్రం 'సరిలేరు నీకెవ్వరు'. రష్మిక మందన్న కథానాయిక. ప్రముఖ నటి విజయశాంతి ఈ చిత్రంతో సినిమా రంగంలోకి పునః ప్రవేశిస్తుండడం విశేషం. రామబ్రహ్మం సుంకర, దిల్‌రాజు నిర్మిస్తున్నారు. ప్రముఖ కథానాయకుడు కృష్ణ పుట్టినరోజుని పురస్కరించుకుని శుక్రవారం హైదరాబాద్‌లో అట్టహాసంగా ప్రారంభమైందీ చిత్రం. దేవుడి పటాలపై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి దర్శకుడు కె.రాఘవేంద్రరావు క్లాప్‌నిచ్చారు. నిర్మాత శ్యామ్‌ప్రసాద్ రెడ్డి కెమెరా స్విచ్చాన్ చేశారు. అనిల్ రావిపూడి చిత్రీకరించారు. కె.రాఘవేంద్రరావు, దిల్‌రాజు సంయుక్తంగా అనిల్ రావిపూడికి స్క్రిప్టుని అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అనిల్ సుంకర మాట్లాడుతూ "మహేష్ బాబు కథానాయకుడిగా నటిస్తున్న 26వ సినిమా ఇది. కృష్ణ పుట్టినరోజు సందర్భంగా ప్రారంభించడం ఆనందంగా ఉంది. మహేష్ అభిమానుల్ని ఆనందపరిచే రీతిలో అనిల్ రావిపూడి చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారు. సంక్రాంతి పండగకి ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామ"న్నారు. దిల్ రాజు మాట్లాడుతూ "కృష్ణగారికి 77వ పుట్టినరోజు శుభాకాంక్షలు. మూడు నిర్మాణ సంస్థలు కలిసి 'మహర్షి'ని నిర్మించాయి. మళ్లీ అదే పద్ధతిలో నేను, అనిల్ సుంకరగారి ఎ.కె.ఎంటర్ టైన్‌మెంట్స్, మహేష్‌బాబుగారి జీఎంబీ సంస్థలతో కలిసి నిర్మిస్తున్నాం. 2020 సంక్రాంతికి చిత్రాన్ని విడుదల చేస్తున్నామని ముందే అనిల్ రావిపూడి చెప్పాడు. 20-20 క్రికెట్ మ్యాచ్‌ల తరహాలో సంక్రాంతికి వినోదాన్ని పంచడానికి అనిల్ రావిపూడి సిద్ధమయ్యార"న్నారు.

### ఆర్మీ మేజర్‌గా మహేష్

అనిల్ రావిపూడి మాట్లాడుతూ "మహేష్‌బాబు నాకు గొప్ప అవకాశాన్నిచ్చారు. మంచి విజయాన్ని అందివ్వడం ద్వారా ఆయన రుణం తీర్చుకుంటాను. మహేష్‌బాబు ఆర్మీ మేజర్ పాత్రలో నటిస్తున్నారు. 13 ఏళ్ల తర్వాత నటి విజయశాంతి ఈ సినిమాతో మళ్లీ తెరపై సందడి చేయబోతున్నారు. 'భరత్ అనే నేను', 'మహర్షి'ల తర్వాత మళ్లీ మహేష్ - దేవిశ్రీప్రసాద్ కలిసి పనిచేస్తున్నారు" అన్నారు. విజయశాంతి మాట్లాడుతూ "నా తొలి చిత్రం 'కిలాడి కృష్ణుడు'లో కథానాయకుడు కృష్ణ సరసన నటించే భాగ్యం దక్కింది. గత 13 ఏళ్ల నుంచి సినిమాలకు దూరంగా ఉంటున్నా. మళ్లీ ఇప్పుడు నటుడు కృష్ణగారబ్బాయి మహేష్‌బాబు 'సరిలేరు నీకెవ్వరు'తో తెరపైకి రానుండడం సంతోషంగా ఉంది" అన్నారు. రష్మిక మాట్లాడుతూ "ఈ సినిమా కోసం ఎప్పుడెప్పుడు కెమెరా ముందుకు వెళదామన్నంత ఉత్సాహంతో ఉన్నాను. ఈ సువర్ణావకాశాన్ని కల్పించిన దర్శకనిర్మాతలకి కృతజ్ఞతలు" అన్నారు.

### మాస్ పాట... ప్రేమ పాట

సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్ మాట్లాడుతూ "ఓ వైపు 'మహర్షి' విజయానందాన్ని ఆస్వాదిస్తూ మరోవైపు ఈ సినిమాకి స్వరాల్ని అందించే అవకాశం రావడం మరింత సంతోషంగా ఉంది. మహేష్ అభిమానులు ఈసారి మాస్ పాట కావాలని అడుగుతున్నారు. వారి కోరిక ప్రకారం ప్రతి పార్టీలో వినిపించే విధంగా ఒక మాస్ పాట, ప్రేమికులు పదే పదే గుర్తు చేసుకునేలా ఒక ప్రేమ పాట అందించాలని నేను, అనిల్ మాట్లాడుకున్నాం. మహేష్ అభిమానులకి ఇది నా ప్రామిస్" అన్నారు. జగపతిబాబు, రాజేంద్రప్రసాద్, బండ్ల గణేష్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## గీతోపదేశం

**మంచిని తలపెట్టినచో మనిషికడ్డులేదులే**
**ప్రేరణ దైవానిదైన సాధించును నరుడే**
**దివిజ గంగ భువి దించిన భగీరథుడు మానవుడే**
**సుస్థిర తారగ మారిన ధ్రువుడు కూడ మానవుడే**
**సృష్టికి ప్రతిసృష్టి చేయు విశ్వామిత్రుడు నరుడే**
**జీవకోటి సర్వములో శ్రేష్ఠతముడు మానవుడే**

గీతం: మానవుడే మహనీయుడు...
చిత్రం: బాలభారతం
రచన: ఆరుద్ర

చిరునామా:
సినిమా డెస్క్, ఈనాడు కార్యాలయం,
రామోజీ ఫిలింసిటీ,
హైదరాబాద్ - 501512

## అలా అనుకుంటారు కానీ



ఏదో ఒక సందర్భంలో 'అప్పట్లో అలాంటి నిర్ణయం తీసుకోకుండా ఉండాల్సింద'ని గతాన్ని తలచుకొంటూ బాధపడేవాళ్లు చాలామందే. కానీ కియారా అద్వాణీ మాత్రం అలా ఎప్పుడూ అనుకోదట. "గతాన్ని గుర్తు చేసుకోవడం నాకూ అలవాటే. జ్ఞాపకాలు నెమరేసుకోవడం ఓ గమ్మత్తైన అనుభూతి. కానీ అలా చేయకపోతే బాగుండేది, ఇలా చేసుండాల్సిందేమో అని మాత్రం అనుకోను. జీవితంలో ప్రతి సంఘటన, ప్రతి అనుభవం కూడా ఏదో రకమైన పాఠం నేర్పుతుందని నమ్ముతా. వ్యక్తిగా నేనిలా ఎదగడానికి కారణం కూడా ఆ పాఠాలే. అందుకే తప్పులైనా, ఒప్పులైనా అన్నీ మన మంచికే" అని చెప్పుకొచ్చింది. 'భరత్ అనే నేను', 'వినయ విధేయ రామ' చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు మరింత చేరువైన ఈ ముద్దుగుమ్మ ప్రస్తుతం 'అర్జున్ రెడ్డి' రీమేక్ తోపాటు పలు చిత్రాలతో, హిందీలో బిజీగా గడుపుతోంది. నటిగా ప్రయాణం ఎలా సాగుతోందని అడిగితే... "నటుల జీవితాలు చాలా గ్లామరస్‌గా ఉంటాయని అనుకుంటారు కానీ... అందరికీ కనిపించని అంశాలు చాలానే ఉంటాయి. అందమైన దుస్తులు ధరించి అందంగా కనిపిస్తుంటాం, ప్రేక్షకుల ప్రేమని పొందుతుంటామనేది నిజమే కానీ దాని వెనక కఠోర శ్రమ, క్రమశిక్షణ, తపన ఉంటుంది. వాటి ఫలితాలే బాగుంటాయి" అని చెప్పింది కియారా.

కియారా అద్వాణీ



సాయిపల్లవి

## 'ఆర్ ఆర్ ఆర్' కోసం సాయిపల్లవి?

ప్రముఖ దర్శకుడు రాజమౌళి తెరకెక్కిస్తున్న మల్టీస్టారర్ చిత్రం 'ఆర్ ఆర్ ఆర్' కోసం ఇప్పటికే పలువురు తారల్ని ఎంపిక చేశారు. దక్షిణాదితో పాటు బాలీవుడ్ తారలు కూడా కీలక పాత్రలు దక్కించుకున్న విషయం తెలిసిందే. వాళ్లతో పాటు మరికొద్దిమంది ఈ చిత్రంలో నటించబోతున్నట్టు తెలుస్తోంది. అందుకోసం చిత్రబృందం పలువురు నటీనటులతో సంప్రదింపులు జరుపుతోందని, ప్రముఖ కథానాయిక సాయిపల్లవి కూడా రాజమౌళి నుంచి పిలుపు అందుకున్న వారిలో ఉన్నారని ప్రచారం సాగుతోంది. మరి ఆమెని కథానాయికగా ఎంపిక చేయబోతున్నారా లేక కీలక పాత్ర కోసమా అనేది తెలియాల్సి ఉంది. రామ్‌చరణ్ సరసన ఆలియాభట్ కథానాయికగా నటించనున్న సంగతి తెలిసిందే. ఎన్టీఆర్ కోసం బ్రిటిష్ భామ డైసీని ఎంపిక చేసినా, ఆమె కొన్ని కారణాలతో ఆరంభంలోనే తప్పుకొంది. ఆ స్థానాన్ని భర్తీ చేయడం కోసం రాజమౌళి బృందం ఎప్పట్నుంచో కసరత్తులు చేస్తోంది.



ఎన్టీఆర్

## కత్రినా కాదు నేనే అదృష్టవంతుణ్ని



సల్మాన్ ఖాన్

**"ఏ సినిమా అయినా సవాలే. కానీ నటించడం కంటే కూడా చిత్రాన్ని నిర్మించడంలోనే ఎక్కువ కష్టనష్టాలు ఉంటాయి. ప్రేక్షకులు మళ్లీ మళ్లీ సినిమా చూసేలా ఓ సినిమాని తీర్చిదిద్దడం అంటే అంత సులువేం కాదు" అంటున్నారు సల్మాన్‌ఖాన్. ఆయన చిత్రాలు హిట్ అయితే బాక్సాఫీసు వద్ద వసూళ్ల సునామీయే. తాజాగా ఆయన నుంచి రాబోతున్న చిత్రం 'భారత్'. అలీ అబ్బాస్ జాఫర్ తెరకెక్కించిన ఈ చిత్రంలో సల్మాన్ వివిధ గెటప్పుల్లో కనిపించనున్నారు. ఈ నెల 5న ఈ చిత్రం విడుదల కానుంది. ఈ సందర్భంగా 'భారత్' విశేషాలతో పాటు సల్మాన్ చెప్పిన సంగతులు...**

'భారత్'లో యువకుడి నుంచి డెబ్భై ఏళ్ల వయసున్న వృద్ధుడి వరకూ వివిధ గెటప్పులో కనిపిస్తాను. వాటిల్లో నా వయసుకు మించి తెరపై కనిపించాల్సి వచ్చినప్పుడు, నేను దాటి వచ్చిన వయసున్న పాత్ర పోషించాల్సినప్పుడే కష్టపడాల్సి వచ్చింది. రెండూ పూర్తి భిన్నంగా ఉండే గెటప్పులు. మాట, నడక, దేహాకృతి పూర్తి భిన్నంగా ఉంటాయి. 'మైనే ప్యార్ కియా'లో కనిపించినట్లు ఇప్పుడు కనిపించాలంటే ఎంత కష్టమో అర్థం చేసుకోండి. నటించినట్టు ఉండకూడదు. అంతా చాలా సహజంగా ఉండాలి. ఈ సినిమా కోసం నా గత చిత్రాలను పూర్తి స్థాయిలో చూడలేదు కానీ కొన్ని సన్నివేశాలను ఒక్కసారి చూశాను. మొత్తానికి నా అసలు వయసు కంటే ఎక్కువ, తక్కువ ఉన్న గెటప్పుల్లో ప్రేక్షకుల్ని మెప్పించే ప్రయత్నంలో విజయం సాధించానే అనుకుంటున్నాను.

❑ కత్రినాకైఫ్, నేను కలిసి నటించిన చిత్రాలు బాక్సాఫీసు వద్ద మంచి విజయాలు సాధిస్తున్నాయి కాబట్టి ఆమె నా అదృష్టం అంటున్నారు కొందరు. అలాగైతే 2008లో వచ్చిన 'యువరాజ్' కూడా విజయం సాధించాలి కదా. నేను అదృష్టవంతుణ్ని కాబట్టే నా సినిమాలు ఆడుతున్నాయి. 'భారత్'లో కత్రినా చాలా సహజంగా నటించింది. ఈ చిత్రంలో ఓ కొత్త కత్రినాను చూస్తారు ప్రేక్షకులు. ఆమె కూడా చిత్రంలోని వివిధ గెటప్పుల్లో తెరపై కనిపిస్తుంది.

❑ నా సినిమా విడుదలవుతుందంటే కాస్త కంగారు ఉంటుంది. గత చిత్రాన్ని మించి సూపర్ హిట్ కావాలనే కోరుకుంటాను. నేను సినిమా సమీక్షలు చదవను. ప్రేక్షకుల స్పందన తెలుసుకుంటాను. అది బాగుంటే చాలు నాకు సంతోషమే.

❑ హిందీ చిత్రాలకు చైనాలో మంచి మార్కెట్ ఉంది. భవిష్యత్తుల్లో ఈ విషయంపై మరింత దృష్టిసారిస్తాను. త్వరలోనే చైనా కూడా వెళ్లాలనుకుంటున్నాను. చైనా చిత్రాలు ఎక్కువగానే చూస్తుంటాను. ముఖ్యంగా జాకీచాన్ చిత్రాల్ని అస్సలు వదిలిపెట్టను.

❑ 'ఇన్‌షా అల్లా'లో ఆలియా నటిస్తోంది. ఆమె చాలా సహజమైన నటి. అంతకంటే మంచి అమ్మాయి. ఈతరం కథానాయకుల్లో భవిష్యత్తులో మంచి స్టార్‌డమ్ తెచ్చుకునే అవకాశం ఉన్నవాళ్లలో వరుణ్‌ధావన్ ముందువరసలో ఉంటాడు.

## బంటీ.. బబ్లీ మళ్లీ వస్తారట!



అభిషేక్ బచ్చన్

అభిషేక్ బచ్చన్, రాణీ ముఖర్జీ జంటగా, అమితాబ్‌బచ్చన్ కీలక పాత్రలో తెరకెక్కిన చిత్రం 'బంటీ ఔర్ బబ్లీ'. ఈ చిత్రం ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. ఇప్పుడు ఈ సినిమాకు సీక్వెల్‌గా 'బంటీ ఔర్ బబ్లీ ఎగైన్'ను తెరకెక్కించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. "'బంటీ...'కు సీక్వెల్ ఆలోచన ఎప్పటి నుంచో ఉంది. ఇటీవల దానికి సంబంధించిన ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. వచ్చే నెల్లో సెట్ వర్క్ మొదలుపెట్టబోతున్నారు. దాదాపుగా 'బంటీ...'లో నటించిన వాళ్లే ఈ సీక్వెల్‌లోనూ ఉంటారు"అని చిత్ర వర్గాలు చెప్పినట్టు సమాచారం.



రాణీ ముఖర్జీ

## సైనికుడి కథ



హరినాథ్ పొలిచెర్ల

హరినాథ్ పొలిచెర్ల ప్రధాన పాత్రలో నటిస్తూ, దర్శకత్వం వహించిన చిత్రం 'కెప్టెన్ రాణా ప్రతాప్'. ఎ జవాన్ స్టోరీ... అనేది ఉపశీర్షిక. మిలటరీ నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రంలో హరినాథ్ సైనికాధికారిగా నటించారు. చిత్రీకరణ పూర్తయింది. శుక్రవారం ఫస్ట్‌లుక్‌ని విడుదల చేశారు. హరినాథ్ పొలిచెర్ల మాట్లాడుతూ "విధి నిర్వహణలో రాణా ప్రతాప్‌కి ఎలాంటి సవాళ్లు ఎదురయ్యాయి? ఆయన దేశం కోసం ఏం చేశారన్నది తెరపైనే చూడాలి. ఈ నెల్లోనే చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నాం" అన్నారు హరనాథ్ పొలిచెర్ల. సుమన్, పునీత్ ఇస్సార్, సాయాజీ షిండే, అమిత్, జ్యోతిరెడ్డి, నిషి, గిరి తదితరులు నటించిన ఈ చిత్రానికి ఛాయాగ్రహణం: వంశీ ప్రకాష్, సంగీతం: చరణ్ - షకీల్.

## 'కార్తికేయ 2'కి రంగం సిద్ధం

నిఖిల్ కథానాయకుడిగా చందు మొండేటి తెరకెక్కించిన 'కార్తికేయ' విజయాన్ని సొంతం చేసుకుంది. ఆ చిత్రానికి కొనసాగింపుగా 'కార్తికేయ-2' రూపొందనున్నట్టు కథానాయకుడు నిఖిల్ తెలిపారు. శనివారం ఆయన పుట్టినరోజు. ఈ సందర్భంగా 'కార్తికేయ-2' చందు మొండేటి దర్శకత్వంలో తెరకెక్కనున్నట్టు అధికారికంగా ఖరారు చేశారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టి.జి.విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు.



నిఖిల్

## ఇంట్లోకి గ్యాంగ్

ప్రీతి సింగ్ ప్రధాన పాత్రధారిగా, సత్యనారాయణ ఏకారి స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న చిత్రం 'స్టూవర్టుపురం'. రంజిత్ కోడిప్యాక సమర్పిస్తున్నారు. సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఈ నెల 14న చిత్రాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఇటీవల హైదరాబాద్‌లో ప్రముఖ దర్శకుడు సుకుమార్ ప్రచార చిత్రాల్ని విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ "దర్శకుడు కొత్త ఆలోచనలతో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ట్రైలర్ ఆసక్తిని రేకెత్తిస్తోంది. సత్యనారాయణ కేవలం దర్శకత్వం, నిర్మాణం మాత్రమే కాకుండా ఎడిటర్‌గా, ఛాయాగ్రాహకుడిగా కూడా పనిచేసి తక్కువ సమయంలోనే ఈ సినిమాని పూర్తి చేశాడు. చిత్రం మంచి విజయాన్ని సాధిస్తుందనే నమ్మకం ఉంది" అన్నారు. దర్శకనిర్మాత మాట్లాడుతూ "నరరూప రాక్షసుల్లాంటి ఒక గ్యాంగ్ కథానాయిక ఇంట్లోకి చొరబడుతుంది. అప్పుడామె వాళ్ల నుంచి తనని తాను ఎలా రక్షించుకొందనే అంశం ఆధారంగా ఒక సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. నవనీత్ చారి మంచి సంగీతం అందించారు. సుకుమార్ ట్రైలర్‌ని చూసి ప్రోత్సహించారు. ఆయన కొన్ని సలహాలు కూడా ఇచ్చార"న్నారు.



సుకుమార్, సత్యనారాయణ

## 'గొరిల్లా'తో గోల గోల

జీవా కథానాయకుడిగా నటించిన చిత్రం 'గొరిల్లా'. షాలినీ పాండే నాయిక. డాన్ శాండీ దర్శకుడు. గంగా అంబరీష్ రెడ్డి నిర్మాత. ఈనెల 21న విడుదల చేస్తున్నారు. నిర్మాత మాట్లాడుతూ "బ్యాంకుని దోపిడీ చేయడానికి ఓ బృందం ప్రణాళిక రచిస్తుంది. ఆ బృందానికి ఓ గొరిల్లా ఎలా సాయం చేసిందన్నదే కథ. కాంగ్ అనే గొరిల్లాను థాయ్ లాండ్ నుంచి తీసుకొచ్చాం. గొరిల్లా నేపథ్యంలో తెరకెక్కించిన సన్నివేశాలు ఆకట్టుకుంటాయి. త్వరలోనే ప్రచార చిత్రాన్ని విడుదల చేస్తామ"న్నారు. రాధారవి, యోగిబాబు, రాజేంద్రన్, రాందాస్, సతీష్, వివేక్ తదితరులు నటించారు.



షాలినీపాండే

Eenadu epaper

Downloaded from Playstore: Todays NewsPaper Telugu

# వసుంధర

### ఆవుపాలతో లాభాలివే...

మనం ఆవుపాలను తేలిగ్గా తీసుకుంటాం కానీ... వాటివల్ల చాలా లాభాలు ఉంటాయి.

- కప్పు ఆవుపాలు తీసుకుంటే గనుక... మాంసకృత్తులు, కొవ్వు, క్యాల్షియం, డి, బి12 విటమిన్లు, పొటాషియం, ఫాస్ఫరస్, సెలీనియం వంటి పోషకాలు ఎన్నో అందుతాయి. వీటిలో ఎక్కువ మోతాదులో ఫ్యాటీయాసిడ్లు ఉంటాయి. ఈ పోషకాలన్నీ గుండెజబ్బులు, మధుమేహం బారిన పడకుండా కాపాడతాయి.
- పాల నుంచి అధిక మోతాదులో మాంసకృత్తులు అందుతాయి. కప్పు పాలల్లో ఇంచుమించు ఎనిమిదిశాతం వరకూ మాంసకృత్తులు ఉంటాయి. ఈ మాంసకృత్తుల్లో తొమ్మిదిరకాల అమినోయాసిడ్లు లభిస్తాయి. అందుకే ఆవుపాలను కంప్లీట్ ప్రొటీన్ డ్రింక్ అని అంటారు.



- వీటినుంచి అందే పోషకాలు, కె2 విటమిన్ వంటివి ఎముక ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఫలితంగా భవిష్యత్తులో ఆస్టియోపోరోసిస్ రాకుండా ఉంటుంది. అలాగే పాల ద్వారా అందే విటమిన్ డి కణాల అభివృద్ధికి తోడ్పడి క్యాన్సర్ బారినుంచి రక్షిస్తుంది. విటమిన్ డి వల్ల సెరటోనిన్ విడుదల అవుతుంది. దీనివల్ల ఒత్తిడి, అలసట వంటివి అదుపులో ఉంటాయి.
- పాల నుంచి అందే అన్నిరకాల పోషకాలు కండరాల దృఢత్వానికి తోడ్పడతాయి.

### మెనోపాజ్ దశలో సోయాపాలు

ఈ మధ్య కాలంలో సోయాపాలకు ఆదరణ పెరుగుతోంది. లాక్టోజ్ పడనివారికి ఇది సరైన ప్రత్యామ్నాయం.

- రోజూ సోయా పాలు తాగడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ కరుగుతుంది. ఇందులో చక్కెరలు తక్కువ. పాలీశాచురేటెడ్, మోనోశాచురేటెడ్ ఫ్యాటీ ఆమ్లాలు, పీచు పదార్థాలు ఎక్కువ. అధిక బరువు, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడేవారు వీటిని ఎంచుకోమంటారు వైద్యులు.
- సోయా పాలల్లో ఒమెగా 3, ఒమెగా 6 ఫ్యాటీ ఆమ్లాలు ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లూ ఎక్కువే. ఇవి రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షిస్తాయి.
- ఈ పాల నుంచి అందే ఫైటోఈస్ట్రోజెన్ రొమ్ము క్యాన్సర్ బారిన పడకుండా కాపాడుతుంది. అలాగే ఎముకలకు క్యాల్షియం సరిగ్గా అందేలా చేస్తుంది.
- మెనోపాజ్ సమయంలో మహిళల్లో ఈస్ట్రోజెన్ స్థాయులు తగ్గిపోతాయి. దీంతో పోస్ట్‌మెనోపాజల్ సిండ్రోమ్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. మధుమేహం, ఊబకాయం, గుండెసంబంధిత వ్యాధులు రావడానికి ఆస్కారం ఎక్కువ. వీటన్నింటినీ అదుపులో ఉంచుతాయి సోయాపాలు. ఇందులో ఉండే ఫైటోఈస్ట్రోజెన్, విటమిన్ డి, విటమిన్ బి, మెగ్నీషియం వంటి పోషకాలే ఇందుకు కారణం. వీటిని తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. రోజూ బరువు తగ్గాలని గంటల తరబడి వ్యాయామం చేసే వారు కెలోరీలతో పాటు, శక్తిని కూడా కోల్పోతారు. అలాంటి వారికి సోయాపాలు సరైన పరిష్కారం.

**ఎలా తయారు చేసుకోవాలంటే...**

రెండు నుంచి మూడు కప్పుల సోయా గింజల్ని ఓ రాత్రంతా నీళ్లలో నానబెట్టాలి. మర్నాడు ఉదయం వాటి పొట్టు తీసి నాలుగు కప్పుల నీళ్లు కలిపి మిక్సీ పట్టాలి. తరువాత పల్చని వస్త్రంలో వడకట్టాలి. ఇలా వచ్చిన పాలను అడుగు మందంగా ఉన్న గిన్నెలో తీసుకుని తక్కువ మంటపై ఇరవై నిమిషాలు వేడిచేయాలి. గడ్డకట్టకుండా మధ్యమధ్య కలుపుతూ ఉండాలి. చల్లార్చి భద్రపరచవచ్చు.





పుట్టినప్పుడు తల్లిపాలే పిల్లలకు ఆధారం. కొన్ని రోజుల తరువాత ఆవు పాలు, డెయిరీ పాలకు అలవాటు పడతాం. కొందరికి సాధారణ పాలంటే పడవు. మరి కొందరు అధిక బరువు సాకుతో వీటికి దూరంగా ఉంటారు. ఇలా కారణాలేవైతేనేం... వయసు పెరిగే కొద్దీ పాలను తీసుకోవడం మానేస్తారు. కానీ పాలంటే ఇవే కావు... మరికొన్నీ ఉన్నాయి. అన్నీ ఆరోగ్యానికి మేలు చేసేవే. ప్రపంచ పాల దినోత్సవం సందర్భంగా అవేంటో తెలుసుకుందామా!

# ఇవీ పాలే.. అన్నీ పోషకాలే!

### పాలల్లో బాద్‌షా.. బాదంపాలు

సాధారణంగా బాదం పాలు మనకు సూపర్ మార్కెట్‌లలో విరివిగా దొరుకుతాయి. కానీ వీటిని ఇంట్లో కూడా తేలికగా తయారుచేసుకోవచ్చు. దీనికి కావాల్సిందల్లా... నీళ్లు, కప్పు బాదం అంతే.



బాదంను పది నుంచి పన్నెండు గంటలపాటు నానబెట్టాలి. ఇలా చేయడం వల్ల వాటి పొట్టు సులభంగా వచ్చేస్తుంది. ఇప్పుడు ఈ బాదంపప్పును మిక్సీలో తీసుకుని నాలుగు కప్పుల నీళ్లు పోసి మెత్తగా అయ్యేవరకు మిక్సీ పట్టాలి. చివరగా పల్చని వస్త్రంలో వడబోస్తే చాలు.

**ఎన్ని రకాలుగా వాడతారు?**

- బాదంపాలను మిఠాయిలు, ఐస్‌క్రీమ్‌ల తయారీ మొదలు పలురకాలుగా వాడతారు. సూప్, సాస్, సలాడ్లలోనూ వేసుకోవచ్చు. ఆవిరి మీద ఉడికించే పదార్థాల్లో పాలకు ప్రత్యామ్నాయంగా ఎంచుకోవచ్చు. సాధారణ పాలకు బదులుగా తాగొచ్చు.

**లాభాలు:**

- ఈ పాలల్లో విటమిన్లు, మినరళ్లు, మాంసకృత్తులు ఉంటాయి. ఈ పాల నుంచి క్యాల్షియం సమృద్ధిగా అందుతుంది. వీటి నుంచి లభించే కెలోరీలు కూడా తక్కువే.
- ఈ పాలు తాగడం వల్ల ఎముకలు దృఢంగా ఉంటాయి. ఆస్టియోపోరోసిస్ బారిన పడకుండా ఉండొచ్చు.
- బాదంపాలు క్రమం తప్పకుండా తాగితే గుండె జబ్బులు వచ్చే అవకాశం తగ్గుతుంది. ఎందుకంటే ఈ పాలలో విటమిన్-కె, గుండెకు మేలు చేసే కొవ్వులు ఉంటాయి. ఇవి గుండెకు శక్తిని ఇస్తాయి.
- చక్కెర లేని బాదం పాలను తీసుకోవడం వల్ల అధిక రక్తపోటు అదుపులో ఉంటుంది.
- బాదంపాల నుంచి అందే విటమిన్ డి కండరాల ఆరోగ్యానికి తోడ్పడుతుంది. ఎముకల్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.

### బియ్యంపాలు ఎంతో బలం

లాక్టోజ్, ఆవుపాలు, సోయా పాలు పడనివారికి బియ్యంపాలు చక్కటి ప్రత్యామ్నాయం. తక్కువ క్రీమ్‌తో, మంచి రుచిలో ఉంటాయివి. వీటిని ఎక్కువగా దంపుడుబియ్యంతో తయారు చేస్తారు. సాధారణంగా బియ్యంలో పిండిపదార్థాలు ఎక్కువ. ఈ బియ్యాన్ని పాలుగా మార్చే క్రమంలో ఆ పిండిపదార్థాలు కాస్తా చక్కెర్లుగా మారతాయి. దాంతో సహజంగా పాలకు తీయదనం వస్తుంది. వీటిలో క్యాల్షియం, డి, ఈ విటమిన్లు ఉంటాయి. అయితే మాంసకృత్తులు, ఇతర విటమిన్లు అందవు. ఈ పాలల్లో కొవ్వు కూడా తక్కువే.

**ఎలా చేసుకోవాలంటే...**

ముప్పావు కప్పు బియ్యం, నాలుగు కప్పుల నీళ్లు, కొద్దిగా ఉప్పు, ఒక ఖర్జూరం తీసుకోవాలి. బియ్యాన్ని నాలుగు కప్పుల వేణ్నీళ్లల్లో నానబెట్టాలి. అవి బాగా నానాక ఉప్పు, ఖర్జూరం కూడా జతచేసి బాగా మెత్తగా అయ్యేలా మిక్సీ పట్టాలి. ఆపై ఓ గిన్నెలోకి మార్చుకుని వడకట్టుకోవాలి. అలా వడకట్టిన పాలను స్టీలు పాత్రలోకి మార్చి ఫ్రిజ్‌లో పెట్టుకోవాలి. డీప్ ఫ్రీజర్‌లో అయితే నెలరోజులవరకూ తాజాగా ఉంటాయివి. మామూలుగా అయితే ఐదురోజుల వరకూ ఉపయోగించుకోవచ్చు. వీటిని పదార్థాల తయారీలోనూ వాడుకోవచ్చు. గుండె సమస్యలతో బాధపడేవారికి, అధికరక్తపోటు ఉన్నవారికి ఈ పాలు ఎంతో మేలుచేస్తాయి.



## అమ్మ కవిత్వానికి 25వేల షేర్లు

'అమ్మా... నా స్నేహితులు వస్తున్నారు... వాళ్ల ఎదుట నన్ను విసిగించకు. ఆంగ్లంలో మాట్లాడటానికి ప్రయత్నించకు. మా స్కూల్‌కు వచ్చేటప్పుడు మంచి దుస్తులు వేసుకో... ఎందుకిలా తప్పుగా ప్రవర్తిస్తావు...'

- మనలో దాదాపు తొంభైశాతం మంది అమ్మలతో ఇలా ఏదో ఒక సందర్భంలో అనే ఉంటాం. ఆ మాటలతో అమ్మ కూడా ఎప్పుడో ఒకప్పుడు బాధపడే ఉంటుందని అంటారు జైపూర్‌కు చెందిన ప్రముఖ రచయిత్రి అనామిక జోషి. ఇవన్నీ గుర్తించే ఆమె అమ్మపై కవిత రాసి, ఓ వేదికపై వినిపించింది. అది ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. వేలాదిమంది నుంచి ప్రశంసలు అందుకుంటోంది. యూట్యూబ్‌లో లక్షమంది ఈ కవితను చూడగా, పాతిక వేల మంది షేర్ చేయడం విశేషం. ఆ కవితే...



**నీతోనే ఉంటా...**

ఆమె అమ్మ.

ఉన్నతమైన వ్యక్తిగా మనల్ని తీర్చిదిద్దాలనుకుంటుంది.

మన భోజనాన్ని ప్రతిరోజూ రుచిగా అందించాలనుకుంటుంది.

మన దుస్తులపై మరకలు లేకుండా శుభ్రం చేసి ఎప్పటికప్పుడు అందించడానికి సిద్ధంగా ఉంటుంది. అయితే... ఆమె ఉద్యోగానికి వెళ్లాలనుకున్నప్పుడు.. మనమే నిరోధిస్తాం. ఇంటి నుంచే పనిచేయాలనుకుంటే... ఇంటిల్లిపాదీ కలిసి హేళన చేస్తాం. నీ పిల్లల నుంచి నీకంటూ సమయాన్ని ఎలా కేటాయించుకుంటావు అని అడుగుతాం. స్వార్థపూరితంగా తన కోసం తాను ఎలా జీవిస్తుంది అని భావిస్తాం... చిన్నప్పటి నుంచి అమ్మపై మనం అపరిమితంగా కురిపించే ప్రేమ, ఆమె స్వేచ్ఛను హరిస్తుంది.. నిస్సహాయురాలిగా మారుస్తుంది. నిత్యం మన గురించే ఆలోచించేలా చేస్తుంది. మనం ఎన్ని తప్పులు చేసినా అమ్మ వేలసార్లు క్షమిస్తుంది. తప్పు చేయడానికీ అనుమతించదు. అప్పుడు కూడా ఆమె మన కోణం నుంచే ఆలోచిస్తుంది. కానీ అమ్మ మనం కోరుకున్నట్లుగా ఉండాలనుకుంటుంది. ఆ క్రమంలో తనకెదురైన కష్టాన్ని లెక్కచేయదు. అందుకే ఆమె అమ్మ అయ్యింది. కాబట్టి ఆమెను ఆమెలానే స్వీకరిద్దాం. మానవతామూర్తిలా ప్రేమిద్దాం.. తనకు నచ్చినట్లుగా ఉండనిద్దాం...అనుక్షణం తోడుగా ఉంటామని ప్రమాణం చేద్దాం...' అంటూ కవిత్వాన్ని ముగిస్తుంది అనామిక.

## డెయిరీతో అభివృద్ధి పథంలో!

మహిళలు తలచుకుంటే ఏ రంగంలోనైనా ముందుకు దూసుకువెళతారని నిరూపిస్తోంది ఓ మహిళా రైతు. ఆవుల పోషణలో రాణిస్తోంది. ఆమే అరవై ఐదేళ్ల గౌరవరం సుకన్య.



సుకన్యది తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా, మాడుగుల మండలం, అప్పారెడ్డిపల్లి. అక్కడే ఓ డెయిరీని నిర్వహిస్తోంది. ఇరవై నాలుగేళ్లుగా వ్యవసాయంతో పాటు పశువుల పెంపకంపై దృష్టి సారించింది. తీవ్ర నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న ఈ ప్రాంతంలో పంటకు తోడు పాడి ఉంటే ఎలాంటి ఇబ్బందులనైనా ఎదుర్కోవచ్చని నిరూపిస్తోంది. ఆమె మొదట రెండెకరాల్లో నలభై ఆవులతో దీన్ని ప్రారంభించింది. పశువుల సంఖ్య పెరిగేకొద్దీ షెడ్లను విస్తరించింది. గోదాముల నిర్మాణం, దూడల కోసం ప్రత్యేకమైన షెడ్లు.. . ఇలా అన్నీ ఏర్పాటు చేసింది. ప్రస్తుతం ఈ డెయిరీలో పశువుల సంఖ్య రెండు వందలకు చేరుకుంది. వీటిలో ఎక్కువ శాతం హెచ్‌ఎఫ్ జాతి ఆవులు కాగా, మిగతావి ఒంగోలు, గిర్‌జాతి రకాలు. రోజూ దాదాపు ఎనిమిది వందల నుంచి వెయ్యి లీటర్ల పాల ఉత్పత్తి జరుగుతుంది ఇక్కడ. వ్యవసాయంతోపాటు పాడి పశువులను పెంచడం వల్ల పంటకు ఎరువు వస్తుందని దీన్ని ప్రారంభించిందామె. ఈ డెయిరీలో ఆవుల్ని తాళ్లు, గొలుసులతో కట్టేయకుండా స్వేచ్ఛగా వదిలేస్తుంది. షెడ్ల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి చెట్లను పెంచుతోంది. ఆవుల కోసం యూరియా గడ్డిని ఆమే పెంచుతోంది. దాణాను కూడా సొంతంగా తయారుచేస్తోంది. 'మావారు రాంరెడ్డి పశువైద్యాధికారిగా పదవీ విరమణ చేశారు. ఆయన సహకారంతోనే ఇందులో రాణిస్తున్నా. దాదాపు అరవై మందికి ఉపాధి కల్పిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది..' అని చెబుతోందామె. -చంద జంగయ్య, న్యూస్‌టుడే మాడుగుల



## బంగారం వెండి

3!న ముగింపు-క్రితం



| | హైదరాబాద్ | | విజయవాడ | |
|---|---|---|---|---|
| బంగారం(24క్యా) | 33,200 | 32,769 | 33,160 | 32,900 |
| ఆర్నమెంట్ | 30,950 | 30,600 | 30,750 | 30,450 |
| వెండి (కిలో) | 37,460 | 37,110 | 37,600 | 37,500 |

| | ప్రొద్దుటూరు | | రాజమహేంద్రవరం | |
|---|---|---|---|---|
| బంగారం(24క్యా) | 33,100 | 32,850 | 33,180 | 32,820 |
| ఆర్నమెంట్ | 30,580 | 30,360 | 30,660 | 30,380 |
| వెండి (కిలో) | 37,500 | 37,200 | 37,500 | 37,300 |

| | విశాఖపట్నం | | తమిళనాడు | |
|---|---|---|---|---|
| బంగారం(24క్యా) | 32,850 | 32,550 | ------- | ------- |
| ఆర్నమెంట్ | 30,550 | 30,280 | 3,062 | 3,031 గ్రా |
| వెండి (కిలో) | 37,500 | 37,500 | 39.40 | 39.20 గ్రా |

## వక్షోజాలు పెరగాలంటే ఎలా?

**నాకు 21 సంవత్సరాలు. నా ఎత్తు 5.4. బరువు 42 కేజీలు. నా వక్షోజాల ఆకృతి చాలా చిన్నగా ఉంది. దాంతో ఎక్కడికి వెళ్లాలన్నా అభద్రతకు గురవుతున్నా. ఆత్మవిశ్వాసం కూడా తగ్గుతోంది. వక్షోజాలు పెరగడానికి ఏమైనా చికిత్సలు ఉన్నాయా?**

**– ఓ సోదరి**

మీ శరీర ఎత్తు, బరువును గమనిస్తే... మీరు తక్కువ బరువుతో ఉన్నారని తెలుస్తోంది. ఆ కారణంగానే మీకు వక్షోజాల ఆకృతి చిన్నగాగా ఉందని అనిపించొచ్చు. దీనికి మందులు అంటూ ఏవీ ఉండవు. ఓ పని చేయండి. పోషకాహార నిపుణులను సంప్రదిస్తే... బరువు పెరిగేందుకు కొన్నిరకాల పదార్థాలు సూచిస్తారు. మీరు కనీసం 52 నుంచి 54 కిలోల బరువుకు చేరుకుంటే... వక్షోజాల పరిమాణం కూడా పెరుగుతుంది. పోషకాహారం తీసుకుంటూ క్రమం తప్పకుండా ఛెస్ట్ వాల్ వ్యాయామాలు చేస్తే కొంత మార్పు వస్తుంది. మరీ తప్పదు అనిపిస్తే... కొంతకాలం హార్మోన్ల చికిత్సను సిఫారసు చేస్తారు. ఇవేవీ పని చేయనప్పుడు ఆఖరి ప్రయత్నంగా ప్లాస్టిక్ సర్జరీ లేదా ఇంప్లాంట్స్ గురించి ఆలోచించొచ్చు. కాబట్టి ముందు సరైన ఆహారం తీసుకోవడం మొదలుపెట్టండి.

**డియర్ వసుంధర**



డా॥ అనగాని మంజుల
గైనకాలజిస్టు

– మీ సందేహాలను, సమస్యల్ని vasuhealth@eenadu.net కు పంపించగలరు.

## ఆఫీసులో ఈ పొరబాట్లు వద్దు!

**కొత్తగా ఉద్యోగంలో చేరినప్పుడు పనిపై దృష్టి పెట్టడం ఒక్కటే కాదు.. విధుల్లో చేయకూడని పొరపాట్లు కూడా కొన్ని ఉంటాయి. అవేంటో తెలుసుకుని అధిగమించే ప్రయత్నం చేయండి.**



- నచ్చినట్లుగా దుస్తులు వేసుకోవడం కాలేజీకైతే బాగుంటుంది కానీ విధులకు కాదు. ముఖ్యంగా మరీ పొట్టిగా, ఫ్యాషన్‌గా ఉన్నవి ఉద్యోగానికి సరిపోవు. దుస్తులు ఏవైనా సరే హుందాగా ఉండాలి. ఆకట్టుకునే రంగుల్లో, ఆహ్లాదంగా కనిపించాలి.
- సహోద్యోగుల్ని స్నేహితులుగా చేసుకోవడం మంచిదే. అలాగని మరీ వ్యక్తిగత వివరాలు లేదా ఆఫీసు గాసిప్స్ వాళ్లతో చర్చించకూడదు. మీ విషయాలు వాళ్లు అందరికీ చెప్పడం మొదలుపెడితే... నలుగురూ మిమ్మల్ని చులకనగా చూసే అవకాశాలు ఎక్కువ. అందుకే వీలైనంత వరకూ వ్యక్తిగత విషయాలు చెప్పకపోవడమే మంచిది.
- ఆఫీసు ఫోన్లను వ్యక్తిగత వ్యవహారాలు చక్కబెట్టేందుకు లేదా కుటుంబసభ్యులతో మాట్లాడేందుకు వాడకూడదు. మీ చుట్టూ ఉన్నవారికి ఆ ఫోనుతో అవసరం ఉండొచ్చు. అలాంటప్పుడు మీరు మాట్లాడుతూ ఉంటే వాళ్లు మీరు ఫోను ఇచ్చే వరకూ ఎదురు చూడాల్సి వస్తుంది. అది వాళ్ల పనిపైనా ప్రభావం చూపి... ఎప్పుడో ఒకప్పుడు మీపై ఫిర్యాదు చేయొచ్చు. అలాగే సెల్‌ఫోన్‌ని కూడా మరీ అవసరం అనుకుంటేనే వాడాలి. దానివల్ల పనికి ఆటంకం ఏర్పడదు.
- చాలా తక్కువ సమయంలోనే మీకు గుర్తింపు వచ్చేయాలని, మిమ్మల్ని అందరూ మెచ్చుకోవాలని చూడకండి. మీరు ఏ పనైనా చేయగలరని నిరూపించే ప్రయత్నం చేయండి. వీలైనంత ఎక్కువగా కష్టపడండి. ఇవే మీకు కెరీర్‌లో ప్లస్‌పాయింట్లు అవుతాయని మరవకండి.


రామోజీ ఫౌండేషన్

వానపడితే మట్టి వాసనేల..? అదేదో తెలుసుకుంటే పోలా..!

కరాటే విన్యాసాలు.. ఆశ్చర్యపరిచే సంగతులు..

బొమ్మల పోటీల్లో బహుమతులు గెలిచేద్దాం..

నేనో శాస్త్రవేత్తను తెలుసా అంటోన్న బుడత హీరో కబుర్లు



ఇంకా మన నేస్తాలు రాసిన చిట్టిచిట్టి కథలతో..

బాలభారతం

అన్ని పుస్తక విక్రయ కేంద్రాలలో 'బాలభారతం' మాసపత్రిక లభిస్తుంది. పేజీలు 88 (రంగుల్లో) ధర రూ.20/- మీ ప్రతి కోసం ఈనాడు ఏజెంటును సంప్రదించండి. లేదా 08415 246888, 8008551844 నంబరుకు ఫోన్ చెయ్యండి. లేదా BBSUB, Subscriber Name, Address టైప్ చేసి 9246 399 299కి SMS చెయ్యండి!


Eenadu epaper

Downloaded from Playstore: Todays NewsPaper Telugu



# ఈతరం



హైకట్ షార్ట్

# ఫ్యాషనో..నో..నో

## 2019లో ఈ పది వద్దు

ఫ్యాషన్... ఎప్పుడూ మారుతుంటుంది. కొత్తవి ఎన్నో వస్తుంటాయి. కొత్తగా అలరిస్తుంటాయి. ఎన్ని రకాలు వస్తున్నా యువత వాటిని ఫాలో అవుతూనే ఉంటారు. అయితే ఫ్యాషన్ ప్రపంచంలో ట్రెండీగా ఉన్నవి ధరించడం ఎంత ముఖ్యమో! అవుట్‌డేటెడ్ అయినవి వేసుకోకపోవడమూ అంతే అవసరం. మనం ఎంత అందంగా తయారైన, ఎంత ట్రెండీగా ఉన్నా కొన్నిసార్లు చేసే చిన్న పొరపాట్లు మనల్ని ఇబ్బందుల్లో పడేస్తాయి. అందుకే ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటూ కొన్నింటిని దూరం పెట్టక తప్పదు. 2019 సంవత్సరానికి గాను కొన్ని ఫ్యాషన్లను వదిలేయమని డిజైనర్లు సూచిస్తున్నారు.

ఎందుకు వదిలేయాలంటే...



బేర్‌బాడీ

మనం ట్రెండ్‌ని ఫాలో అవుతున్నామా? లేదా? అని చెప్పడానికి ముందు ఏది ట్రెండో... ఏదీ కాదో తెలుసుకోవాలి. దీనివల్ల సగం విజయం సాధించినట్టే. ముఖ్యంగా యువత దీన్ని ఫాలో అవుతారు. మార్కెట్లోకి వచ్చిన కొత్త దుస్తులు కాస్త ఆలస్యంగా వేసినా పర్వాలేదు గానీ... ఫ్యాషన్ ప్రపంచం వదిలేసిన వాటిన ధరించకూడదని తెలుసుకోవటం యువత విధి. లేకపోతే నైట్‌అవుట్లకు వెళ్లినప్పుడు, పార్టీలు చేసుకుంటున్నప్పుడు, క్యాజువల్ మీటింగుల్లో పక్కవారి నుంచి విమర్శలు ఎదుర్కోక తప్పదు. పైగా ఇవి ఈసారి వద్దని డిజైనర్లు చెబుతున్నారంటే దాన్ని అన్నివిధాల పరిశీలించి, కష్టనష్టాలు బేరీజు వేసుకొని చెబుతారు. అయినా అవే ధరిస్తామంటే ఫ్యాషన్ ప్రపంచానికి దూరం అవుతారు.





ఆరెంజ్ టీషర్ట్



ఓవర్ ఆల్స్

### ఇవి వద్దు

■ **బేర్‌బాడీపై సూట్:** 2018లో బేర్‌బాడీ సూట్‌తో కొందరు ర్యాంప్ వాక్ చేశారు. కొన్ని చోట్ల దీన్ని ట్రెండీగానూ ఫాలో అయ్యారు. అయితే యువత దీనిపై పెద్దగా మొగ్గుచూపలేదని తేలింది. పైగా ఇది ఇతరులకు ఇబ్బందిగా మారిందని గ్రహించారు. అందుకే బేర్‌బాడీ సూట్‌ను వేసుకోకపోవడం మంచిదని చెబుతున్నారు.

■ **నెటెడ్ షర్ట్స్:** ఇటీవల త్వరగా ఫేమస్ అయి... అంతే త్వరగా తిరస్కరణకు గురైన ఫ్యాషన్లలో... నెటెడ్ షర్ట్స్ ప్రముఖమైనవి. లోపల శరీరమంతా బయటికి కనిపించేలా ఉండే ఈ షర్ట్స్‌ను డిజైనర్లు వద్దంటున్నారు.



నెటెడ్ షర్ట్

■ **ఈ రంగులొద్దు:** కొన్ని రంగులు వేసుకోవడం వల్ల మనకు సరైన ట్రెండ్ తెలియదని అనుకుంటారు. అందుకే రంగుల ఎంపికలో జాగ్రత్తలు పాటించాలి. నియాన్, డస్ట్ ఆరంజ్, రేసింగ్‌రెడ్, కోబాల్ట్ రంగులను 2019లో వాడకపోవడం మంచిదని ఫ్యాషన్ నిపుణులు సూచిస్తున్నారు.

■ **ఓవర్ సైజ్ జీన్స్.. స్లాష్‌డ్ జీన్స్:** పెద్ద సైజ్ జీన్స్ ఎప్పుడూ వాడరనుకో... అయితే స్లాష్‌డ్ జీన్స్‌పై కొంతమోజు ఉంటుంది. మీదగ్గర ఇలాంటి జీన్స్ ఉన్నా ఈ సంవత్సరానికైతే వీటిని వేసుకోవద్దు. ఎందుకంటే 2019లో వీటిని 'అవైడ్' జాబితాలో చేర్చారు.

■ **వైట్ సాక్స్:** ఫార్మల్‌గా అయినా, క్యాజువల్‌గా అయినా వైట్ సాక్స్ వేసుకోవద్దు. ముదురు రంగుల సాక్సులే ఈ ఏడాది వాడండి. అప్పుడే మీరు అప్‌డేట్ అయినట్లు గుర్తింపు లభిస్తుంది.

■ **కౌబాయ్ షూ:** ఫ్యాషన్ ప్రపంచంలో ఎప్పుడూ ఈ కౌబాయ్ బూట్లపై చర్చ నడుస్తూనే ఉంటుంది. 2019లో మాత్రం వీటిని అవైడ్ జాబితాలో ఉంచారు. కాబట్టి ధరించకపోవడమే మంచిది.



కౌబాయ్ షూ

■ **హైకట్ షార్ట్స్:** ఇటీవల అమ్మాయిలు ఎక్కువగా హైకట్ షార్ట్స్ వేస్తున్నారు. అయితే ఇవి అసభ్యంగా ఉంటున్నాయని, చాలా మంది ఇబ్బంది పడుతున్నారని గ్రహించారు. అందుకే వీటిని ధరించవద్దని చెబుతున్నారు.

■ **ఫైర్ డిపార్ట్‌మెంట్ జాకెట్లు:** యువతలో జాకెట్లంటే ఇష్టపడని వారుండరు. ఎందుకంటే ఇవి మన లుక్‌ని మరోస్థాయికి తీసుకెళతాయి. అయితే ఫైర్ డిపార్ట్‌మెంట్ జాకెట్లను వదిలేయమని సూచిస్తున్నారు డిజైనర్లు. షార్ట్‌కట్, జీన్స్, స్లీవ్ జాకెట్లనే వాడమంటున్నారు.

■ **ఓవర్ ఆల్స్:** ఓవర్‌ఆల్స్ చిన్నపిల్లలకైతే ముద్దుగానే ఉంటాయిగానీ, పెద్దల విషయంలో ఇవి అవుట్‌డేటెడ్ ఫ్యాషన్.

■ **టర్టిల్ నెక్:** వర్షా, శీతాకాలాల్లో టర్టిల్ నెక్ టీషర్ట్, షర్ట్ వేసి...దానిపై సూట్ వేసుకోవడం చాలా మందికి నచ్చుతుంది. 2019లో మాత్రం వీటిని అవైడ్ చేయమని చెబుతున్నారు. ఇప్పుడివి అవుట్ ఆఫ్ ఫ్యాషన్.



టర్టిల్ నెక్



ఫైర్ డిపార్ట్‌మెంట్ జాకెట్



స్లాష్‌డ్ జీన్స్



3జీ, 4జీలా కాదు.. ఏకంగా 5జీలా దూసుకెళ్లాలి..
వేలు, లక్షలు కాదు.. కోట్లలో సంపాదించాలి..
టాప్ టెన్ స్టార్టప్‌ల్లో నాదొకటిగా మిగలాలి..

సక్సెస్‌కి కేరాఫ్ అడ్రస్ నేనవ్వాలి..
- ఇలా అనుకునే అందరూ అంకుర సంస్థల వైపు అడుగులేస్తారు? అయితే, వీరిలో 90 శాతం ఆరంభశూరులే! తెలుసా?

# ఆరంభ శూరులుగా మిగలొద్దు

అంకుర సమరం

వర్షకి మల్టీ నేషనల్ కంపెనీలో ఆరంకెల జీతం.. క్రమం తప్పకుండా వచ్చే ఇంక్రిమెంట్లు. కంపెనీ షేర్లు. హోదా.. గౌరవం.. సాఫీగా సాగిపోతున్న జీవితం. వీటన్నింటినీ వదులుకుని తనే సొంతంగా స్టార్టప్ పెట్టాలనుకుంది. ఎంత కాలం ఉద్యోగిగా ఉండాలి? తనో సంస్థగా ఎదగాలనుకుంది. ఆ దిశగా అడుగులు వేసింది.. తన నడకలోని స్థిమితత్వం ఎంత? గమ్యం చేరేవరకూ సాగుతోందా? అందుకు ఏం కావాలి?

**శ్రీనివాస్ చదవనైతే చదివాడుగానీ.. ఉద్యోగం చేయడం ఇష్టం లేదు. ఇంటర్వ్యూలకు వెళ్లేవాడు కాదు. చుట్టూ ఉన్నవారు అడిగే ప్రశ్నలకు సమాధానాలు... 'తనో స్టార్టప్ పెట్టడం', ఎలాగైనా అందరినోళ్లు మూయించడం. ఇంటర్వ్యూలకు వెళ్లడం ఏంటి? తానే ఇంటర్వ్యూ చేయాలనుకున్నాడు. జీతం తీసుకోవడం కాదు. ఇవ్వాలనుకున్నాడు. యాక్షన్‌లోకి దిగాడు.. శ్రీనివాస్ నిర్ణయానికి ఉన్న సంకల్పం ఏపాటి? విజయ తీరాల్ని చేరతాడా? తనకి కావాల్సినవి ఏంటి?**

.. వర్ష, శ్రీనివాస్ ఆలోచనలు మంచివే. అందరూ ఇదే నేపథ్యంలో స్టార్టప్‌లవైపు అడుగులేస్తున్నారు. కానీ, మార్కెట్‌లో వాస్తవాలు వేరు. ఎలాగంటే.. క్రికెట్‌లో రాణించాలంటే? ఆటపై ఆసక్తి.. కసి ఉంటే చాలనీ.. మొదటి బాల్‌నుంచి ఫోర్లు, సిక్సర్లు బాదేయాలని అనుకుంటారు. బాల్‌ని ఫేస్ చేయకుండానే పరుగుల సునామీనీ సృష్టించాలనుకుంటారు. అయితే, ఏ ఇన్నింగ్స్‌లోనైనా.. ఆటలో పిచ్ కీలకపాత్ర పోషిస్తుంది. అందుకే.. ఆటకి ముందు పిచ్‌ని విశ్లేషిస్తారు. లేదంటే.. మొదటి రెండు, మూడు బాల్స్ బ్యాటుని అనుకున్నట్టే తాకినా.. నాలుగో బాల్‌కి దొరికిపోతారు. అప్పుడు ప్లేయర్స్‌ని ఏమంటారు? ఆటలో ఆరంభ శూరులే కదా! ఇదే మాదిరిగా అంకురాల స్థాపనలోనూ జరుగుతోంది. తమకి వచ్చిన ఆలోచనతో.. ఏదేదో చేసేయాలని ముందుకొస్తారు. తర్వాత ఎదురయ్యే అనుభవాలు ఎలా ఉంటాయ్? వాటిని ఎలా అర్థం చేసుకోవాలి?...

### మీరే ఓ బ్రాండు అవ్వాలనుకున్నప్పుడు..

శ్రీనివాస్ ఎక్కడా ఉద్యోగం చేయలేదు.. ఏ ఉత్పత్తి రూపకల్పనలోనూ పాలు పంచుకోలేదు. ఒక సంస్థ ఎలా నడుస్తుందో తెలియదు. అయినా.. తనో బ్రాండుగా మారాలని నిర్ణయించుకున్నాడు. తన దగ్గర ఉన్న పరిమిత వనరులతో తనో సంస్థలా ఎదగాలనుకుంటున్నాడు.. కానీ, తనకి వాస్తవాలు నేర్పే పాఠాలేంటి?..

**అనుభవసారం ఎక్కడ?:** ఏదైనా రంగాన్ని ఎంపిక చేసుకుని దాంట్లో సక్సెస్ సాధించాలనుకుంటే.. వాస్తవాల్ని ప్రత్యక్షంగా చూడగలగాలి. ఏదైనా అంకుర సంస్థని స్థాపించి వ్యవస్థగా ఎదగాలనుకుంటే? కచ్చితంగా కొన్నేళ్లయినా ఉద్యోగిగా పని చేయాలి. అప్పుడే వాస్తవ పరిస్థితుల్ని దగ్గరగా చూడడం వీలవుతుంది. ఏయే సందర్భాల్లో మీరెలాంటి పాత్ర పోషించాలో తెలుస్తుంది. లోటుపాట్లను అధిగమించడాన్ని నేర్చుకోవచ్చు.

**పగటి కలలా ఉండొద్దు:** కలలు కనడం అందరూ చేసేదే. వాటికి వాస్తవ రూపాన్ని కల్పించేది కొందరే. ఉద్యోగం చేయడం ఇష్టం లేదనో.. అందరూ అడుగుతున్నారనో.. రాత్రికి రాత్రి ఓ కంపెనీ పెట్టేసి సీఈవో అవ్వాలనుకోవడం పగటి కలే అవుతుంది. కావాల్సినంత డబ్బు స్టార్టప్ కలని నిజం చేయలేదు.

**బాధ్యత వహించాలి:** వివేకానందుడు చెప్పినట్టుగా.. 'మీరు దేని గురించి అయితే పూర్తి బాధ్యత తీసుకోవడానికి సిద్ధమవుతారో దానికి మీరే యజమానులు అవుతారు'. సంకల్పించుకున్న పని సఫలమవ్వాలంటే పూర్తి బాధ్యత మీదే తీసుకోవాలి. అప్పుడే ముందుండి నడిపిస్తారు.

**యుద్ధమే చేయాలి:** స్టార్టప్‌తో కెరీర్‌ని ప్రారంభించడం అంటే.. యుద్ధానికి సిద్ధం అయినట్టే. అలుపెరుగని పోరాటం చేయాలి. ప్రత్యర్థి ఏ రూపంలో, ఎలా మీపై కొస్తారో ముందే ఊహించాలి. అందుకు తగిన ప్రణాళిక రచించాలి. ఇలా మీరే రాజు, మంత్రి, సైనికుడిగా చేసే యుద్ధం మీ జీవితానికి పరమార్థాన్ని అందిస్తుంది. మిమ్మల్ని ప్రపంచానికి పరిచయం చేస్తుంది.

- ఇవన్నీ పరిగణనలోకి తీసుకుని 'అంకుర' రణంలోకి దిగితే మీరెప్పటికీ ఆరంభ శూరులై మిగిలిపోరు. భావితరాలకు స్ఫూర్తి నింపేలా విజేతలవుతారు.

### మీరో వ్యవస్థగా మారేటప్పుడు..

వర్ష అప్పటివరకూ ఓ సంస్థలో ఉద్యోగి. తన పని తాను చేసుకుపోతే చాలు. నెల తిరిగేసరికి లక్షల్లో జీతం. వ్యక్తిగత ఉన్నతితో కెరీర్‌ని ప్రారంభించిన వర్ష వ్యవస్థగా మారాలనుకున్నప్పుడు తనకి అప్పటివరకూ చవిచూడని ఎన్నో సవాళ్లు..

● **కాలంతో పరుగు:** ఉద్యోగంలో ఇన్ని గంటలు పని చేస్తే చాలు. బ్యాగు సర్దుకుని మదిలో ఎలాంటి ఆలోచన లేకుండా ఇంటికి వెళ్లొచ్చు. అంకుర సంస్థ నిర్వహణలో పరిస్థితి వేరు. కాలంతో పరుగెత్తాలి. ఆగాలని చూస్తే అంకుర ప్రస్థానం ఆగినట్టే.

● **నిత్యాన్వేషణ:** కంపెనీ ప్రాజెక్టు వర్కులో ఉన్నప్పుడో.. క్లైంట్‌కి ప్రజెంటేషన్ ఇవ్వాల్సి వచ్చినప్పుడో ఉద్యోగిగా ఆలోచిస్తే సరిపోతుంది. మీదే కంపెనీ అయితే! నిత్యం ఏదోక ప్రాజెక్టు మీ టేబుల్‌పైకి వస్తూనే ఉంటుంది. తీరిక లేకుండా ట్రెండ్స్‌ని విశ్లేషించాలి. ఇందుకు రోజూ పరిశోధన, పరిశీలన అవసరం.

● **బ్యాలెన్స్ తగ్గుతుంది:** నెలనెలా జీతంతో బ్యాంకు బ్యాలెన్స్ రెట్టింపు అవడమే చూస్తారు. అవసరానికి వాడుకుంటారు. నిశ్చింతగా అనిపిస్తుంది. ఇక్కడ అలా ఉండదు. స్టార్టప్ పురుడు పోసుకుంది మొదలు... ఎకౌంట్ బ్యాలెన్స్ తగ్గుతూ వస్తుంది. కష్టపడి కూడబెట్టిందంతా ఆలోచనని నమ్మి పెట్టుబడిగా పెట్టాల్సివస్తుంది. ఎకౌంట్ ఖాళీ అయినా ఆశ్చర్యపడక్కర్లేదు. ఇలాంటి స్థితిలోనే స్థిమితంగా ఆలోచించాలి.

● **సర్వం మీరే అనుకోవాలి:** ఏదైనా కంపెనీలో 'టీఎల్'గా ఉన్నప్పుడు మీ వంతు బాధ్యతగా ఎంత వరకూ చేయగలరో అంత వరకే చేస్తారు. ప్రాజెక్టు పూర్తవ్వగానే ఊపిరి పీల్చుకుంటారు. అంకుర సంస్థ సీఈవోగా మీ బాధ్యత వేరు. మీకొచ్చిన ఆలోచనను ఆవిష్కరణగా మలచాలి. దాన్ని వినియోగదారులకు చేరవేయాలి. ఏ మేరకు ఉపయోగపడుతుందో చూడాలి. యూజర్లు ఏ మేరకు సంతృప్తిగా ఉన్నారో తెలుసుకోవాలి. సర్వం మీరే అయ్యి ఆవిష్కరణే జీవిత లక్ష్యం అవ్వాలి.

- వర్ష ఇలా ఆలోచిస్తే ఆరంభంలోనే కాదు. అన్ని సందర్భాల్లోనే అంకురానికి ఆయువు పోస్తూ వ్యవస్థలా ఎదిగి తీరుతుంది.



– కోటిరెడ్డి సరిపల్లి
కేజీవీ గ్రూపు ఛైర్మన్

# ప్రియురాలికో సముద్రం

సంద్రమంత గుండెను ప్రియురాలికి ఇచ్చేశామని గొప్పలు చెప్పడం కాదు... సంద్రాన్నే బహుమతిగా ఇచ్చాడో ప్రేమికుడు. చైనాలోని షాన్‌డాన్ ప్రావిన్స్ పరిధిలోని 210 హెక్టార్ల సముద్రాన్ని ఓ ఫిషింగ్ కంపెనీ నుంచి కొని తన ప్రియురాలికి మే 20న బహుమతిగా అందించాడు. ఇందుకుగాను 99000 డాలర్లు చెల్లించాడతను. ఈ విషయాన్ని అతని ప్రియురాలు జాంగ్ సోషల్ మీడియాలో పంచుకుంది. నా ప్రియుడు ఇచ్చిన రొమాంటిక్ గిఫ్ట్ ఇదని అందులో రాసుకొంది. దీనిమీద రకరకాల అభిప్రాయాలు వచ్చాయి. సముద్రాన్ని అలా కొనివ్వలేరని కొందరు చెప్పగా... ఇంకొందరు సముద్రంలో కొంతభాగాన్ని లీజు పద్ధతిలోనూ, అనుభవించే హక్కులను పొందవచ్చని తమ మనసులోని మాటలను పోస్ట్ చేశారు. ఏదీ ఏమైనా తన ప్రియుడు తనకు మరిచిపోలేని బహుమతి అందించాడని ఆమె సంతోషంగా చెప్పింది.



# మళ్లీ తన ముఖం చూడలేదు




ఒక్కోసారి ఇబ్బంది పడ్డా... అదీ మన మంచికే అనుకోవాలి. దేన్నైనా నమ్మండి.. కానీ ఒక్క నిమిషం ఆలోచించండి. ఎందుకంటే నా జీవితంలో జరిగిన సంఘటన నన్ను ఛిన్నాభిన్నం చేసింది.

నాకు ఇద్దరు అక్కలు, ఒక చెల్లి. ఒక్క అబ్బాయినే అవడంతో గారాబంగా పెంచారు. నేను గవర్నమెంట్ ఉద్యోగం చేయాలన్నది మా నాన్న కోరిక. నా లక్ష్యమూ అదే. అయితే మనసు మాట వినదే. ఇంటర్ సెకండియర్ అయిపోతుందనగా స్నేహలత నా మనసులోకి ప్రవేశించింది. చదువు అటకెక్కింది. స్నేహే లోకమైంది. ఇంటర్ పాసయ్యాను. డిగ్రీ పూర్తిచేసే సమయానికి మా విషయం ఇంట్లో తెలిసిపోయింది. అమ్మా నాన్న నచ్చజెప్పారు. అయినా వినలేదు. పై చదువులు చదవమన్నారు. ఉద్యోగం చేస్తానని వేరే ఊరికి వచ్చాను. వచ్చిన జీతంలో రూపాయి మిగల్చకుండా అంతా స్నేహ కోసమే ఖర్చు పెడుతూ వచ్చాను. అదీ సరిపోక ఇంకా ఇంటి దగ్గరి నుంచి డబ్బులు తెచ్చుకునేవాడ్ని. ఆమెకే కాకుండా వాళ్ల అక్క కోసమూ ఖర్చు పెట్టేవాడ్ని. ఎందుకంటే స్నేహ వాళ్లింట్లోనే ఉండేది. అక్క, పిల్లలకు ఒంట్లో బాలేదు. బావ మంచి వాడు కాదు, ఒక్క రూపాయి ఇవ్వడు అంటూ ఎప్పుడూ ఏదో కారణంతో డబ్బులడిగేది. ఒకసారి బంగారు తనఖా పెట్టి మరీ డబ్బులిచ్చా. నాన్నకు తెలిసి డబ్బులిచ్చి విడిపించాడు. 'ఒరేయ్ ఒకసారి ఆ అమ్మాయి గురించి తెలుసుకోరా' అని చెప్పినా వినిపించుకోలేదు. నెమ్మదిగా హైదరాబాద్‌లో ఉంటున్న చెల్లి వాళ్లింటికి మకాం మార్చాను. ఆమె వాళ్ల అక్కబావతో కలిసి హైదరాబాద్‌కు వచ్చేసింది. నేనే దగ్గరుండి ఇల్లు అద్దెకిప్పించా. ఇక్కడా ఖర్చంతా నేనే భరించేవాడ్ని. నాకు షిఫ్టులవారీగా డ్యూటీ ఉండేది. ఇంటికి ఫోన్ చేయకపోయినా, సమయం దొరికినప్పుడల్లా తనకు ఫోన్ చేసేవాడిని. నా టైమింగ్స్ ఏంటో తెలుసు కాబట్టి వేరేవాళ్లతో సఖ్యతగా మెలిగేది. అనుకోకుండా ఫోన్ చేస్తే ఏవో సాకులు చెప్పేది. స్నేహ, వాళ్ల అక్క ఇద్దరూ కలిసి నాటకం ఆడుతున్నారని తెలుసుకోవడానికి చాలా టైం పట్టింది. ఒక రోజు ఉన్నట్టుండి స్నేహ ఫోన్ చేసింది. 'వీధిలో వాళ్లు మమ్మల్ని తిడుతున్నారు. నిన్ను రమ్మంటున్నారు' అనే సరికి వెంటనే వెళ్లాను. అక్కడికెళ్లాక తెలిసింది ఏంటంటే ఇంటి ఓనర్ మేడమీదికొచ్చినప్పుడు వాళ్లక్క, ఆమె సన్నిహితుడు కలిసి ఓనర్‌ను కట్టేసి నగలతో పారిపోయారు. స్నేహ దొరికిపోయింది. నేను వెళ్లే సరికి నన్నూ పట్టుకున్నారు. ఆవేశంగా ఉన్న ఆ ఇంటి యజమాని, వీధిలో వాళ్లు మా మీద చేయిచేసుకున్నారు. అంతటితో ఆగకుండా పోలీస్‌స్టేషన్‌కి తీసుకెళ్లారు. నా ప్రమేయం లేకుండా తప్పు చేసిన వాడిలా తల దించుకోవాల్సి వచ్చింది. 'స్నేహ ఇదంతా ఏంటని' అడిగితే తను పలకలేదు. తన కళ్లల్లో ఎలాంటి భయం, సిగ్గు, పశ్చాతాపం కనిపించలేదు. ఒక్కసారిగా కళ్లముందు అమ్మా, నాన్న అందరూ కనిపించారు. నా గురించి తెలిస్తే మా పరువు పోతుంది రకరకాల ఆలోచనలతో తెల్లారిపోయింది. నేను ఇంటికి రాలేదని రాత్రంతా చెల్లి ఫోన్ చేస్తూనే ఉంది. పోలీసులను బతిమిలాడగా 11.30 సమయంలో ఫోన్ ఇచ్చారు. చెల్లికి విషయం చెప్పాను. వెంటనే నాన్న హైదరాబాద్‌కు వచ్చి నన్ను విడిపించాడు. ఇంత జరిగినా తను నాతో ఏం మాట్లాడలేదు. నేను ప్రయత్నించినా స్పందించలేదు. తను నన్ను ఎంత మోసం చేసిందో నాకు తెలిసొచ్చింది. మళ్లీ ఎప్పుడూ తను ముఖం చూడలేదు. రెండేళ్లు గడిచేసరికి... నేను తన మాయలోంచి బయటపడ్డాను. అమ్మానాన్నలు చెప్పినట్లు నడుచుకుంటున్నా. మంచి ఉద్యోగం, భార్య, పిల్లలు ఇప్పుడు నా జీవితం హాయిగా సాగుతోంది.

ఫ్రెండ్స్... అమ్మాయి మోసం చేసిందని నేను ఆరోజు ఆత్మహత్యాయత్నం లాంటి పిచ్చిపనులు చేసుంటే.. నా తల్లిదండ్రులు ఎంత బాధపడేవారు? కాస్త ఓపికతో జీవితాన్ని చక్కదిద్దుకోకుంటే... ఈరోజు నేను ఇలా ఉండేవాడ్ని కాదు. దయచేసి ప్రేమించే వారి గురించి పూర్తిగా తెలుసుకోండి.

- నవీన్

Eenadu epaper